
గెలవండి

బంగారు బహుమతులు

* కొనండి గాంధిటెక్స్ కాటన్ చీరలు *



మీకోసమే 25 బహుమతులు

1 మొదటి బహుమతి
నగల సెట్టు
బంగారపు నెక్లెస్
దిద్దులు ఒకజత
గాజులు, ఒక వుంగరం
బరువు 65 గ్రాములు
22 క్యారెట్లు

2 రెండవ బహుమతి
బంగారపు గొలుసు,
ఒకజత లోలాకులు
బరువు 28 గ్రాములు
22 క్యారెట్లు

3 మూడవ [illegible]తులు
(రె[illegible] ఒక్కొక్క
[illegible] బం[illegible] గాజులు,
ఒక్కొక్క[illegible] 10
[illegible]త్తం 40
గ్రాములు, 22 క్యారెట్లు

4 నా[illegible] బహుమతులు
21 [illegible] ఒక్కొక్క
జ[illegible]లోలాకులు, బరువు 8
[illegible]ములు, మొత్తం 168
గ్రాములు

చీరచీరకి కూపన్
ప్రతి కూపన్‌కీ బహుమతి పొందే అవకాశం

వరించి మీ గడపలోకి వస్తోంది మహాలక్ష్మి ఆహ్వానించండి పొందికగా గాంధిటెక్స్ చీర కట్టుకుని మెడలో బంగారపు నెక్లెస్ చెవులకి దిద్దులూ చేతికి గాజులూ వేలికి వుంగరం ఇవన్నీ అలంకరించు కుని అద్దం ముందు నిల్చోండి మీ యింట్లో వాళ్ళు మురిసిపోతారు మీ అంద చందాల్ని చూసి ఇంతకీ మీరు చెయ్యవలసిందల్లాయింతే తిన్నగా బట్టల షాపుకు వెళ్ళి మీకు కావలసిన రంగుల్లో డిజైన్లలో మీ మనసును ఆకట్టుకునే గాంధిటెక్స్ చీరల్ని కొనండి మీరు కొనే ప్రతి చీరకీ ఒక కూపన్ చీరలెన్ని కొంటే కూపన్లన్ని ప్రతి కూపన్‌కీ బహుమతి పొందగల బంగారు అవకాశం కూపన్లని జాగ్రత్తగా పెట్టుకోండి జూన్ 30వ తేదీన పెద్దల సమక్షంలో లక్కీ డ్రా తీస్తారు ఆ అదృష్టం మీ యింటి గడపే తొక్కొచ్చు ఆనాడు

బంపర్ లక్కీ డ్రా
విజయవాడలో
జూన్ 30వ తేది 1989



గాంధిటెక్స్© నిలువెల్లా అందం!
కాటన్‌సారీస్ వంటనిండా బంగారం!!

అధీకృత డీలర్లు సునీల్ ఎంటర్‌ప్రైజెస్, 111 వస్త్రలత, విజయవాడ 1 * గిరిజా శారీ ట్రేడర్స్, 136, ఏ, వస్త్రలత, విజయవాడ 1 * శ్రీ శాయిబాబా టెక్స్‌టైల్స్, వస్త్ర భారతి, షాపు నెం 27, ప్రొద్దుటూరు * ప్రీతీ టెక్స్‌టైల్స్, చిన్నవీధి, విజయనగరం * శ్రీ బాలాజీటెక్స్‌టైల్స్, సుభాష్ రోడ్, సికింద్రాబాదు * నవీన్ టెక్స్‌టైల్స్, తారాచంద్ మార్కెట్, రికాబ్ గంజ్, హైదరాబాదు

ఆంధ్రసచిత్రవారపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

సంపుటము 81 | స్థాపితం 1908 బొంబాయి 1914 మద్రాసు | సంచిక 41

వ్యవస్థాపకులు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు

2-6-1989
విజయవాడ

(1938-1972 సంపాదకులు) శివలెంక శంభుప్రసాద్

శ్రీ శుక్లనామ సం
వైశాఖ బ త్రయోదశి

"అగ్ని" బావుటా ధగ ధగలు!

మన రక్షణ రంగంలో 1983లో చోదితాస్త్ర నిర్మాణ సమన్వయ పరిశోధక పథకం ఒకటి మొదలు పెట్టిన తరువాత – పోయినేడాది ఫిబ్రవరిలో ప్రయోగించిన ఉపరితల క్షిపణి పృధ్వి ప్రయోగం ఒక మైలురాయి అయితే నేటి అగ్ని ఖండాంతర వేది ప్రయోగం ఒక కొత్త మలుపు– రక్షణ రంగంలో చోదితాస్త్ర నిర్మాణ సాంకేతిక పరిజ్ఞానం ఒక పరిణత స్థాయినందుకున్నది అని సగర్వంగా చెప్పుకోడానికి పందొమ్మిది మీటర్ల ఎత్తు పద్నాలుగు టన్నుల బరువు– వెయ్యి కిలో మీటర్ల దూరంలో గల లక్ష్య ఛేదనశక్తి గల అగ్ని ఒక గీటురాయి!

1974 మే 18– తరువాత 1989 మే 22 మరొక చరిత్రాత్మకమైన మదురమైన పట్టం– ఆదునిక బారత సాంకేతిక నైపుణ్య చమత్కారం అగ్ని బావుటా దగదగలుగా నలు దిక్కులా కనులు మిరుమిట్లు గొలిపేలా వెలిగిపోయిన రోజు యిదికాగా నాడు 1974 మే 18 నాడు రాజస్థాన్‌లోని కచ్ బాదవ ప్రాంతంలో – పోఖరాన్ వద్ద మన దేశం తన అణుశక్తి పాటవాన్ని దిక్కులు దద్దరిల్లేలాగ ప్రదర్శించి ప్రపంచాన్ని ముక్కున వేలేసుకుంచింది!"– నేడు ఒరిస్సా తీరంలోని బాలాసోర్ జిల్లా చాందీపూర్ నుంచి అగ్ని ఖండాంతర వేధి– వెయ్యి కిలో మీటర్ల దూరంలో బంగాళాఖాత సుదూర జలాల మధ్య ఏర్పాటు చేసిన లక్ష్యాన్ని ఛేదించే నిమిత్తం ప్రయోగించి మన విజయాన్ని సాధించింది మనదేశం ఇప్పుడు యీ దేశవాళీ చోదితాగ్ని అస్త్ర నైపుణ్యాన్ని 2500 కిలో మీటర్ల దూర లక్ష్యాన్ని సైతం చేదించి ధ్వంసం చేయగల స్థాయికి గొనిపోగల సాంకేతిక శక్తి పాటవం మనకున్నదని మన శాస్త్రజ్ఞులు సగర్వంగా చెపుతున్నారు కనుక– చోదితాస్త్ర రంగంలో మీసాలు మెలివేస్తున్న అమెరికా రష్యా ఫ్రాన్స్ చైనా దేశాల సరసన మన దేశానికి కూడా పీట లభ్యమైంది!"

మన డిఫెన్సు రీసెర్చి డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్‌లోని నాలుగువందల మంది శాస్త్ర నిపుణులు సాంకేతిక నిపుణులు అహర్నిశలు చేసిన కృషి నేటికి దగ ధగాయి మానంగా– జేగీయమానంగా సఫలీకృతమై– అగ్ని కి చెదలు పట్టలేదని అంతర్జాతీయంగా యేర్పడ్డ అడ్డంకులుగాని దేశీయంగా వున్నవనుకున్న లొసుగులు కాని యీ ఆకాశ శస్త్ర రదాన్ని ఆపలేక పోయాయని రుజువైంది– చైనా రష్యా అమెరికాలకు యిూ బాలిస్టిక్ మిస్సయిల్ సంపదలో వున్న మోతుబరితనం లాంటి– క్షిపణి బలం మనం కోరుకోవడం లేదు ఇది ఒకటి టెక్నలాజికల్ టెస్టు గా మాత్రం ప్రయోగిస్తున్నాం అని మన గవర్నమెంటు చేసిన ప్రకటన– ఆయుద విస్తరణ– ఉద్రిక్తత విస్తరణ మార్గంలో బారత్ ప్రయాణం చేస్తున్నది అని నిందించే వారు అంగీకరించక పోవచ్చును– కాని అదే పెద్ద మనుషులు మన ప్రక్కలో బల్లెంగా వున్న పొరుగు దేశం పాకిస్తాన్ యిటీవల రెండుసార్లు యీ చోధితాస్త్ర ప్రయోగాన్ని నేలబారు గానైనా రెండు మూడు వందల కిలో మీటర్ల దూరం ప్రయోగించి జెబ్బలు చరిచిన విషయాన్ని కూడా గుర్తించాలి! దండయాత్రలకు కాకపోయినా దండయాత్రల నుంచి రక్షించుకోడానికైనా మన దేశానికి ఆదునిక క్షిపణులు జలాంతరాములు– బాజ్ (మిగ్‌లు) విమానాలు– దేశీయ శక్తి యుక్తులతో దేశవాళీ పరికరాలతో నిర్మించుకోడం అవసరం అందువల్లనే గడచిన కాలంలో 670 కోట్లతో అలనాడు ప్రారంభమైన మన రక్షణశాఖ బజట్ నేడు 13 వేల కోట్ల దగ్గర నిలిచింది!– ఒక ప్రక్క దరిద్రనారాయణ దేశం– నిరక్షర కుక్షుల బడుగుదేశంగా వాసికెక్కిన మన దేశం– రెండో వైపు విరోదాబాసంగా– అస్త్రశస్త్ర నిర్మాణ నైపుణ్యంలో – రోదసీ రంగ– పరిశోదనా పాటవంలో ప్రపంచ అగ్రరాజ్యాలు సైతం అచ్చెరువందేరీతి మన విజయాలను సాదిస్తూ వుండటం బారతీయులందరూ గర్వించదగ మనతర విశేషం! 1983లో డి ఆర్ డి వో ప్రారంబించిన సమన్వయ పదకం నిరంతర ప్రగతిని సాదిస్తూ బారతసేనలోని త్రివిద దళాల క్షిపణుల సంపదలో అపురూపమైన చోదితాస్త్రాలను చేర్చింది వాటి పేర్లే వాటి నైజాన్ని చెబుతాయి!" త్రిశూల్ భూమి నుండి పైకి లేచే క్షిపణి ఆకాశ్ అంతరిక్షంలో లక్ష్యాన్ని ఛేదించగల ఆయుదం– నాగ్ ఉపరితల చోదితాస్త్రం అన్నిటినీ మించి నిన్నటి పృధ్వి నేటి అగ్ని – అందుకే ఈ ప్రాజెక్టులోని ప్రతి ఒక్కరికి మనలోని ప్రతిఒక్కరి జేజేలు అందాలి!"

ముఖ్య సంపాదకుడు శివలెంక రాధాకృష్ణ సంపాదకుడు వీరాజీ

ముద్రాపకుడు, ప్రచురణకర్త శివలెంక నాగేశ్వరరావు

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ 3, ఫోన్‌లు 75667, 61247, 61248, 75569

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం

మనలో మాట

మైథిలి అన్వేషి సీరియల్స్ పూర్తి అయినాయి లల్లాదేవిగారి శత్రు సంహారం యీ సంచికలో మొదలుకాగా వజ్ర సంకల్పం రచయిత మాటలు యీసారి చదువుతారు - వచ్చే సంచికనుంచి వజ్ర సంకల్పం అసలు కథ ప్రారంభం ద్రౌపది సీరియలు నిస్సందేహంగా బాగుంటున్నదని పాఠకుల లేఖల ద్వారా తెలుస్తోంది! టిట్ ఫర్ టాట్ శీర్షికకు గడువు తేదీ పెట్టాలని చాలామంది దూర ప్రాంతాల పాఠకులు ఆదేశించారు కాని తేదీ పెట్టినందువల్ల అదనంగా ఎవ్వరికీ లాభం లేదు - ఒక వారం కొత్త టిట్ ఫర్ లేకుండా పోతున్నది తప్ప అని మరికొందరు రాశారు పాఠకులు పాల్గొంటున్న శీర్షికలు చాలా వున్నప్పటికీ సీరియల్సు సంఖ్య కాని కథల సంఖ్యగాని తగ్గలేదు ఈ విషయం గమనించమని సీరియల్ ప్రియులకి మనవి

నవ్వు నాలుగందాల ఆరోగ్యం, నవ్వు నవ్వకపో శీర్షికలకి స్వానుభవం నుంచి కొన్ని విచిత్ర వ్యంగ్య సన్నివేశాలు పంపగలిగితే సంతోషం! ఆంధ్ర సచిత్ర వార పత్రిక యిప్పుడు సకాలంలో మార్కెట్లోకి వస్తున్నది అతి త్వరలో మునపటివలె ఒక వారం ముందుకు మార్కెట్లోకి పత్రిక విడుదల అయ్యే ఏర్పాటు చేస్తున్నాము

వీక్లీ పోస్ట్

అశాంతి

81 సంవత్సరాలుగా ఆంధ్రుల అభిమానాన్ని పొందుతూ, వైవిధ్యం ఉట్టిపడే విధంగా విశిష్టంగా వెలువడుతున్న 'ఆంధ్ర పత్రిక' నేడు పత్రికా లోకంలోనే హైలెట్ ముఖ్యంగా 'విద్యార్థులలో అశాంతి ఎందుకు?' శీర్షిక విద్యార్థుల మనోభావాలకు అద్దం పట్టే విధంగా వుంటున్నది విజ్ఞానం, వినోదాలలో ఏమాత్రం కొరత లేకుండా, క్రొత్త పంథాలో నడుస్తూ యువతరాన్ని బాగా అలరిస్తున్నది

ముస్నంగి శ్రీనివాసరావు, నందిగామ

మన్మధ రూపం

ఆంధ్రసచిత్ర వారపత్రిక అనూహ్యమైన మార్పులతో మమ్మల్ని మన్మధ రూపంతో ఆకట్టుకుంటోందనడంలో సందేహం లేదు ముఖ్యంగా సూపర్ గర్ల్ మైదిలి పంచశూలమ్ సీరియల్స్ చాలా బాగున్నాయి

–ఎస్సార్ తురగా (దానవాయిపేట)

బహుమతి పొందిన ఉత్తరం

తెలుగు భాష!

తమకు గుర్తు వుందనుకుంటాను పత్రికకు పంపే ఉత్తరాలకు మా అడ్రసులు తెలుగు లో వ్రాయమని ప్రకటన నిచ్చారు తెలుగు బాషా ప్రోత్సాహమును మనసులో వుంచుకొని సెలవిచ్చారు చాల సంతోషం! కానీ ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 33 సంవత్సరములు పూర్తి కావస్తున్నా జంటనగరాలకు మనం తెలుగు అడ్రసు తో ఉత్తరాలు వ్రాస్తే సక్రమంగా సత్వరంగా బట్వాడా అవుతున్నాయా? రాష్ట్ర రాజధాని జంటనగరాలలో ఈ పరిస్థితి వుంటే ఇహ తెలుగు బాషకు ప్రోత్సాహ మెక్కడిది! పొరుగు రాష్ట్రాలైనా తమిళనాడు కేరళ పాండిచ్చేరిలలో తీసుకోండి వారికున్న బాషాబిమానంలో పదవవంతు వున్నా మన తెలుగుబాష మనరాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చెందేది ఇటువంటి పరిస్థితులలో పత్రికకు వ్రాసేటప్పుడు తెలుగులో అడ్రసులివ్వండి అని ప్రకటించడం తెలుగు భాషాభివృద్ధికి మీరు సంకల్పించడం అత్యంత ముదావహము ఏనాడు జంటనగరాలకు తెలుగు అడ్రసులతో ఉత్తరాలు పంపిస్తే అవి సత్వరంగా సక్రమంగా బట్వాడా అవుతాయో ఆ నాడే మనకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందన్న నిజమైన గర్వం!

–పి శ్రీదేవి (కడప)

(74 వ పేజీ చూడండి)

పఠండి ఈ పత్రిక! ఏడి ప్రతి వెలరు 3 50

ఈవారం ప్రత్యేకం –

అగ్ని బావుటా దగదగలు (సంపాదకీయం)-4 మనలో మాట-5 శాతవాహన వజ్రసంకల్పం 'ఆరంబానికి ముందు.. 6 చైనా విద్యార్థుల విప్లవ పతం (తాజాకాలమ్)-8 తెలుగువాడి కిష్టం కారం 15 గుండె జబ్బులు-19 లల్లాదేవి శత్రు సంహారం (కొత్త సీరియల్ ఆరంభం!)-38

కథలు –

ఈ కాలం ఆడపిల్ల 12 మదిలో వెన్నెల వెలిగే కన్నుల 26 ఎవరు రోగిష్టులు?-44 మూగ శిల్పాలు 54

సీరియల్ నవలలు –

విశ్వప్రసాద్ పంచశూలమ్ 20 గోదావరి శర్మ ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా? 30 విజయశాంబవి సూపర్‌గర్ల్-48 ప్రయాగ రామకృష్ణ ద్రౌపది 64

వ్యాసాలు శీర్షికలు

వీక్లీ పోస్ట్ 5 ఫొటో వ్యాఖ్య పోటీ ఫలితాలు 11 యువతా– కవితా! 29 నవ్వు నాలుగందాల ఆరోగ్యం-34 వారఫలం-36 ప్రశ్నావళి-47 అసంప్రేక్ష్యకారిత్వము 52 న్యాయపీఠం 56 భళారే చిత్రం 59 టిట్‌ఫర్ టాట్-60 ఎనిమా ఎనిమా-61 ఫాలాక్షుని డైరీ 70, అవీ- ఇవీ- అన్నీ 71 పుస్తకాల పేజీ 72 సాహితీ పజిల్ 73



ముఖచిత్రం 'నేనొక [illegible]' అంటున్న మాధురీ దీక్షిత్ (జగ్‌మోహన్)

'[illegible] ంటేనే బంగారం ' ప్రత్యేక వ్యాసం!

'వజ్రసంకల్పం' ఆరంభానికి ముందు...

వజ్రాల కథలు అదనంగా చెబుతున్న యీ సీరియల్ అసలు కథ– పై సంచిక నుంచి ప్రారంభం గగుర్పాటు కల్గించే సన్నివేశాలు సంభ్రమాశ్చర్యాలను కలిగించే ప్రతీకార రీతులు– ఉత్కంఠా భరితమైన మలుపులు గల యీ సీరియల్ కొత్త రకం సస్పెన్స్ థ్రిల్లర్ –

వజ్రాల కథలు కొసరు మాత్రమేనని– పాఠకులకు హెచ్చరికతో శ్రీ శాతవాహన''ను వీక్లీ పాఠకులకు అందిస్తున్నాము

లక్షలాది ప్రేక్షకులకి టి. వి. రామాయణం భారతాల తెనుగు అనువాదాన్ని అందిస్తున్న నవలా రచయిత 'శాతవాహన' యిప్పుడు అన్ని తరహాల పాఠకులకి సుపరిచితులు. వీరి నవలలు మంచు ఖడ్గం, నిశ్శబ్ద యుద్ధం, మరో భారతదేశం వగైరా వెండితెర కూడా ఎక్కనున్నాయి 'అంగారతల్పం' మహాయజ్ఞం లాంటి సీరియల్స్ ద్వారా పాఠకుల నాకట్టుకున్న శాతవాహన యిప్పుడు 'వజ్ర సంకల్పంతో మరో మెట్టు పైకి వెళ్ళగలరని విశ్వసిస్తున్నాము



'వజ్రసంకల్పం' చదివే ముందు పాఠకులతో రచయిత....

ప్రియమైన పాఠకులకు

నమస్కారం!

నా వజ్రసంకల్పం మీకు అందించబోయే ముందు ఈ నవల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు మీకు చెప్పటం నా బాధ్యతగా భావిస్తున్నాను

ఏదైనా నవల పాఠక మహాశయులకు అందించే ముందు దాన్ని గురించి కొద్దిగా వివరిస్తే పాఠకులకు రచయితకూ మధ్య కమ్యూనికేషన్ గేప్ ఏదైనా వుంటే అది సమసిపోతుందని నా ప్రగాఢ విశ్వాసం


వజ్రసంకల్పం పేరులోనే వజ్రం, దాన్ని వెన్నంటి ఒక సంకల్పం వున్న నవల! కొన్ని విషయాల్లో ప్రపంచంలో మరే జాతికీ లేని కొన్ని ప్రత్యేకతలు భారత జాతికున్నాయి అందులో సౌందర్యదాహం ఒక ప్రధానమైన లక్షణం!


వజ్రాలు వైడూర్యాలు మణులు మాణిక్యాలు మరకతాలు నీలాలు, పచ్చలు ముత్యాలు పగడాలు కెంపులు రత్నాలు– ఇవన్నీ ఎలా వుంటాయో కళ్ళతో చూసినా చూడకపోయినా వాటి పేరు వింటేనే మన శరీరాలు పులకించిపోతాయి పాముల పడగల మీద మణుల గురించీ రాజుల రత్నకిరీటాలను గురించీ నెమలి సింహాసనాల గురించీ మనకున్నన్ని కథలూ అనుభవాలూ అనుభూతులూ ప్రపంచంలో మరే జాతికీ లేవనటం అతిశయోక్తి కాదు దానికి తగినట్టు భారతదేశం రత్నగర్భ అసామాన్యమైన సంపదను తనలో నిక్షిప్తం చేసుకుని భారతీయుల సౌందర్యదాహాన్ని ద్విగుణీకృతం చేసింది ప్రపంచంలో వజ్రాలు మొట్టమొదట దొరికినవి భారతదేశంలోనే


ప్రపంచంలో ఇతర దేశాలు విజ్ఞాన శాస్త్రాభివృద్ధి కోసం అర్రులు చాస్తున్నప్పుడు మనదేశంలో ఎర్రకోటలూ, తాజమహళ్ళూ కుతుబ్‌మినార్లూ చార్మినార్లూ కట్టించుకున్నాం నవరత్న కిరీటాల కోసం ముత్యాలహారాల కోసం పరుగులు తీశాం పాశ్చాత్యదేశాలు అంతరిక్ష ప్రయోగాలు చేస్తుంటే కళ్ళప్పగించి చూస్తూ వుండిపోయాం

ఆభరణాల మీద మనకెంత మోజంటే మనుషుల శరీరాలకే కాక ఇళ్ళల్లో వాడుకునే పాత్రలూ పళ్ళెరాలూ కత్తులూ బాకులూ ఖడ్గాలూ– ఒకటేమిటి మన చుట్టూ వున్న సమస్త వస్తువుల మీదా రత్నాలూ మణులూ పొదిగించుకుని ఆనందించే దేశం మనది పాశ్చాత్యదేశాల్లో ఈ అలవాటు మధ్యయుగంతోనే దాదాపు ఆగిపోతే మనలో ఇంకా కొనసాగుతూనే వుంది ఆభరణాల

ఆభరణాలను భద్ర పరచే విధానం







కారయినా స్కూటరయినా చక్కగా పని చేయాలంటే మెకానిక్ దగ్గరకు తీసుకెళ్ళాలి మధ్యమధ్యలో ఆయిల్ గ్రీసును పట్టిస్తుండాలి అలాగే ఆబరణాల విషయంలో కూడా మనం జాగ్రత్తలు తీసుకోవాలి మనం ఆబరణాలు కొనేటప్పుడే మనం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి షాపువాడ్ని అడిగి తెలుసుకోవాలి కొన్ని ఆబరణాలను తప్పనిసరిగా షాపుకు తీసుకెళ్ళి శుభ్ర పరచవలసి ఉంటుంది కానీ కొన్నిటిని మాత్రం ఇంటివద్దనే శుభ్రపరచి మెరుగు లు పెట్టవచ్చు

బంగారు ఉంగరాలు —అన్నిటికంటే బంగారు ఉంగరాలకు మెరుగులు దిద్దడం సులభం వీటిపై పడే గీతలను తొలగించడానికి మధ్య మధ్య పాలిష్ చేస్తుండాలి దీనికి గాను నల్లని సాండ్ పేపర్ ను వాడాలి

వజ్రాల ఉంగరాలు — వెచ్చని నీటిలో వజ్రం మునగకుండా ఉంగరాన్ని నానబెట్టి తీసి పాత బ్రష్షుతో శుభ్ర పరచాలి వజ్రం ఉన్న బాగంలో నీరు నిలవ ఉండకుండా పూర్తిగా బ్రష్‌తో తుడిచి వేయాల్సి ఉంటుంది ఈ ఉంగరాలను నానబెట్టటానికి షీకాకాయ్ నీటిని కూడా ఉపయోగించవచ్చు

బంగారు గొలుసులు — బంగారు గొలుసును రెండు చేతులతో పట్టుకుని లైటు ముందు పెట్టి గొలుసు రింగుల మధ్య ఎక్కడైనా పగులు మారం కనిపిస్తుందేమో జాగ్రత్తగా చూసి పరీక్షిస్తుండాలి

మన నగలు వేలాది సంవత్సరాలు చెక్కు చెదరకుండా ఉండకపోవచ్చు కానీ తగిన జాగ్రత్తలు తీసుకుంటే వీటి మెరుగులను చాలా కాలం కాపాడుకోవచ్చు

విషయంలో మనం ఇతరుల కంటే నాలుగాకులు ఎక్కువే చదివాం

ఆసక్తి లేని వారెవరు?

నేటికీ వజ్రాలూ మణులూ మాణిక్యాలూ అంటే ఆసక్తి లేని వారెవరు? వజ్రకరూర్ గురించి ఎవరేది చెప్పినా మనం చెవులు రిక్కించి వింటాం ఇటీవల ఒరిస్సాలోని ఫుల్‌బని జిల్లాలో బోధ్ ప్రాంతం 57 క్యారెట్ల నీలపు వజ్రం ఒకటి- అయిదు కోట్ల రూపాయల విలువ చేసేది- బయటపడి సంచలనం సృష్టించింది

నేనూ భారతీయుడ్నే గనక నాకూ చిన్నప్పట్నుంచీ వజ్రాలంటే విపరీతమైన ఆసక్తి ఆ ఆసక్తి వల్లే గత సంవత్సరం డైమండ్ ఇండస్ట్రీ జెమ్మాలజీలను బ్యాక్‌గ్రౌండ్‌లో తీసుకుని ఓ సూపర్ థ్రిల్లర్ రాయాలనే సంకల్పం కలిగింది- అదే ఈ వజ్ర సంకల్పం ఈ సబ్జెక్ట్ మీద చాలా పరిశోధించి ప్రపంచంలోనే అరుదైన వజ్రాల కిరీటాల ఆబరణాల వివరాలూ చరిత్రలతోపాటు అపురూపమైన వాటి ఫోటోలు కూడా సంపాయించాను దీనికి తగిన కథ ముందే సిద్ధం చేసుకున్నాను


వజ్రాలను గురించిన వింతలు అసంఖ్యాకం అలాగే చరిత్రలో వజ్రాల వేటలో జరిగిన మారణహోమాలు ఎన్నో ఎన్నెన్నో! అవన్నీ సందర్భానుసారం నవలలో రాశాను గనుక వాటి గురించి ఇక్కడ ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు నేను సంపాయించిన ఫోటోలన్నీ ఈ సీరియల్‌తో పాటే వరుసగా మీకు అందిస్తాను

అందరికీ ఆసక్తికరమైన సబ్జెక్ట్ కనక ఇది అందర్నీ అలరిస్తుందన్న ఆత్మవిశ్వాసం నాకుంది నా రచనలను ఆదరిస్తున్న పాఠక లోకానికీ ఈ ఇతివృత్తం విన్న వెంటనే భుజం తట్టి నన్ను ప్రోత్సహించిన ఆంధ్రపత్రిక వీక్లీ ఎడిటర్ శ్రీ వీరాజీ గారికీ ఆంధ్రపత్రిక యాజమాన్యానికీ కృతజ్ఞతాభివందనలు తెలియజేసుకుంటూ ఈ వజ్రసంకల్పం మీకందిస్తున్నాను!

ఇక సీరియల్ ఫాలో కండి!! శుభాభివందనాలతో

మీ
'శాతవాహన'

ఫ్లోర్ నెంబర్ 2 ఫ్లాట్ నెంబర్ 2
లతా అపార్ట్‌మెంట్స్ విద్యానగర్
హైదరాబాద్- 500044



అగ్నిక్షిపణి ప్రయోగంతో
భారత్ ప్రతిష్ఠ పెరిగింది

నూరు ఎకరాల విస్తీర్ణమున్న బీజింగ్ తియానా మెన్ స్క్వేర్‌లో నేల యీనిన చందాన లక్షలాది విద్యార్థులు ప్రజాస్వామ్యం కోసం చేస్తున్న దర్మయుద్ధం నెలా పది రోజులైన తరువాత – మే 2౦ నాటికి వో కొలిక్కి వచ్చినట్లు రకరకాలుగా అక్కడనుంచి వచ్చిన వార్తలు తెలియ

'చైనా' విద్యార్థుల 'విప్లవపథమ్'

జేస్తున్నాయి విద్యారు లు కొత్త కూటమిగా కూడా ఏర్పడ్డారు బీజింగ్‌లో సైనికశాసనం వుంది పత్రికలమీద సెన్సార్ వుంది బీజింగ్ శివారులలో విడిసవున్న లక్షా ఏభైవేలమంది సైనికులలో విద్యార్థుల విప్లవ పథమ్ పట్ల సానుభూతి కూడా వుంది ప్రజాస్వామ్యం కోసం మరింత స్వేచ్ఛ కోసం యువకిశోరాలు చేస్తున్న పోరాటమంతా – చైనా వృద్ధ నాయకుడు డెంగ్ (82)ను పదవీ చ్యుతుణ్ణి చేయాలన్న పంతంలో వున్నాయి – స్టేట్ కౌన్సిల్ చీఫ్ అంటే ప్రదానమంత్రి లీ పెంగ్‌ని రాజీనామా చేయమని కోరుతున్నాయి పార్టీ చర్యలు ప్రజల పరిశీలనకి అతీతం కావు గడచిన 40 సంవత్సరాలుగా చైనా కమ్యూనిస్టుపార్టీ చేస్తూవస్తున్న అనేక తప్పిదాలమీద యిప్పుడు బహిరంగ విచారణ జరగాలి అంటూ షాంఘైలో సుప్రసిద్ధ రచయిత బాజిన్ చేసిన ప్రకటన యించుమించుగా నేటి ప్రజావాణి ని ప్రతిబింబిస్తున్నది –


చైనాలో మిగతా కమ్యూనిస్టు దేశాలకుమల్లే గాక – పార్టీ కార్యదర్శులు 1986లో ను 1989 లో ను

కూడా దేశ పాలనా సారద్యాన్ని కోల్పోతూవస్తున్నారు విద్యార్థి ఉద్యమానికి వత్తాసు పలికేరూవో జియాంగ్‌కు లీ పెంగ్ డెంగ్‌లు – రాజీనామా చేయించగలగడమే ఆశ్చర్యం అయితే రూవో తిరిగి పొలిట్ బ్యూరో మీటింగ్‌కి హాజరైనాడని – అతను తన పదవిని తిరిగి స్వీకరించి – కొత్త నాయకత్వానికి – ప్రజలతో శాంతికి మారం సుగమం చేయవచ్చునని వార్తలందాయి!

చైనా పార్లమెంటు నాయకుడైన వాన్‌లి అమెరికాయాత్రను అర్ధాంతరంగా ముగించుకొని – దేశానికి ప్రయాణం కట్టారు బహుశా వాన్‌లి – లీపెంగ్ జాగాలో కొత్త ప్రదాని కావచ్చును పార్లమెంటు సమావేశాలు జరిగి(అక్కడ లీ అమితుమి తేల్చుకొనేలోగా విద్యార్థి వెల్లువను తుపాకీగుండ్లతో నిలుపుచేసే యత్నం జరగకపోతే చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో రక్తపాత రహిత విప్లవం సఫలమైనట్లే బావించాలి – చైనా యువతరానికి ప్రపంచ యువలోకం నివాళులర్పించవలసిన తరుణమిది!

మరో 'వూడ' వూడిపోయింది!

పార్లమెంటు సభ్యుడు తెలుగుదేశంపార్టీ ప్రదాన కార్యదర్శి అశోకగజపతిరాజు సోదరుడు– మాజీ (తెలుగుదేశం) విద్యామంత్రి అయిన ఆనందగజపతిరాజు తెలుగుదేశం పార్టీకి టెలిగ్రామ్ మీద గుడ్‌బై కొట్టేయడం తెలుగుదేశం శిబిరంలో కొంత సంచలనం కలిగించే వార్తయే తెలుగుదేశంలో తనకి వద్రత లేకుండా పోయిందని– టెలిఫోన్ మీద ఆయన శ్రీ అశోకగజపతికి చెప్పారని– తెలుగుదేశం ప్రదాన కార్యదర్శి ప్రకటించటంతో – రేపటి ఎన్నికల్లో కాంగ్రెసుపార్టీ తరఫున టిక్కెట్ తప్పక ఆనంద గజపతికి దొరికిపోతుందని వూహించాలి! తెలుగుదేశం ఒక వటవృక్షమైతే దానిలో



నెస్టమ్® బేబీ సిరియల్ – రైస్

మీ పాపాయి యొక్క ఆదర్శప్రాయమైన తొలి ఘన ఆహారం

వాడి చూడండి!

నెస్టమ్ బేబీ సిరియల్‌ని పాలలో కలిపినప్పుడు అది అన్నానికి గల తేలిగ్గా జీర్ణమయ్యే గుణం, పరిపూర్ణ పోషకాహారపు మంచితనం అందజేస్తుంది. 4 నెలలు వయసు వచ్చాకా పాపాయి ఆహారంలో మీరు ఘన పదార్థాలు ప్రవేశ పెట్టేటప్పుడు, నెస్టమ్‌తో ప్రారంభించండి. బియ్యంతో తయారు చేయబడిన నెస్టమ్, తేలిగ్గా జీర్ణయం అయ్యేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. అంతేకాదు, నెస్టమ్, ఇనుము, విటమిన్‌లతో మరింత బల వర్ధకం చేయబడింది.



నెస్టమ్‌ని తయారు చేయడం ఎంతో సులువు దీనిని ముందుగా కాచిన వెచ్చటి పాలల్లో కలపండి అంతే, పాపాయికి తినిపించేందుకు ఆహారం తయారు!

నెస్టమ్ పాలు లేకుండా అందుబాటులో ఉన్న ఒకే ఒక సిరియల్. మీరు మీ పాపాయి ఆహారంలో వివిధ రుచులు తెచ్చేందుకు ముందుగా ఉడికించి యింట్లోనే తయారు చేసిన మెత్తటి గుజ్జుగా చేసిన కూర ముక్కలు, పప్పు, పండ్లు నెస్టమ్‌లో కలపండి.

కేవలం
రూ 9/-* కే
డబ్బాలో
200 గ్రా.
సంచీ



* స్థానిక పన్నులతో సహా

ఉచితం !
నెస్టమ్ రెసిపి బుక్ లెట్.
ఈ చిరునామాకు వ్రాయండి
నెస్టమ్
పోస్ట్ బాక్స్ నెం. 6016
న్యూ ఢిల్లీ 110 008

K SWAMY/FSL5327 TEL

Nestlé®

ప్రస్తుతం ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే దొరుకుతోంది.

"ధర్మపథం సూర్యుడ" స్తమించాడు!



అఖిలాంధ్ర పాఠకులకు దర్మపథాన్ని ఉద్బోధిస్తున్న బులుసు వేంకట రమణయ్యగారి కలం దర్మపథం నుంచి కైవల్యపథానికి చేరుకుంది తెనుగు వాఙ్మయ చరిత్రలో త్రివిక్రముడై బహువిస్తార పథాన్ని కైవసం చేసుకున్న సాహితీమూర్తి శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు చివరిదాకా ఎత్తినకలం దించని మహారచయిత యీ నెల 24వ తేదీనాడు మద్రాసు నగరంలో భౌతికకాయాన్ని చాలించారు ఇక ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులకి దర్మపథం ఎవరందించగలరు? సకల గ్రంథ సారాన్ని పుక్కిటపట్టిన మహామేధావి - సకలార్థ నీతిశాస్త్రాలను రంగరించి గోరుముద్దలుగా మనకి తరతరాలుగా అందిస్తూ వచ్చిన బులుసు ఋషి 1908లో - విజయనగరంలో ఊపిరిపోసుకున్నారు

వాఙ్మయ చరిత్రను శోధించిన వారి కలం వావిళ్ళవారి వాఙ్మయ సేవలకు గ్రంథపటం కట్టింది - ప్రాచీనాంధ్ర సాహిత్యాన్ని త్రవ్వి మన తలలకు తేలికగా జేస ఎత్తింది కూడా వేంకట రమణయ్యగారే ఆంధ్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించడం పెద్ద ఆశ్చర్యంకాదు సంస్కృతాంధ్ర ఉద్దండ పండితుడు - బహు గ్రంథ కర్త - అన్నింటినీ మించి ధర్మపథ కర్త శ్రీ బులుసువారు 82వ ఏట శాశ్వత విశ్రాంతి తీసుకున్నారు

నన్నెచోళుని కుమారసంభవం పాండురంగ మహత్యం హరవిలాసం సారంగధర చరిత్ర కావ్యాలంకార సంగ్రహంవంటి ఎన్ని గ్రంథాలకో ఆయన టీకా తాత్పర్యాలను కూర్చారు వావిళ్ళవారి ప్రచురణలకాయన వెన్నుముక 'నా ఉత్తరదేశ యాత్ర - నా దక్షిణదేశ యాత్ర అనే ట్రావెలుగ్సని రచించారు ఆంధ్రుల వాఙ్మయ చరిత్రను మన తరానికి అందించారు వారి బార్య ముగ్గురు కుమారులు ఐదుగురు కుమార్తెలతో పాటు నేడు ఆంధ్ర సాహితీలోకమంతా వారికి నివాళులర్పిస్తున్నది ప్రత్యేకించి ఒక సాహితీ ఆత్మబంధువును కోల్పోయిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులాయన లేని లోటును తీర్చుకొనలేరు -

తాజాకాలమ్

నుంచి మరో వూడ పోయిందనే అంటున్నారు పొలిటికల్ పండిట్స్ ఎన్నికల ముందు ఆనందగజపతిరాజుగారు తీసిన యీ దెబ్బ ప్రతిధ్వని మరికొంతమందిలో కలిగి వారు కూడా గజపతి దారినే అనుసరిస్తే చెన్నారెడ్డిగారి కాంగ్రెసుకు లాభముంటుందా? అన్నదే చాలామంది వేసుకొంటున్న ప్రశ్న రాజులు పోయినా వారి మాటకు వారి పూర్వ ప్రాంతాలలో - మంచి పలుకుబడి వుంటున్నందు వల్ల శ్రీ ఆనంద్‌గారి నిష్క్రమణం- కాంగ్రెసులో ప్రవేశం చాలా రాజకీయ ప్రాదాన్యత గల అంశమే అవుతుంది రాజుగారి శ్రీమతి కాంగ్రెసు పార్టీ సంయుక్త కార్యదర్శి- రాజుగారు తెలుగుదేశం ఎం ఎ యింతకాలం కాని యివాళ యిద్దరూ ఒక పార్టీ జెండా పట్టుకోవడానికి సిద్ధమవుతున్నారంటే- ఎన్ టి ఆర్ విశ్వామిత్ర మీటింగ్ షెడ్యూల్‌కి షెడ్యూల్‌కి మధ్య యీ



కాంగ్రెసువారికి ఆనందం యివ్వనున్న గజపతిరాజుగారు

వ్యవహారాలు కొంచెం ఆలోచించాలి శ్రీనివాసులురెడ్డి నాదెండ్ల బాస్కరరావులు కాంగ్రెసులో చేరిన ప్రాడిగల్ సన్స్ కాగా- ఆనందగజపతిరాజు- మున్ముందు రాజీవ్‌గాంధీ ద్వారా కాంగ్రెసు రాజకీయాలలోకి రంగప్రవేశం చేస్తే అది గట్టి వ్యవహారమే అవుతుంది- కాంగ్రెసుపార్టీ రేపటి ఎన్నికలలో ఏదో విధంగా పుంజుకోవాలని చూస్తున్నది- తెలుగుదేశ బాండంలో ఎంత చిన్న చిల్లు పడినా దాన్ని కాంగ్రెసు నాయకుడు అనుభవజ్ఞుడు అయిన చెన్నారెడ్డిగారు ఉపయోగించుకుంటాడనడంలో సందేహంలేదు- తెలుగుదేశం వటవృక్షమే కావచ్చును కాని వూడలు తెగిపోతూంటే చూస్తూ వూరుకునేటంత గొప్ప స్థితిలో మాత్రం రేపటి ఎన్నికలనాటికి వుండదు- తస్మాత్ జాగ్రత్తలు చెప్పుకోవడం- దాని నాయకత్వానికి మంచిది!

చైనాలో సైన్యం- విద్యార్థులు ముఖాముఖి



ఫోటో వ్యాఖ్య పోటీ– 19 ఫలితాలు



బహుమతి పొందిన వ్యాఖ్య

"ఎండకు తాళలేని వన్నెలాడి వస్తోంది కడలిలో జలకాలాడి!"

– ఆర్ అనూరాధ (నందిగామ)

అపరంజి నగలైనా అతివ సొంపులైనా
దాచేవి దాచడం మంచిది పరులు దోచే ప్రమాదముంది!!

– పి ఎస్ రత్నమ్మ (కడప)

జలకమాడి వచ్చాను
జలకన్యను కాను

– ఎస్ లక్ష్మీప్రసాద్ (మద్రాసు)

నడిసముద్రంలో ఈదులాడి నావ!
జలకన్య వోలె జలకమాడి నావ!
గ్రీష్మ తాపమును చల్లార్చుకొని నావ!
చల్లని నీటిలో సేదదీరి నావ!

– గుమ్మళ్ల జయావిరల్ (మచిలీపట్నం)

లక్కీ పేర్లు –

జి ఎస్ ఎన్ మూర్తి – పెదపాడు ప్రతాప వెంకటసుబ్బారావు– హైదరాబాద్ అద్దేపల్లి జయకిరణ్– బాపట్ల ఎ ఉమాదేవి– హైదరాబాద్ కె శ్రీకామేశ్వరి– మానేపల్లి కెయల్వీ జి గురుప్రకాష్ నందికొట్కూర్ ఎం వి దశరధిరావు– విశాఖపట్నం ఎస్ చంద్రశేఖరశాస్త్రి ఖమ్మం బి కుమారస్వామి– వరంగల్ కూనల రాధాభవాని రాజమండ్రి ●

ఊహాలందడు

"అత్తయ్యగారూ అని పిలుస్తూ, లోపలికి ప్రవేశించిన ఆ అమ్మాయి వైపు విస్తుపోతూ చూశాడు రవి

కలా? నిజమా! అనుకొని కళ్ళు నులుముకొని మరీ చూశాడు

నిజమే! అందుకు నిదర్శనంగా ఆ అమ్మాయి చిన్నగా ఓ చిరునవ్వు పెదాలు దాటకుండా విసరి అక్కడ్నుంచి అమ్మ వున్న వంటగదిలోకి మాయమై పోయింది

ప్రతి రోజూ అతను ఆఫీసు నుండి వచ్చే సమయంలో చేతిలో పుస్తకాలతో ఒద్దికగా ఉమెన్స్ కాలేజీ నుండి తాపీగా నడుస్తూ వచ్చే ఆ అమ్మాయి

తన అమోఘమైన రూపలావణ్యంతో ప్రతిరాత్రీ అతని కళ్ళ మీదకు నిద్ర రానీయకుండా చేస్తున్న ఆ అమ్మాయి

రోడ్డు మీద వెళ్తూ వెళ్తూ ఒక్కసారే కళ్ళు పైకెత్తి చూసి ఆ కళ్ళతోనే చిలిపిగా పలుకరింపుగా నవ్వే ఆ అమ్మాయి ఇలా ఒక్కసారిగా ఇంటిలోనే దర్శన మివ్వడం తన తల్లిని అత్తయ్యగారూ! అంటూ ఎలవడం చిత్రంగా తోచాయి రవికి

అందంగా మనోహరంగా అంతకంటే ఎక్కువ వినయంగా కనిఎంచే ఆమె చిరునామా కనుక్కోవాలని చాలా రోజుల క్రిందట ఆమెకు తెలీకుండా ఆమె వెన్నంటి వెళ్ళిన సంగతి గుర్తుకు వచ్చిందా క్షణాన అతనికి

ఆ రోజు రవి కనుక్కున్న దాని ప్రకారమైతే- ఆ అమ్మాయి ఇల్లు అఫీషియల్ కోలనీ ప్రక్క వీదిలో మరి

ఎంతో కాలంగా పరిచయమున్నట్టుగా తనింటికి రావడం అమ్మను అలా సంబోదించి పిలవడం ఎలా సాద్యం?

బహుశా తనే పొరపాటు పడ్డాడా?

ఆలోచనల్లో మునిగి పోయిన రవి తల్లి పిలుపుతో ఈ లోకంలోకి వచ్చాడు

కాఫీ తీసుకోరా రవీ! ఇందాకటి నుంచీ ఎలుస్తున్నా పలక్కుండా అలా పరద్యానంగా ఉన్నావేంటి? అడిగారు సీతమ్మగారు

తల్లి చేతిలో కప్పు అందు కుంటూ

అబ్బే! ఏం లేదమ్మా అదిసరే ఇందాక మనింటికి నీ కోసం వచ్చిందే ఎవరమ్మా ఆ అమ్మాయి? ఎటువంటి కుతూహలాన్ని ముఖంలో కనిపించనీయకుండా జాగ్రత్త పడుతూ ప్రశ్నించాడు

ఆ అమ్మాయా? నీకు తెలీదుకదూ! నిన్న మనింటి ప్రక్క వాటాలో బ్యాంకాఫీసరు గారు దిగార్రా ఆయన కూతురే ఈ పిల్ల పేరు సుజాతట! బలే చలాకీ అయిన అమ్మాయిలే వచ్చిన రోజునుండే నన్ను అత్తయ్యగారని మీ నాన్నగారిని అంకుల్ అని వరస కలిపేసింది కాలేజీలో బి కామ్ ఫైనలియర్ చదూతోంది వాళ్ళింట్లో ఆ అమ్మాయి ఒక్కర్తే ఆడపిల్ల వాళ్ళన్నయ్య విశాఖపట్నంలో మెడిసన్ చదూతున్నాడు

అవసరమైన దానికంటే ఎక్కువ సమాచారాన్ని తల్లి నుండి సేకరించుకొని త్రాగడం పూర్తి చేసిన కాఫీ గ్లాసును ఆమె కందించి లేచాడు

నేనలా బయటకు వెళ్ళొస్తానమ్మా!



యస్.కె. నాగేశ్వరరావు

పిల్ల



చెప్పి స్కూటర్ బయటకు తీస పక్కింటి వైపు ఓ చూపు పారేశాడు

అంతవరకూ బయటనే నిల్చొని రవి ఇంటి గుమ్మం వంకే చూస్తూ నిరీక్షిస్తున్న ఆ అమ్మాయి రవి బయటకు రాగానే చిన్నగానవ్వి మెరుపులా మాయమైంది

అబ్బ! ఈ అమ్మాయి రూపమేకాదు నవ్వుకూడా అందమైనదే

అంతేకాదు ఆమె పేరు సుజాత ; సు జాత! మరీ మరీ అందంగా వుంది అనుకుంటూ స్కూటర్‌ను పార్కు వైపు నడిపించేడు రవి

★ ★ ★ ★ ★

కొన్ని కొన్ని కలయికలు మహా విచిత్రంగా జరుగుతాయి

అప్పటికి వారం రోజులు గడిచిన తర్వాత ఒకరోజు

రవి పేరెంట్స్ బంధువుల ఇంట్లో పెళ్ళికని వెళ్ళిన నాటి సాయంత్రం

అత్తయ్యగారూ! అని ప్రవేశించిన సుజాతను అద్భుతాన్ని చూస్తున్నట్టు చూశాడు రవి

అప్పుడే ఆఫీసు నుంచి వచ్చి ఫ్రెష్‌గా స్నానం ముగించి సొంతంగా తయారు చేసుకున్న కాఫీని మెల్లగా సిప్ చేస్తున్న అతడ్ని చూసి బిడియంగా ఆగిపోయింది సుజాత

ఆకాశం రంగు వోణీ సిందూరం కలరు పరికిణీలో ముద్దుగా మోహనంగా ఉన్న బుట్ట బొమ్మలా నింగి నుండి నేలకు దిగిన హరివిల్లులా మలయ మారుత సంకేతం వినిన వన మయూరంలా కనిపించిందాక్షణంలో సుజాత రవికి!

ఇద్దరి మధ్యా ఏకాంతం చిక్కగా పరుచుకొంది

ఈ కాలం ఆడపిల్ల

ప్రతిరోజూ రోడ్డు మీద కనిపించి ఆ రోజు ఇంట్లో అగుపించి నిత్యం రాత్రి కలల్లో బులిపించి వెర్రెక్కిస్తున్న ఆ అందం కళ్ళముందు పోతపోసినట్టు పువ్వుల రాశి పోసినట్టు నీదే ఆలస్య మన్నట్టు కవ్విస్తుంటే

మాటలు చేతలు కనీసం ఊపిరి తీసుకోవడం కూడా మరిచిపోయాడతను

అత్తయ్యగారు ఇంట్లో లేరాండీ? తలవొంచుకొని నిల్చున్న చోటే కాలి బొటనవ్రేలును నేలమీద రాస్తూ చిన్నగా అడిగిందా అమ్మాయి

లేరు ఉదయాన్నే బంధువు ఇంట్లో పెళ్ళికని వెళ్ళారు నాలుగు రోజులుగ్గానీ రారు గొంతు పెగిల్చి చెప్పాడు రవి

అరరే నిన్న రాత్రే ఆమె నాకు చెప్పారు రేపు వూరెళుతున్నామని నామతిమండ మరిచిపోయి ప్రొద్దుటు నుంచీ కనిపించలేదేమిటి చెప్మా అని వచ్చేశాను మిమ్మల్ని డిస్టర్బ్ చేసినందుకు సారీ అండీ! మెల్లగా చెప్పి వెనుదిరిగింది సుజాత

అయ్యో! అమూల్యమైన అవకాశం వచ్చినట్టే వచ్చి జారిపోతూందే! ఎలా? ఎలా? కలవరపడ్డాడు రవి

సుజాతగారూ! వన్ మినిట్

ఆగింది సుజాత తలతిప్పి అతని వైపు ఎందుకన్నట్టు ప్రశ్నార్థకంగా చూసింది ఆ కళ్ళల్లో ఉన్న కొంటితనం వెయ్యి క్యాండిల్ బల్బులా వెలుగుతోంది ఆమె పెదవులపై చిరునవ్వు మందాకినీ నదిలా పరవళ్ళు తొక్కుతోంది

మీ మీ తో కొద్దిగా మాట్లాడాలి!

జీవితంలో ఎన్నడూ ఆడపిల్లతో అటువంటి ఏకాంతాన్ని ఎరుగక అతని గుండె అదురుతోంది గొంతు తడబడుతోంది కూడా అయినా దొరకక దొరకక దొరికిన అవకాశాన్ని వృదాగా జారవిడుచుకో బుద్దేయలేదు రవికి

నాతో మాట్లాడాలా? ఏమిటీ మాట్లాడతండి? అంటూ దగ్గరకు వచ్చిన సుజాతతో మీరు నాకు రోజూ కాలేజీ నుంచి వస్తూ కనిపించే చిరునవ్వులు కురిపించే ఆ అమ్మాయే కదూ!

అన్నాడు రవి

అతని సందేహానికి విస్తుపోయింది ఆ అమ్మాయి

ఆ అమ్మాయి వదనం వంకే చూస్తున్న రవికి అందులో తనపై జాలి లాంటి బావం కనిపించడంతో అలాంటి ప్రశ్న వేసినందుకు సిగ్గుపడ్డాడు

చ చ అదేంప్రశ్న! వెదవ ప్రశ్న!

సుజాత పకపకా నవ్వుతూ–

చూడండి సార్! మీకు దృష్టిదోషం ఉందేమో! ఒకసారి కళ్ళ డాక్టర్ని కన్సల్ట్ చేయడం మంచిది అంది

కళ్ళ డాక్టర్నా! ఖంగు తిన్నాడు రవి

మరి! ఆరోజు మీ ఇంట్లోకి వచ్చిన నన్ను గుర్తు పట్టేసి నా గురించి మీ అమ్మగారి దగ్గర ఎంక్వయిరీ చేసేసిన మీరు మళ్ళీ ఇలా నువ్వు నువ్వేనా? ఆనవ్వు నీదేనా? అని అడగడంలో ఏమన్నా అర్థం ఉందా?

మళ్ళీ నవ్వింది

అబ్బ ఎంత అందంగా నవ్వుతారండీ మీరు!

ఏదో మాట్లాడాలని నన్ను ఆపి ఇదా మీరు చెప్పేది? సర్లెండి నాకూ ఇంట్లో పనుంది వస్తా

సారీ సారీ! వెళ్ళిపోకండి ప్లీజ్! నాకు ఆడపిల్లలో ఇలా ఒంటరిగా మాట్లాడ్డం అలవాటు లేదు అందుకే నా మనసులో మాట సూటిగా సరిగ్గా చెప్పలేక పోతున్నాను


ఈ సారి మరింత హృద్యంగా నవ్వింది సుజాత

ఆ నవ్వులలో జారి పడుతున్న ముత్యాలను క్రిందపడకుండా ఆర్తితో దోసిలిపడుతున్న రవి వంక ఆరాదనగా చూసింది

ఆ సంగతి నేను అర్థం చేసుకున్నాను లెండి! లేకపోతే నన్ను మనసులోనే ఆరాదిస్తూ నాపై ప్రేమను పెంచుకుంటూ నా ఇంటి ఎడ్రస్ సైతం కనుక్కున్న మీరు మా ఇంటి ప్రక్కకు వచ్చినా సరే కనీసం ఈ ఏకాంత క్షణంలో కూడా చెప్పలేక పోతున్నారంటే మీరెంత పప్పు సుద్దో తెలుస్తోంది!

అరే నా మనసులో అబిప్రాయాలన్నీ అద్దంలో చూసినట్టు చెప్పేశారే కానీ ఆఖర్నన్న మాట అదే పప్పుసుద్ద అది మాత్రం బాగాలేదు

మరేంటండీ! మిమ్మల్నే వలచిన ఓ





తెలుగు వాడికిష్టం 'కారం'

సగటు తెలుగువాడికి
ఇష్టం కారం అందుకే
పాడి తత్వం సురేకారం!

అన్ని కాలాల్లోను తెనుగు
వాడి కిష్టమైన కాలం ఎండాకాలం
సూర్యుడెంత చండప్రచండంగా
రాజుతున్నా తెలుగువాడు
వాణ్ణింతవసరు లెఖ్క చెయ్యడు!

పందెంవేసి మరీ పచ్చి
మిరపకాయ బజ్జీలు తింటాడు
ఎఱ్ఱని వూటలూరే
ఆవకాయ తల తాకట్టు
పెట్టయినా సరేపెట్టితీరుతాడు

దేశం మొత్తంమీద జనాలకి
మామిడికాయంటే
రసం పీల్చుకుని టెంక
పారేసే తియ్యనిపండు
కాని మన తెలుగుబాబుకి
మాత్రం ఆ టెంకే ముఖ్యం!

టెంక మామిడి కాయని
ముక్కలుగా కోసి తెనుగువాడు
నిప్పులు వెదజల్లే ఎర్రని
వెల్లుల్లి ఆవకాయ
నిల్వ ఎచ్చుడి గూననిండా
పెట్టించుకుంటాడు –
ఆంధ్రుడు మహాబో జనప్రియుడు కదా!

ఉప్పు సేర్రూపాయైపోయినా
ఆవాలు లెక్కపెట్టి అమ్మినా
తెనుగువాడు కాబూలీ అప్పు
చేసైనా పెడతాడు ఆవకాయ!
ఏ దేశమేగినా ఎందులో
తలదూర్చినా తెనుగుబాబు
అక్కడి కాఎండ గొడుగు
పట్టినా పట్టకపోయినా
అక్కడి వేషంమాత్రం
చక్కగా వేసుకుంటాడు
ఎక్కడి కాబాష అక్కడి
వారికన్న మిన్నగా దంచుతాడు
మనవాడు మహానటుడు!

దీన్నిమించిన కల్చర్
మరొకటుంది మనవాడికి
దాన్నిమాత్రం ఒగదు
అమెరికాలో వున్నా
ఆఫ్రికాకి వెళ్ళినా
మలేశియాకు వెళుతున్నా
మంగళూరు రైలెక్కినా
ఓ ససాదో జాడీడో
ఆవకాయ మాత్రం తెచ్చుకుంటాడు!
అది అందరికి వడించి
అది బేషుగ్గా వుందని
అందరూ లొట్టలువేస్తుంటే
మురిసిపోతాడు!
అదే అసలుసలు
తెనుగువాడి కల్చర్!
ఎవరైనా మెచ్చుకుంటే
బోర్లాపడ్డాడు బోలు
బాగా మునిగి పోతాడు!!

– వీరాజీ

అందమైన అమ్మాయి మీరు ధైర్యం చేయకపోయినా మీ కోసం ఎలాగయినా మిమ్మల్నే పెళ్ళాడాలన్న ధ్యేయంతో ఆడపిల్లయినా తెగించి ఇంటి ప్రక్కనే దిగి మీ అమ్మా నాన్నలను అత్తయ్యా మామయ్యా గార్లంటూ వరసలు కలిపి పిలిచినా మీ మట్టి బుర్రకు అర్థం కాలేదంటే మీరు పప్పుసుద్ద కాక మరేమవుతారు?!

నాకయితే అదే పేరు తట్టింది కాదు వేరే పేరుందంటే చెప్పండి! అలాగే అంటాను

ఆ అమ్మాయి వాక్చాతుర్యానికి చిలిపితనానికి అన్నింటినీ మించే ఆ తెగువకు అప్రతిభుడైపోయాడు రవి

ఎంత అద్భుతంగా ప్లాన్ చేసింది ఆడపిల్లయినా మగవాడిగా తను తీసుకోవాల్సిన చొరవను తనే తీసుకొంది హేట్సాప్! మనసులోనే అభినందించాడు

ఐలవ్ యు సుజాత!

ఐ టూ రవీ!

మా వాళ్ళు రాగానే మన సంగతి చెబుతాను

నేనెప్పుడో మా పేరెంట్స్‌తో చెప్పేశాను అంది సుజాత

వ్వాట్ ! ఆశ్చర్యంగా అన్నాడు రవి

ఎస్! మీ కళ్ళలో నా పట్ల ఇష్టం గ్రహించాక నాన్నగారితో ఈ సంగతి చెప్పి మనం కలుసుకోవడం మాట్లాడుకోవడం ఎట్‌లీస్ట్ ఒకరి పట్ల ఒకరి ప్రేమను కౌగిలింతల ద్వారా నైనా వ్యక్తం చేసుకోకుండానే మీ మౌనప్రేమ బలంపై నమ్మకంతో మిమ్మల్నే చేసుకుంటానని అనుమతి సంపాదించాను

అందుకే మీ పక్కింటి అమ్మాయిగా వచ్చాను మీ మనసూ తెలుసుకున్నాను ఇక మీదే ఆలస్యం ఇంత వరకూ నేను మీ పాత్ర తీసుకున్నాను ఇకనైనా మీరు నిజంగా మగాడి ననిపించుకొంటే సరి! లేదంటారా? ఇలాగే మీరూ నేనూ ముసలాళ్ళమై పోవడం ఖాయం

సిగ్గుతో బుగ్గలో కెంపులు మెరియగా చెబుతూ ఆగిపోయింది

నో నో అలా జరగదు నువ్వే చూస్తావుగా!

అంతవరకూ దూరంగా ఉన్న రవి ఒక్కసారిగా ఆమెను దగ్గరకు లాక్కొని రెండు చేతుల్తో చుట్టేశాడు

ఎన్నో యుగాల ఎడబాటును ఒక్కసారిగా దూరం చేసుకుంటున్నట్టుగా అతను ఆర్తిగా ఆమెను గుండెలకు హత్తుకున్నాడు

అబ్బా! నెమ్మదీ! మీరు పప్పుసుద్ద కాదని ఒప్పుకుంటున్నాగా!

వసంతగాలిలా తనను చుట్టేసిన రవిలో మృదువుగా వొదిగిపోతూ అతని చెవిలో మెల్లగా గొణిగింది సుజాత ●

భారతదేశంలో అత్యధికంగా ప్రజలు ఆశించే టీవీలు...

అలాంటి టీవీలు పొంది వున్న పేరు ఒకటే ఒకటి. అదేమికాదు, సాలిడైర్ అంతే.

CAT 1000 PIP



భారతదేశంలో ఉన్న నాలుగు ఇన్‌పుట్‌తో కూడిన ఒకే ఒక డిజిటల్ పిఐపి

- నాలుగు ఇన్‌పుట్ (1 ఆర్ ఎఫ్ & 3 ఎవి ఇన్‌పుట్‌లు)
- ఇన్‌సెట్ చిత్రానికి ఆడియో సౌకర్యము
- ఇన్‌సెట్–ఫ్రీజ్ ఫ్రేమ్ సౌకర్యము
- చిత్రము స్వాప్ & మార్పు సౌకర్యాలు
- ఆటో టైమర్ ఆఫ్
- డైరెక్ట్ చానల్ ఎన్నుకోడానికి మరియు ఇతర ఆపరేషన్‌లకు రిమోట్ సౌకర్యము
- హై–ఇమ్‌పాక్ట్ పాలిస్టైరిన్‌లో మోల్డ్ చేయబడిన క్యాబినెట్ మరియు వెనక కవర్

CAT 1000 DX



39 ప్రోగ్రామ్ మెమొరితో కూడిన అతి నవీన డిజిటల్ సింతసైజర్

- సులభమైన బ్యాండ్ & చానల్ సెలక్షన్
- రిమోట్ హాండ్‌సెట్‌లోనే అన్ని పనులు
- ప్రకాశిస్తున్న ప్రోగ్రామ్/చానల్ ప్రదర్శనము
- వీసీఆర్ ఆపరేషన్‌కోసం ఆటోమ్యాటిక్ స్విచింగ్ టైమ్ కాన్‌స్టంట్
- ఆడియో రికార్డింగ్ ఔట్‌పుట్
- హై–ఇమ్‌పాక్ట్ పాలిస్టైరిన్‌లో మోల్డ్ చేయబడిన క్యాబినెట్ మరియు వెనక కవర్

CAT 1000 SE



ఆకర్షణీయమైన కలర్ టివి


- ప్రకాశమైన్న ప్రోగ్రామ్ ప్రదర్శనము
- దాచి ఉన్న ఆపరేటింగ్ నియంత్రణములు
- ఆటో–హార్మోనికోసం డబుల్ స్పీకర్‌లు
- హై–ఇమ్‌పాక్ట్ పాలిస్టైరిన్‌లో మోల్డ్ చేయబడిన క్యాబినెట్ మరియు వెనక కవర్

CTS 605 E




అతి గొప్పతనము ప్రపంచ ప్రఖ్యాతి పొందినది

- ప్రకాశిస్తున్న ప్రోగ్రామ్ ఇండికేటర్
- దాచి ఉన్న ఆపరేటింగ్ నియంత్రణము
- ట్యూన్ చేయడానికి చాలా సులభమైన థంబ్–వీల్ ట్యూనింగ్
- ఆడియో రికార్డింగ్ ఔట్‌పుట్
- హై ఇమ్‌పాక్ట్ పాలిస్టైరిన్‌లో మోల్డ్ చేయబడిన వెనక కవర్



శరవేగంతో వస్తున్నాడు "సూపర్ హీరో" మన్నెం శారద సీరియల్



ప్ర గుండెజబ్బు అంటే ఎమిటి? గుండెజబ్బులు ఎన్నిరకాలు?

జ శరీరంలోని ప్రతి అవయవానికి ప్రాణవాయువును అందించే రక్తాన్ని ప్రసరింపచేయటం చెడురక్తాన్ని ఊపిరితిత్తులకు పంపి మంచి రక్తం తయారయేలా చేయడం గుండె నిర్వహించే కార్యక్రమం ఈ కర్తవ్యనిర్వహణకు అంతరాయం కలిగితే గుండెజబ్బు వస్తుంది

గుండెజబ్బులు ముఖ్యంగా నాలుగురకాలు

1 గుండెకు రక్త ప్రసారం తగడం వల్ల వచ్చే గుండెజబ్బు (అంజైనా గుండెపోటు మొ నవి)
2 అదికరక్తపోటు వల్ల వచ్చే గుండెజబ్బు
3 కీళ్ళనొప్పుల జ్వరం వల్ల వచ్చే గుండెజబ్బు
4 పుట్టుకతో వచ్చే గుండెజబ్బులు

ప్ర అందరూ బయపడే గుండెపోటు గురించి ముందు తెలపండి అంజైనా అంటే ఏమిటి? గుండెపోటు లక్షణాలు ఎలావుంటాయి?

గుండెపోటు

జ హృదయ కండరానికి కొరోనరీ రక్తనాళాలు రక్తాన్ని అందిస్తుంటాయి (బొమ్మ నం 1) వయస్సునుబట్టీ మనం ముందు చర్చించబోయే రిస్క్ ఫేక్టర్స్ నుబట్టీ ఈ కొరోనరీ రక్తనాళాల గోడలలో కొలెస్టరాల్ వంటి కొవ్వు పదార్థాలు పేరుకొని రక్త ప్రసారానికి కొన్ని నిముషాలు ఆటంకం కలిగితే అంజైనా నొప్పి వస్తుంది వ్యాది మరింత ముదిరిన తరువాత రక్తనాళంలో రక్తం గడ్డ కట్టడం వల్ల హఠాత్తుగా ఆ రక్తనాళంలో రక్తప్రసారం పూర్తిగా ఆగిపోయి హృదయ కండరంలోని ఒక బాగం నిర్జీవం అవుతుంది (బొమ్మ నం 2) ఈ సంఘటనవల్ల గుండెపోటు వస్తుంది


మనిషి శ్రమిస్తున్నప్పుడు ఆవేశంగా వున్నప్పుడు మితిమీరి బోజనం చేసిన తరువాత

గుండెజబ్బులు:

డా పి దక్షిణామూర్తితో యింటర్వ్యూ

నడుస్తున్నప్పుడు ఎత్తు ప్రదేశం ఎక్కుతున్నప్పుడు ఈ అంజైనా నొప్పి వస్తుంది నొప్పి ఛాతీ మధ్యభాగంలో వచ్చి సాధారణంగా ఎడమ భుజం వైపుకు ఎడమచేతికి కొంతమందిలో గొంతువైపుకు వీపువైపుకు రెండు చేతులకు వ్యాపిస్తుంది ఛాతీని ఒక యంత్రం మధ్యలో వుంచి

బొమ్మ నెం 1



గుండె కండరానికి రక్త ప్రసారాన్ని ఇచ్చే కొరోనరీ రక్తనాళాలు

నొక్కినట్లు బరువు పెట్టినట్లు లేదా మంటల గా కూడా రావచ్చు మరీ తీవ్రంగా వచ్చినప్పుడు రోగికి ముచ్చెమటలుపోసి పాలిపోయినట్లు కనిపిస్తాడు రోగి తాను చేసే పనిని (ఉదా నడక) ఆపివేస్తే 2 3 నిముషాలలో నే ఈ అంజైనా నొప్పి తగ్గిపోతుంది

చాతీలో నొప్పి పావుగంట కంటె ఎక్కువ ఉండి శరీరం అంతా ముచ్చెమటలుపోస్తే గుండెపోటు అయివుండవచ్చు గుండెపోటు కు అంజైనా నొప్పికి ఒక్క కాలపరిమితిలో మినహాయించి మిగిలిన స్వభావ విశేషాలలో ఎటువంటి తేడాలేదు అంజైనా రోగి శ్రమిస్తున్నప్పుడు వస్తుంది కాని గుండెపోటు రోగి విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు లేదా నిద్రిస్తున్నప్పుడు కూడా రావచ్చు


ప్ర హార్ట్ ఎటాక్ లక్షణాలు కనిపించినప్పుడు దగ్గిరలో వున్న వారు ఏం చేయాలి?

జ వెంటనే కుటుంబ వైద్యుణ్ణిగాని ఫిజిషియన్‌ను గాని పిలిపించాలి లేదా అంబ్యులెన్సులో (టాక్సీ లేక యితర వాహనం మీదగాని) దగ్గిరలో వున్న స్పెషలిస్టు (ఫిజిషియన్ లేక కార్డియాలజిస్టు) ఆస్పత్రికి గాని నగరంలో అయితే వైద్య కళాశాలకు అనుబంధమైన జనరల్ ఆస్పత్రిలో కార్డియాలజీ విభాగంలో ఇంటెన్సివ్ కొరోనరీ కేర్ యూనిట్ లోనికి (కాజువాలిటీలో సమయం వృధా చేయకుండా) రోగిని చేర్చాలి పెద్ద నగరాలలో ఫోన్ చేయగానే మొబైల్ కొరోనరీ కేర్ ఎక్విప్‌మెంట్‌వున్న అంబ్యులెన్సు రోగి యింటికివచ్చి రోగిని తీసుకువెళ్ళి ఆస్పత్రిలో చేర్చే సదుపాయాలున్నాయి

ప్ర చాతీలో వచ్చే ప్రతి నొప్పి – గుండెనొప్పికి సంబంధించిందేనంటారా? నిర్ధారణ చేయడం ఎలా?

జ మీ డాక్టరు ఇ సి జి మొదలైన పరీక్షలు చేసి వ్యాధి నిర్ణయించగలరు అంజైనా దశలో ఇ సి జి లో మార్పులు ఏమీ వుండకపోవచ్చు ఛాతీలో నొప్పి రావడానికి యింకా అనేక యితర కారణాలు (గ్యాస్ట్రయిటిస్ సర్వైకాల్ స్పాండిలోసిస్ ఎముక కండరాల నొప్పులు వగైరా) వుండవచ్చు మీ ఫిజిషియన్ పరీక్షలు చేసి నిర్ణయిస్తారు నొప్పిని నిర్లక్ష్యం చేయకుండా డాక్టరు వద్దకు వెళ్ళవలసిన బాధ్యత రోగిపైవున్నది

బొమ్మ నెం 2



కొరోనరీ రక్తనాళంలో అంతరాయం ఏర్పడినపుడు రక్తప్రసారం ఆగిపోయి గుండెలోని కొంత భాగం నిర్జీవము అవుతుంది

ప్ర గుండెపోటు రావడానికి కారణాలేమిటి?

జ ఈ క్రింది అంశాలు గుండెపోటు రావడానికి దోహదం చేస్తాయి

ఎ అధిక రక్తపోటు

బి పొగ తాగటం

సి రక్తంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా వుండటం

డి స్థూలకాయం

ఇ వంశపారంపర్యంగా రావటం

ఎఫ్ శారీరక శ్రమలేని సోమరిజీవనం

జి నేటి నాగరిక సమాజంలో ఆటుపోటులతో కూడిన మానసిక శ్రమ వత్తిడి ఆందోళన మొ నవి

హెచ్ టైప్– ఎ మనస్తత్వం – అంటే పరిస్థితులతో కుస్తీ పడుతూ తొందరగా మాట్లాడుతూ ప్రతి పనీ నిముషాలలో అయిపోవాలని కోరుకొనే మనస్తత్వం కలిగి వుండడం

ఐ మితిమీరి కాఫీ తాగడం మొ.నవి

ప్ర గుండెపోటు రాకుండా మనం తీసుకోవలసిన జాగ్రత్తలేమిటి?

జ ఎ కుటుంబంలో తన రక్త సంబంధులకు ఎవరికైనా గుండెపోటు వచ్చి వుంటే అటువంటి వ్యక్తి చిన్న వయస్సు నుండే గుండెపోటు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

బి అధిక బరువు వుంటే ఆహారనియమాల ద్వారా బరువు తగ్గాలి

సి పొగ తాగవద్దు మద్యపానం చేయవద్దు

డి కొవ్వు పదార్థాలను (ఉదా నెయ్యి డాల్డా) తీపిపదార్థాలను విసర్జించి తక్కువ కేలరీలున్న మితాహారం భుజించాలి

ఇ క్రమం తప్పకుండా రోజూ అరగంటసేపు వేగంగా నడవాలి లేదా శరీరాన్ని మనసునీ సడలింపచేసే శవాసనం వంటి యోగాసనాలను రోజూ ఆచరించాలి

ఎఫ్ పోటీ మనస్తత్వం ఆదుర్దా అత్యాశ మొదలైనవానిని తగ్గించుకొని ఒడిదుడుకులకు చలించని స్థిరచిత్తం నిర్వికార స్వభావం అలవరచుకోవాలి

జి అన్నిటికంటె ముఖ్యంగా అధిక రక్తపోటు వ్యాధి మధుమేహవ్యాధి (డయాబెటిస్) రక్తంలో ఎక్కువ కొలెస్ట్రాల్ వున్నవారు విధిగా ఫేమిలీ డాక్టరుతో తరచుగా చెకప్ చేయించుకుంటూ ఆ వ్యాధులను అదుపులో వుంచుకోవాలి

(పైవారం మరికొన్ని ప్రశ్నలు – జవాబులు)

ఇంటర్వ్యూ
హిప్నాటిస్టు టి ఎస్ రావ్

సీరియల్
పంచశూలమ్
విశ్వప్రసాద్

38 (గత సంచిక తరువాయి)

కాల భైరవుడిలా అయిపోయాడు షా కళ్ళల్లోంచి నిప్పుకణాలు రాలుస్తూ భీమరాజు వంక చూశాడు దీపను చంపింది నువ్వేనా? తీక్షణంగా ప్రశ్నించాడు

త్రుళ్ళిపడ్డాడు భీమరాజు సార్! అలాంటి అభాండం నా మీద వెయ్యవద్దు ఆమె అందం చూసి మురిసిపోవాలనుకున్నాను అంతేగాని ఆమెను చంపే వుద్దేశ్యంలేదు నాకు అన్నాడు తడబడుతూ

అబద్ధం గది ప్రతిధ్వనించేటట్టు అరిచాడు షా ప్లాటులోంచి ఈ ప్లాటులోకి వచ్చి ఆ ఏ పెందుకు వేసుకున్నావ్? మిస్టర్ భీమరాజ్! నేరస్తులచేత నిజం ఎలా చెప్పించాలో నాకు బాగా తెలుసు ఒక్క నిముషం టైమిస్తున్నాను బాగా ఆలోచించుకుని జవాబివ్వు మళ్ళీ అబద్ధాలు చెప్పడానికి ప్రయత్నించావో నీ శరీరమంతా హూ నమ్మైపోతుంది

మౌనంవహించాడు భీమరాజు

దీప ముక్కుదగ్గర చెయ్యిపెట్టాడు షా శ్వా

జరిగిన కథ– 8 • జోషీ కేసును దర్యాప్తు చేస్తున్న సి ఐ డి ఇన్స్పెక్టర్ అలీషాని పంచశూలమ్ ఢిల్లీకి పంపిన యువకుడు హతమార్చి అతని స్థానంలో 'షా'గా చెలామణీ అవుతుంటాడు జయరాజ్ కొడుకు మోహన్‌తో పెళ్ళి కావల్సిన గురూజీ కూతురు మీనాక్షి సుబాష్ వలలో చిక్కి అందురాలవుతుంది ఈలోగా పంచశూలమ్ మోహన్ని కిడ్నాప్ చేసి మీనాక్షినే పెళ్ళాడతానని తల్లిదండ్రులకు ఫోనులో చెప్పిస్తాడు కుటుంబ పోషణకు వ్యభిచారంలోకి దిగిన ఊర్వశి తండ్రి ఎవరో వివరిస్తాడు పంచశూలమ్ ఎం ఎల్ ఎ దీపాదేవి యింటికి వెళ్ళిన షాకి ఆమె రక్తపు మడుగులో పడివున్న దృశ్యం కంటబడుతుంది

నిజం సార్! ఆంజనేయులి మీద ఒట్టు

నేను ఈ ప్లాటు దగ్గరకు రాగానే దీప యింటో లేదని చెప్పావ్ – గుర్తుందా?

అప్పుడు అబద్ధమే చెప్పాను సార్

దీపకు పర్సనల్ సెక్రటరీనని బాడీగార్డ్ నని యింకా ఏవేవో చెప్పావ్!

అవీ అబద్ధాలే సార్!

ఇహ నువ్వు చెప్పినవాటిలో నిజాలేమున్నాయి?

ఆమెను నేను చంపలేదు ఆమెకూ నాకూ పరిచయమే లేదు ఇది నిజం సార్!

అదీ అబద్ధమే పరిచయం లేకుంటే నీ ఆడుతోంది నాడి పరీక్ష చేశాడు ప్రాణంవుంది ఆమె!

రిసీవర్ అందుకున్నాడు డాక్టర్‌కు ఫోన్‌చేసి అడ్రసు చెప్పాడు వెంటనే రమ్మన్నాడు తర్వాత ఆ ఏరియా పోలీస్‌స్టేషన్‌కు రింగ్ చేశాడు పరిస్థితి వివరించాడు రిసీవరు ఫోన్‌మీద పెట్టి మంచం పక్కకు చూశాడు

మంచం కింద – తివాసీమీద ఎర్ర రంగు పైప్ వుంది! దానిని అందుకున్నాడు సాలోచనగా నొసలు చిట్లించాడు అది పంచశూలమ్ పైప్ కావచ్చునని అనుమానం కలిగింది దానిని జేబులో వేసుకున్నాడు షా తిరిగి భీమరాజు మీదకు దృష్టిని సారించాడు

ఇప్పుడు చెప్పు అన్నాడు

నిజం చెప్పాలంటే నేను కాస్త సెక్స్ ఎచ్చోడిని సార్! మూడు నెలల క్రితం సెక్రటేరియట్ దగ్గర దీపను చూశాను కళ్ళు జిగేలుమన్నాయి మనసును అదుపులో పెట్టుకోలేకపోయాను 9వ నెంబరు ప్లాటు అద్దెకు తీసుకున్నాను మూడు నెలల నుండి రకరకాలుగా ప్రయత్నించాను కాని ఆమెను కలుసుకునే అవకాశం దొరకలేదు

వారం క్రితం తిరుపతి నుండి లడ్డూలు తెప్పించాను అవి యిస్తూ ఆమెను పరిచయం చేసుకోవాలని ఈ ప్లాట్‌లోకి వచ్చాను

కాని దీప లేదు ముడతలు పడిన ముఖంతో నెరసిన తల వెంట్రుకలతో దిగజారిన స్తనాలతో ఓ ముసలమ్మ కనిపించింది ఎవరితోనో ఫోన్‌లో తీవ్రంగా మాట్లాడుతోంది ఎదురుగా వున్న అద్దంలో నన్ను చూసినట్టుంది అక్కడ పెట్టి వెళ్ళండి అంది

లడ్డూలు ఎక్కడ పెట్టి వెళ్ళిపోయాను కాని నన్ను ఓ అనుమానం పీడించింది మూడు నెలల నుండి ఆ ముసలమ్మను ఎప్పుడూ చూడలేదు నేను సాధారణంగా యింట్లోంచి బైటకు వెళ్ళేటప్పుడు తాళం వేసేస్తుంది దీప మళ్ళీ తను వచ్చి తాళం తీస్తుంది కాని ఈ మామ్మ ఎవరు? తాళం వేసిన యింట్లో ఎలా వుండగలుగుతోంది? ఎప్పుడైనా దీప రాత్రిపూట యింటికి రాకపోతే ఈ మహాతల్లి లైటుకూడా వేసుకోదేం?

ఆలోచించేకొద్దీ నా అనుమానం బలపడిపోయింది

ఆమె దీప అమ్మకాదు మామ్మ కాదు– స్వయంగా దీపే! అంటే 50 ఏళ్ళ దీప– రోజుకో రకం డ్రస్ వేసుకుని శరీరానికి ముఖానికి మేకప్ పూసుకుని 20 ఏళ్ళ ఎల్లలా కనిపించడానికి ప్రయత్నిస్తోంది బంతుల్లాంటి స్పాంజ్ బ్రాలు వేసుకుని కుర్రోళ్ళను మోసగిస్తోంది తలకు విగు తగిలించుకుని కన్నెపిల్లలా కనిపిస్తోంది

అంటే దీపకు కూడా సెక్స్ మేనియా వుందని అర్థమై పోయింది ఆమె బైట నుండి వచ్చేటప్పుడే ఓ యువకుణ్ణి కూడా తీసుకు వస్తుంది లేదా ఆమె వచ్చిన అర్ధ గంటలో ఓ మగాడు వస్తాడు తెల్లవార్లూ యిద్దరూ కలిసివుంటారు ఉదయం కలిసి వెళ్ళిపోతారు అందుకే నేను ఎంత ప్రయత్నించినా ఆమెను ఒంటరిగా కలుసుకోవడం కుదరలేదు

ఇప్పటికే నేను వచ్చి 90 రోజులయింది ఇవ్వాళ ఎలాగైనా ఆమె సంగతి తేల్చుకోవాలనుకున్నాను ఎనిమిది గంటలకు ఆమె ఒంటరిగానే వచ్చింది నేను కూడా ఈ ప్లాటులోకి రావడానికి సిద్ధమవుతున్నాను

ఇంతలో –



ఓ యువతి వచ్చింది ఒంటినిండా పసుపు రాసుకుంది నేత చీర కట్టుకుంది ఈ ఫ్లాటులోకి రాగానే తలుపు మూసింది

కీహోల్లోంచి లోపలకు చూశాను నేను

ఆ యువతి ఈ బెడ్‌రూమ్‌లోకి వచ్చింది కొంతసేపు యిద్దరూ మాట్లాడుకున్నారు తర్వాత పోట్లాడుకున్నారు ఒకరిమీద మరొకరు కుర్చీలు చిన్న చిన్న వస్తువులు విసురుకుంటున్నట్లు కూడా శబ్దం వినిపించింది 15 నిముషాల తర్వాత ఆ యువతి ఈ గదిలోంచి బైటకు వచ్చేసింది

నా ఫ్లాటులో కెళ్ళాను తలుపు సందులోంచి చూశాను శాంతంగా మౌనంగా అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళిపోయింది ఆమె

ఐదు నిముషాలు నిశ్శబ్దంగా గడచిపోయాయి

మళ్ళీ ఈ ఫ్లాటులోకి వద్దామనుకున్నాను

ఆదే సమయంలో –

ఎర్రటి పైపు ఎల్చుకుంటూ ఓ జంటిల్‌మెన్ వచ్చాడు గడ్డం మీసాలు తల వెంట్రుకలు నెరిసిపోయాయి ఖరీదైన బ్లూ కలర్ సూటు వేసుకున్నాడు ఎర్రగా ఎత్తుగా జమీందారులా వున్నాడు సరాసరి ఈ ఫ్లాట్‌లోకి వచ్చాడు బెడ్

రూమ్‌లో ప్రవేశించాడు రెండు నిముషాల్లోనే తిరిగి కిందకు వెళ్ళిపోయాడు

సందిగ్ధంలో పడ్డాను ఆ యువతికి దీపకు మధ్య ఎదో గొడవ జరిగింది ఆ తర్వాత వచ్చిన పెద్దమనిషి కూడా అక్కడ వుండకుండా వెళ్ళిపోయాడు అలాంటి బేడ్‌టైమ్‌లో ఆమెను కలుసుకోవడం మంచిది కాదనిపించింది

మూడు నిముషాల తర్వాత–

లిఫ్టులోంచి ఓ యువకుడు పైకి వచ్చాడు ఇంతకు ముందుకూడా అతను చాలాసార్లు ఆమెతోపాటు రావడం చూశాను రాత్రంతా వుండి తెల్లవారిన తర్వాత ఆమెతో కలసి వెళ్ళిపోయేవాడు సన్నగా పొడవుగా యింగ్లీషు ఎక్సర్స్‌లోని డిటెక్టివ్‌గా వుంటాడు లోపలికి వచ్చి ఒక్క నిముషంలో తిరిగివెళ్ళిపోయాడు

ఇహ కుతూహలాన్ని అపుకోలేక పోయాను ఇక్కడ ఏం జరిగిందో కళ్ళతో చూడాలనిపించింది లోపలకు వచ్చి తలుపు గడియ వేశాను

అంతలో మీరు కాలింగ్ బెల్ నొక్కారు ఆంజనేయుని మీద ఒట్టు నేను చెప్పినదంతా నిజమే యిన్‌స్పెక్టర్‌గారూ! అన్నాడు బీమరాజు

కొన్ని క్షణాలు ఆలోచిస్తూ మౌనం వహించాడు షా

మొదట వచ్చిన యువతి ఊర్వశి ముందు రోజు తనకు పంచామృతం హోటల్లో కనిపించింది దీప వున్న కాటేజీలోకే వెళ్ళింది వాళ్ళిద్దరకు ఏదో సంబందం వుంది ఇప్పుడు ఆమెకు దీపకు సంఘర్షణ కొట్లాట కూడా జరిగింది అక్కడి వాతావరణం చూస్తే ఆడవాళ్ళు దెబ్బలాడుకున్నట్లే వుంది

ఆమె వెళ్ళిన తర్వాత పంచశూలమ్ వచ్చి వుంటాడు దీప రక్తపు మడుగులో వుండటం చూసేసరికి అతని పైపు జారిపోయి వుంటుంది

మూడో వ్యక్తి మదన్ దీపతో గడపడానికి వచ్చివుంటాడు బెడ్‌రూమ్‌లోని పరిస్థితి చూసి వెంటనే వెళ్ళిపోయాడు

ఇంతవరకు బీమరాజు చెప్పిన కొన్ని విషయాలు నిజమే కావచ్చు కాని అతనిలో యింకా ఎవో రహస్యాలు దాగి వున్నాయి ఓ ఆడదానికోసం మూడు మాసాలనుండి వలవేసుకుని కూర్చునే వయసు కాదు అతనిది ఆమె గత జీవితంతోనో ప్రస్తుత కార్యక్రమాలతోనో సంబంధం వున్న వ్యక్తి కావచ్చు అతను

ఆలోచిస్తూనేవున్నాడు షా

ఇంతలో – డాక్టరు ఆ ఏరియా యిన్‌స్పెక్టర్ అబ్దుల్లా నలుగురు కానిస్టేబుల్సు ఫొటోగ్రాఫర్ ఎంగర్‌ప్రింట్స్ నిపుణులూ ఆ గదిలోకి వచ్చారు

39

దీపాదేవిని పరీక్షచేశాడు డాక్టర్ లక్షణంగా వుంది ప్రాణాలకేమీ బయంలేదు అన్నాడు

దెబ్బెక్కడ తగిలింది? ప్రశ్నించాడు షా

నుదుటిమీద ఎవరో కత్తితో కొట్టినట్లు అనుమానంగా వుంది అని ప్రథమచికిత్స చేసి కట్టుకట్టాడు డాక్టర్

కానిస్టేబుల్సు యిన్‌స్పెక్టర్ అబ్దుల్లా ఆ గదిని బాత్‌రూమ్‌ని నిశితంగా పరీక్షించారు ఫొటోగ్రాఫర్ ఫొటోలు తీశాడు ఎంగర్‌ప్రింట్స్ నిపుణులు తమ పరిశోధన సాగించారు

గదిలోని వస్తువులన్నీ చిందరవందరగా వున్నాయే తప్ప వారికి ఏవిదమైన ఆదారం దొరకలేదు

ఎక్కడా కత్తి కనిపించలేదు

షా వంక ప్రశ్నార్థకంగా చూశాడు అబ్దుల్లా – గుబురు మీసాలు తడుముకుంటూ

తను వచ్చినప్పటినుండి జరిగిన సంఘటనలన్నీ మరోమారు వివరంగా చెప్పాడు షా కాని ఊర్వశి మదన్ పంచశూలాల పేర్లు బైటపెట్టలేదు

మీ సలహా ఏమిటి? ప్రశ్నించాడు అబ్దుల్లా

అంబులెన్స్ తెప్పించండి ఆమెను హాస్పటల్లో చేర్పించండి ఇక్కడ యిద్దరు కానిస్టేబుల్సును హాస్పటల్లో మరో యిద్దర్ని మఫ్టీలో కాపలా పెట్టండి

అంటే దీపాదేవిని కస్టడీలోకి తీసుకోమంటారా?

తప్పదు

ఈమె ఎమ్మెల్యే పై అదికారుల నుంచి మాటవస్తుందేమో! అన్నాడు అబ్దుల్లా

ఎవరైనా అడిగితే ఆమె రక్షణకోసమే కాపలా వుంచామని చెప్పండి

గుడ్ అలాగే చేస్తాను అని టెలిఫోన్ దగ్గర కెళ్ళాడు అబ్దుల్లా అంబులెన్స్‌కు ఫోన్‌చేశాడు

ఇంతలో –

దొరికింది క్లూ! దొరికింది అంటూ సంతోషంగా అరిచాడు బీమరాజు

అందరూ ఆశ్చర్యంగా అటూ – యిటూ చూశారు అతనికోసం

దీప పడుకున్న మంచం కింద దూరి వున్నాడు బీమరాజు అతని కాళ్ళు మాత్రం కనిపిస్తున్నాయి

ఓ కానిస్టేబుల్ లాఠీతో చిన్నగా అతని కాలిమీద కొట్టాడు

మంచం కిందినుండి బైటకు వచ్చాడు బీమరాజు అతని రెండు చేతుల్లోను విగ్గు బ్రాలున్నాయి! వాటిని పైకెత్తి యిద్దరు యిన్‌స్పెక్టర్లకూ చూపించాడు

ఇవేసార్! దీప యవ్వన రహస్యాలు! టెన్నిస్ బంతుల్లా ఎగురుతుంటే ఏమిటో అనుకున్నాను ఆమె వక్షస్థలమంతా టెన్నిస్ కోర్టేసార్! ఈ విగ్గు బంతులు పెట్టుకుని కన్నెపిల్లలా గెంతుతోంది అని దీప గుండెల వైపుకు చూశాడు అవీ స్పాంజేసార్! అంటూ చెయ్యి ముందుకు చాపాడు – ఆమె నకిలీ స్తనాలు పరీక్షించాలని


మరుక్షణంలోనే అతని మణికట్టుమీద తపీమని తగిలింది అబ్దుల్లా లాఠీ వెర్రివెర్రి వేషాలు వేశావో ఎముకలు విరిచేస్తాను గోడమూల కెళ్ళి నిలబడు అన్నాడు కోపంగా

అదిరిపోయాడు భీమరాజు మణికట్టు వంక చూసుకున్నాడు లోపల ఎముక విరిగిపోయినంత బాధగా వుంది చేతిలోని విగ్గు బ్రాలు కింద పారేశాడు అబ్దుల్లావంక ఓమారు గుర్రుగా చూశాడు గోడపక్కకెళ్ళి నిలుచున్నాడు

ఈ డేమ్ ఫూల్ని ఏం చేద్దాం? ప్రశ్నించాడు అబ్దుల్లా

స్టేషన్‌కితీసుకెళ్ళండి మీ కస్టడీలో వుంచండి ఉదయం నేనువచ్చి మరోసారి పరీక్షిస్తాను అన్నాడు షా

సార్! నా కేమీ తెలీదు అనవసరంగా నన్ను



పోలీస్స్టేషన్‌కు తసుకెళ్ళవద్దు తెల్లవారేసరికి నామరూపాలు లేకుండా పోతాను గొల్లుమన్నాడు బీమరాజు

ఎందుకంత బయం?

నా ఒళ్ళు హూనం చేస్తారు కీళ్ళు విరిచేస్తారు

ఆ పని రేపు నేను చేస్తాను అంతవరకు జాగ్రత్తగా వుండు అన్నాడు షా

అంబులెన్సు వచ్చింది ఇద్దరు మేల్ నర్సులు స్ట్రెచ్చర్ తీసుకు వచ్చారు దానిమీద దీపను పడుకోబెట్టి తీసుకెళ్ళి పోయారు

బీమరాజుతో సహా అంతా బైటకు వచ్చారు

నెంబర్ 10 9 ప్లాటులకు తాళాలు వేశారు పోలీసులు

ఇద్దరు కానిస్టేబుల్సును అంబులెన్స్‌లో పంపించాడు అబ్దుల్లా మరో యిద్దర్ని ఆ బిల్డింగ్ బైట కాపలా వుంచాడు బీమరాజును వేన్‌లో ఎక్కించాడు పోటోగ్రాపరు ఎంగర్‌ప్రింట్స్ నిపుణులు– అంతా బయలుదేరారు

అబ్దుల్లా జీప్ ఎక్కబోతుండగా ఎలిచాడు షా బీమరాజును ఓ కంట కనిపెట్టండి అని హెచ్చరించి మోటార్‌సైకిల్ మీద బయలుదేరాడు

40

అనుక్షణం కలవరిస్తూనే వుంది మీనాక్షి

మోహన్ వెంటనే నా మెళ్ళో తాళికట్టు లేకుంటే ఎగతాళి చేస్తారు నా మీద నీకు మోహం వున్నా వ్యామోహం వున్నా వెంటనే నన్ను పెళ్ళి చేసుకో పారిపోకు మోహన్! నాకు కళ్ళు వస్తాయి పాపా ఎంత డబ్బయినా ఖర్చు పెడతారు ఎన్ని కళ్ళయినా కొనేయవచ్చు ఎం ఎందుకలా బయపడతావ్! చూడు డియర్! పెళ్ళికాకుండానే ఒళ్ళంతా యిచ్చాను నీ కొడుకు నా కడుపులో పెరుగుతోన్నాడు నేను గుడ్డిదాన్నయినా పుట్టబోయే బిడ్డ గుడ్డివాడు కాడు మనిద్దరం వయసులో వున్నామని కలిసి తిరుగుతున్నామని మా పాపాకు మీ డాడీకి తెలుసు పెళ్ళి కాకపోయినా మనిద్దరం భార్యా బర్తలుగా వుంటున్నామని కూడా వారికి తెలుసు పెళ్ళయిన ఆరు నెల్లకే మనవడు పుట్టాడని మరీ సంబరపడిపోతారు నిజం మా మమ్మీ ఆంటీ ఎంత మురిసిపోతారో బాబునుఉయ్యాల్లో వేస జో జో లాలీ! లాలి పరమానంద రామ గోవిందా లాలీ జో జో అని జోలపాట పాడుతూనే వుంటారు

పిచ్చి పిచ్చిగా పలవరిస్తోంది మీనాక్షి కాస్సేపు తల పీక్కొంటుంది ఒక్కోసారి తలగళ్ళు విసురుతుంది మరోసారి మంచంమీద ఎగురుతుంది నవ్వుతుంది అరుస్తుంది ఏడుస్తుంది

ఆమె పరిస్థితి చూసేసరికి విశాలాక్షి గురూజీలు మరీ కృంగిపోయారు నిద్రాహారాలు కూడా మరిచిపోయారు కూతురి మంచం పక్కనే కూర్చుని కాలక్షేపం చేస్తున్నారు

పెళ్ళయితేగాని అమ్మాయి ఆరోగ్యం బాగుపడదు వెంటనే ముహూర్తం పెట్టించండి అంది వెక్కి వెక్కి ఎడుస్తూ విశాలాక్షి

ముహూర్తం పెట్టించడం పెద పనికాదు కాని అసలే కళ్ళులేవు పైగా ఎచ్చి కూడా పట్టింది యింకా ఏదో అనబోయాడు గురూజీ

మెరుపులా లేచి మంచంమీద కూర్చుంది మీనాక్షి ఎమన్నావ్? ఎచ్చా? ఎవరికిరా ఎచ్చి? నీకు ఎచ్చి నీ బాబుకు పిచ్చి నీ తాతకు మరీ మరీమరీ ఎచ్చి నాకు లేదురా ఎచ్చి అంది

నీకు ఎచ్చి అని ఎవరన్నారమ్మా? బంగారంలా వున్నావ్– పడుకో– బాబును జోకొట్టు పొంగుతున్న దుఃఖాన్ని బలవంతంగా ఆపుకుంటూ అన్నాడు గురూజీ

వెంటనే వెల్లికిలా పడుకుంది మీనాక్షి తలగడ గుండెల మీద వేసుకుంది జో జో అంటూ జోకొట్ట నారంబించింది

ఇంతలో నౌకరు ఆ గదిలోకి వచ్చాడు సార్!! మీ కోసం ఎవరో వచ్చారు మీతో అర్జంటుగా మాట్లాడాలంటున్నారు అన్నాడు

ఎక్కడున్నారు??

మీ ఆఫీసు గదిలో

ఎవరో కళ్ళ డాక్టరై ఉంటారు ఒక్కసారి చూస రండి నా కళ్ళు తీస అమ్మాయికి పెట్టడానికి వీలవుతుందేమో అడగండి అంది బరువుగా విశాలాక్షి

అప్పటికే గుండె బరువెక్కి పోయింది విశాలాక్షి మాటలు వినేసరికి మరీ కుంగిపోయాడు అయినా దుఃఖాన్ని దిగమింగుకోడానికి ప్రయత్నిస్తూ కుర్చీలోంచి లేచాడు తన ఆఫీసు రూమ్ వైపుకు బయలుదేరాడు గురూజీ

41

గురూజీ ఆఫీస్ గదిలో అతని డ్రాయరు ముందున్న రివాల్వింగ్ కుర్చీలో– వెనక్కి తిరిగి గోడకు కాళ్ళు ఆనించి కూర్చున్నాడు ఓ వ్యక్తి అతని వీపు మాత్రం కొద్దిగా కనిఎస్తోంది ఫైప్‌లోంచి గుప్– గుప్ మంటూ పొగ వస్తోంది

తన ఆపీసు గదిలోకి రాబోయి చటుక్కున గుమ్మం దగర ఆగిపోయాడు గురూజీ తన గదిలో తన కుర్చీలో అంత నిర్భయింగా అసభ్యంగా కూర్చున్న వ్యక్తి ఎవరో అతనికి అరం కాలేదు పొంగి పొరల బోతున్న దుఃఖం ఆగిపోయింది

ఎవరు నువ్వు అన్నాడు

కాని కుర్చీ తిప్పలేదు వెనక్కి తిరిగి చూడలేదు పంచశూలమ్ అన్నాడు అతను

కోపం ముంచుకొచ్చింది నా కుర్చీలో కూర్చోడానికి ఎన్ని వేల గుండెలున్నాయ్ నీకు?? అన్నాడు గురూజీ– గది ప్రతిధ్వనించిచేటట్టు

లక్షా తొంభై రెండు చాలా యింకా కావాలా గుర్నాదం?

పాతికేళ్ళ క్రితం పాతబడిన తన పేరు వినేసరికి తృళ్ళిపడ్డాడు గురూజీ

ఏం పనిమీద వచ్చావ్? అన్నాడు

కష్టాల మీద కష్టాలు నిన్ను తరుము కొస్తున్నాయని విన్నాను ఓదార్చాలని వచ్చాను పాపం! మీనాక్షి గుడ్డి పీకేశారట మతి కూడా చలించిందట డార్జిలింగ్ నుండి మోహన్ ఫోన్ చేశాడు అమ్మాయి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో చూస రమ్మన్నాడు ఎం చేస్తాంరా గుర్నాదం!! పాతికేళ్ళ క్రితం మద్రాసులో దేవీ యింపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ లో అక్కౌంటెంట్‌గా ఉన్నప్పుడే సుఖంగా

జర్నలిస్టుగా సోనువాలియా?



జర్నలిస్టుగా మారిపోవాలని ఉబలాట పడుతోందట సోనువాలియా తన ఉత్సాహం కొద్దీ జర్నలిజం కోర్సు కూడా చదివిందట జర్నలిస్టు అయి ఉద్ధరించే దేమిటని అడిగితే నటినటుల గురించి వ్రాయొచ్చంటోంది

1984 లో మిస్ ఇండియాగా ఎన్నికైన తర్వాత అనేక ప్రముఖ అడ్వర్‌టైజ్‌మెంట్ సంస్థల నుంచి మోడలింగ్‌కు ఆపర్లు వచ్చాయట సోనును తన్వీర్ అహ్మద్ 'ఆకర్షణ్' చిత్రం ద్వారా తొలిసారిగా పరిచయం చేశారు ఆ చిత్రం ఫ్లాప్ అయి సోను పేరు సోదిలో లేకుండా పోయింది రెండవ చిత్రం 'ఖూన్ బరీ మాంగ్ సోనువాలియాను పైకి తీసుకు వచ్చింది ఇప్పుడు ఆమె పేరు మోసిన దర్శకుల బారీ చిత్రాలలో నటిస్తోంది! విలాసవంతమైన ప్లాట్‌లో గర్వంగా కాలక్షేపం చేస్తోంది ఈ మిస్ ఇండియా!

ఉండేవాడివి ఆ ఉద్యోగం విడిచి పెట్టి హైద్రాబాదు రాగానే నీ జాతకం మారింది ఆ జన్మాంతం శని పట్టుకుంది ఇప్పుడు రక - రకాలుగా పీడిస్తోంది పాపంసొమ్ము నీ వంశాన్ని నాశనం చెయ్యబోతోంది

అతని మాటలు విని అదిరిపోయాడు గుండెలు దిగజారి పోయినట్లయింది శరీరమంతా కంపించసాగింది ఓ మారు అటూ ఇటూ చూశాడు చుట్టు పక్కల ఎవరూ లేరని నిశ్చయించుకున్నాడు

నువ్వు నువ్వు జోషీవా ? అన్నాడు తడి ఆరిపోయిన కంఠంతో గురూజీ

నో నా పేరు చెప్పాను అయినా నీకు నమ్మకం కలగక పోతే యిలా చూడు అంటూ రివాల్వింగ్ కుర్చీని ముందుకు తిప్పాడు కుడిచేతి మీది పచ్చబొట్టు చూపించాడు

పంచశూలమ్ అన్న అక్షరాల్ని అతని ముఖాన్ని పరీక్షగా చూశాడు గురూజీ

అతనిలో జోషీ పోలికలు కనిపించలేదు

జోషీ కళ్ళకు యితని కళ్ళకు అతని ముక్కుకు యితని ముక్కుకు సంబంధం లేదు కొన్ని క్షణాలు మౌనంగా వూరుకున్నాడు నువ్వెవరివో నాకు గుర్తుకు రావడం లేదు చాలా కాలం క్రిందట నాతో పరిచయం ఉన్నట్లు మాట్లాడుతున్నావు అన్నాడు గురూజీ

చాలా పరిచయం- మరిచిపోలేని పరిచయం ఉంది

ఇప్పటికే పుట్టెడు దుఃఖంతో ఉన్నాను నా పరువు తియ్యొద్దు నన్ను హింసించవద్దు నీకేమి కావాలో చెప్పు- యిస్తాను అన్నాడు రుద్ధ కంఠంతో గురూజీ

ఏమిస్తావ్? సూటిగా ప్రశ్నించాడు పంచ శూలమ్

ఏమి కావాలన్నా యిస్తాను

మాట తప్పవుగా'

తప్పను

నాకు మీనాక్షి తల కావాలి వెంటనే తీసుకొచ్చి యివ్వు

ఎడుగు మీద పడ్డట్టయింది గుండెలు దడ-దడ కొట్టుకున్నాయి పంచశూలమ్ ! ఏదో అనబోయాడు గురూజీ


శూలాన్నే- పంచశూలాన్నే మాట్లాడుతున్నాను గుర్నాధం' పాతిక సంవత్సరాల క్రితం మద్రాసులో నువ్వు చేసిన నేరాలకు ఈనాడు ఉరికంబ మెక్కడం మంచిదికాదు ఒకనాడు కోరి కోరి తాళికట్టావు విశాలాక్షికి ఈనాడు ఆమె కంఠానికి ఉరితాడు వెయ్యకు అనవసరంగా నాతో పోటీ పడి నీ జీవితాన్ని నాశనం చేసుకోకు నువ్వింకా పది రోజుల పాటు బతకాలి వెళ్ళు నీ కూతురి తల తీసుకురా అన్నాడు దృఢకంఠ స్వరంతో పంచశూలమ్

అంత వరకు బిగబట్టుకున్న దుఃఖ ఒక్కసారిగా పొంగి పోయింది ఆడ దానిలా చంటి ఎల్లాడిలా ఏడవనారంభించాడు గురూజీ అతని కళ్ళల్లోంచి అవిరళధారగా కన్నీరు కారసాగింది పంచశూలమ్ నువ్వు జోషీవే కావచ్చు లేదా పంచశూలమ్ కావచ్చు నా జీవితం గురించి నీకు చాలా తెలుసు- ఒప్పుకుంటాను నా మీనాక్షి గుడ్డిదై ఎచ్చిదై సగం చచ్చి పోయింది ఆ ఎల్లకు ఏ కష్టం కలిగినా చూడలేను భరించలేను నీకు కావాలంటే నా తల యిస్తాను అన్నాడు

నీ తల తీసుకునే రోజు యింకా రాలేదు కాని ఆ శుభ ముహూర్తం కూడా త్వరలోనే వస్తుంది దానికి విఘ్నం ఉండదు ఇప్పుడు నాకు కావలసింది నీ కుమార్తె తల

ఏదో కక్ష మనసులో పెట్టుకుని అతనే మీనాక్షి కళ్ళు తీసేశాడని నిశ్చయించుకున్నాడు గురూజీ కోపం బాధలతో లోలోపల ఉడికి పోయాడు అయినా తమాయించుకుని నన్ను యింకా క్షోభ పెడతావా? అన్నాడు

అక్షరాల



నీకు నా మీద కోపం ఉంటే నన్ను చిత్రవధ చెయ్ చంపేయ్ నా తల తీసుకుపో కాని ఏ పాపం ఎరుగని నా బిడ్డను హింసించడం నీ న్యాయం కాదు అన్నాడు ఆవేశంతో గురూజీ

కోపోద్రేకాలతో వూగిపోయాడు పంచశూలమ్ రెండుసార్లు పైప్ పీల్చి గుప్ గుప్‌న పొగవిడి ఎట్టాడు పైప్ చేత్తో పట్టుకున్నాడు న్యాయం అన్యాయం పాపం- పుణ్యం- యిలాంటి మాటల నీ నోటి నుంచి రాకూడదురా గుర్నాధం" నిన్ను చంపి నీ తల తీసుకు పోగలను అంతటితో జీవితం అంతమై పోతుంది కాని నువ్వు చేసిన నేరానికి ద్రోహానికి అది సరియైన శిక్ష కాదు బ్రతికుండగానే నువ్వు- భరించలేని బాధలు కష్టాలు నష్టాలు అనుభవించాలి ఆ హింసకు గుండెలు బద్ధలై పోవాలి తల కిందులై నీ తల పగిలి పోవాలి నీ దీన హీన నికృష్ట పరిస్థితిని చూసి లోకంలోని అవినీతిపరులు గుణపాఠం నేర్చు కోవాలి తల్లి దండ్రులు చేసిన పాపం శాపంగా మారి ఎల్లల జీవితాన్ని నాశనం చేస్తుందన్న నగ్న సత్యాన్ని ప్రపంచంలోని ప్రజలంతా తీసుకోవాలి తమ బిడ్డలు సుఖశాంతులతో సలక్షణమైన జీవితాల్ని గడపాలంటే తాము నీతిని న్యాయాన్ని ధర్మాన్ని తప్పకూడదన్న వాస్తవాన్ని తల్లిదండ్రుల అరం జేసుకోవాలి అందుకే ముందుగా నీ ముద్దుల కూతురు మీనాక్షి తల కావాలి నాకు ఆ దు ఖాన్ని భరించలేక నువ్వు నీ భార్య కుమిలి- కుమిలి జీవచ్ఛవాల్లా అయిపోవాలి ఆ తర్వాత నీ జార తల తీసుకుంటాను ఆ ఆవేదన బాధ క్షోభలతో నువ్వు కృంగి కృశించి అస్తి పంజరంగా క్షీణించి పోవాలి అప్పుడు నీ తల తీసుకెళ్ళి ప్రపంచంలోని ప్రజలందరికీ చూపిస్తాను నువ్వు చేసిన పాపాలు నేరాలు ఘోరాలు దండోరా వేసి చాటుతాను

అతని నోటి నుండి వచ్చిన ప్రతి మాటకు చలించి పోయాడు గురూజీ ఒక్కొక్క వాక్యం అతని గుండెల్లో శూలంలా దిగింది తల తిరిగి పోయింది కాళ్ళ కింది భూమి దిగజారి పోతునట్టయింది తనను తాను నిలదొక్కుకో లేక పోయాడు గుమ్మం పట్టుకుని నువ్వు పంచశూలమ్ కాదు- జోషీవి నా పాలిటి యముడివి అంటూ స్పృహ తప్పి పోయాడు

చటుక్కున కుర్చీలోంచి లేచాడు పంచశూలమ్ గుమ్మం దగ్గరకు వచ్చాడు నేల మీదకు వాలి పోతున్న గురూజీని పట్టుకున్నాడు గదిలోకి తీసుకొచ్చి సోఫాలో పడుకో బెట్టాడు

ఎవరక్కడ? అని పిలిచాడు బిగ్గరగా

అంత వరకు గది బైట నిలబడి ఉన్నాడు నౌకరు పంచశూలమ్ ఎలుపు విని గబ- గబా లోపలకు వచ్చాడు

గ్లాసుతో నీళ్ళు తీసుకురా

ఎరుగెత్తుకుంటూ వెళ్లాడు నౌకరు గ్లాసుతో నీళ్లు తెచ్చాడు

గురూజీ ముఖం మీద నీళ్ళు జల్లాడు పంచశూలమ్

కొంత సేపటికి తల అటూ- యిటూ తిప్పాడు గురూజీ

కోటు జేబులోంచి రుమాలు తీశాడు అతని ముఖం మీది నీళ్ళు తుడిచాడు కళ్ళు ఒత్తాడు- పంచశూలమ్

అదే సమయంలో యూనిఫా ఎలో -

ఆ గదిలోకి వచ్చాడు యిన్స్పెక్టర్ షా మౌనంగా పంచశూలమ్ వెనక నిలబడ్డాడు

కను చివరి నుండి అతన్ని గమనించాడు పంచశూలమ్ కాని చూడనట్లు వూరుకున్నాడు కొద్దిగా ముందుకు వంగి మరో మారు గురూజీ ముఖాన్ని తడి గుడ్డతో తుడిచాడు

స్పృహలోకి వచ్చాడు గురూజీ రెప్పలు రెపరెప లాడించాడు కళ్ళు తెరిచాడు ఎదురుగా ఉన్న పంచశూలాన్ని అతని వెనక నిలుచున్న షాను చూసేసరికి మళ్ళీ స్పృహ తప్పపోయాడు!!!

గ్లాసులోని నీళ్ళన్నీ అతని ముఖం మీద చిలకరించాడు రుమాలుతో అతని ముఖాన్ని మళ్ళీ తుడిచాడు పంచశూలమ్

ఇంతలో యిద్దరు గుమస్తాలు గబ- గబా లోపలకు వచ్చారు

వెనక్కి తిరిగాడు పంచశూలమ్ వాలో యిన్స్పెక్టర్' అన్నాడు

హలో సార్?? విష్ చేశాడు షా

గురూ నేను ఒకే కాలేజీలో చదువుకున్నాం బాదల్లో ఉన్నాడు- చూస పోదామని వచ్చాను నేను కనిపించేసరికి దుఃఖాన్ని ఆపుకోలేక పోయాడు బోరున ఏడుస్తూ స్పృహ తప్పిపోయాడు ఇంత వయసు వచ్చాక- నాలాంటి బాల్య మిత్రుడి దగ్గర తప్ప మరెవరితోనూ తన బాద చెప్పుకోలేడు ఏమంటారు?

నేచురలీ

పాపం ఒక్కగా నొక్క కూతురు మీనాక్షి చారడేస కళ్ళుండే ఆ కూతురు గుడ్డిదై పోయిందంటే- ఆ బాదను ఏ తండ్రీ భరించలేడు అంటూ గురూజీ వంక చూశాడు పంచశూలమ్

అప్పుడే మళ్ళీ కళ్ళు తెరిచాడు గురూజీ చలిజ్వరం వచ్చినట్లు ఒణికి పోతూ దీనంగా పంచశూలమ్ వంక చూశాడు!

అరేయ్ గురూ!! నువ్వే యింతగా అధైర్య పడిపోతే విశాలాక్షి మరీ క్రుంగిపోతుంది లే ధైర్యంగా ఉండు కెనడాలో న కొక మిత్రుడున్నాడు అతనికి ఫోన్ చేస మీనాక్షి విషయం చెప్పాను అక్కడి డాక్టర్లను సంప్రదించి మీనాకు కళ్ళు పెట్టించే ఎర్పాటు చేస్తానన్నాడు ఎం బెంగ పెట్టుకోకు- లే అంటూ గురూజీని లేవదీస సోఫాలో కూర్చోబెట్టాడు రుమాలు యిచ్చి కళ్ళు తుడుచుకో అన్నాడు పంచశూలమ్

రుమాలు పట్టుకున్నాడు రెప్ప వేయడం మరిచిపోయాడు అయోమయంగా శూన్యంలోకి చూస్తూ శిలా ప్రతిమలా కూర్చుండి పోయాడు గురూజీ??

ఇన్స్పెక్టర్‌గారు నిన్ను చూడాలని ప్రొద్దున్నే వచ్చారు మీరిద్దరూ మాట్లాడవలసిన సంగతు లుంటాయి వస్తారా గురూ వస్తా యిన్స్పెక్టర్!! అని బయలుదేరాడు పంచశూలమ్

ముఖ్యమైన విషయాలేమీ లేవు మీలాగే చూస పోదామని వచ్చాను పదండి జీప్‌లో మిమ్మల్ని డ్రాప్ చేస్తాను అన్నాడు షా

వస్తారా గురూ!! రెండు మూడు రోజుల్లో మళ్ళీ కలుస్తాను బాధపడకు- తలరాత తప్పించలేం అని షాను అనుసరించాడు పంచశూలమ్

అతని చివరి మాటలు విని అదిరి పోయాడు అంతలోనే తిరిగి జీవచ్ఛవంలా అయిపోయాడు గురూజీ!!

(ఇంకా ఉంది)

మదిలో వెన్నెల వెలిగే కన్నుల

వి. వాణీప్రసాద్

''అమ్మా! పక్కలేసేశాము తొందరగా వచ్చెయ్యి పిల్లల పిలుపువిని నవ్వుకుంది వాసంతి డైనింగ్ టేబుల్‌ను చకచకా క్లీన్‌చేసి బయటికివచ్చింది

తెల్లని దుప్పటిని పరుచుకున్న పక్క పౌర్ణమి వెన్నెల్లో పాలకడలిలా కన్పించింది వాసంతికి వీస్తున్న చల్లగాలికి అల్లనల్లన కదులుతున్న దుప్పటికొసలు ఒడ్డుకు చేరుకుంటున్న కడలి తరంగాల్లా తోచాయామెకు

తన టేస్టునీ పిల్లలింతబాగా గుర్తుపెట్టుకుంటారు! ఓహ్! ఈ పిల్లలకి తను తల్లి అనుకున్న వాసంతి పెదవులపై సంతృప్తితో కూడిన చిరునవ్వు వెన్నెల వెలుగులో మెరిసింది

హాయిగా నిశ్వసిస్తూ పక్కపై వాలిపోయిన వాసంతి గుండెల్లో పరుచుకున్న ఆనందం ప్రకృతిని ముంచెత్తుతున్న పండు వెన్నెలను సైతం పరిహసించింది

పిల్లలేవేవో కబుర్లు చెప్పుకుంటున్నారు కాని వాసంతి కళ్ళకు నిండుగా వెలిగిపోతున్న చంద్రుడు అతని దరహాస చంద్రికలే కన్పిస్తున్నాయి

తనకు చంద్రునికి – పున్నమినాటి వెన్నెలకు – తన జీవిత గమనానికి – తన భావోద్వేగానికున్న బంధం వాసంతిని హాయిగా చల్లచల్లగా గతంలోకి తీసుకువెళ్ళింది

* * *

దూరంగా నిలబడి తననే చూస్తున్న వాసంతిని ఇలా రామ్మా! మల్లెలను మాలగా కూరుస్తున్న సుభద్ర పిలిచింది

ఎందుకు? ఎందుకో అనుకుంటూ బెరుగ్గా భయపడ్తూ ముందుకు కదిలి బారెడు దూరాన నిలిచింది వాసంతి వాసంతి కళ్ళల్లోని భయం కనిపెట్టినట్టుగా ఎందుకమ్మా అంత భయం? యిలా రా! పూలు పెట్టుకుంటావా? లాలనగా అంది సుభద్ర

ఎందుకు పెట్టుకోదూ? పెద్ద దండ పెట్టుకోవటం తనకెంతో యిష్టం – మనసులో అనుకుంటూ యిష్టమే నన్నట్టుగా తలూపింది వాసంతి

దండను వాసంతి తలలో పెట్టి చేతిలో అద్దం వుంచింది సుభద్ర

చెవులకు ప్రక్కగా జారి విచ్చుకుంటున్న పూలు కన్పిస్తున్నా తృప్తి కలగలేదు వాసంతికి వెనకో అద్దముంచి ఇప్పుడు చూసుకో అంది సుభద్ర

తన జడలో ఎంత పెద్దదండో! పువ్వుల వంటి కళ్ళు విచ్చుకోగా సుభద్రవైపు సంతోషంతో చూసింది వాసంతి అమ్మ కూడ యింతపెద్ద దండ పెట్టలేదు తనకు అందరికీ సరిపోవని అమ్మ అమ్మ గుర్తుకురాగానే వాసంతి చిన్నారి హృదయంలో అంతవరకు వున్న ఆనందం ఆవిరైపోయింది కన్నీళ్ళు జలజలా రాలాయి

అదేమిటి? ఎందుకు – ఎందుకేడుస్తున్నావు? గాబరాపడిపోతూ దగ్గరికి తీసుకుంది సుభద్ర చల్లని ఆ ఆత్మీయతకు మరింతగ వెక్కింది వాసంతి

చెప్పమ్మా! నాతో చెప్పవూ? నా బంగారుతల్లివి కదూ! ఎందు కేడుస్తున్నావు? అని బుజ్జగించి అడిగితే అమ్మకోసం ఆ పసి మనసు పడే వేదనకు గుండె నీరయింది సుభద్రకు తన చిన్నతనమూ అమ్మను పోగొట్టుకోవటమూ సవతితల్లి పెట్టిన రంపపుకోత అంతా మనోయవనికపై కదలి వాసంతిని అటువంటి అవస్థకు గురికానివ్వను తల్లికంటి మిన్నగా చూసుకుంటాను – అని నిర్ణయించుకుంది సుభద్ర

ఏడవకమ్మా – అమ్మే నన్ను పంపింది నీకోసమే నే నొచ్చాను అని ఒడిలోనే కాక గుండెల్లోను స్థానం కల్పించింది సుభద్ర

అలాంటి తొలిపరిచయం సుభద్ర వాసంతిల మధ్య ఎన్నో కూతుళ్ళలా కాక తల్లీ బిడ్డలలా వాత్సల్యాపేక్షలను పెంచి మమతా సుమాలను విరబూయించింది

రామారావుగారు విశాలక్ష్మమ్మతో జీవితాన్ని పంచుకోగా పుట్టిన పిల్లలు ముగ్గురూ ఆడపిల్లలే ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌గా పనిచేస్తూ యింటి వ్యవహారాన్నంతటిని యిల్లాలికే వదిలేసి ఉద్యోగ పరిధిలోనే బిగుసుకుపోయిన ఆయనకు భార్యా వియోగం బావురుమంటున్న యిల్లు వరుసగా ఎనిమిది, పది పన్నెండేళ్ళ వయసుల పిల్లలు దిక్కుతోచకుండా చేశాయి ఇంటిని పిల్లలను ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగ నడుపుకోవటంకోసం మరో యిల్లాలు తప్పనిసరైంది ఆయనకు

అనువుగా అటువంటి సంబంధంకోసమే సవతితల్లి కక్షతో ఎదురుచూస్తున్న సుభద్ర సవతితల్లి కర్కశ నిర్ణయానికి మారుమాటాడక తలఒగ్గింది సుభద్ర

చాలమంది కన్నెపిల్లల్లా ఏవేవో కలలుకంటు వాస్తవానికి దూరంగా పెరగలేదు సుభద్ర తండ్రి నిస్సహాయతను సవతితల్లి కాఠిన్యాన్ని మౌనంగా భరించింది కట్నకానుకలివ్వలేని తండ్రి పరిస్థితి తనను ఎవరికో ఒకరికి అంటగట్టి వదిలించుకోవాలనే సవతితల్లి పట్టుదలను అర్థంచేసుకున్నప్పటికీ – తప్పనిసరిగా ఒక కంటకావృతమైన మార్గంలో పయనించవలసవచ్చినప్పుడు ముళ్ళను ప్రక్కకు తొలగించి మార్గాన్ని సుగమంచేసుకోవటమో చేతనయితే ముళ్ళ స్థానంలో పూలను పేర్చుకోవటమో చేయవలసివుందని అందుకు ఎంతో సహనము నేర్పు అవసరమని సుభద్ర తెలుసుకుంది

అనతికాలంలోనే రెండవభార్యగా కాక సవతితల్లిగా కాక అమృతమూర్తిగా మాతృదేవతగా మమతల కోవెలగా రూపుదాల్చి తన గుండెల్లో వాసంతికి మాత్రం ఓ ప్రత్యేకస్థానాన్ని యిచ్చింది సుభద్ర

వాసంతికి చిన్నతనం నుండి వెన్నెల అంటే ఎంతో యిష్టం పౌర్ణమి ఎప్పుడో తండ్రినడిగి ఆ రోజు తన చదువు వ్రాతపని త్వరగా పూర్తిచేసుకుని వెన్నెలను తనివితీరా చూస్తూ పడుకుని ఎప్పటికో నిద్రపోయేది

ఆ రోజు సుభద్ర పెట్టిన పూలదండను అపురూపంగ చూసుకుంటు నలగకుండ జాగ్రత్తగ పడుకుని వెన్నెల్లోకి చూస్తూ – పిన్ని మంచిదే పాపం సవతితల్లి అంటే చందమామ కథల్లోని సవతితల్లిలా వుంటుందనుకుందే తను? ఈ పిన్ని అలాలేదే! ఎంతమంచిది? తన కెన్ని పూలుపెట్టింది? అలా అనుకుంటూనిద్రలోకి జారుకుంది వాసంతి ఆ రోజు

పిన్ని ఆపేక్షలో కన్నతల్లి ఒడిలో పెరిగినదానిలా ఎదిగింది వాసంతి తన యిష్టాన్ని అయిష్టాన్ని మనోభావాలను అన్నిటిని పిన్నికి చెప్పుకునేది వాసంతి అలాంటి యిష్టాల్లో వెన్నెలపట్ల తనకున్న ఆరాధనను విప్పిచెప్పుకున్నప్పుడు నీ జీవితం కూడా అలాగే ఆహ్లాదకరంగ వుంటుంది లేమ్మా! అని బుగ్గలునిమిరినప్పుడు సంతోషంగ నవ్వేసింది కాని ఆనాటి పిన్ని వాక్కు ఈ నాటి తన వర్తమానం అని గ్రహించుకున్నప్పుడు వాసంతి

హృదయం పిన్నిపట్ల భక్తి భావంతో కరిగి కర్పూరమైపోయింది

అక్కల పెండ్లిళ్ళు అయి వెళ్ళిపోయినా తను డిగ్రీలోకి వచ్చినా ఎన్ని పక్కలోకి చేరితేనే తృప్తి వాసంతికి

ఓ పౌర్ణమినాటివేళ పిన్ని పక్కలోకి చేరి వెన్నెల్లోకి చూస్తున్నప్పుడు వాసంతి స్నేహితురాలు రమ నీ కిప్పుడూ ఎన్ని పిన్ని పక్కుంటేదాలు మరేం అక్కర్లేదు అన్నయ్య క్రొత్త క్యాసెట్స్ తెచ్చాడు ఏందువుగాని పద వెన్నెల్లోకి చూస్తూ పడుకోవటంకాదు ఆ వెన్నెల్లో చక్కని సంగీతం వింటుంటే యింకెంత అద్భుతంగా వుంటుందో అనుభవంలోకి తెచ్చుకుందువుగాని అంటూ లాక్కువెళ్తుంటే ఎన్ని కళ్ళల్లోని వెలుగు పెదవులపై మెరుస్తున్న చిరునవ్వులే అంగీకారంగా రమ వెంట నడిచింది వాసంతి

లాన్‌లో వేసివున్న కుర్చీలో కూలేస్తూ స్టీరియో ఆన్‌చేసి వస్తాను అని లోపలికి వెళ్ళింది రమ కాసేపట్లో స్టీరియోలో నుండి హాయిగా మృదు మధురంగా విన్పిస్తున్న పాటలోని భావం వాసంతిని రస ప్రపంచంలోకి తీసుకువెళ్ళింది ఇంతమంచి టేస్టుందా యితనికి? అని కూడా ఆశ్చర్యపోయింది ఎండారబో సనట్టున్న వెన్నెల్లో ఆ చల్లని వేళలో

ఆ గానంలో లీనమైన వాసంతి రమ ఏం మాట్లాడుతున్నదో ఏం చెప్తున్నదో వినలేదు పట్టించుకోలేదు

అంతేకాదు రమ స్థానంలో రమ అన్నయ్య రాజేంద్ర ఎప్పుడువచ్చి కూర్చున్నాడో కూడా గుర్తించలేదు

కాసెట్‌లో పాట మారిపోయి విన్పిస్తున్న ఫ్లూట్ వాయిద్యం బృందావనంలోకి తీసుకు వెళ్తున్నట్టుగా అన్పించసాగింది వాసంతికి

వాసంతిగారూ! వాసంతిగారూ!

సంగీతప్రపంచంలో విహరిస్తున్న వాసంతి ఉలిక్కిపడింది ఎవరు? ఎవరో తనను ఎలుస్తున్నారు ఈ లోకంలోకి వచ్చిన వాసంతి ఎదురు కుర్చీలో కూర్చున్న రాజేంద్రను చూసి బిడియపడి



పోయింది లేచి వెళ్ళిపోతే బాగుండదేమో నని కుర్చీకే అతుక్కుపోయింది

ఆ వాయిద్యమంటే మీ కంత యిష్టమా? మృదువుగా అడిగాడతను

ఊఁ తలూపింది వాసంతి బిరుకుగా

రెండు మూడుసార్లు పిలిచాను

ఛ! మరీ యింత పరధ్యానమేమిటి? సంగీతమంటే ఎంత యిష్టమయితేమాత్రం? అయినా ఈ రమేది? ఎక్కడికి పోయింది? రమను మనసులో నే తిట్టుకుంది వాసంతి వస్తున్నదేమోనని లోపలికి దృష్టి సారించింది

రమ కోసం చూస్తున్నారా?

పట్టుబడ్డట్టుగా తల త్రిప్పుకుంది వాసంతి

ఏం? రమతో తప్ప నాతో మాట్లాడకూడదా?

మీతో నా?

ఊఁ! నాతోనే ఓ స్నేహితునిగా భావించి మాట్లాడండి రాజేంద్ర వాసంతి ముఖంలోకి పరిశీలనగా చూస్తూ అన్నాడు

వాసంతి కనుదోయి వాలిపోయింది

మదిలో వెన్నెల.

పోనీ నేనే మీతో మాట్లాడనా? దరహాసంతో అన్నాడతను

ఇప్పుడు మాట్లాడుతూనే వున్నారుగా! మనసులో నే అనుకుంది వాసంతి ముఖపరిచయం తప్ప తమ మధ్య మాట్లాడుకునేంత సాన్నిహిత్య మెక్కడిది! ఇతనితో తనేం మాట్లాడుతుంది? ఆలోచిస్తోంది వాసంతి

అసలు మిమ్మలను పిలుచుకు రమ్మని నేనే పంపాను వాసంతిగారూ! మెల్లగా అన్నాడు రాజేంద్ర

ఎందుకు? ఎంధుకు?? గుండెల్లో కదులాడిన ప్రశ్న కళ్ళల్లోకి చేరి ప్రశ్నార్థకంగ నిలిచింది

ఆ కళ్ళల్లోకి నిశితంగా చూసిన రాజేంద్ర అన్నాడు మీ కళ్ళకు బాష కూడ వచ్చా? అని

వాసంతి కళ్ళు వ సంతి ప్రమేయంలేకుండానే వాలిపోయాయి

అసలిలా చెప్పాలి? ఎలా మొదలుపెట్టాలి? తనలో తను అనుకుంటున్నట్లుగా రాజేంద్ర స్వరం మంద్రంగ పలికింది

వాసంతికి నవ్వొచ్చేసింది అయినా బయటికిరాకుండ బుగ్గల సొట్టల్లోకి అదిమేసింది

ఇంతలో రాజేంద్ర స్వరం మంద్ర గంభీరంగా వాసంతి కర్ణపుటాల్లోకి అక్షరంగ పలుకుగా భావంగ లయబద్ధంగా చేరటం ప్రారంభించింది

వాసంతిగారూ! రమ స్నేహితురాలుగా నాకు మీరు మూడు సంవత్సరాలుగా తెలుసు కాని నాకు మీరు ఎంతో ఆత్మీయురాలుగా హృదయబాంధవిగా కన్పిస్తారు బహుశః అది నా భావనే ననుకోండి అసలు మిమ్మలను తలుచుకుంటేనే చిత్రమైన బావంతో నా హృదయం స్పందిస్తుంది

మీ సమక్షంలో కూర్చోవాలని మనసు విప్ప మాట్లాడాలని యింకా యింకా మీ కిష్టమైతే నా జీవితంలో సగభాగాన్ని మీ కిచ్చేయాలని యిలా ఏదో ఏదో ఎన్నో అన్పిస్తాయి నా యీ భావాన్ని మీకు చెప్పాలని మీ అభిప్రాయాన్ని తెలుసుకోవాలని చాలరోజులనుండి ప్రయత్నిస్తున్నాను అది యిప్పటికి సాధ్యపడింది నిదానంగ ఆలోచించుకుని మీ సమాధానం చెప్తారుకదూ!

కొంచెంసేపటికి గాని ఒక స్వప్నావస్థనుండి ఒక అద్భుతాన్నుండి తేరుకున్నట్లు కాలేదు వాసంతికి

ఏమిటి? యితనంటున్నది? తన జీవితభాగస్వామిని కమ్మంటున్నాడా? అంగీకారం అడుగుతున్నాడా? అది నిజమా? ఆశ్చర్యంలో మునిగిపోయింది వాసంతి

ఒక్కనాడు కూడ తను అతనికి సన్నిహితంగ వెళ్ళలేదే! రమ కోసం వెళ్తే అతను తారసపడితే కూర్చోండి రమ లోపలుంది పిలుస్తానని లేదా రమను పిలవడమో చేసేవాడతను

ఐతే రాజేంద్ర హృదయంలో తన స్థానం యిలాంటిదా? తనను చూడగానే నవ్వే అతని చిరునవ్వు వెనక యింతటి గౌరవభావం వుందా?

ఇంతమంచి హృదయం ఉద్యోగం అందం హుందాతనం అన్నీవున్న యితడికి ఏ ఆడపిల్ల తల్లిదండ్రులైనా వేలుపోసి కాళ్ళు కడుగుతారు కాని తన ఆదర్శాలను ప్రక్కకు నెట్టి చూసినా తన తండ్రి ధనవంతుడుకాదు సామాన్య సంసారం నడుపుతున్న మధ్యతరగతి కుటుంబీకుడు కట్నాల నిచ్చేన నెక్కగల స్థితిలో లేడు వాసంతి మనసులో తమ ఆర్థిక పరిస్థితిని గురించిన ఆలోచన

కాని కాని మా నాన్నగారు కట్నం గొంతు కూడదీసుకుంది వాసంతి

ఇవ్వలేరు అంటారు మీ కుటుంబపరిస్థితి నాకు తెలియదా వాసంతి అసలు కట్నాల ప్రసక్తేలేదు కేవలం మీ అంగీకారం మాత్రమే అడిగాను మధ్యలో నే అందుకున్నాడు రాజేంద్ర

ఇలా అన్న కొంతమంది యువకులు తీరా సమయమొచ్చేటప్పటికి విషయాన్ని పెద్దవాళ్ళ మీదకు నెట్టివేసి ఆడ పిల్లల తల్లి దండ్రులను యిబ్బంది పెట్టిన సందర్భాలు గుర్తుకువచ్చాయి వాసంతికి

ఏమిటి ఆలోచిస్తున్నారు? నమ్మకం కలగటం లేదా? నేను నిజమే చెప్తున్నాను వాసంతీ! కట్నాల కోరల్లో చిక్కుకున్న ఆడపిల్లల వ్యథాభరిత జీవితాల గురించి నాకు తెలియదా? అందుకే నాకు నచ్చిన ఒక్క ఆడపిల్ల జీవితంలో నయినా కట్న సమస్యలేకుండా వివాహం జరగాలని కోరుకుంటున్నాను ఆచరిస్తానుకూడా మీ కిష్టమయితే మీ పెద్దవాళ్ళను సంప్రదిస్తాను మా యింట్లో నా యిష్టాన్ని ఎవరూ కాదనరు ఎంతో నిశ్చయంగా నచ్చచెప్తున్నట్లుగ అన్నాడు రాజేంద్ర

సిగ్గు బిడియం యిష్టం సంతోషం అన్నీ అన్నీ ఒకక్షణంపాటు వాసంతి ముఖంలో ప్రస్ఫుటించాయి

ఆ ఒక్కక్షణం కూడ రాజేంద్ర దృష్టిని దాటిపోలేదు మురిపెంగ చూసుకుంటున్న రాజేంద్రతో పెద్దవాళ్ళను సంప్రతించండి అనేసి కుర్చీలోంచి లేచింది వాసంతి

ఈ విషయం ఎన్నికి చెప్పాలి తొందర తపన ఉహూ అతనిద్వారానే తెలియాలి అప్పుడు ఎన్ని తన చెంపలునిమిరి అదృష్టవంతురాలివి వాసంతీ అనాలి ఎన్ని ముఖంలోని ఆ వెలుగు తను చూడాలి అంతే ఎలా యింటికి చేరిందో కూడా తెలియదు వాసంతికి

అలా రాజేంద్ర తన జీవితంలో భాగంపంచుకొమ్మని కోరింది పున్నమి వెన్నెలలో నే


తల్లంతటి ఎన్ని లభించింది ఈ వెన్నెల్లోనే

ప్రేమమూర్తయిన భర్త తోడు దొరికింది ఈ వెన్నెల్లోనే ఒక స్త్రీలోని మాతృత్వం తనను వాత్సల్యాపేక్షలతో ముంచెత్తితే

ఒక పురుషుని అనురాగం తనను పరవశింప చేస్తున్నది జీవితం ఎంతో చిన్నది ఆ జీవితంలో నే యితరుల జీవితాల్లో వెలుగును నింపి సంతోష పెట్టే సహృదయులెంతమందీ సమాజంలో?

ఎన్నిలాంటి స్త్రీలు రాజేంద్ర వంటి యువకులు అధికసంఖ్యలో ఉన్ననాడు యీ సమాజం శీతల వెండివెన్నెల వెలుగుజిలుగులలో ప్రకాశించే ప్రకృతిలా మెరిసిపోదూ? ఆహ్లాదకరంగా బాసించదూ?

సహస్ర కిరణాలతో పక్కపై పరుచుకున్న వెన్నెల తన గుండెల్లోనే పరుచుకున్నట్లయింది వాసంతికి మనసులోని వెన్నెల జీవితాన్ని పండిస్తుంటే వెలుగునిండిన కళ్ళతో ఆదమరచి నిద్రిస్తున్న భర్తను పిల్లలను ప్రేమగా ఆర్తితో చూసుకుంది వాసంతి




యువతా! కవితా!

మనిషి గురించి నాలుగు ముక్కలు...

మనిషి ఎంత గొప్పవాడు!–
దేవుడు యిచ్చిన జ్ఞానధనాన్ని
జీవిత బేంకులో వేసి పెంపొందించుకున్నాడు!...
జాతికి సరిపడ సుఖ శౌఖ్యాలు
జిగీషతో సాధించి, అనుభవిస్తున్నాడు!
మనిషి ఎంత స్వార్థపరుడు!!–
ధనాన్ని సృష్టించి దేవుణ్ని మించాడు!
మనిషికీ మనిషికీ అంతరం పెంచాడు....
నిధి కోసం ప్రతిగడ్డి తింటున్నాడు

నీతి, ధర్మం– నీళ్ల పాలు చేస్తున్నాడు!
మనిషి వింత రాక్షసుడు!!!–
దేశానికీ దేశానికీ తగాదా పెట్టి
ఆయుధాలు యిద్దరికీ అమ్ముకొంటున్నాడు!....
తన తోటి మానవులు కొట్టుకు చస్తుంటే
ఆ రక్తంతో డబ్బు చేసుకొంటున్నాడు!
మనిషి ఎంత మూర్ఖుడు!!!!–
తన యావత్ జాతి నాశనానికి సరిపడ
రసాయనిక ఆయుధాలు దాచుకొన్నాడు!....
భస్మాసురిడిలా– జ్ఞాన వరం పొంది, చివరికి తన
హస్తాలు తన నెత్తిన వేసుకోడు కదా!!

–అచ్చి రఘురామరెడ్డి



జీవనది!

బాల్యం 'వరద గోదారి'
యవ్వనం 'ఉత్తుంగగంగ'
వృద్ధాప్యం 'హిమమందాకిని'
మృత్యువు 'నిశ్చల తటాకం'
వెరసి జీవితం
ఒక 'జీవనది'!

–సోమయాజుల సోదరులు

మనిషీ!

భవిష్యత్తును తలచుకోకు
బాంబులా అదిరిపడతావు!
వర్తమానాన్ని నమ్మబోకు
అవినీతి అయస్కాంతంలో
చిక్కుకుపోతావు!
భూతకాలాన్ని పూహించకు
కొన్ని వందల మధురస్మృతులు
కోల్పోతావు!!

- వి. జయరామిరెడ్డి

ఒక్కటి చాలు

ఒక్క చేయి చాలు
అగాధంలోని మనిషిని
అంచున నిలబెట్టటానికి!
ఒక్క నవ్వు చాలు
చీకటి ముసిరిన జీవితంలో
చిరు జ్యోతుల్ని వెలిగించటానికి!
ఒక్క మాట చాలు
మోడు వారిన బ్రతుకుని
తిరిగి చిగురింప జేయటానికి!

–మంతెన విజయలక్ష్మి

నేను

కొండను కొట్టి
అశ్రు బంధువుల్ని
కలుపుకొని వస్తున్న
కన్నీటి కాలువని...!
నిన్ను ప్రవహించి
నేను ఘనీభవించి
మార్పు తీరం వేస్తున్న
తూర్పు మార్దంగికుని
భుజాలపై పరుచుకున్న
కాలువని...!

– భద్రాచలం శశితేజ్

దోపిడీ

నా వాళ్ళను దోపిడీచేసారు
- నన్ను వధువునుజేసి...
నా శ్రమను దోపిడీ చేసారు
-నన్ను ఇల్లాలినిజేసి...
నా మానాన్ని దోపిడీ చేసారు
- నన్ను వేశ్యనుచేసి...
నిన్న నన్ను ఆహుతి చేసారు
-వర కట్నాగ్నిలో...
నేడూ నన్ను ఆహుతి చేస్తున్నారు
కాని దానిపేరుమాత్రం మార్చారు
అదే 'సతిచితి మంటలు' !!

-సత్య

అర్హత

సమాజపు అడవిలో
ఉద్యోగపు పులిని
వేటాడ్డానికి
డిగ్రీ తుపాకి చేతబట్టి
అర్హతల బుల్లెట్స్ నింపి
నడుస్తుంటే
పక్కవాడి చేతిలో
రికమండేషన్ బాంబు
పేలింది నా గుండెలో!

– కోతవరపు వెంకట రమణమూర్తి

సీరియల్

ఆ అమ్మాయికి పెళ్ళవుతుందా?



కె. గోదావరి శర్మ

(గత సంచిక తరువాయి)

ఆ అమ్మాయి పేరు ఇందిర సుబ్రహ్మణ్యం గారి చెల్లెలే ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్మెస్సి చదువుతూంది ప్రస్తుతం అక్కడ విద్యార్థులు సమ్మె చేస్తున్నారు కాబట్టి కొన్నాళ్ళు అన్నయ్యా వదినా దగ్గర ఉండిపోదామని వచ్చింది ఇంకా పెళ్ళికాలేదు

ఈ వివరాలన్నీ రవి పాపల దగ్గర సేకరించాడు కృష్ణ రవి పాప సుబ్రహ్మణ్యంగారి ఎల్లలు ఇద్దరూ కాన్వెంటులో చదువుకుంటున్నారు సుబ్రహ్మణ్యం ఒక పెద్ద మందుల కంపెనీకి రిప్రజెంటేటివ్ చాలా స్టయిలిష్‌గా ఉంటాడు ముచ్చటైన సంసారం వాళ్ళది ఇద్దరు ఎల్లల్నీ ఎంతో జాగ్రత్తగా పెంచుతుంది భార్య పద్మావతీదేవి ఆవిడా మంచి సంస్కారవంతురాలే అనుకుంటాడు కృష్ణ ఎల్లల్ని చూసి బహుశా భర్త కంటే ఆవిడే తెలివైనది సుబ్రహ్మణ్యంకి తన కంపెనీ మందుల అమ్మకంలో తప్ప ఇతర విషయాల్లో లోకజ్ఞానం కాస్త తక్కువ ఇంటి విషయాలు పద్మావతే చాలవరకు చూసుకుంటుంది వాళ్ళందరికీ డాక్టర్ అంకుల్ అంటే అభిమానమే

రోజులు గడుస్తూంటే ఆ అమ్మాయి వైపు ఆకర్షణ పెరుగుతూంది కృష్ణలో మేడ మెట్లు ఎక్కేటప్పుడూ దిగేటప్పుడూ వరండాలోకి చూస్తాడు ఆమె కనిపిస్తుందేమోనని ఆ కళ్ళని మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తుంది కలవరేకుల్లా విరిసిన ఆ కళ్ళు ఆ అమ్మాయి కూడా అలాగే చూస్తుంది ఆశ్చర్యంగా తన వివరాలు కూడా తెలిసే ఉంటాయి డాక్టరనీ ఇంకా పెళ్ళి కాలేదనీ ఒకటి రెండుసార్లు పలకరిద్దామనుకున్నాడు గాని ఏం మాట్లాడాలో తెలియక తల వంచుకుని వెళ్ళిపోయాడు

గదిలో పడుకుని చదువుకుంటూంటే హఠాత్తుగా ఆ కళ్ళు గుర్తొస్తాయి నక్షత్రాల్లా అంత మెరుపు ఎలా వచ్చిందో ఆ కళ్ళకి చదువు మానేసి పైకప్పుకేసి చూస్తూ కాలం గడిపేస్తాడు మొదలూ కొసా లేని ఆలోచనలతో

* * *

ఆ రోజు మధ్యాహ్నం దాదాపు మూడున్నర అవుతూంది సమయం ఎక్కడికీ బయటికి వెళ్ళకుండా గదిలోనే ఉండి ఏదో చదువుకుంటున్నాడు కృష్ణ గుమ్మం దగ్గర అలికిడైతే పుస్తకంలోంచి తలెత్తి చూశాడు ఇందిర దిగువ తిరుపతిలో గోవిందరాజస్వామి పోజులో పడుక్కున్న వాడల్లా కంగారుగా లేచి నిల్చున్నాడు కృష్ణ - లుంగీ సర్దుకుంటూ

ఇందిర తలంటి పోసుకుంది వదులుగా ఉన్న జుట్టు ఇంకా జడ వేసుకోలేదు వెనక తెల్ల రిబ్బనుతో బందించి ఉంచింది నుదుట ఎర్రటి తిలకం వెలిగిపోతూంది కళ్ళకి సన్నగా కాటుక పెట్టుకుంది ఆ కాటుక కళ్ళ అందాన్ని అండర్ లైన్ చేసి చూపిస్తుంది చూపరుల దృష్టి ఆ అందాన్ని మిస్ అవకుండా! పలచటి పట్టు చీర లేత పసుపు పచ్చ రంగులో ఉంది ఆమె ఒంటి రంగుకి బాగా నప్పింది జీరాడుతున్న కుచ్చిళ్ళ క్రింద పాదాలు కోమలంగా తెల్లగా ముద్దొస్తూ ఉన్నాయి మొత్తంమీద మనిషిలో ఏదో సౌకుమార్యం లాలిత్యం ఉన్నాయి ఒక్క కళ్ళు తప్ప ఇంకేమీ బలంగా లేవు మనసు కూడా సున్నితమేమో తెలియదు

రండి రండి అన్నాడు కొంచెం తేరుకుని అంతకు ముందే ఆమె లోపలికి వచ్చేసింది

ఏం లేదు ఊరికే ఏం తోచడం లేదు మీకు తెలుగు సాహిత్యంలో బాగా ఇంట్రస్ట్ అని వదిన చెప్పింది మంచి పుస్తకాలు ఉన్నాయటగా మీ దగ్గర? చొరవగా ఆ అమ్మాయి బాగా పరిచయం ఉన్నదానిలా మాట్లాడుతుంటే కృష్ణకి మాత్రం మాట తడబడింది

ఆఁ ఏవో కొన్ని ఉన్నాయి కావాలా? ఏం తీసుకెళ్తారు? అన్నాడు షెల్పుకేసి చూస్తూ

ఆమె నవ్వుతూ అతని వైపే చూస్తుంది కృష్ణకి ఇబ్బందిగా ఉంది తనని అల్లరి చెయ్యడానికి వచ్చిందా ఏమిటి ఈ ఎల్ల? ఊరికే అలా నవ్వుతుందేమిటి? అంతలేసి కళ్ళు పెట్టుకుని? ఏమిటి ఆ అమ్మాయి ఉద్దేశ్యం? చెప్పండి అన్నాడు షెల్పు దగ్గరికి వెళ్తూ కూచోండి అన్నాడు హఠాత్తుగా

ఆమె కూర్చోలేదు లత నావెల్స్ ఏమైనా ఉన్నాయా? అంది- నవ్వటం సభ్యత కాదని పైట చెంగు నోటికి అడ్డం పెట్టుకుంటూ

సారీ నేను నావెల్స్ ఎక్కువగా చదవనండీ కవిత్వం మాత్రం ఉంటుంది కొంత అన్నాడు

ఆహాఁ పోనీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారి పద్యాలు ఉన్నాయా?

ఊహూఁ ప్రస్తుతం లేవు! ఉండేవి ఎవరో తీసుకెళ్ళేరు పోనీ కృష్ణశాస్త్రి చదువుతారా? కృష్ణపక్షం పల్లకీ ఉన్నాయి

ఇందిర ఇబ్బందిగా చూసింది కృష్ణశాస్త్రిగారి పద్యాలు నాకు బోధపడవండీ ఏదో హై లాంగ్వేజ్ రాస్తాడు అందరూ బాగా రాస్తాడంటారు గాని ఏమిటో నాకు అంత భాష రాదు అంది ఆ అమ్మాయి అలా చెప్తుంటే ఆ ముఖం ఎంతో ముచ్చటగా కనిపించింది కృష్ణకి

పోనీలెండి పర్వాలేదు అన్నాడు అనాలోచితంగా

విచిత్రంగా చూసింది ఇందిర మళ్ళీ కంగారుపడ్డాడు కృష్ణ మరోసారి షెల్ఫ్ చూసి పోనీ ముళ్ళపూడి వెంకటరమణ కథలు చదువుతారా అన్నాడు

ఓ ఇవ్వండి ముళ్ళపూడి అంటే చాలా ఇష్టం నాకు అంది ఉత్సాహంగా అమ్మయ్య అనుకున్నాడు కృష్ణ రాధాగోపాలం కథలు కానుక మరికొన్ని కథలు తీసి ఇచ్చాడు

ఇవి నేను చదివేశానండీ! పోన్లెండి మళ్ళీ చదువుతాను ఎన్నిసార్లు చదివినా బావుంటాయి ముళ్ళపూడి కథలు అంది థాంక్స్ అని చిరునవ్వుతో తలూపి వెళ్ళిపోయింది

ఆమె వెళ్ళిపోతూంటే ఆమె తలంటుకున్న షాంపూ వాసన అతడి ముఖాన్ని చుట్టుముట్టి అతణ్ణి ఉక్కిరిబిక్కిరి చేసింది

* * *

ఆ రోజు ఆదివారం నిజానికి కృష్ణకి ఆదివారానికీ మిగతా వారాలకీ పెద్ద తేడా ఏమీ లేదు కాని ఆదివారం అనేసరికి ఆటవిడుపు అనీ ఆలస్యంగా

జరిగిన కథ- 11 విశాఖపట్నంలో వున్న కృష్ణ తన స్నేహితుడు ప్రసాద్ సహాయంతో ఖమ్మంలోని శైలజకు ప్రేమలేఖ వ్రాస్తాడు శైలజ అన్నయ్య కృష్ణను, కలిసి వెళ్తాడు తండ్రి ఆరోగ్యం సరిగా లేదని తెలిసి వాళ్ళ వూరు వెళ్ళి తిరిగి వచ్చిన అనంతరం స్నేహితులిద్దరూ కలిసి ఖమ్మం వెళ్ళి శైలజ అభిప్రాయాన్ని తెలుసుకున్న కృష్ణ ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోతాడు ఆఖరికి తనను మరచి పొమ్మంటూ శైలజకి లేఖ వ్రాస్తాడు కాని ఆమె జ్ఞాపకాలనుంచి బయటపడలేకపోతాడు



బద్ధకంగా మంచం మీదే దొర్లుతూంటే పరుగెత్తుకొచ్చారు పిల్లలిద్దరూ

అంకుల్ అంకుల్ ఏంటీ ఇంకా నిద్ర లేవలేదా? లెండి లెండి మేం అంతా జూకి వెళ్తున్నాం అన్నారు

మీరూ రావాలి అంకుల్ మమ్మీ చెప్పింది మిమ్మల్ని స్నానం చేసి రెడీగా ఉండమంది అన్నాడు రవి

జూకా? ఎందుకూ? అన్నాడు కృష్ణ

ఎల్లలిద్దరూ అదోలా చూశారు ఈ మాత్రం తెలీదా డాక్టర్ అంకుల్‌కి అని ఎందుకేమిటి అక్కడ బోల్డు సింహాలు పులులు ఏనుగులు ఉంటాయిగా! చూడడానికి అంది పాప

అప్పుడు బోధపడింది కృష్ణ కి ఆదివారం కాబట్టి వీళ్లంతా చిన్న పిక్నిక్ వేసుకుంటున్నారన్న మాట నేనెందుకూ అయితే అన్నాడు

ఊహూ! రావాలి మమ్మీ చెప్పింది మేం అంతా వెళ్తున్నాం మమ్మీ డాడీ ఇందిరత్తా పాప చెప్పుకు పోతోంది

ఇందిర పేరు కృష్ణని మొహమాట పెట్టేసింది వెళితే బాగుంటుంది ఆ అమ్మాయితో ఏమైనా మాట్లాడవచ్చు కనీసం చూస్తూ వుండవచ్చు చాలాసేపు ఆ కళ్ల వంక ఎక్స్‌కర్షన్లు పార్టీలు ఇలాంటివే మనుషులూ మనసులూ కలవడానికి మంచి వాతావరణం కల్పిస్తాయి ఓ యస్ అయిదు నిముషాల్లో రెడీ అయిపోతాను నేను అన్నాడు కృష్ణ ఉత్సాహం తెచ్చిపెట్టుకుని ఎల్లలిద్దరి ముఖాలూ చేటంత అయాయి డాక్టర్ అంకుల్ రావడానికి ఒప్పుకున్నారని వాళ్ల మమ్మీకి చెప్పడానికి మెట్లు దిగి వెళ్లిపోయారు

స్నానం చేస్తుంటే ఓ విషయం హఠాత్తుగా గుర్తొచ్చింది కృష్ణకి గత వారం రోజుల్లో ఒక్కసారి కూడా శైలజ జ్ఞాపకానికి రాలేదు! స్నానం మరిచిపోయి ఉదాసీనంగా ఆలోచిస్తూ నిలబడిపోయాడు కృష్ణ

* * *

అందరూ ఎటీ బస్‌లో ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకి చేరుకున్నారు టికెట్స్ తీసుకొని లోపలికి ప్రవేశించారు

అదో వేరే ప్రపంచం ఆకుపచ్చని మరో ప్రపంచం విశాలమైన కొండ ప్రాంతంలో ఈ పార్కుని అభివృద్ధి చేస్తున్నారు జంతు సమ్మర్ధం జనసమ్మర్ధం ఇంకా తక్కువగానే ఉంది అందుకే ఇంకా సహజమయిన ప్రకృతి సౌందర్యం ఇంకా ఫెన్సింగ్ దూకి బయటికి పారిపోలేదు క్రమంగా కొన్ని సంవత్సరాల్లో నగరంలోని కృత్రిమత్వం అంతా ఇక్కడికీ దిగుమతి కావచ్చు ప్రస్తుతం బోనులు చెరువులు ఎంక్లోజర్స్ అక్కడక్కడా మాత్రం ఉన్నాయి జంతు ప్రమాదం లేని అడివిలో తిరుగుతున్నట్టు ఉంటుంది అక్కడ వింత వింత స్పెసిమెన్స్ ఇప్పుడిప్పుడే తెప్పిస్తున్నారు

కాస్త శుభ్రంగా ఉన్న చోటు చూసి పరదా పరిచి కూర్చున్నారు పిల్లలిద్దరూ అప్పుడే దగ్గరగా ఉన్న బోనుల దగ్గరకెళ్లి జంతువులని చూస్తున్నారు పెద్దవాళ్ళు నలుగురూ కూర్చున్నారు కొంతసేపు రెస్ట్ తీసుకుని తర్వాత వెళ్లి అన్నీ తాపీగా చూద్దాం అన్నాడు సుబ్రహ్మణ్యం

టేప్‌రికార్డర్ ఆన్ చేశాడు

ఇందిర వాళ్ళ వదినగారి పక్కనే కూచుంది ఇంటి దగ్గర బయలుదేరినప్పటి నుంచీ కృష్ణ మనసు పట్టలేకుండా ఉన్నాడు జాగ్రత్తగా ఉండాలి వెధవ్వేషాలు వెయ్యకుండా తనని వాళ్ళు మర్యాద కోసం ఎలిస్తే తను ఆ మర్యాద నిలబెట్టుకోవద్దూ, కాని ఇందిర వైపు చూసినప్పుడల్లా మనసు వశం తప్పుతూంది

ఇందిర ఆకుపచ్చ టిర్లిన్ చీర కట్టుకుంది చెవులకి ఆకుపచ్చటి జూకాలు పొడుగాటి జడలో కనకాంబరాలు నుదుట ఎర్రగా వెలుగుతూ తిలకం బొట్టు ఇక కాటుక దిద్దిన ఆ కళ్ళు చూస్తే గుండె ఉన్న చోట ఉండక ఉరుకుతూంది ముందుకు ఈ ఆకుపచ్చటి స్వర్గంలోకి ఆకు పచ్చటి చీర కట్టుకుని వనలక్ష్మిలా రావాలని ఎలా తోచిందో! ముందు అనుకునే ఆ చీర కట్టుకుందో లేక అప్రయత్నంగా అలా కుదిరిందో! ఏమైనా ఆ ఔచిత్యానికి కృష్ణ ముగ్ధుడయ్యాడు అసలు ఇందిర ఇలాంటి చోటే ఉండాలన్నట్టు ఈ చెట్లూ చేమలూ వీటన్నిటికీ ఇందిర వల్లే ఇంత కళ వచ్చినట్టూ అనిపించింది కృష్ణకి

తను ఇందిరని రెప్ప వెయ్యకుండా చూడడం పద్మావతి చూస్తూందని గమనించి తల వంచుకున్నాడు కృష్ణ

నగిరెట్లు మీరొక్కరే అలా కాల్చకపోతే మా తమ్ముడికీ ఆఫర్ చెయ్యకూడదూ? అందావిడ బర్తతో

ఆ మాటకి మిగతా ముగ్గురూ ఆశ్చర్యపోయారు

మీ తమ్ముడెవరు? అన్నాడు సుబ్రహ్మణ్యం

కృష్ణమోహన్‌గారే మా డాక్టర్ తమ్ముడు అంది పద్మావతి చనువుగా

ఇందిర వదినగారి వంక చూసింది మీ వరస నాకేం నచ్చలేదన్నట్టుగా కృష్ణ మాత్రం మనసులోనే ఆవిడకి థాంక్స్ చెప్పుకుని కృతజ్ఞతాపూర్వకంగా ఆమె వైపు చూశాడు పద్మావతి భావగర్భితంగా చిరునవ్వు నవ్వింది ఈ వరసన మరికొన్ని సంఘటనలు జరిగితే బాగుండుననుకున్నాడు కృష్ణ మనసులో మాట తెలుసుకుని ఈ మాత్రం మాట సాయం చేసే అక్కయ్యగారుంటే ఇంకేం కావాలి అనుకున్నాడు

పేకాట ఆడదామా అన్నాడు సుబ్రహ్మణ్యం

ఇందిర ఆసక్తి చూపించలేదు మీరు ముగ్గురూ ఆడండి నేను చూస్తాను అంది

ఇందిర అలా అనడంతో కృష్ణకీ ఉత్సాహం తగ్గింది అది గమనించి పద్మావతి ఇప్పుడొద్దు భోజనాలయ్యాక మధ్యాహ్నం ఆడుకుదాంలెండి అంది

ఎందుకో ఉత్సాహంగా కనిపించడంలేదు అన్నాడు కృష్ణ ధైర్యం చేసి ఇందిరనుద్దేశించి

ఇందిర మొహమాటంగా నవ్వింది

అదేం లేదండీ! ఊరికే కూర్చుంటే బోరుకొడుతుంది అలా తిరిగొస్తే బాగుండును అంది

మీరిద్దరూ వెళ్లి రండి అంది పద్మావతి వెంటనే మేం కూచుంటాం

పదండి అన్నాడు కృష్ణ అవకాశం జారిపోకుండా ఇందిర ఎక్కడ రానంటుందో అని భయపడ్డాడు కాని ఇందిర వదినగారి వంక సాభిప్రాయంగా చూసి లేచింది ఇద్దరూ పచ్చటి చెట్లలోకి కనుమరుగై పోయేదాకా వాళ్ళనే చూస్తూంది పద్మావతి

ఒక్కొక్క ఎంక్లోజర్ దగ్గరా ఆగుతూ జంతువుల్నీ పక్షుల్నీ చూస్తూ మౌనంగా నడుస్తున్నారు కృష్ణ ఇందిర కొద్ది సేపట్లోనే ఇందిర మంచి ఫార్మ్‌లోకి వచ్చేసింది చిన్న పిల్లలాగా ఉత్సాహంగా తిరగడం మొదలుపెట్టింది సింహం గర్జిస్తూ నాలుగడుగులు ఇటు వేస్తే కళ్ళు పెద్దవి చేసి భయపడింది మొసలి కడుపు చుట్టూ తొండలంతేసి వున్న మొసలి పిల్లల్ని చూసి కళ్ళు పెద్దవి చేసి ఆశ్చర్యపడింది తెల్ల నెమలివయ్యారంగా అటూ ఇటూ తిరుగుతూ అడుగులు వేస్తూంటే చూసి కళ్ళు పెద్దవి చేసి ఆనందించింది కొండచిలువ బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ ఉంటే ఈ అమ్మాయి ఒళ్ళు జలదరించినట్టు ఆ పెద కళ్ళే చెప్పాయి కుందేలు ఒకటి కాలికి దెబ్బ తగిలి కాలు ఈడుస్తూ నడుస్తూ ఉంటే ఆ పెద్ద కళ్ళ నిండా సానుభూతే ఆ కళ్ళనే పరికిస్తున్న కృష్ణకి ఆ పిల్ల మీద చెప్పలేని మమకారం కలిగింది ఎంత మార్దవం ఎంత ఆర్ద్రత ఉన్నాయి ఈ పిల్ల గుండెలో! ఒక్కసారి ఇందిరని కౌగిలిలో పొదవుకుని ఆ కళ్ళని సుతి మెత్తగా చుంబించాలనిపించింది బలవంతాన నిగ్రహించుకున్నాడు ఆ కోరికని

లేళ్ళున్న పంజరం దగ్గరకెళ్లి ఆశ్చర్యంగా చూస్తూ నిలబడి పోయింది ఇందిర కృష్ణ ఆమెకు దగ్గరగా వెళ్లి పోటీపడుతున్నారా? అన్నాడు

ఏమిటీ? అంది ఇందిర అమాయకంగా

ఆ లేడి కళ్ళు పెద్దవా మీ కళ్ళు పెద్దవా అని చూసుకుంటున్నారా? నవ్వుతూ అన్నాడు కృష్ణ

ఇందిర సిగ్గుపడింది అదేం లేదు అలా అంటారు గాని మనుషులకి అంతేసి కళ్ళుంటాయేమిటి? చూడండి ఎంత పెద్దవో! అంది లేడికేసి చూస్తూ ఆశ్చర్యంగా ఆ ఆశ్చర్యంలో ఆమె కళ్ళు మరింత పెద్దవయ్యాయి

ఎందుకుండవూ? మీ కళ్ళు అంతకన్నా అందంగా అమాయకంగా లేవూ? అనాలనుకున్నాడు కృష్ణ కాని అనలేదు సాహసించలేదు కొంతసేపుండి అన్నాడు లేడి కళ్ళు లేడి నడక లేడి పరుగు అందుకే ఇంగ్లీషువాడు ఆడదాన్ని లేడీ! అని పిలిచాడు

ఇందిర నవ్వింది కృష్ణ ముచ్చటపడ్డాడు ఆ నవ్వు చూసి

ఉన్నట్టుండి అంది ఇందిర మా వదిన కావాలనే మనిద్దర్నీ ఇలా ఒంటరిగా పంపించింది తెలుసా?

కృష్ణ గతుక్కుమన్నాడు అంటే ఈ అమ్మాయి తను అనుకుంటున్నంత అమాయకురాలు కాదన్న మాట ఆమె వంకే చూస్తూ ఉండిపోయాడు కృష్ణ

జూ మధ్యలో చిన్న కేంటీన్ ఒకటి ఉంది కాఫీ




మనిషికో జబ్బు మహిలో సుమతీ అన్నట్టు డైలాగులు చెప్పే ముందు ఒక్కొక్క నటుడు ఒక్కొక్క పద్ధతి ఆచరిస్తుంటారట

బచ్చన్ శ్రీదేవిల డైలాగుల తీరు

టి వి సీరియల్స్‌లో సైతం రాణిస్తున్న ఓంపురి పాయసం దగ్గర పెట్టుకుంటాడట అది సేవిస్తేనే గాని డైలాగులు పలికించలేడట లంబూజీ (అమితాబ్‌బచ్చన్) ని ఈ విషయమై ప్రస్తావించినప్పుడు ఒక నవ్వు నవ్వి షూటింగ్ సమయంలో ఆ సీక్వెన్స్‌కు ఏ డైలాగ్ సరిపోతుందో చూసుకొని అదే చెప్తుంటాడట దీనికి దర్శకులు కూడా కాంప్లిమెంట్లు యిస్తుంటారట ఇవ్వకపోతే ఐరతే సంగతులన్నాడేమో!

ఇక గ్లామర్ క్వీన్ శ్రీదేవి మాత్రం ఎంచక్కా సోఫాలో కాలు మీద కాలేసుకొని కూర్చొని అయిదు నిముషాలు డైలాగులు బట్టీ పెడుతుందట ఈ విధంగా డైలాగులు చెప్పటానికి తంటాలు పడుతుంటారట పాపం!



పై నున్న బొమ్మ చూశారా? అదేమిటో ఊహించి చమత్కారంగా రాయండి. తమాషాగా వున్న వూహలను పంపిన వారి పేర్లతో వేస్తాము. వారికా వీక్లీ బహుమతిగా పంపిస్తాం - కార్డు మీదనే రాయండి!

తాగుదామా అంది ఇందిర

ఊ! అందరం కలిసి తాగితే బాగుంటుందేమో అన్నాడు కృష్ణ

ముందు మనం తాగి తర్వాత వాళ్ళని పంపిద్దాంలెండి అంటూ కేంటీన్‌లోకి దారితీసింది ఇందిర కృష్ణ అనుసరించాడు

చుట్టూ చెట్ల ఆకుల గలగలలు పక్షుల కిలకిలలు మనుషుల మాటలు జంతువుల అరుపులు అప్పుడప్పుడు ఏనుగు ఘీంకారం పులి గాండ్రింపు సింహ గర్జన వాతావరణం మంచి విచిత్రంగా ఉంది బయట ఎండ తీవ్రంగానే ఉన్నా చెట్ల నీడల మూలంగా చల్లగానే ఉంది

కాఫీకి ఆర్డరిచ్చి అంది ఇందిర

ఏమిటి డాక్టరుగారూ విశేషాలు? చెప్పండి

కృష్ణ నీళ్ళు నమిలేడు ఏముంటాయండీ? ఇబ్బందిగా ఆమె వైపు చూశాడు

సరే మీరు ఏమీ మాట్లాడకపోతే నేనే మాట్లాడతాను మీరు పెళ్ళెప్పుడు చేసుకుంటారు?

కృష్ణ తడబడ్డాడు ఇదేమిటీ ఇలా అడిగేస్తోంది ఈ పిల్ల!

చేసుకుంటాను ఎవరైనా మంచి అమ్మాయి తటస్థపడితే అన్నాడు ఈ అమ్మాయి తన మనసు తెలుసుకోవడానికి ఇలా పరీక్షిస్తోందా అనిపించింది

ఇంతవరకు మంచి అమ్మాయి ఎవరూ తటస్థపడలేదా?

కృష్ణకి శైలజ గుర్తుకు వచ్చింది వంగి పెరుగు వడ్డిస్తూ ఆప్యాయంగా ఆమె చూసిన చూపు గుర్తొచ్చింది అతని ముఖం ఉదాసీనంగా మారిపోయింది

ఏమండీ ఎవర్నీ ప్రేమించలేదా మీరింతవరకు? మళ్ళీ ప్రశ్నించింది ఇందిర

కృష్ణ తల వంచుకున్నాడు ప్రయత్నించాను పరిస్థితులు కలిసి రాలేదు అన్నాడు

కాఫీ వచ్చింది ఇద్దరూ మౌనంగా సిప్ చేస్తున్నారు

మా వదినకి మీ మీద మంచి ఇంప్రెషన్ అంది ఇందిర హఠాత్తుగా

కృష్ణ తలెత్తి చూశాడు మరి మీకు? గబుక్కున అడిగేశాడు తర్వాత తొందరపడ్డానేమో అనుకున్నాడు

ఇందిర కొద్దిసేపు మాట్లాడలేదు నేను ఇప్పటినుంచీ పెళ్ళి చేసుకోను ఎమ్మెస్సీ తర్వాత రిసెర్చి చెయ్యాలనుంది నాకు అని ఆగి ఏం పెళ్ళి లేకుండా బతకలేదా ఆడది? అంది కోపంగా

కృష్ణ అయోమయంగా చూశాడు ఆమె కళ్ళలోకి చూడడానికి భయం వేసింది

ఇందిర సర్దుకుని సారీ లేవండి వెళ్దాం అంది బిల్లు చెల్లించి బయటపడ్డారు ఇద్దరూ

మధ్యాహ్నం అంతా అందరూ కలిసి మళ్ళీ జూ అంతా తిరిగారు కారియర్లు విప్పుకుని తెచ్చుకున్నవన్నీ తిన్నారు ఎల్లలిదరి ఉత్సాహానికీ మితిలేదు పద్మావతి వీళ్ళిదరి ముఖావాన్ని గమనించింది కాని ఏమీ ప్రశ్నించలేదు సుబ్రహ్మణ్యంకి ఇలాంటివేమీ తెలియవు

కొంతసేపు పెద్దవాళ్ళు నలుగురూ పేకాట ఆడేరు ఇందిర త్వరగా మళ్ళీ మామూలు మూడ్‌లోకి వచ్చేసింది ఏవో జోకులు వేసుకున్నారు వదినా ఆడబడుచూ కృష్ణ మాత్రం వాళ్ల మాటల్లో ఆటల్లో హృదయపూర్వకంగా పాల్గొనలేకపోయాడు

సాయంత్రం అవుతూంటే అన్నీ సర్దేసి ఇంటిముఖం పట్టారు పిల్లలూ పెద్దవాళ్ళూ కూడా అప్పటికి బాగా అలసిపోయారు (ఇంకావుంది)

నవ్వు నాలుగందాల ఆరోగ్యం

లీవ్ లెటర్

మేము అయిదవతరగతి చదువుతుండగా మా మాస్టరు ఒకరోజు క్లాస్‌లో "ఎవరైనా స్కూలు మానితే ముందుగా శెలవు చీటి పంపాలి అలా పంపకపోతే 50 పై ఫైన్" కట్టాలి అన్నారు

అప్పట్లో 50 పై ఫైన్ అంటే మాకు అయిదురూపాయలలాగ వుండేది ఒకరోజు మా ఫ్రెండ్ శెలవు పెట్టింది నా చేతికి శెలవు చీటి ఇచ్చింది నేను దానిని అలాగేతెచ్చి మా మాస్టారుకి ఇచ్చాను ఆయన అది చదువుతూ నవ్వటం ప్రారంభించారు నన్ను పిలిచి ఆ చీటీ గట్టిగాపైకి చదవమన్నారు

అయిదవతరగతి మాస్టారుగార్కి విరోచనములు కావున నాకు ఈరోజు శెలవు ఇప్పించప్రార్థన


ఇట్లు,
అమ్మలు

అది విని క్లాసంతా ఘొల్లుమన్నారు

- కె లక్ష్మి

* * *

ఒక ఇంట్లో పెళ్ళి జరుగుతోంది గ్రామఫోనులో రికార్డ్సు వేస్తున్నారు వచ్చిన బందువులలో ఒకరు ఆ ప్రక్కనే వెల్లికలా పడుకొని హాయిగా పాటలు వింటున్నాడు ఈ లోపల పాటలు ఆగిపోతే ఎలక్ట్రీషియన్ వచ్చి రికార్డ్‌ని రివర్స్ చేసి మళ్ళీ



పాటలు పెట్టి వెళ్ళిపోయాడు ఆ బందువు వెంటనే బోర్లా పడుకొని పాటలు వినసాగాడు ఇది గమనించిన ఇతర బంధువులు అతని ప్రవర్తన గురించి అడిగారు దాని కతను ఏముంది రికార్డు రివర్స్ చేశాడు నేనూ రివర్స్ అయ్యాను అంతే అన్నాడు ఆ మాటలకి అక్కడి వాతావరణం నవ్వులతో నిండిపోయింది

–పులిజాల రవీందర్‌రావు

కుతుబ్ మినార్

మేం పదోతరగతి చదివే రోజుల్లో "అబ్దుల్ ఖాన్" అనే ముస్లిమ్ మిత్రుడుండేవాడు అతను ఎక్కడ వుంటే అక్కడ హాస్యం వెల్లి విరిసేది అతనిది మా క్లాసే వాడంటే మా క్లాసు మాస్టారితో సహా అందరికీ అభిమానమే ఓరోజు హిస్టరీ మాస్టారు పాఠం చెబుతూ మధ్యలో మావాణ్ణి పిలిచి "కుతుబ్ మినార్" ఎవరు కట్టించార్రా అని అడిగారు అందుకు సమాధానంగా మావాడు "మా మామయ్య సార్" అన్నాడు మేమందరం అయోమయంలో పడిపోయాం వెంటనే మా మాస్టారికి ఏదో స్ఫురించి గట్టిగా నవ్వేశారు మాస్టారు ఎందుకు నవ్వారో తెలియలేదు అసలే మేం అయోమయంలో ఉన్నాం ఇక టెన్షన్ భరించలేక వాణ్ణి అడిగాం

"ఏంటిరా! అలా చెప్పావ్" అని

అందుకు వాడు "కుతుబ్ మినార్‌ని కులి కుతుబ్ షా" కట్టించాడని తెలుసురా! మా మామయ్య పేరు కూడా అదే అందుకే అలా చెప్పా అన్నాడు

దాంతో మేము కూడా నవ్వకుండా వుండలేకపోయాం

ఆ సంఘటన తలుచ కుంటే మాకు ఇప్పటికీ నవ్వొస్తుంది

-టి ఋషి కృష్ణమోహన్

టింకాయలు

అవి నేను ఎస్ ఎస్ ఎల్ సి చదువుకొనే రోజులు మా అన్నయ్య ఒక బస్ కంపెనీలో మేనేజర్ గా పని చేస్తుండే వాడు ఒకనాడేమయిందంటే ఆ రోజు మద్యాహ్నం 2 గం లు కావస్తుంది మా అన్నయ్య అంతకు క్రితమే (ఇంటికి వచ్చి భోంచేసి పడుకొన్నాడు అపుడే బస్ ఓనర్ గారి పనివాడు ఎండలో అదరాబాదరగా పరుగెత్తు కొచ్చినట్టుగా ఆయాసపడుతూ మా వాకిట్లోకి వచ్చి అమ్మా అయ్యగారు వున్నారా? పెద్దయ్యగారు వెంటనే రమ్మన్నారు ఆఫీసు దగ్గర బస్‌లో టింకాయిలు వచ్చినాయట చెప్పమన్నారు అని చెప్పి వెళ్ళాడు వాడి మాటలకు మెళకువతో వున్న మా అన్నయ్య గబాలున లేచి వచ్చి పద వస్తున్నానని చెప్పి వాడిని పంపి వెనుకనే వెళ్ళాడు

ఓనర్ గారింటికి వెళ్తే అయన ఆఫీసు దగ్గర బస్‌లో టింకాయలు వచ్చాయని పనివాడు (సుబ్బుడు) చెప్పాడు నువ్వు వెంటనే వెళ్ళి కాయలన్నిటిని గోతాములో కట్టించి ఇంటికి పంపు అని చెప్పి 2 గోతాలు ఇచ్చి పనివాడిని మా అన్నయ్యను పంపాడు తీరా మా అన్నయ్య ఆపీసుకు వెళ్ళి చూస్తే టింకాయలుకాని బస్సుగాని ఏదీలేదు టెలిఫోన్ దగ్గర మాత్రం కూర్చుని వున్న ముగు రు ఆఫీసు వాళ్ళు మా అన్నయ్యను చూడగానే, లేచి వచ్చి సార్ మీకు హైదరాబాద్ నుంచి ట్రంకాల్ వచ్చింది వెంటనే పనివాడిని పంపాము



అని చెప్పారు ట్రంకాల్ కు బదులు టింకాయలు అని చెప్పిన సుబ్బుడిని చూచి మా అన్నయ్య, పగలబడి నవ్వాడు పనివాడిని వాడి చేతిలో వున్న గోతాలని ప్రశ్నార్థకంగా చూస్తున్న ఆఫీసు వాళ్ళకు మా అన్నయ్య జరిగినది చెప్పేసరికి వాళ్ళు వాళ్ళతో బాటు అయోమయంగా చూస్తున్న సుబ్బుడు పొట్ట చెక్కలయ్యేట్టు నవ్వారు

– పి విజయలక్ష్మి

వారఫలం

2-6-1989 శుక్రవారం మొదలు
8-6-1989 గురువారం వరకు

మేషం వ్యాపారం చేసేవారైతే సర్వానుకూల దినాలే చిత్రరంగాన ప్రవేశించాలని ఉబలాట పడుతారా? మేలే పంపిణీదారులా? లాభదాయకం చిత్ర నిర్మాతలా! కొంచెం ఆగి ముందడుగు వేయండి స్త్రీలకు వృత్తి యందు అనుకూలత అప్పులవారి బెడద తగ్గటం సుఖ శాంతులు రాజకీయవాదులకు అనుకూలం

వృషభం గ్రహానుకూల్యతలేదు గాని పెద్దగా యిబ్బంది రాదు రాజకీయవాదులకు శ్రమ మిగులుట తప్ప ఏమాత్రం మేలు జరుగదు అనవసరంగా దన వ్యయం జరుగవచ్చు దూర బారాల నుండి బంధుమిత్రులు రానున్నారు కళారంగాన ప్రతిభ రాణింప అవకాశం గల వారం స్త్రీలకు ప్రమోషన్ ఆశించిన వారికి ఆదాయవృద్ధి కోరిన వారికి సదవకాశాలుంటాయి

మిథునం శుభ సమయం ఇంట శుభ కార్యాలోచన లుంటాయి ఒకవేళ ముహూర్త నిశ్చయానికి కొంత విలంబన జరుగవచ్చు ఏనాడో ఆశించిన దనం ప్రభుత్వ పరంగా అందవలసినది ఈ వారంలో అందుట నిశ్చయం సర్వ విదాల మీ కీర్తి ప్రతిష్ఠలు తారస్థాయి నందుకొంటాయి స్త్రీలకు ఆదాయ లోపం రాదు కాని వర మున్నది అప్రమత్తత అవసరం

కర్కాటకం సర్వ రంగాల వారికి అనుకూలం కళా సాహితీ రంగాన అనుకూలం సాదింపనున్న వారికి చక్కని అవకాశా లున్నాయి రాజకీయ మిత్రుల వలన ఏదో మేలు జరుగనున్నదనుటకు తగిన గ్రహానుకూలత గలదు గురు శనులు అనుకూలురు స్త్రీలకు ఉద్యోగరీత్యా పెంపు ఆశించిన రీతిని దనాగమనంఆరోగ్యవృద్ధి

సింహం స్థిర చరాస్తుల తగాదాలు ఒక రేవునకు రానున్నాయి రాజకీయ ప్రసిద్ధులను కలుసుకొనుటకు వారివలన మేలు పొందుటకు అనుకూల సమయం నూతన వ్యాపార మేదైనా ఈవారం చేపట్టాలనుకొనుట న్యాయం గాదు అనుకూల గ్రహస్థితి లేదు కేతువు రాశియందుండుట మంచిదిగాదు స్త్రీలకు ఆదాయ పెంపు వృత్తియందు అనుకూలం రాజకీయవాదులతో పరిచయం ఉద్యోగాన పెంపు

కన్య సభా రంగాన ప్రఖ్యాతి యున్నది పుర్వార్థం బహు యోగ దాయకం యోగం అంటే సకల విదాల మేలని అర్థం శని అర్ధాష్టమ మందుండుట కించిత్తు బాదాకరమనిపిస్తుంది కానివరం ఉన్నదని గ్రహింపగలుగుతారు అందుచేత జాగ్రత్త అవసరమవుతుంది స్త్రీలకు సాహితీ రంగ ప్రతిభ గలవారా? మేలున్నది వాహన సేకరణకు యత్నిస్తారా? లాభమే చిత్ర రంగాన ప్రవేశింపదలచిన వారికి అనుకూల సమయం

తుల సుఖ శాంతులున్నాయి ప్రజా రంగాన ప్రసిద్ధి యున్నది రాజకీయవాదుల పరిచయం లాభదాయకం సాహితీ రంగాన ప్రసిద్ధి ఏర్పడుట గమనింపదగిన అంశం ఒకానొక వ్యవహారం సులభంగా నెరవేరుట గమనింపదగిన అంశం స్త్రీలకు కొందరు ప్రమోషన్ ఉద్యోగరీత్యా ఆశింప వచ్చు

వృశ్చికం .. ఏ రకంగా చూచినా లాభదాయక సమయం గాదు గ్రహానుకూలత లేని సమయం చిత్రరంగాన ప్రసిద్ధి ఏర్పడ నున్నది ఆశించిన విదంగా [redacted] అందగలవు ప్రయాణం చేయవలసి రావచ్చు కాని ఆపటం శ్రేయం స్త్రీలకు సభా మర్యాద దన వసతి ఆరోగ్యవృద్ధి గాయనీ వరానికి చక్కని అవకాశాలు రాగలవు

దనుస్సు రాశియందున్న శని మేలు చేయదు సరిగదా! ఏ విషయంలో అనుకూలత ఏర్పడదు తప్పనిసరిగా కొందరు ప్రయాణించనున్నారు ఎంతో జాగ్రత్త అవసరం తిరిగి తిరిగి బాద పడుట గమనింపదగిన అంశం ఆట పాటల్లో ప్రావీణ్యత ఉన్నవారికి విద్యార్థులకు అనుకూల వారం స్త్రీలకు : శుభదాయక సమయం వృత్తి యందు వికాసం అధికార వర్గం వలన మేలు చేకూరుట నిశ్చయం

మకరం రాజకీయవాదులకు మేలు గాదు అలాగే కాక డబ్బును గూర్చినా యిబ్బందులు రావచ్చు కాని వర మున్నది ఏలా మెలుగుతారో! కొందరకు ప్రయాణం చెప్పదగిన అవకాశం కొందరకు విదేశ పర్యటన అందరకు కళా సాహితీ రంగాన సదవకాశాలు లభ్యం కావటం గమనింపదగిన అవకాశాలు స్త్రీలకు వారమంతా శుభదాయకం వృత్తియందు వికాసం యత్న కార్య సఫలత

కుంభం వారాంతాన శుభ కార్యానుకూలతను గూర్చి చర్చించుటకు బంధువులు రానున్నారు బంధు సంబంద నిశ్చయానికి నాంది ఏర్పడుట గమనార్హము నమ్మకంతో యిచ్చి డబ్బు రాదు అని అనుకొన్నది వారాంతాన అందటం శని గురు గ్రహాల ప్రభావమే సాహితీ రంగాన పరిచితులకు చక్కని అవకాశాలు లభ్యం కావటం గమనింపదగిన విషయం స్త్రీలకు వారమంతా లాభప్రదం ఆరోగ్యవృద్ధి

మీనం తృతీయ రాశి యందున్న గ్రహాలు ఏ విధంగా ఎంత శ్రమించినా మేలు జరుగదని గ్రహించాలి వృత్తి యందు పెంపు చెప్పదగిన కాలంగా గ్రహింపగలుగుతారు కాని వారున్నారు జాగ్రత్తగా మెలగండి స్థితి గతులయందు మార్పు చెప్పదగిన సమయం ప్రయాణ సూచన యున్నది గాని మానుకొనుట శ్రేష్ఠము స్త్రీలకు అప్రయత్నంగా ఆదాయం అనుకూల మిత్ర సమాగమం గమనించాలి

విద్వాన్ కోట సత్య రంగయ్యశాస్త్రి

గడుసులోకం —బాబు



మీ పాపాయికి
అందించండి సెరిలాక్ లాభం



తొలిసారిగా ఘన పదార్థాలను ఇస్తూ

4 నెలల నుంచే మీ పాపాయికి, పాలతోబాటు ఘన పదార్థాలు కావాలి. సెరిలాక్ లాభాన్నీ అందించండి.

పోషకాహార లాభం : సెరిలాక్ ప్రతి మోతాదులోనూ మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు, ప్రొటీన్లు, కార్బొహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలూ అన్నీ వున్నాయి. అన్నీ సమ పాళల్లో వున్నాయి.

రుచి లాభం : పాపాయిలకు సెరిలాక్ రుచి ఇష్టం.

సమయం ఆదా లాభం : సెరిలాక్ ముందుగా వండినది. దానిలో పాలూ పంచదార వున్నాయి. దానిని వెచ్చటి నీటితో కలిపితే చాలు.

ఎంపిక లాభం : ఎంచుకునేందుకు మూడు రకాల సెరిలాక్ వుంది.

మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకూ తయారుచేయటంలో పరిశుభ్రతను పాటించేందుకూ డబ్బా మీది సూచనలను జాగ్రత్తగా పాటించండి.



6 మాసాలు నించి

4 మాసాలు నించి


6 మాసాలు నించి

ఉచితం
సెరిలాక్ బేబీ కేర్ బుక్
వ్రాయండి.సెరిలాక్
పోస్ట్ బాక్స్, నెం 3
న్యూ ఢిల్లీ 110008

Nestlé

సెరిలాక్ రక్షణ: పోషకాహారంతో పరిపూర్ణం-ఎంతో రుచికరం

RK SWAMY/FSL/3112/TEL



జాగ్వార్, మిగ్, మిరాజ్ విమానాలు ఆకాశ వీధుల్లో అద్భుతమయిన విన్యాసాలు చేస్తున్నాయి అనేక ఆకృతుల్లో అందమయినపొగదారులు నిర్మిస్తున్నాయి

మాతృభూమి రక్షణ కోసం ప్రాణాలకు తెగించి రక్షణ దళంలో పని చేస్తున్న వీరకిశోరాలు! పైలట్స్ పోటీలుపడి వారి నైపుణ్యాన్ని చూపుతున్నారు

డిమాన్స్ట్రేషన్ తిలకించేందుకు ప్రదాన అతిదిగా విచ్చేసిన కమాండర్ ఇన్ ఛీఫ్ రెప్ప వేయకుండా చూస్తున్నాడు బైనాక్యులర్స్‌లోంచి తన సైనికుల సాహసోపేతమయిన విన్యాసాలు చూచి పులకించి పోయాడు

ప్రక్కనే కూర్చున్న వింగ్ కమాండర్ ఆహూజా డిమాన్స్ట్రేషన్ గురించి వివరిస్తున్నాడు వెనుక నిలబడి ఉన్న ఫ్లయిట్ లెఫ్టినెంట్‌లు ఆనందం పట్టలేక క్లాప్స్ యిస్తున్నారు

ఒక వంక బాంబర్ జెట్‌లు హోరుమంటూ చెవులు చిల్లులు పొడుస్తున్నాయి బెంగుళూరు నగరం మీద ప్రశాంతంగా విశ్రాంతి తీసుకొంటున్నట్లు కన్పించే ఆకాశం చైతన్యవంతంగా అయింది శబ్ద తరంగాలు ఘోష పెడుతున్నాయి

టేకాఫ్ తీసుకున్న క్షణం నుంచి తనదంటూ ఒక



విశిష్టమయిన ప్రదర్శన యిస్తోంది ఓ జాగ్వార్! అందరి చూపుల్ని తన వైపుకు ఆకర్షించుకొంటోంది. తన మీదనే నిలచిపోయేలా చేసుకుంటోంది.

ఓ క్షణం రోదసీలోకి దూసుకు పోతున్నట్టుగా పైపైకి వెళ్ళిపోయి మరుక్షణంలో డిమానె్స్ట్రషన్ తిలకించే ప్రేక్షకులున్న గాలరీ వైపుగా దూసుకు వచ్చింది.

గగనతలంలో పొగను గుప్పిస్తూ ఐ. ఎ. ఎఫ్ అనే అక్షరాలను చూపించింది.

"హి ఈజ్ మిస్టర్ రాహుల్! ఫ్లయిట్ లెఫ్టినెంట్" అంటూ పరిచయం చేశారు వింగ్ కమాండర్ ఆహూజా!

"స్మార్ట్! వెరి స్మార్ట్" అంటూ కామెంట్ చేశారు కమాండర్ ఇన్ ఛీఫ్!

అంతలో జాగ్వార్ నిలువుగా తొంభయి డిగ్రీలతో పైకి లేచింది. తల్రకిందులై పడిపోతున్నట్టు అమిత వేగంగా అదియన్స్ ముందున్న ఆకాశం మీదికి వచ్చింది.

పొగను గుప్పిస్తూ గగనతలంలో ఇండియా మాప్‌ను చూపించింది. ఆ పైలట్ రచనాశక్తి సృజనాత్మకమయిన భావుకతకి అబ్బురపడిపోయారు ఛీఫ్!

త్వరలో రాష్ట్రపతి ఈ ప్రదర్శన తిలకించేందుకు వస్తారు. ఇలాంటి ప్రదర్శన ఆయన దృష్టిలో పడితే తప్పకుండా మెచ్చుకుంటారు. తన పైలట్ల నేర్పరితనాన్ని ఆత్మవిశ్వాసాన్ని తన ప్రజలకు చెప్పుకుంటారు.

ఈ దేశరక్షణ భారం సమర్థులయిన వీరకిశోరాల భుజాల మీద సురక్షితంగా ఉందని వివరించుకుంటారు. దేశ ప్రజలకు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

ఫ్లయిట్ లెఫ్టినెంట్‌లు నాన్ టెక్నికల్ స్టాఫ్ ఆపకుండా చప్పట్లు కొడుతున్నారు. మొదటి నించి అందరి చూపుల్ని తన వైపు ఆకర్షించుకున్న ఆ యువకిశోరం కమాండర్ ఇన్ ఛీఫ్ దృష్టిలో బాగా నిలిచిపోయాడు.

తక్షణం డూప్ టార్గెట్స్ వైపుగా దూసుకుపోయింది జాగ్వార్. దూరం నించి హఠాత్తుగా క్రిందకి దిగిపోయి మొదటి టార్గెట్ మీద మిస్సయిల్‌ని ప్రయోగించింది.

భయంకరంగా డూప్ టార్గెట్ పేలిపోయింది. ఆకాశమెత్తున మంటలు లేచాయి. పొగమేఘం క్రమ్ముకుంది. కన్పించకుండా ఆకాశంలోకి చొచ్చుకుపోతున్నాడు.

హఠాత్తుగా క్రిందికి దిగి వచ్చి మళ్ళీ టార్గెట్స్ మీద మిస్సయిల్స్ ప్రయోగిస్తున్నాడు. అద్భుతమయిన నేర్పరితనంతో మొత్తం టార్గెట్స్ అన్నింటిని మంటలపాలు చేశాడు. భస్మరాసిగా మార్చేశాడు.

ఖచ్చితమయిన ప్లేస్‌మెంట్, యాక్యురేట్ టైమింగ్! కమాండర్ ఇన్ ఛీఫ్ రెప్ప వేయటం మరచిపోయారు.

"ఈ వీరుడు చాలా గొప్పగా దాడి చేస్తున్నాడు. ఈ డిమానె్స్ట్రషన్ ప్రతిభ అంతా తనదే అని నిరూపించుకున్నాడు. పర్‌ఫెక్షన్ అతని సొత్తులా ఉంది" అంటూ కామెంట్ చేశాడు.

వింగ్ కమాండర్ ఆహూజా గర్వంగా నవ్వాడు.

"సర్! మీకు గుర్తుందా? 1962 చైనా వార్‌లో ఓ ఆర్టిలరీ ఫ్రంటియర్‌కి పరమ వీరచక్ర అవార్డు వచ్చింది" అన్నాడు.

"అవును. తేజ్‌పూర్ దగ్గర క్రొత్తగా నిర్మించిన 'రోడ్‌వే' కాపాడే ప్రయత్నంలో మూడు శత్రు విమానాల్ని కూల్చేశాడు ఒంటరిగా! చివరకు ఆ ప్రయత్నంలో ప్రాణాలను కోల్పోయాడు. అతనికి పరమవీర చక్ర అవార్డు వచ్చింది".

"ఆ వీరుడి పేరు మహేష్‌చంద్ర. అతని భార్య వచ్చి అవార్డు అందుకుంది రాష్ట్రపతి నించి. ఆ ఫంక్షన్‌లో మీరు కూడ ఉన్నారు.".

"నాకింకా జ్ఞాపకం ఉంది. అప్పుడామె ఒడిలో ఓ సంవత్సరం వయస్సున్న బాబు కూడ ఉన్నాడు".

"ఎగ్జాక్ట్‌లీ! సంవత్సరం వయస్సున్న అనాటి బాలుడే ఈ రాహుల్! పరమవీర చక్ర అవార్డు పొందిన ఆర్టిలరీ ఫ్రంటియర్‌కి పుత్రుడు. వీరుడే

డింపుల్ స్వభావం



చలన చిత్రరంగంలో డబ్బే ప్రదాన మనుకునే వాళ్ళుండటం సహజమే కాని అంకిత స్వబావంతో పని చేసే వారు చాలా అరుదుగా వుంటారు ఆ విదంగా పని చేసే వారిలో డింపుల్ కపాడియా ఒకరట

బి సుభాష్ నిర్మిస్తున్న ప్యార్ కీ నయీ ఖుర్బానీ' అనే చిత్రం షూటింగ్ జరుగుతుండగా తన తండ్రికి పక్షవాతం వచ్చిందని డింపుల్‌కు సమాచారం అందిందట. ఆ విషయం తెలియగానే నిర్మాత దగ్గరికి పరుగు తీసి బొంబాయి వెళ్ళేందుకు అనుమతి కోరిందట. ఆమె పరిస్థితిని గమనించి నిర్మాత సరేనన్నాడట. ఒక షరతు మీద— అదేమంటే మర్నాడు షెడ్యూలుకు వెంటనే తిరిగి రావాలని మాటకు కట్టుబడే డింపుల్ అందుకు అంగీకరించి బొంబాయి వెళ్ళి తండ్రిని చూసి మర్నాడే వచ్చేసిందట రావలసిన రైలు చాలా ఆలస్యంగా రావటంతో నేరుగా సెట్ దగ్గరికే వెళ్ళి నిర్మాత ముందు హాజరయిందట

శత్రుసంహారం

కాదు వీరపుత్రుడు అంటూ బయోడేటా వినిపించాడు వింగ్ కమాండర్ అహూజా'

కమాండర్ ఇన్ ఛీఫ్ పులకించిపోయినారు

ఈ పవిత్ర బారతావని సమగ్రతా సంరక్షణ కోసం ఇలాంటి ఎందరో వీరులు తరతరాలుగా పోరాడుతున్నారు ప్రాణాలను సునాయాసంగాసమర్పిస్తున్నారు

బారత ప్రజల ఆశాకిరణాలు వీళ్ళు!

భారతమాత కడుపార కన్న ముదు బిడ్డలు వీళ్ళే!'

ఎ మిస్టర్ అహూజా' లాండ్ అయిన వెంటనే ఆ వీర కిశోరాన్ని నా దగ్గరకు తీసుకురండి నేను స్వయంగా అతన్ని అబినందించాలనుకుంటున్నాను అంటూ లేచారు కమాండర్ ఇన్ చీఫ్'

ఆ వేళకు డిమాన్‌స్ట్రేషన్ పూర్తి అవుతున్నట్టుగా సిగ్నల్ యిచ్చారు మిగ్‌లు మిరాజ్‌లు లాండ్ అవుతున్నాయి

ఉత్సాహం పట్టలేని కొందరు ఇంకా ఆకాశంలో పల్టీలు కొడుతున్నారు జాగ్వార్‌ని లాండ్ చేసి కాక్‌పిట్‌లోంచి క్రిందికి దిగి వచ్చాడు రాహుల్'

మిత్రులందరూ చుట్టుముట్టి అబినందించారు

ఇవాళ ప్రదర్శన అంతా నీదే బాయ్ అన్నాడు కేదార్‌గోయెల్'

వెయ్ ఆర్ గ్రాండ్ యూ అన్నాడు గంగూలీ'

హెవెన్లీ స్మార్ట్ అంటూ చేయి అందించాడు రస్తోగీ' అందరూ చుట్టుముట్టి ప్రశంసలతో ముంచెత్తారు

చిరునవ్వు సమాదానంగా ముందుకు నడుస్తున్నాడు రాహుల్' ప్రదాన కార్యాలయంలోకి అడుగు పెట్టగానే చిరునవ్వుతో ఎదురయ్యాడు వింగ్ కమాండర్ అహూజా' ఉత్సాహంగా చెయ్యి పట్టి ఊపేశాడు

ఎ గుడ్ న్యూస్ పర్ యూ' అన్నాడు

అది మీ మంచితనం మీరెప్పుడు శుబవార్తలే అందిస్తారు

కమాండర్ ఇన్ చీఫ్ నిన్ను చూడాలంటున్నారు

నావల్ల ఏదైనా పొరపాటు జరగలేదు కదా'

అదేం కాదు నీ డిమాన్‌స్ట్రేషన్ వారికి నచ్చింది తెగ పొగిడారు

నాకు చేతనయింది చేశాను సర్' అన్నాడు రాహుల్'

అదంతా నువ్వు స్వయంగా వారితో చెప్పుకో' మరో ఆశ్చర్యకరమయిన వార్త చెప్పనా? ఆయన ముఖంలో చిరునవ్వు ఇవాళ తప్ప మరెప్పుడూ చూడలేదు బెంగుళూరు ఇవాళ నాకు కొత్తగా కన్పిస్తోంది ఆ చిరునవ్వుకు నువ్వే కారణం అందుకు ముందుగా నిన్ను అబినందిస్తున్నాను

థాంక్యు సర్' అలాంటి క్రెడిట్ వచ్చినందుకు సంతోషంగా ఉంది మాటాడుకుంటూ ఉండగా ప్లయిట్ లెప్టనెంట్‌లు నాన్ టెక్నికల్ స్టాప్ అందరూ వారి చుట్టూ చేరిపోయారు

అడ్మయిరింగ్‌గా చూస్తున్నారు రాహుల్ వంక డిసౌజా తారాజువ్వలా అందరిలోంచి దూసుకొచ్చి అతన్ని ముద్దు పెట్టుకున్నాడు

ఆంగ్లో యిండియన్ డిసౌజా అంతకు ముందు సంవత్సరాల్లో అద్భుతమయిన ప్రదర్శనలు యిచ్చి అందరి అబిమానాన్ని చూరగొన్నాడు

ఈ సంవత్సరం నువ్వు నన్ను మించిపోయావంటే నాకు చాల ఆనందంగా ఉంది బాయ్' ఎలా చేయగలిగావు? అన్నాడు

ఎయిర్‌హోస్టెస్‌లు ఎవరూ లేరు కాబట్టి అంటూ ఊరించాడు గాడిల్ అందరూ విరగబడి నవ్వుతున్నారు డిసౌజా బుజాలు విదిలించాడు''

ఓ యువకుడు వారి మద్యకు హడావడిగా వచ్చాడు చాల సీరియస్‌గా రాహుల్ వైపుకు పోతున్నాడు

కులకర్ణి అతన్ని చేయి పట్టుకు ఆపేశాడు

క్యా చోటాబాయ్' అలా దూసుకు పోతున్నావు? నువ్వు కూడా రాహుల్‌ని ముద్దు పెట్టుకుంటావా? అన్నాడు మళ్ళీ నవ్వులు

బాయీ సాబ్' రాహుల్‌కి టెలిఫోన్ జంకుతూ వార్త అందించాడు

ఆడ గొంతా? మగ గొంతా? గోయెల్ అందర్నీ నవ్వించాడు

ఆడ కంఠమే సాబ్

రాహుల్జీ బిజీగా ఉన్నారు ఆరు గంటల తరువాత మళ్ళీ ఫోన్ చేయమని చెప్పు ఫ్లయిట్ లెప్టనెంట్ రస్తోగి షార్ప్ కటింగ్ యిచ్చాడు నవ్వులు విరగపూచినాయి

నిజంగానే రాహుల్జీ బిజీగా ఉన్నారు కాస్సేపాగి మళ్ళీ చేయమని చెప్పు అంటూ అతన్ని పంపేశారు ఆ వార్త చేరని రాహుల్ మిత్రులతో ఆనందాన్ని పంచుకుంటున్నాడు

అయితే మనమిప్పుడు కమాండర్ ఇన్ చీఫ్ దగ్గరకు పోతున్నాం కమాన్ మూవ్ అన్నాడు స్క్వాడ్రన్ లీడర్ అహూజా' రాహుల్‌తో పాటుగా బెటాలియన్ అంతా కదిలింది

ఆత్మవిశ్వాసం నిండిన అడుగుల చప్పుడు దూరం నించే గమనించాడు కమాండర్ ఇన్ చీఫ్' రాహుల్‌ని చూడాలని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారాయన'

దగ్గరకు రాగానే లేచి నిలబడి కరచాలనం చేశాడు సెల్యూట్ యిచ్చాడు అందరూ అమితాశ్చర్యంతో నిలిచిపోయారు

మీ అందరికీ తెలుసు కదా' మహా వీరచక్ర అవార్డు పొందిన వ్యక్తి వారసుడు సివిల్‌లో ఉంటే దాని విలువ అతనికి తెలియదు కాని మహేష్‌చంద్ర వారసుడు మళ్ళీ ఫ్రంట్ లైన్‌లో పనిచేసేందుకు వచ్చాడు అవార్డుని అతను కూడ దరించవచ్చు

ఆ అవార్డు పెట్టుకున్న వారికి ఒక్క రాష్ట్రపతి మినహా మిగిలిన వారందరూ సెల్యూట్ యివ్వాల్సిందే అంటూ తన ప్రవర్తనకి నిర్వచనం చెప్పారాయన'

నువ్వు ఒక సంవత్సరం వయస్సున్న పిల్లాడుగా చూచాను మళ్ళీ ఇంత గొప్పవాడివై కన్పిస్తావని నేనాశించలేదు కాని ఇవాళ నిన్ను చూచి నిజంగా గర్విస్తున్నాను

వాట్ సర్' నన్ను మీరు ఇదివరకే చూచారా?

అవును నీకు సంవత్సరం వయస్సున్నప్పుడు ఫ్రంట్ లైన్‌లో మీ ఫాదర్ చనిపోయారు ఆయన ఆర్టిలరీలో పనిచేశారనుకో' నువ్వు పైలట్‌వి

అయ్యావు

ఎడాది పాపాయిని ఒడిలో ఉంచుకుని నీ తల్లి ఆవార్డుని అందుకునేందుకు వచ్చింది ఆమె ముఖంలో ఎంత గర్వం?

భర్త పోయాడనే దిగులు కూడ జయించి చాల ధైర్యంగా కన్పించారామె ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నారా?

అవును సార్! ఆమె ఆశీస్సులే నన్ను అంత వాణ్ణి చేశాయి శివాజీని వీరుడుగా మార్చిన వీర జిజియాబాయిలాంటి తల్లి నాకుంది చిన్నతనం నించి ఒడిలో చేర్చుకుని నాన్నగారి గురించి వీరగాథలు చెప్పి వినిపించింది ఆ సాహస కథలు నా ఊపిరిలో నింపింది నన్ను ఆశీర్వదించి ఎయిర్ ఫోర్స్‌కు పంపింది తల్లి జ్ఞాపకం రాగా చెమరించిన కన్నులతో చెప్పాడు రాహుల్!

ఆమెను చూచి రెండు సంవత్సరాలయింది బాబూ! నిన్ను చూడాలనుందిరా తిరిగిరా అని ఎప్పుడూ ఆమె కోరలేదు అలా కోరదు

నువ్వు నీ తండ్రికన్నా గొప్పవాడివి కావాలి! ఎందరో మహనీయుల త్యాగాలతో కాని ఒక దేశ చరిత్ర ఉజ్వలంగా ఉన్నత శిఖరాలకు పురోగమించదు

బాబూ! నిన్ను మాత్రమే కన్నతల్లిని నేను కాని మనందరికి జన్మ యిచ్చిన తల్లి ఈ పవిత్ర భారతభూమి! కన్నతల్లి కన్నా దేశమే గొప్పదిరా! ఒక్క క్షణం రెప్ప వాల్చకుండా నీ మాతృభూమిని నువ్వు కాపాడుకో! అప్పుడే నిన్ను చూచి నేను గర్విస్తాను అని ఉత్తరాలు వ్రాసేది!


తనూజ ఇంటికి రమ్మని ఉత్తరాలు వ్రాసినా వెళ్ళ బుద్ధి అయేదికాదు తల్లి మాటలు జ్ఞాపకం వచ్చి ఆగిపోవటం జరిగేది

బిడ్డ మీది మమకారం ఒక్కటే సృష్టి అంతటిలోకి తీయనిది అనే ఆలోచనలున్న ఒక సాధారణమయిన తల్లి కాదు త్యాగాలతో ఉన్నతమయిన చరిత్ర సృష్టించుకోమని ప్రబోధించే ఒక మాతృమూర్తి! తక్షణమే తల్లి దగరకు పోయి ఆమె ఒడిలో ఒక్క క్షణం ఓదార్పు పొందాలని అనిపించింది గుండెలు బరువెక్కాయి

ఆనాటి ఆ పసిబిడ్డే ఈనాడు ఇంత గొప్పవాడై కన్పించటం నాకు ఎంతో గర్వంగా ఉంది కమాండర్ ఇన్ చీఫ్ హృదయపూర్వకంగా అంటున్న మాటలు అతన్ని ఆ బరువు జ్ఞాపకాలనించి దించాయి

థాంక్యు సర్! థాంక్యు వెరి మచ్

రాష్ట్రపతి కూడ ప్రదర్శన తిలకించేందుకు వస్తారు రిహార్సల్స్ సక్సెస్ అయామని వ్రాస్తాను రాష్ట్రపతి వచ్చే ప్రదర్శనలో కూడ నువ్విలాగే ప్రథముడుగా నిలుస్తావని ఆశిస్తాను ఆయన వెళ్ళిపోయేందుకు ముందుకు కదిలారు



అతనితో పాటుగా నడుస్తున్న రాహుల్‌ని వెనక నించి ఎవరో పిలుస్తున్నట్లుగా అనిపించింది వెనుదిరిగాడు

హైదరాబాద్ నించి మీకు లైట్నింగ్ కాల్! తక్షణమే బయలుదేరండి అన్న మాటలు విన్పించాయి రాహుల్ పరుగులాంటి నడకతో వెళ్ళి కార్యాలయం చేరుకున్నాడు

రిసీవర్ అందుకున్నాడు

హలో! రాహుల్ స్పీకింగ్

నేను బావా! తన్వి మాట్లాడుతున్నాను

ఓ మరదలుగారి పలకరింపా? మీ అక్క ఎలా ఉంది

ఆ విషయం చెప్పేందుకే బావా? కంఠస్వరం దిగులుగా ఉంది

ఏం? నా కోసం బెంగ పెట్టుకుందా?

తమాషాగా మాట్లాడకు బావా! చాలా సీరియస్ విషయం

ఓ కె కమాన్ టెల్ మీ!

చాల ఘోరం జరిగిపోయింది బావా

ఏమిటది చెప్పు!

ఏక్సిడెంట్ అయింది తన్వి కంఠం వొణుకు తోంది

ఎవరికి?

అక్క చనిపోయింది

నో! అలా జరగదు అబద్ధం చెప్తున్నావు

అత్తగారు కూడ

ఏమయింది చెప్పు తన్వి? త్వరగా చెప్పు అమ్మకే మయింది?

అత్తగారు కూడ చనిపోయారు"

ఓ గాడ్ సేవ్ మీ కుప్పకూలిపోయాడు రాహుల్! గంగు లీ కులకర్ణి వచ్చి చెరో వంక పట్టుకున్నారు

ముగింపు తేదీ : 19-6-'89

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

కొత్త రకం కథల పోటీ!

కథకో రూ. 100 కథకో రూ. 100 అట్లా వారం వారం లెక్కలేనన్ని "వంద" రూపాయిల బహుమతులు!

★ మీరు కొత్తగా రచయితలవ్వాలనుకుంటే యిదో "వర్క్ షాప్"

★ 'టాపిక్' మేమేయిస్తాం! దాని మీద రెండున్నర అర తావులు మించకుండా విడి విడి పంక్తులలో చిన్న కథలు అల్లి పంపాలి.

★ ఎంపికైన కథలు వీక్లీలో పడతాయి. పడ్డ కథకి 100 రూపాయిలు బహుమతి అందుతుంది!

ఇదండీ టాపిక్! దీని మీద కథ అల్లి యీ దిగువ కూపన్ పూర్తి చేసి పంపాలి! పేరు చిరునామా హామీ వగైరా నింపాలి. జత చేసి కథతో పాటు పంపాలి! రచనలు త్రిప్పి పంపబడవు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక "వర్క్ షాప్" కూపన్

టాపిక్ : అనగా అనగా ఓ పట్టభద్రుడు!

హామీ : రచన నా సొంతం కాపీ కొట్టలేదు.

పేరు : ....

చిరునామా : ....

ముగింపు తేదీ : 19-6-'89 ....

★ కూపన్ నింపడం వల్ల మీకు గల ప్రయోజనం?- ప్రతి 50 కూపన్‌లను "లక్కీ డిప్" తీసి కథ పడ్డా పడకపోయినా- 6 మాసాల చందా బహుమతిగా వారికి 6 మాసాలపాటు వారపత్రిక పంపిస్తాము.

★ సంపాదకునిదే తుది నిర్ణయం.

-సం

కా! బాయ్! ఏమయింది సమాధానంగా రోదిస్తున్నాడు రాహుల్! వారు నివ్వెరపోయారు ఏమయిందీ అర్థంకాలేదు

బావా! ఇక్కడ అంతా భయంగా ఉంది నువ్వు తక్షణం బయలుదేరి రావాలి అంటోంది తన్వి సమాధానం లేదు

బావా! బావా! సుషుమ్న ఏడుస్తోంది మాటాడతావా?

రస్తోగి రిసీవర్ అందుకున్నాడు ఆ మాటలు విన్నాడు రిసీవర్ రాహుల్‌కి అందించాడు

సుషుమ్న ఏడుస్తోంది మాటాడు బావా! బ్రతిమాలుతోంది

అవును మాటాడతాను తనని తాను నిలవరించుకునేందుకు చాల శక్తిని ఉపయోగిస్తున్నాడు రాహుల్!

తన్వి పాపకి రిసీవర్ అందించింది

హలో! పప్పా! మీరేనా?

అవును స్వీటీ! నేనే!

ఓ థాంక్స్! ఎప్పుడూ నేను మీ గొంతు వినలేదు

నువ్వు చిన్న పాపాయిగా ఉన్నప్పుడు నేను వచ్చేశాను మళ్ళీ నిన్ను చూడలేదు డార్లింగ్! ఇప్పుడు నీకు మాటలు బాగా వచ్చాయి కదా! ఏదీ మాటాడు

సారీ పప్పా! మమ్మీ గ్రానీ చనిపోయారుట

నువ్వేమీ భయపడకమ్మా! నేనున్నాను

వాళ్ళని గ్లాస్ బాక్స్‌లో ఐస్ క్యూబల మధ్య ఎట్టేశారు మరి వాళ్ళకి చలి పుట్టదా పప్పా

అన్ని బాధలకీ వాళ్ళు అతీతులైపోయారమ్మా!

మమ్మీ ఎప్పుడు లేస్తుంది? ఎప్పుడు మాటాడుతుంది?

నీతో నేను మాటాడతాను స్వీటీ!

మరి మీరు ఎప్పుడు ఇక్కడికి రానే రారు కదా!

ఇప్పుడు వచ్చేస్తున్నాను

మీరు చాల మంచివారట కదా! అందంగా ఉంటారట కదా!

ఎవరు చెప్పారు బేబీ!

మమ్మీ చెప్పింది గ్రానీ కూడ చెప్పారు కారు ఢాం అని యాక్సిడెంట్ అయిపోయింది పా! నేను కూడ వున్నాను నాకేమి దెబ్బ తగలలేదు మమ్మీ గ్రానీ రక్తంతో పడిపోయారు వాళ్ళు నాతో పలకటం మానేశారు పా!

నేను వస్తున్నాను రిసీవర్ దించెయ్యి డార్లింగ్

అలాగేంగాదు నేను ఎంతో ఇంకా మాట డాలి

మరి నేను నీ దగ్గరికి రావద్దా?

అలాగయితే వచ్చెయ్యండి అంటూ రిసివర్ దించేసింది సుషుమ్న! రాహుల్ రిసీవర్ని అలాగే వొదిలేసి కుప్పకూలిపోయాడు శరీరం పాతాళానికి దిగిపోతోంది

సంభాషణ వల్ల చుట్టూ వున్నవారికి కొంత అర్థమయింది చాల సంతోషంగా ఉన్న సమయంలో ఇలాంటి వార్త రావటం అందరి మనసుల్ని కలచివేసింది

కమాండర్ ఇన్ చీఫ్‌కి అప్పటికప్పుడు వార్త అందించారు ప్రత్యేకమయిన హెలికాప్టర్ ఏర్పాటు చేశారు

బరువెక్కిన హృదయాలతో అందరూ వీడ్కోలు ఇస్తున్నారు

డియర్ రాహుల్! ఈ రోజే ఇలాంటి స్థితిలో నిన్ను చూడాల్సి వస్తుందనుకోలేదు

ఇలా విషాదం నిండిన మనసుతో వీడ్కోలు ఇవ్వాల్సి రావటం చాల విచారకరం

ఏనీ వే! నువ్వు మళ్ళీ తిరిగి రావాలి! భగవంతుడు నీకు తోడుగా ఉండాలని ప్రార్థిస్తున్నాం మిత్రులందరం నీకోసం ఎదురు చూస్తుంటాం బై

ఉద్విగ్నత నిండిన కంఠస్వరంతో వీడ్కోలు యిచ్చాడు అహూజా!

చేతుల్లో ముఖం దాచుకున్నాడు రాహుల్!

(ఇంకా ఉంది)



ఈ జాంపండు బలే బాగుంది గురో
కసుక్కున కొరికేయాలన్పిస్తోందా
కరెక్టు గురో

కాలేజీ గేట్లోంచి బయటికి వస్తోన్న కుసుమ గుండె దడ హెచ్చింది కాళ్లకు తొట్రుపాటు వచ్చింది

రాస్కెల్సు జాంపళ్ళు బండీ ముందు నిలబడి వాగుతున్నారు ఎళు కొంటున్న నెపం వాగుడంతా తన నుదేశించి! డర్టీ రోగ్స్

ఎట్ట మరీ బెదిరిపోతావుందిరా ప్స్
వలస వచ్చిన కొత్త ఎట్ట కదరా మరి

కుసుమకు ఒళ్లంతా చీదరగ వుంది గొంగళీ ప్రాకినట్టుగా కంపరంగా వుంది సమీపంలో ఏ రిక్షావాడూ కనబడలేదు నడక వేగం పెంచింది తన తండ్రి సాదారణ గుమాస్తా రెండు నెలల క్రితమే ఇక్కడికి ట్రాన్స్ఫరయింది ఊరి మధ్యలో ఇళ్ల కొరత! ఊరికి దూరంగా వెలసిన ఓ కాలనీలో యిల్లు దొరికింది ఓ నెలంతా అన్వేషించాక తాము న్న ఏరియాకు సిటీ బస్‌లు వెళ్లవు కాలనీ నుంచి పది నిముషాలు నడిస్తేగానీ సిటీ బస్ పాయింట్ రాదు రిక్షాలో వెళ్లి రావాలంటే రోజుకు కనీసం పది రూపాయలయినా అవుతాయి ఓ 2 నెలలు ఓపిక పడితే ఊరి మధ్యలో కాలేజీకి దగ్గర్లో ఓ ఇల్లు ఖాళీ అవుతుందని నాన్న ఆఫీసులోని కొలీగ్ చెప్పాడు రోజూ కాలేజీకి తను నడిచి రావడం వెళ్లడం వీళ్ల పిచ్చి పిచ్చి వేషాలకు ప్రేరేపణ అయినట్టుంది!

తన వెనుకనే వస్తున్నారు వాళ్ళు

మేడం పళ్ళు కావాలా

పలకమారినవి మేడం

విసవిసా నడిచి వెళ్తోన్న కుసుమ చటుక్కున ఆగి వెనుతిరిగి చూసింది చూడండీ మీకు అక్క చెల్లెళ్ళు లేరా ఎందుకిలా బేవార్స్‌గా వెంటపడి వాగుతున్నారు కటువుగా అడిగింది

ఒరేయ్ చిలకేం అంటోందిరా ?

కులకరమ్మంటుందేమో గురువా !

షటప్ రాస్కెల్స్ మళ్లీ పిచ్చిగా వాగారంటే పోలీసుల్ని పిలుస్తాను చెప్పుతీసుక్కొడతాను

ఛూ చీత్కరించి కదిలింది

అప్పటికే ఆమె కళ్లలో నీళ్ళు నిండిపోయినయ్ అవి ఉబికి కింద పడేలోగా ఇంటికి చేరుకోవాలని పరుగు తీసింది

అదేక్షణం ఓ ఖాళీ రిక్షా ఎదురుగా వస్తూ ఆమె పక్కన ఆగింది మారుమాట్లాడకుండా ఎక్కింది కుసుమ!

* * * * * *

చిలక చిక్కినట్టుందేరా

త్రీ డేస్ పంజరంలోనే ఉండిపోయినట్టుంది గురువా

అదా సంగతి ఇంకేదో అనుకున్నా నేను

కుసుమకు తల తీసేసినట్టయింది ఎంత అసహ్యంగా వాగుతున్నారు

కాలేజీ గేట్లో అడుగు పెడుతూ ఓ క్షణం ఆగింది

గురు శిష్యు లిద్దరూ వాగుడుని ఓ క్షణం ఆపి వింతగా చూసారు

గురూ! చెప్పు తీస్తోంది కొడుతుందంటావా ?

ఠల్ చెప్పు అనగా మనతో ఏదో చెప్పుకోవాలన్న సంకేతంరా శిష్యుడా

ఏం మేడం ఏమయ్ కరక్ట్ ?

అప్పటికే అ కో ఎడ్యుకేషన్ కాలేజీ స్టూడెంట్లు ఆగి ఆ దృశ్యాన్ని ఎంజాయ్ చేస్తున్నారు



ఉక్రోషం ఆపుకోలేని కుసుమ కుడి చేత్తో ఎడం కాలి చెప్పుని బలంగా విసిరింది ఆదాటున ఉన్న గురువు మూతిని తగలనే తగిలిందది

గురూ

గాండ్రించిన శిష్యుడు పరుగున వెళ్ళి కుసుమ చేతిని పట్టుకుని గట్టిగా గుంజాడు ఏమే మా గురువునే కొట్టే సాహసముందేం గురూ చెప్పు ఏం శిక్ష విధించమంటావ్ శిష్యుడు గురు భక్తితో తొందర పడిపోయాడు గురువు మూతి కంటిన మట్టిని మెల్లగా తుడుచుకున్నాడు పెదవి చిట్లి ఎస్తోన్న రక్తాన్ని కర్చీఫ్‌తో అదు కున్నాడు

చెప్పు గురూ

గురువు తలాడించి నిట్టూర్చాడు వద్దు వద్దు వచ్చేయ్

కుసుమ అర చేతిని నలిపేస్తూ కసి తీరా మీదకు రెండు సార్లు గుంజుకుని వదిలి పెట్టాడు పళ్ళు కొరుకుతూ మా గురూగారి మాట జవదాటనివాణ్ణి గనక బ్రతికిపోయావ్ పో హుంకరించాడు శిష్యుడు

ఛలే చాన్సు వేస్టు చేయించావు గురూ శిష్యుడు గురువుగారి దగ్గర నొచ్చుకుని బాదపడిపోయాడు

కుసుమకు స్పృహ తప్పుతున్నట్టుగా అన్పించడంతో బలవంతాన నిలదొక్కుకుంది తన గుండె ఇంకా విచ్చిపోదేం ఇంతగా అవమానించిన వాళ్ళ శిరస్సుల్ని ఏ దేవుడయినా తెగి పడేట్టు చేయలేదేం చూస్తున్న జనంలోని వాళ్ళలో ఒక్కడికయినా ఓ గుండె నివ్వలేదేం ఛీ ఛీ తనింకా బ్రతికేవుందా ఏడుపును అపుకునేందుకు కొంగు నోట్లో కుక్కుకుని రిక్షాలో చతికిల బడింది అందాల రాశి పేరుకు తగ్గ కోమలగాత్రి కుసుమకుమారి!

గురు శిష్యు లిద్దరూ రక్తబాంధంలా కన్పిస్తోన్న హోండాపైన మరో దిక్కున దూసుకు పోయారు వాళ్ళిద్దరూ ఆ కాలేజీ స్టూడెంట్లు కారు మరో కాలేజీ వాళ్ళూ కారు !

* * * * * *

ఇన్స్‌పెక్టర్ నామీద అత్యాచారం జరపబోయిన వాళ్ళ ఇద్దరిమీద మీరు చర్య తీసుకోవాలి తన స్నేహితురాళ్ళు లెక్చరర్లు ఎలవంతం చేసిన మీదట కుసుమ పోలీసు స్టేషనుకు వెళ్ళి చెప్పుకుంది

ఇన్స్పెక్టరు కుసుమని జాలిగా చూసి అలాగే తర్లీ కాయితం రాసియ్యి అన్నాడు

కుసుమ రాసి ఇచ్చింది

రోజూ వారం నెల గడిచింది

కొంది రోజులు మాయమైన వాళ్ళు మళ్ళీ వెంటపడుతున్నారు

తను మరో ఇద్దరు స్నేహితురాళ్ళతో కాలేజీకి రిక్షాలో వెళ్ళి రిక్షాలో వస్తోంది

ఇన్స్పెకర్ చర తీసుకున్నారా కటువుగా

ఫాల్కే అవార్డు గ్రహీతలు

భారతదేశ చిత్ర పరిశ్రమకు మూలపురుషుడైన దాదాఫాల్కే పేరిట భారత ప్రభుత్వం సినీమారంగంలో విశిష్ట సేవలందించిన కళాస్రష్టలకు 1970 సం నుంచి ఈ అవార్డులు ఇవ్వనారంభించింది ప్రారంభంలో రు 11000-00లు నగదు ఒక శాలువా స్వర్ణకమలం ప్రశంసాపత్రం ఇచ్చేవారు నగదు తర్వాత 20 వేలకు కొన్నేళ్ళకు 40 వేలకు ప్రస్తుతం లక్ష రూపాయలకు పెంచబడింది వరుస క్రమంలో అవార్డు గ్రహీతలను పొందుపరుస్తున్నాను





1970 దేవికారాణి (నటి– నిర్మాత్రి)
1971 బి యన్ సర్కార్ (నిర్మాత)
1972 పృధ్వీరాజ్ కపూర్ (నటుడు)
1973 సులోచన (నటి)
1974 పంకజ్ మల్లిక్ (నటుడు– సంగీతకారుడు)
1975 బి యన్ రెడ్డి (నిర్మాత– దర్శకుడు)
1976 దిరేన్ గంగూలి (నిర్మాత)
1977 కన్నన్ దేవి (నటి– నిర్మాత్రి)
1978 నితిన్ బోస్ (దర్శకుడు)
1979 ఆర్ సి బోరల్ (సంగీత దర్శకుడు)
1980 షరాబ్ మోడి (నటుడు– దర్శకుడు)
1981 పైడి జైరాజ్ (నటుడు)
1982 నౌషాద్ ఆలీ (సంగీత దర్శకుడు)
1983 ఎల్ వి ప్రసాద్ (నటుడు– దర్శకుడు)
1984 దుర్గాఖోటే (నటి)
1985 సత్యజిత్ రే
1986 వి శాంతారామ్ (నటుడు– దర్శకుడు)
1987 బి నాగిరెడ్డి (నిర్మాత)
1988 రాజ్ కపూర్ (నటుడు– దర్శకుడు)
1989 అశోక్‌కుమార్ (నటుడు)

సేకరణ ఆరిపాక సూరిబాబు

అడిగింది ఓరి వెళ్లి!

చూడుతల్లీ వాడు సామాన్య ఎండం కాదు వాడిమీద చర్య తీసుకుంటే నీ బ్రతుక్కి నా ఉద్యోగానికీ ముప్పు ఆ విషయం మర్చిపో

ఒక ఇన్‌స్పెక్టర్‌గా మీరు మ లాంటి ఆడపిల ఓకిచ్చే ధైర్యం ఇదేనా తెచ్చుకున్న ధైర్యంతో అడిగిం కుసుమ

ఏం చెప్పమంటావమ్మాయ్! వాడి పెదబాబు పవర్లో వున్న మినిష్టరు మరొకడు మా పెద దొరగారికి దగ్గర చుట్టం ఏం చేయమంటావ్ చెప్పు

వాళ్లకి మీ చట్టాలు న్యాయాలు వర్తించవా

మరీ పోలీసుల మీదొచ్చిన సన్మాలు చూస డైలాగులు చెప్పకమ్మాయ్ పదారేళ్ల ఎల్లవి నీకేం తెల్సు మ జద! ఆళ్ల దగ్గరుండి పవరమ్మా పవరు పవర్లో ఉన్నంతకాలం వాడి వెంట్రుక తెంపలేం అంతే అవతల నాకు పన్లున్నాయ్ జాగ్రత్తగా యింటికి వెళ్ళు!

కుసుమ కళ్లలో నీళ్లు నిండుకున్నాయ్! తన తండ్రి ఓ సాధారణ ఉద్యోగి! నీళ్లు నిండుకున్న తన కళ్లకు కన్పిస్తున్న నిజం పేదవాడి కోపం పెదవికి చేటన్నదే

కుసుమ కళ్లు ఎరుపెక్కినయ్!

సిగు అవమానం అసహాయతలతో వెను తిరిగింది!

తనకు న్యాయం జరగలేదు!

స్త్రీని శక్తిగా జగన్మాతగా పూజించే సమాజమిది! ప్రాణంలేని ఆ స్త్రీ ప్రతిమలకీ చిత్రాలకిస్తున్న గౌరవం విలువ సజీవ రూపాలకు ఇవ్వలేని సమాజమూ ఇదే! కుసుమ అంతరాల్లో ద్వేషం పగ సొరలుగా పేరుకో సాగింది

* * * * * *

ఆదివారం!

కాలనీకి కొద్ది దూరంలో వున్న తన ఫ్రెండు సుజాత ఇంటి నుంచి వస్తోంది కుసుమ ఫ్రెండు మేనకోడలు పుట్టినరోజు ఘనంగా జరిగింది వీడియో తీసారు! ఆ ఆడంబరాలన్నీ చూడనిచ్చి గానీ వదల్లేదు సుజాత!

శీతాకాలం చిరు చీకటివేళ విసవిసా నడిచి వస్తోంది కుసుమ నడుస్తూ అంతదాకా తన్నొదిలి ఎట్టని సుజాత పైన విసుక్కుంటోంది

తను రోజూ కాలేజీకి రిక్షాలో వెళ్ళి రిక్షాలో వస్తోంది! ఆ రాస్కెల్సు గత పది దినాల్నుంచీ జాడ లేదు

ఊరికి చివరగ తన కాలనీ కాలనీకి ఓ వైపున మామిడితోపు! చుట్టూ తిరిగేకన్నా తోపులోంచి వెళితే మరింత దగిర వాహనాలు తప్పితే నిజానికి కాలనీ వాళ్లంతా ఆ తోపులోనే వెళ్తారు అప్రయత్నంగా రోడ్డును వదిలి ప్రక్కకు మళ్లింది కుసుమ కుసుమ కా క్షణాన కలిన జ్ఞానం తొందరగ ఇంటికి పోవాలన్నది తప్ప ఏ దారి క్షేమకరం అన్న వివేచన లేనిది మలుపు తిరగబోతున్న కుసుమ రోడు పక్కన ఓ కరెంటు స్తంబానికున్న సపోర్టింగ్ తీగను తన్నుకుని దబీమని కింద పడింది!

అరె ఎట్ట నేల కూలిందిరోయ్

కుసుమ ప్రాణాలు పైనే పోయినయ్!

ఏం పాపా దెబ్బలు తగిలాయా గురువు దగ్గర కొచ్చి చేయి అందించాడు

ఎడుపు ఉప్పెనలా తన్నుకురాగా పళ్ల బిగువున ఆపుకుని గట్టిగా అరవబోయింది హెల్ప్ హెల్ప్

కొయ్యబారిన ఆ క్షణంలో తెరుచుకున్న నోటినుంచి ధ్వని రావడం లేదు అదే అదనుగా గుడ్డను కుక్కాడు ముందు జాగ్రత్త పరుడయిన శిష్యుడు

ఒరేయ్ చిలక్కి తగిన పంజరం అదిగో అప్పుడే వెలిగిన లైట్లలో తోపుకు కాస్త ఎడంగా ఒంటరిగా ఉన్న ఓ పాడుబడ్డ ఇంటిని చూపించాడు గురువు!

ప్లీజ్ నన్నేం చేయకండి ప్లీజ్ మీకు దండం పెడతాను కుసుమ నాలుక ఆ మాటల్ని బయటకు తోసేందుకు విశ్వప్రయత్నం చేసింది ఇద్దరూ కలిసి కుసుమని మోసుకుపోయారు క్రిందికి దింపుతూ ఆమె బుగని కొరికాడు శిష్యుడు లొట్టలేస్తూ! గురువు ఇంకేదో చేసాడు

కుసుమ చేపపిల్లలా గింజుకో సాగింది చేతి వేళ్లతో గిచ్చసాగింది గాజుల చేత్తో మొహాన్ని మొత్త సాగింది అన్నీ చేస్తూ ముక్కుతూ మూలుగుతోంది!

గురు శిష్యు లిద్దరూ వాళ్ల అసలి రూపాని కొచ్చేసినట్టుగా ఆమెను పడదోసి విరుచుకుపడారు గురువు ముందు తన ఆధిక్యత చూపిస్తానన్నాడు శిష్యుడు తలూపాడు తననేవో క్రూర మృగాలు మీదపడి చీలుస్తున్నట్టుగా ఎలయింది కుసుమ! ప్రతిఘటనలేక సానువుగా ఉండిపోయింది మరొక్క క్షణం గడిస్తే స్పృహ ఉండదు అంతే!

పోతున్న స్పృహ వెనక్కి వచ్చినట్టుగా ఉలిక్కి పడింది కపాలం చిట్లిన చప్పుడు! ప్రాణం బయటి కొచ్చిన పెను కేక!

కుసుమ స్ప్రింగులా ప్రక్కకు తొలిగింది లేచి నిలబడింది

ఏం జరిగింది ఏమిటిది ఎవరది మనిషా మృగమా దయ్యమా

ఎదురుగా ఉన్న ఆ ఆకారం అవేమీ కానట్టుగా అంది

పారిపో బేగి పారిపో ఇక్కడ్నుంచి

ఎవరు మీరు మీ రెవ కుసుమ నాలుక తడారిపోయింది తలుపు లేని కిటికీలోంచి వస్తోన్న కాంతిలో కన్పిస్తోన్న ఆ ఇదర్నీ చూస్తూనే గుండాగినంత పనయింది కాళ్లు పరుగు తీసేందుకు సిద్ధమైనయ్ కానీ తనని కాపాడిన దెవరో తెల్సుకుని కనీసం కృతజ్ఞతయినా చెప్పకుండా పారిపోవడం అంత బయంలోనూ ఆమెకు అసాధ్యమే అయింది

ఎళ్ళు ఇక్కడేం జరగలేదు నీ కేటీ తెలీదు నువ్విక్కడకి రాలేదు ఎల్లిపో

వీళ్ళు చచ్చిపోయారా కుసుమ అడిగా ననుకుంది

ఎదవలు సస్తే సావనీ బేగెల్లిపో తల్లీ బంగార్లాంటి నీ బతుక్కి మచ్చ రాక ముందే పారిపో

కుసుమ కదల్లేకపోయింది ఆ ప్రయత్నమే అసాధ్యమయింది చీకట్లోని వ్యక్తిని బయాన్ని మించిన సానుభూతి కృతజ్ఞతలతో బొమ్మలా చూస్తూ వుండిపోయింది!

గ్రహించినట్టుందా ఆకారం

నాకేం పర్లేదమ్మా రాయితో ఈల్ల బుర్ర బద్దలు కొట్టి పెపంచానికి ముఖ్యంగా నీలాంటి ఆడ కూతురలకి ఈల్ల పీడ ఇరగడ సేసాను ఈల్లను ఖూనీ సేసినందుకు రేపొద్దున పోలీసోల్లు నా కురి సిచ్చేసినా పీడా యిరగడ సేస్తారీ పెపంచానికి కతే మిగలదింక ఎల్లు తల్లీ

కుసుమకు అర్థం కాలేదు స్త్రీ నీడలో ఆ ఆకారం తనలాంటి ప్రాణి అని చెప్తోంది తప్ప రూపురేఖలగపడ్డం లేదు ఈమె ఎవరో తెలీదు కానీ తన పాలిట దేవతే తనని రక్షించిన దేవతే!

ఆ దేవత తొందర చేస్తున్న కొలదీ అక్కడ నిలదొక్కుకోలేక బయటకు వచ్చింది కుసుమ

జాగర్త తల్లీ

బయటగా వినబడ్డ మాటకు చప్పున వెనుతిరిగింది కుసుమ

మై గాడ్ లెప్పర్ అప్రయత్నంగా ఆమె నోటినుంచి ఆ మాట వెలువడింది కానీ అంతకుముందే చిరు చీకట్లోనికి తప్పుకుంది ఆ ఆకారం

నిజానికి ఎవరు రోగిష్టులు- ఆ కుష్ఠు అమ్మాయా? లేక సమాజానికి జాడ్యంగా దాపురించిన వాళ్ళా?

ప్రశ్నావళి

కె.రామలక్ష్మి

కె సత్యశాయి తాళ్ళపూడి

కె రామలక్ష్మిగారూ నాదో చిన్న సందేహం నేనొక అమ్మాయిని ప్రేమిస్తున్నాను ఆ అమ్మాయి నన్ను ప్రేమిస్తోందో లేదో తెలుసుకోవాలని వుంది

★ కాస్త దగ్గరగా వెళ్ళి ఆ సంగతి అడిగేస్తే సరి తక్షణం సమాదానం దొరికేది ప్రేమించడం లేదని తెలిసపోతే – మీది అమలిన శృంగారం అనుకుని ఆనందించండి ప్రేమిస్తోందని తెలిస్తే – యిహ ఆలస్యందేనికి – పెద్దలను పంప బేరాలు ప్రారంబించండి

శ్రీ కొండ నవీన నెల్లూరు

పురాతన వస్తువులు లబ్యమైనప్పుడు – వాటి చిత్రాలు సమాచారం ఎకంగా పత్రికా ముఖంగా సాటి చెప్పాలి కాని ఏ ఒక్కటి కొదవైనా పురావస్తుశాఖ నిపుణుల బుద్ధిహీనతకు నిదర్శనమని నేను అంటాను మీరు?

★ మీ రంతమాట వారి ననక్కరలేదు అదికారులు ఎంత జాగ్రత్తపెట్టినా – వారిపై పెద్ద చేపలూ తిమింగలాలూ వుంటాయి మరిచిపోకండి! అయినా మనవాళ్ళు మన శిదిలాలని ఎలా నాశనం చేస్తున్నారో చూస్తుంటే బాదగా వుంటుంది శిదిలాయి చూస వాటిపై బి కె లౌ స్ బి ఆర్ అనో హృదయం బాణం బొమ్మలో గీస వాటిని భ్రష్టుపట్టించడంలేదా? శిదిల సంపద చూడవెళ్ళడం – మీ సంస్కృతికి దర్పణంగాని మీ ఏకాంత ప్రేమకలాపం కోసము కాదే!!

కె సన్నీ అనకాపల్లి

నేటి మన విద్యా విదానం లంచగొండితనంపై మీ అబిప్రాయం ఎమిటి లక్ష్మిగారు?

★ జీవితాని కేవిదంగానూ పనికి రాకుండా పోయిన విద్యా విదానం యువతలో అసంతృప్తని అసహనాన్ని పెంపొందిస్తోంది లంచగొండితనం అంటారా! అదో కళగా నేడు ప్రోత్సహింప బడుతోంది

అర రాత్రి ఒంటరిగా ఆడది బయటి కెళ్ళినపుడే– నిజమైన స్వాతంత్ర్యం లబించినట్టా?

★ కాదు మనకి స్వతంత్ర్యం వచ్చినా రాకపోయినా ఆడదానిపట్ల దృక్పదం మారదు దిన దినం పెరిగి పోతూన్న అత్యాచారాలు అవమానాలు యీ విషయిం రుజువు చేస్తున్నాయి కొంపలో నే లేని రక్షణ– వీదిన దొరుకుతుందని ఏ ఆడదీ ఈ రోజు అనుకోడం లేదు

జి వెంకటేశ్వరరావు హైదరాబాద్

ఎంతో తెలివైనవాళ్ళు కూడా మోసపోతూవుంటారు ఎందువల్ల కె రా గారూ?

★ మోసపోడానికి దగ్గిరెస్ట్ దారి – ఇతరులకంటే తాను తెలివైనవాడి ననుకోవడమే

హృదయం పగిలింది అంటారే – అదంత సులబమా?

★ అమాయకమైన హృదయాని కొక మోసపు దెబ్బ తగిలినా చాలు – పగిలిపోవడానికి అంచేత మనిషి తత్వాన్నిపట్టి మనిషి గుండె దెబ్బతింటుందనుకోవచ్చుసార్

స్నేహం నిలబడాలంటే ఏం చెయ్యాలి?

★ నీ స్నేహం – బాణంలాగా ఎదువాడి గుండెకు తగిలి నిలిచేలా చూసుకోవాలి గాని బంతి గోడకి కొట్టితే – గెంతి వెనక్కి నీమీదే పడేటట్టు చేయకూడదని అంటారు – స్నేహంతో ఎదురు చూడడం వుండకూడదు అర్ధంచేసుకోడం వుండాలి

ఎస్ మహమ్మద్ రఫీ

ఇదరు ప్రియులతో అక్రమసంబంధం పెట్టుకున్న ఆడదాని కపట ప్రేమను మీరు విమర్శిస్తారా?

★ ఒకేసారి నలురిని ప్రేమిస్తున్నాననే మగవాడిది – కపట ప్రేమ – అక్రమ సంబందంకాదా?!

ఇంటికి దీపం ఇల్లాలు మగవాడు?

★ దీపం కాంతులీనేలా చేస ఇల్లు స్వరసీమ చేసేవాడు

చలపాక ప్రకాష్ విజయవాడ

పాఠకుల ప్రశ్నలకు రచయితలు ముఖాముఖీ డాక్టర్ల సలహాలు జవాబులిస్తూంటారు కదా? మీరు ప్రశ్నావళి ఎందుకు నిర్వహిస్తున్నట్టు?

★ పది బుర్రలు తడిమి చూడాలన్న ఆశ! అయినా – ముఖాముఖీలో స్వంత బాజా డాక్టరు సలహాలు – చాలా అవసరం నేను ముఖాముఖీ చేయను – నేనంత గొప్ప రచయితని కాదు సలహాలివ్వడం నా అనుభవం – అందరికీ పనికొస్తుందో లేదో నని భయం అందుచేత ప్రశ్నావళి మీరూ నేనూ మాట్లాడుకొనే వారధి

బి విజయ భా ... ...

మన ప్రశ్నావళి ... ఆదర్శంగా తీర్చిదిద్ది రంగుల పేజీగా ... ... గారికి సలహా యివ్వండి

★ ఇంకా ... ... పక్కకి ఫోటో వేయమనలేదు! ఇప్పుడదీ ఫాషనే కాబోలు!

న్యాయపతి రమేష్ బాబు

నంది అవార్డులు చూస్తే బాగా రికమెండేషన్ పనిచేసనట్టు ...

★ మొత్తం ఎన్ని చిత్రాలు వచ్చాయి? ఏ చిత్రానికి ఎన్నెన్ని ... వచ్చాయి? న్యాయనిర్ణేతలు తుది ... ... కొలావచ్చారు – అన్నవి జనానికి చెప్తే మీ రన్న అనుమానాలకి తావుండదేమో! ... చిత్రాన్ని అవార్డుల కమిటీ సభ్యులు నిర్లక్ష్యం చేశారనే ... ఎయటపడింది

కె రా గారూ

★ ఎరవాలేదు ... ఎందుకు సంతోషదాం తెలుగు ... తలెత్తు ... ...తికి దిగజారిపోయిన సమయంలో దాని పరువు నిలబెట్టింది

అమ్మా రామలక్ష్మి నేను దేవుడి ... నీకు దర్శనం యిస్తున్నా! ఏం వరం కావాలో కోరుకోతల్లీ అంటే ఏం కోరుకుంటారు?


★ ముందా దేవుడి మాటివ్ అనుమానిస్తా! ఇందరుండగా నా కెందుకివ్వాలి దర్శనం?!

ఇటీవల తెల్లవారు ఝామున కలలో ఆరుద్ర ఆస్థానకవి అయినట్టు కల వచ్చింది

★ పొరపాటున కూడా మీ కల నిజపరచడం అసంబవం

కొన్ని రాష్ట్రాల శాసనసబలు చేపలమార్కెట్ కంటే నీచంగా తయారయ్యాయి

★ అందుకే – టి వి కవరేజి యివ్వమంటూంట ఈ చెత్తసినిమాలు టి వి కార్యక్రమాల కంటే పసందుగా వుండేదని – అంటున్నారు ●



సీరియల్

సూపర్ గర్ల్

వింజమూరి విజయ శాంభవి



"ఏమిటి మిస్టర్? మాటలు మర్యాదగా రానీ! ఏమనుకున్నావ్ నన్ను? నిన్ను పట్టుకెళ్ళి బొక్కలో తోసి..." అంటున్న అతన్ని ఈడ్చి పెట్టి తన్నాడు అర్జున్!

ఇక లాభం లేదని... తన గుట్టు బయట పడిందని గ్రహించి విస్సున లేచి రివ్వున పారిపోతున్న ఆ మోసగాడ్ని మెరుపులా చేజిక్కించుకుని ఎడాపెడా బాదేశాడు అర్జున్! హఠాత్తుగా క్రిందికి జారి అర్జున్ రెండు కాళ్ళూ పట్టుకున్నాడు వాడు!

"మాఫ్ కర్నా సాబ్! నన్ను వదిలి పెట్టండి! బుద్ధి వచ్చింది! ఇక ఎప్పుడూ ఇలాంటి పనులు చెయ్యను...!"

"యూ బాస్టర్డ్! ఢిల్లీ వదిలిపెట్టి మెడ్రాస్‌మీద పడ్డావా? ఇంత తేలిగ్గా వదిలి పెడితే ఎలా నిన్ను?" వాడ్ని వదిలి పెట్టకుండా బాది పారేశాడు అర్జున్!

ఇంతలో అక్కడికి వచ్చిన రూమ్‌బాయ్ ఆ దృశ్యాన్ని చూసి తెల్లబోయాడు! విషయం అతడితో చెప్పాడు అర్జున్! నిముషంలో ఆ హోటల్ మేనేజర్... అప్పుడే వచ్చిన ప్రొప్రయిటర్... అంతా అర్జున్ రూమ్ దగ్గరికి వచ్చేశారు! వారికి విషయం వివరించాడు అర్జున్! మండిపడ్డారు వాళ్ళు! అందరూ తలో చెయ్యి వేసి యధోచితంగా సత్కరించారు వాడ్ని! వెంటనే అసలైన పోలీసులు రప్పించబడ్డారు! ఘనమైన లాఠీ సత్కారాలతో వాడ్ని స్టేషన్‌కి తరలించుకు వెళ్ళారు!

హోటల్ ప్రొప్రయిటర్ అర్జున్‌కి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు..." ఇలాంటి సంఘటనలు ఈమధ్య తరచుగా జరుగుతున్నాయి గానీ... ఈ దుర్మార్గుడ్ని పట్టుకోలేకపోయాం! హోటల్‌కి చెడ్డ పేరు...! మీకు కృతజ్ఞతలు మిస్టర్..." అంటూ!

అందరూ వెళ్ళి పొయ్యాక అడిగింది కార్తి... నీ కెలా తెలుసు అర్జున్... వీడు మోసగాడని?"

(గత సంచిక తరువాయి)

"ఇంతకుముందు ఇలాంటి పరిస్థితే ఎదురయింది. నాలుగైదుసార్లు... నా ఫ్రెండ్స్ కొందరికి! వీడ్ని నేను ఇంతక్రితం చూడకపోయినా వీడ్ని గురించి బాగా విని వున్నాను! వాడి బుగ్గమీది ఆ పులిపురికాయ పట్టించింది వాడ్ని! ఆమధ్య ఇలాంటి కేస్‌లోనే ఢిల్లీలో పట్టుబడి పోలీసుల చేతుల్లో నుండి తప్పించుకుని పారిపొయ్యాడు! వీడు మెడ్రాస్‌లో వెలిశాడని ఇప్పుడే తెలిసింది!" ఆవేశంగా అన్నాడు అర్జున్!

మెరిసే కళ్ళతో చూసిం దతని వైపు కార్తి! ఈ అర్జున్... తన కాబొయ్యే జీవిత భాగస్వామి... ఫరవాలేదు... ధైర్యం... సాహసం... తెగింపు... పట్టుదల కలబోసుకున్న పురుషుడు! ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా తొణకని వీర స్వభావం కలవాడు! ఇంతకంటే గొప్ప క్వాలిఫికేషన్స్ ఏమీ అవసరం లేదు... తనకి కాబొయ్యే భర్తకి!

"ఏమిటి డియర్ అలా చూస్తున్నావు?" మత్తు కనులతో చూస్తూ అడిగాడు అర్జున్!

"ఇక ఆవేశం అణచుకోవాలి హీరోగారు! బుద్ధిగా వుంటానంటేనే దగ్గర కూర్చుని కబుర్లు చెప్పేది..." బెదిరించింది కార్తి!

"ఓ.కే!" ఒప్పుకున్నాడు అర్జున్!

అతని చెంతన వచ్చి కూర్చుంది కార్తి! ఆమె ఒళ్ళో తలవాల్చి పడుకున్నాడు అందాల చందమామ అర్జున్! తరువాత కార్తి అందాల నయనాల్లోకి చూస్తూ ఆమె కబుర్లు వింటూ మెల్లగా మత్తుగా నిద్రలోకి... గమ్మత్తయిన కలల్లోకి జారుకున్నాడు అర్జున్!

కోరుకున్న అవకాశం లభించింది కార్తికి!

* * * * *

హోటల్ సుధార!

మిస్ కార్తి!

ఫ్రమ్ హైదరాబాద్!

రిజిస్టర్‌లో సంతకం చేసింది కార్తి!

ఆ పేరు చదివి చటుక్కున తలెత్తి ఆమె మొహంలోకి చూస్తూ... "మిస్ కార్తి అంటే మీరా? మీ కోసం ఇప్పటికి రెండు సార్లు ఫోన్‌కాల్స్ వచ్చాయి! ఓ వ్యక్తి పది నిముషాల క్రితం వచ్చి మీరు వచ్చారా... లేదా అన్న విషయం ఎంక్వయిరీ చేసి వెళ్ళారు..." మర్యాదగా చెప్పాడు!

ఉలిక్కిపడి అంతలోనే సర్దుకుంటూ... "ఐ. సీ..." చిరునవ్వుతో అంది.

"ఈసారి వాళ్ళు అడిగితే నేను వచ్చిన విషయం చెప్పండి...!"

"ష్యూర్ మేడమ్! అయితే మీరు రూమ్ తీసుకోనక్కర లేదు! రాత్రే మీ కోసం ఓ రూమ్ బుక్ చేయబడింది!" అంటూ బాయ్‌ని పిలిచి... "ఆమెని రూమ్ నెం : 204 లో దించిరా..." అని చెప్పాడు అరవంలో!

కార్తికి వినయంగా నమస్కరించి ఆమె చేతిలోని రెడ్ సూట్‌కేస్‌ని అందుకోబోయా డతను!

కార్తి చప్పున దాన్ని మరో చేతిలోకి మార్చుకుని అతడికి ఎర్‌బాగ్‌ని అందించింది! తరువాత రిసెప్షనిస్ట్‌కి థాంక్స్ చెప్పి బాయ్ వెంట నడిచింది!

దూరంగా కూర్చుని ఈ దృశ్యాన్ని గమనిస్తున్న స్లైట్ సూట్ ధరించిన వ్యక్తి... రిసెప్షనిస్టు దగ్గరికి వచ్చి మెల్లగా ఏదో అడిగాడు! అతడు తలూపుతూ తన ముందున్న రిజిస్టర్‌ని ఆ వ్యక్తి ముందుకి నెట్టి... కార్తి పేరు చూపించాడు! అతడు సంతృప్తిగా తల పంకించి... వడి వడిగా పెద్ద పెద్ద అంగ లేసుకుంటూ అక్కడినుండి వెళ్ళిపొయ్యాడు!

* * * * *

చైతన్య చెబుతున్న విషయం విని స్టన్ అయిపొయ్యాడు అర్జున్! అరగంట క్రితం చైతన్య చైనా బజార్లో కలిశా డతన్ని! హఠాత్తుగా అక్కడ అలా కలుసుకోవడం ఇద్దరికీ ఆనందాన్నే కలిగించింది! అర్జున్‌కి చైతన్య అలా కనిపించడం ఎంతో ఆశ్చర్యాన్నీ, అనుమానాన్నీ కూడా కలిగించింది!

"మీరు ఇక్కడికి రావడానికి గల కారణం?" అనుమానంగా అడుగుతున్న అర్జున్ మొహం చూస్తే... చైతన్యకి అనుమానం వచ్చింది!

"అర్జున్... నీకు గాని కార్తి కనిపించిందా ఇక్కడ?" చైతన్య ప్రశ్న వింటూనే కోపంగా పెదవులు బిగించి...

"కనిపించడం ఏమిటి? నా కళ్ళు గప్పి మాయమైంది కూడా..." అన్నా డతను.

"మైగాడ్..." తల పట్టుకున్నాడు చైతన్య!

"వాట్ హేపెండ్ చైతన్యా? అసలేం జరిగింది? కార్తి మెడ్రాస్ ఎందుకు రావాల్సి వచ్చింది ఒంటరిగా? ఇంట్లో పోట్లాడి అలిగి వచ్చిందా... లేక ఏదైనా అడ్వెంచరా ఏమిటి? ఎవర్నో ఉద్ధరించ డానికిఈ ప్రయాణం పెట్టుకుని నెత్తి కేదైనా

జరిగిన కథ- 20 : రాణికి సహాయపడాలనుకున్న కార్తిని అడుగడుగునా శత్రువులు వెంటాడుతుంటారు. కార్తిని వెతుక్కుంటూ విజయవాడ చేరిన చైతన్య స్పృహ కోల్పోయి పడివున్న రోజ్‌ను రక్షించి, ఆమె ద్వారా అందిన సమాచారం మేరకు కార్తి కోసం మద్రాసు వెళ్తాడు. అక్కడ కార్తి ఆచూకీ తెలియక నిరాశచెందుతాడు. మద్రాసు చేరిన కార్తికి అనుకోకుండా బావ అర్జున్ తటస్థపడి తనున్న లాడ్జికి తీసుకువెళ్తాడు. పోలీసు సూపరింటెండెంటు అయిన చైతన్య స్నేహితుడు దగ్గరుండి రోజ్‌ను హైదరాబాద్ పంపిస్తాడు.

తెమ్మకుందా? చైతన్య మొహం చూసి అనుమానంగా ఆతృతగా అడిగాడు అర్జున్!

అతని ప్రశ్నలకి సమాధానం చెప్పకుండా ముందు ఈ విషయం చెప్పు! ఎక్కడ కనిపించింది గాని నీకు? ఎప్పుడు కనిపించింది? ఆతృతగా అడిగాడు చైతన్య!

అర్జున్ తన ఆతృతని అతి బలవంతాన అణచుకుని ఆరోజు ఉదయం కార్తి తనకి రైల్వే స్టేషన్‌లో కనబడటం ఫ్రెండ్ మారేజ్‌కి వచ్చానని చెప్పడం తనతో హోటల్ రూమ్‌కి రావడం మధ్యాహ్నం దాకా తప్పనిసరిగా అన్నట్టు తనతో ఉండిపోవటం అంతా చెప్పి

నాకు మొదట్నుంచీ అనుమానంగానే వుంది తన తీరు! నేను ఎక్కడ హైదరాబాదుకి ట్రంకాల్ చేస్తానో నన్న భయం తన మొహంలో కనబడుతూనే వుంది! ఎలా నా నుండి తప్పించుకుని బయట పడదామా అని తను తొందర పడటం ఖంగారు పడటం నేను గమనిస్తూనే వున్నాను! కానీ ఆఖరి క్షణంలో నన్ను ఏమరపాటుకి గురిచేసి పారిపోయింది అని చెబుతూ చైతన్యని హోటల్ రూమ్‌కి తీసుకొచ్చి కార్తి వెళుతూ రాసిపెట్టి వెళ్ళిన స్లిప్ అందించాడు!

డియర్ అర్జున్ నేనో ముఖ్యమైన పనిమీద ఈ వూరు వచ్చాను! అదేమిటో నీకు చెబితే నువ్వు నన్ను వెళ్ళనివ్వకపోవచ్చు! అనుమానంతో నా వెంట వస్తాననవచ్చు! కానీ నిన్ను నా వెంట తీసుకు వెళ్ళవచ్చో లేదో నాకు తెలీదు! నీకు నేను నెత్తిన మోపుతున్న ఈ బాధ్యత ఈ విషయం సచ్చుతుందన్న నమ్మకం కూడా నాకు లేదు! నేను మమ్మీకి డాడీకి తెలీకుండా ఈ వూరు వచ్చానేమోనన్న నీ అనుమానం సెంట్ పర్సెంట్ కరెక్ట్! కాబట్టి డియర్ బావా దయచేసి ఈ విషయం వాళ్ళకి తెలియజెయ్యవదు! ఖంగారుపడి భయపడిపోతారు! ఇదేమంత భయపడాల్సిన విషయమేమీ కాదు! నేను మళ్ళీ తొందరలోనే నా పని ముగించుకుని వచ్చి నిన్ను కలుసుకుంటాను! అప్పుడు అన్ని విషయాలూ నీకు వివరంగా చెబుతాను! ఇప్పుడు ఇలా చెప్పకుండా వెళ్ళిపోతున్నందుకు కోపం తెచ్చుకోవద్దు! మరి నీకు తెలిస్తే నన్ను వెళ్ళనీవుగదమ్మా! మరి వస్తాను నీ స్వీట్ హార్ట్ కార్తి!

అసలు విషయం ఏమిటి చైతన్యా? కార్తి ఇక్కడికి వచ్చిన ఆ పనేమిటి? తను నెత్తిన వేసుకున్న ఆ బాధ్యత ఏమిటి? ప్లీజ్ చెప్పండి ?

చైతన్య ముఖం చూస్తుంటే అర్జున్‌కి ఏదో జంకు కలిగింది!

చెబుతాను! అంటూ క్లుప్తంగా మూడు నిముషాల్లో విషయం అంతా వివరించాడు చైతన్య!

అంతా విని స్టన్ అయిపోయ్యాడు అర్జున్! అతని మొహం పాలిపోయినట్టయింది!

ఎలా ఇప్పుడు? ఏం చెయ్యాలి మనం? ఆదుర్దాగా అడిగాడతను!

చేసేది మాత్రం ఏముంది? కార్తి ఎక్కడికి వెళ్ళి వుంటుంది ఆమె కలుసుకోబోయే ఆ వ్యక్తి లేదా వ్యక్తులు ఎవరు? అన్న దాన్ని గురించి చిన్న క్లూ ఏదైనా దొరికితే ఏదైనా చెయ్యవచ్చు! అలాంటిదేం లేనప్పుడు చెయ్యగలిగిందేముంది?

చైతన్య మాటలు విని మై గాడ్ మై గాడ్ గడ్డం రుద్దుకుంటూ అన్నాడు అర్జున్ తెలియక తనుగా వచ్చి విషవలయంలో చిక్కుకుపోయిన ఆ లిటిల్ ఇడియట్‌ని ఎక్కడని వెదుకుదాం? పోనీ పోలీసుల సాయం అర్థిస్తే? ఆదుర్దాగా అన్నాడు!

మన పోలీసు డిపార్టుమెంటు బహుశ ఈ విషయమై తమిళనాడు పోలీసు డిపార్టుమెంట్‌ని రిక్వెస్ట్ చేసి వుంటుంది ఇప్పటికో ఓసారి వెళ్ళి కమీషనర్‌గార్ని కలుసుకుని కార్తి ఫొటో అందజేసి వచ్చేదాం! మన ప్రయత్నం మనమూ చేదాం! మెడ్రాస్ నగరాన్నంతా మనకి వీలయినంతవరకూ గాలించి వదలాలి! కమాన్ లెటజ్ గో అంటూ లేచాడు చైతన్య కాఫీ అయినా తీసుకోకుండ!

ఆ రాత్రి తెలిసింది వారికి కార్తి ఆచూకీని తెలిపే ఓ చిన్న క్లూ!

* * * * * *

కాలింగ్ బజర్ మ్రోగడంతో అందుకోసమే ఎదురు చూస్తున్నట్టు కూర్చున్న కార్తి చప్పున వెళ్ళి తలుపు తీసింది! ఆసక్తిగా చూసిన ఆమె ఎదురుగా కనిపించిన నిండు ముత్తయిదువని ముగ్ధురాలైనట్టుగా చూడసాగింది!

పచ్చని నిగనిగలాడే చాయతో లేత పచ్చ రంగు వెంకటగిరి జరీ చీరతో నుదుట పెద్ద కుంకుమ బొట్టు చేతులనిండా గాజులు మెడలో కాసుల పేర్లు నిండైన మొహంతో పెదవులమీద చిరునవ్వుతో అచ్చు పదహారణాల తెలుగు ముత్తయిదువులా వున్న ఆమె వైపు మంత్ర ముగ్ధలా చూడసాగింది కార్తి!

అమ్మడూ! నేను లోపలికి రావచ్చా? అదే చిరునవ్వుతో అడిగిందామె స్వచ్ఛమైన తెలుగులో

చప్పున తెప్పరిల్లుతూ తప్పకుండా! రండి ఆంటీ అంటూ ప్రక్కకి జరిగి ఆమెకి చోటు ఇచ్చింది కార్తి!

ఆవిడ లోపలికి వస్తూనే చప్పున తలుపు వేసింది! ఈసారి ఆశ్చర్యంగా చూసింది కార్తి!


ఏమీ అనుకోకు తల్లీ చలి చలిగా వుంది! నేను అసలే ఉబ్బసపు రోగిని అందామె!

పరవాలేదు లెండి అంది కార్తి

కూర్చోండి ఆంటీ కార్తి మర్యాదగా అంది!

ఆవిడ కూర్చుని కార్తి కళ్ళల్లోని కుతూహలాన్ని గమనించి తన సహజమైన చిరునవ్వుతో చెప్పింది

మాదీ తెలుగు దేశమే నమ్మడూ! పదేళ్ళక్రితం వచ్చి ఇక్కడ స్థిరపడిపొయ్యాం! ఎప్పుడైనా మన తెలుగువాళ్ళని చూస్తే ప్రాణం లేచి వచ్చినట్టు అనిపిస్తుంది! అందులో ఆడపిల్లలు లేని దాన్నేమో నీలాంటి బొమ్మల్లాంటి అమ్మాయిల్ని చూస్తే కన్నుల పంటగా వుంటుంది! మురిపెంగా కార్తి వైపు చూసింది!



మొహమాటంగా నవ్వింది కార్తి!

బాయ్‌ని పిలిచి కాఫీ తెప్పించిందామె! ఆవిడ కార్తితో కబుర్లు చెప్పసాగింది! కార్తి చిరునవ్వుతో వూ కొడుతూ ఆవిడ్ని గురించి ఆలోచించసాగింది!

ఎవరీవిడ? ఎక్కడ్నుంచి వచ్చింది? తనని ఎక్కడ చూసింది?

కార్తి ఒక్క విషయం గమనించలేదు తనతో నవ్వుతూ మాట్లాడుతున్న ఆవిడ కళ్ళు డేగ కళ్ళలా రూమ్ అంతా పరికించడం! దేనికోసమో పదే పదే వెదకడం ఇదంతా కార్తికి తెలీదు! ఆవిడ తన పేరు కస్తూరీబాయి అని చెప్పింది కార్తికి! ఆవిడ కార్తి అందచందాల్ని పొగడ సాగింది! కార్తికి ఆవిడ కట్టు బొట్టు అలంకరణ చిరునవ్వు ఆవిడ పట్ల ఎంత గౌరవం కలిగించినా ఆవిడ యొక్క ఈ పొగడ్తలు కార్తికి నచ్చలేదు! ఆ విషయం కార్తి మొహమాటంవలన పైకి చెప్పలేదు! కాసే పాగి అందావిడ

పాపా ఆ రెడ్ సూట్‌కేస్ ఇచ్చేస్తే నేను వెళతానమ్మా! నా కోసం మీ బాబాయ్ ఇంటి దగ్గర ఎదురు చూస్తుంటారు అని!

చాలా మెల్లగా అన్నదావిడ ఈ మాటల్ని! అదిరి పడింది కార్తి ఆ మాట విని!

ఎమిటీ అమ్మడూ అలా చూస్తావు? ఆ సూట్‌కేస్ కోసమే నేను వచ్చింది! నువ్వు ఈ హోటల్లో దిగుతున్నట్టు రాత్రి మీ బాబాయి చెప్పారు నాకు అదే చిక్క ని చిరునవ్వుతో చెప్పిందావిడ!

విచిత్రంగా చూడసాగింది కార్తి! ఈ సూట్‌కేస్ కోసం తనని ఇక్కడ కలుస్తారనుకున్న వ్యక్తి ఈవిడా?

సంసారపక్షంగా వుండే ఓ స్త్రీ తన కోసం వెదుక్కుంటూ ఈ సూట్‌కేస్ కోసం వస్తుందని కార్తి అనుకోలేదు! కార్తి చూపుల్లోని ఆశ్చర్యం గమనించి కస్తూరీబాయి నవ్వుతూ చెప్పింది

నీ ఆశ్చర్యం నాకు అర్థమైంది పాపా! రాణి చెప్పినట్టు నువ్వు ఈ సూట్‌కేస్‌ని రంగనాయకికి అప్పగించినా అది నాకే చేరి వుండాలి! పాపం రంగనాయకి మధ్యలో నే హాస్పిటల్ పాలు కావటంతో ఇలా నువ్వే నన్ను వెదుక్కుంటూ రావాల్సి వచ్చింది

ఉలిక్కిపడి చూసింది కార్తి! రంగనాయకి శత్రువుల మాతుకానికి గురయి హాస్పిటల్‌లో ప్రమాద స్థితిలో వుందన్న వార్త వీళ్ళదాకా వచ్చిందా? అయితే రాత్రి తను రంగనాయకిల ఫోన్లో మాట్లాడిన విషయం వీళ్ళకి తెలిసిపోయిందా?

హఠాత్తుగా ఎందుకో తెలీని అనీజీనెస ప్రారంభమయింది ఆమెలో!

కార్తి ఆలోచనలు గుర్తించినట్టు రక్కున అంది కస్తూరీబాయి దానిదేం వుందిలే అమ్మా! రాత్రి నువ్వు వున్న పరిసతి అలాంటిదయి వుంటుంది! కొన్ని కొన్ని సందర్భాల్లో అబద్ధం ఆడటం ఎంతమాత్రమూ తప్పు కాదని పైగా అవి ఆయా సందర్భాల్లో తప్పనిసరి అని మన పురాణాలే చెప్పాయి అంటూ వుంటారు మీ బాబాయిగారు! రాత్రి ఢిల్లీ నుండి నీతో ఫోన్లో మాట్లాడిం దెవరనుకున్నావు? నా కొడుకు నవ్వుతూ అందామె!

కార్తి ఆమ వైపు అలా చూసూ ండిపోయింది! నమ్మవచ్చా ఈవిడ మాటలు?

ఈసారి మళ్ళీ ఆవిడే అంది ఈ గొడవ గందరగోళం అంతా చూసి నువ్వు బాగా బెదిరిపోయి వుంటావుగదూ? అవునా?

ఆ ప్రయత్నంగా తలూపింది కార్తి అవునన్నట్టు!

ఇక భయపడకు అమ్మా! నిశ్చింతగా మీ వూరు వెళ్ళిపో కార్తి తలమీద చెయ్యి వేస్తూ అందామె!

అప్పుడు అడిగింది కార్తి అసలు ఆ రాణి ఎవరు? ఈ మిస్టరీ అంతా ఏమిటి? ఆ సూట్‌కేస్‌లో వున్న ఆ రహస్యం ఎమిటి? అని

ఆవిడ నిట్టూర్చి ప్రారంభించింది చెబుతా నమ్మా అంటూ!

కానీ ఆ ఇద్దరికీ తెలీదు ఆ ఇద్దరి మాటలూ రహస్యంగా ఓ జత చెవులు వింటున్న విషయం!

రాణి నా కోడలు అంది ఆవిడ!

ఉలిక్కిపడింది కార్తి ఆ మాటలకి ఎమిటీ అంటు!


అవును మళ్ళీ నిట్టూర్చింది ఆవిడ! నమ్మకం కుదరడం లేదు గదూ? అదో పెద్ద కథ నా అన్నగారు పాతికేళ్ళక్రితం అమెరికాలో చదువుకునేప్పుడు ఓ అమెరికా అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు! ఆ అమ్మాయి పేరు రీనా! వారికి పుట్టిన పిల్లే రాణి! రీనా తండ్రి కోటీశ్వరుడు! రీనాకి బాగా ఆస్తి పంచి ఇచ్చాడు! రాణి పుట్టిన నాలుగేళ్ళ తరువాత ఓ యాక్సిడెంట్‌లో అన్నయ్య పోయ్యాడు! రీనాకి ఓ బావ వున్నాడు! అతగికి మొదట్నుంచి రీనా ఆస్తి మీద కన్ను వుంది! ఇప్పుడు చర్త పోవడంతో తనని చేసుకోమని వేదించసాగాడు!

అమెరికాలో పుట్టి ఎరిగినప్పటికీ రీనాకి భర్త దేశం అన్నా మన సంప్రదాయలన్నా ఎంతో ఇష్టం! భర ని ప్రాణాధికంగ ప్రేమించిన ఆమె మళ్ళీ ఎళ్ళి పట్ల ఎముఖత్వం చూపించింది! పైగా దుర్వ్యసన పరుడైన ఆ బావ గారంటే ఆమెకి అపరిమితమైన అసహ్యం! అతనితో తన పెళ్ళి జరగడం అన్నది అసంభవమైన ఎషయం అని ఖరాఖండీగా చెప్పేసింది! ఆ దుర్మారుడు రీనాని బెదిరించసాగాడు

నువ్వు ఇందుకు ఒప్పుకోకపోయిన పక్షంలో నీ కూతుర్ని హత్య చేస్తాను అని!

రీనా భయపడిపోయింది! ఆ దుర్మారుడు అన్నంత పనీ చెయ్యగలడని! ఇలా లాభం లేదని బాగా ఆలోచించి రహస్యంగా తన ఆస్తినంతా డైమండ్స్ రూపంలోకి మార్చేసి వాటిని తన కూతురితో సహా రహస్యంగా మా దగ్గరికి పంపేసింది! మా దగ్గరైతే తన కూతురు సుఖంగా క్షేమంగా వుండగలదన్న నమ్మకంతో! తరువాత రీనాని ఆ బావ హత్య చేశాడు! తనని పెళ్ళి చేసుకోవడానికి ఒప్పుకోలేదన్న కోపంతో కసితో

తరువాత ఆ దుర్మారుడు రీనా కూతురి కోసం వెదుకుతూ ఇండియా వచ్చాడు! రాణి జాడల్ని వాడక్కడ కనిపెడతాడోనన్న భయంతో మేము మా బంధువులకి సైతం తెలీకుండా రహస్యంగా ఈ మద్రాసు వచ్చి చేరాం! తరువాత వాడు ఏమయ్యాడో మాకు తెలీదు! రాణి పెరిగి పెద్దదయింది! మా అబ్బాయి సుకుమార్ రాణీ ప్రేమించుకున్నారు! పెళ్ళి కూడా చేసుకున్నారు! ఓ రెండేళ్ళపాటు సుఖంగా కూడా కాపురం చేశాడు! ఓ



కార్తి సాహసం

బిడ్డ కూడా పుట్టింది! ఇంతలో హఠాత్తుగా రాణి ఈ ఇంట్లో నుండి మాయమై పోయింది!

తను ఏమయిందో ఎక్కడికి వెళ్ళిందో తెలీక మేం అయోమయంలో పడిపొయ్యాం! భయపడి పొయ్యాం! ఈ దిగులుతో మావాడు మంచం ఎక్కాడు ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే రాణి తన తల్లి తాలూకూ సంపద అయిన డైమండ్స్ వున్న ఎర్ర సూట్‌కేస్‌ని తనతో ఎత్తుకెళ్ళిపోయింది! రెండేళ్ళు గడచిపొయ్యాయి! మా వాడు కాస్త మనిషయ్యాడు! వాడికి మళ్ళీ పెళ్ళి చేద్దామనుకుంటున్న పరిస్థితుల్లో హఠాత్తుగా మేం వూహించని విధంగా రాణి నుండి ఓ వార్త వచ్చింది!

మేం వూహించినట్టుగా తనుగా ఇష్టపడి ఇంట్లో నుండి వెళ్ళిపోలేదని తన తల్లికి బావ అయిన దుర్మారుడు తనని తీసుకెళ్ళి హైదరాబాదులో బందీగా వుంచాడని అప్పుడు ఆ సమయంలో వూళ్ళో లేని వర అంటే మా అబ్బాయిలా ఫోన్ చేసి డైమండ్స్ వున్న సూట్‌కేస్‌తో తనని ఒంటరిగా హైదరాబాదు బయలుదేరి రమ్మని చెప్పాడని ఆ సమయంలో నేను మా ఆయనా ఇంట్లో లేకపోవడంతో తను అమాయకంగా నమ్మి వెళ్ళిపోయిందని అయితే తరువాత జరిగిన మోసం గ్రహించి డైమండ్స్ వున్న సూట్‌కేస్‌ని ఓ రహస్య ప్రదేశంలో దాచగలిగినా తను మాత్రం అతడి చేతిలో నుండి తప్పించుకోలేకపోయిందని ఈ రెండేళ్ళుగా ఆ దుర్మారుడు పెట్టరాని బాధలు చిత్రహింసలు పెట్టాడని ఎలాగైనా ఎప్పటికైనా అతడి బారి నుండి తప్పించుకుని బయట పడగలనన్న నమ్మకంతో ఎలాగో సహించి భరించి బ్రతికి వుండగలిగానని

ఇక ఆ ఆశ కూడా నశించిపోవడంతో తన ప్రాణాలు పోయినా తన బిడ్డకి అయినా తన సంపద దక్కాలన్న కోరికతో ఆశతో ప్రాణాలకి తెగించి ఓ అమ్మాయి ద్వారా రెడ్ సూట్‌కేస్‌ని విజయవాడలో వుంటున్న మా ఫామిలీ ఫ్రెండ్ లాయర్ రంగనాయకి దగ్గరికి చేరవేస్తున్నట్టు మాకు వార్త పంపింది!

ఈ వార్త మాకు చేరేప్పటికి తాను ప్రాణంతో వుండకపోవచ్చు కూడానని తనని గురించి మమ్మల్ని మర్చిపొమ్మని కూడా వ్రాసింది!

చెప్పడం ఆపి కళ్ళ నీళ్ళు పెట్టుకుంది కస్తూరీబాయి! వింటున్న కార్తి మనసు ద్రవించిపోయింది! అప్రయత్నంగాఆమె కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి!

ఇదమ్మా జరిగింది! రంగనాయకి రాక కోసం ఎదురు చూస్తుండగా విజయవాడ నుండి నువ్వు రంగనాయకిలా మా అబ్బాయితో మాట్లాడటం జరిగింది! అప్పుడు అలా మాట్లాడింది రంగనాయకే అని భావించినప్పటికీ ఆ తరువాత రంగనాయకి తల్లి హాస్పటల్ నుండి మెడ్రాస్‌కి ట్రంకాల్ చేసి అసలు విషయం చెప్పింది మేం జరిగిందేమిటో



సమయస్ఫూర్తి

దాదాపు 32 సంవత్సరముల క్రిందటి మాట అప్పుడు నాకు 8 సంవత్సరాలు నేను మా అమ్మగారు తమ్ముడు చెల్లెలు మేము నలుగురం మా మామయ్యగారి ఊరు ఏలూరు నుండి విజయవాడకు వెళుతున్నాం ఆ రోజులలో పవర్‌పేట స్టేషనులో ప్యాసింజరు బండ్లు తప్ప ఏమీ ఆగేవికావు అదీ రెండు మూడు నిమిషాలకన్నా ఎక్కువసేపు ఆగేవికావు

ఆ రోజు రైలు చాలా రష్‌గా ఉంది కూలి మా తమ్ముడ్ని మా పెట్టెని ఒక పెట్టెలో ఎక్కించాడు లోపలికి వెళ్ళే మార్గం లేదు ఇంతలో రైలు కదిలింది. మా అమ్మ నేను ఇంకా ఎక్కనేలేదు మా అమ్మ చంకలో చెల్లాయి ఏడుపు నేను చటుక్కున మా అమ్మ చెయ్యి విడిపించుకుని పచ్చజెండా ఊపుతున్న గార్డు దగరకి వెళ్ళి "అంకుల్ అంకుల్ బండి ఆపండి! లోపల మా తమ్ముడు, పెట్టె ఉన్నారు మా అమ్మ, నేను ఎక్కలేక పోయినాము బండి ఆపించండి" అని అన్నాను. వెంటనే ఎర్రజెండా చూపించి బండి ఆపించి, మా అమ్మగారి దగ్గరకు తీసుకువచ్చి, మా తమ్ముడు ఉన్న పెట్టెలో ఎక్కించి నా సమయస్ఫూర్తికి నన్నెంతో మెచ్చుకున్నారు.

రామచంద్రుని విజయలక్ష్మి (న్యూఢిల్లీ)

గ్రహించాం! ఇప్పుడు చెప్పు నీకు ఇప్పటికైనా నమ్మకం చిక్కిందా? ఆ సూట్‌కేస్ హక్కుదారులం మేమే నన్న విషయం? ఈసారి తన సహజ సిద్ధమైన చిరునవ్వుతో అడిగిం దావిడ!

ఆవిడ కళ్ళలో దిగులు తారట్లాడుతూనే వుంది! ఈసారి ఆమె మాటలు కార్తి నిజంగా నమ్మింది!

అయాం సారీ ఆంటీ! సూట్‌కేస్ వెనక ఇంత కథ వుందనుకోలేదు! ఆ సూట్‌కేస్‌ని మీకు తప్పక అప్పగిస్తాను అంది కార్తి

మంచిదమ్మా నిండైన చిరునవ్వుతో అందామె!

రాణి పట్ల జాలతో కార్తి హృదయం నీరయి పోయింది! అన్ని హింసలపాలైన రాణి కడసారి కోరికను తీర్చడం కోసంగా తను ఎన్ని సమస్యల్ని చిక్కుల్ని ఎదుర్కొన్నా పరవాలేదు! చివరికి రాణి కోరికను తీర్చగలిగింది! అసలు ఈబాధ్యతను తను తీసుకోవడం ఎంత మంచిదయింది? అనుకుంది కార్తి సంతోషంగా!

అయితే ఆమె రాణిని గురించి ఆమె ఆచూకీని గురించి కస్తూరిబాయి తనని అడుగుతుందేమో రాణి మరణవార్తని ఆవిడకి ఎక్కడ చెప్పాల్సి వస్తుందోనని భయపడింది! కానీ ఆమె భయపడినట్టు కస్తూరిబాయి అసలు ఆ విషయం ఎత లేదు! దాన్ని గురించి లోతుగా ఆలోచించని కార్తి అందుకు ఆ క్షణంలో ఎంతో సంతోషించింది!

అయితే నా వెంటబడ ఆ దుర్మారులు రాణి తల్లి బంధువైన ఆ రాక్షసుడి మనుషులన్నమాట? అంది!

అవునమ్మా! రంగనాయకిని హత్య చెయ్యాలని చూసిందీ వాళ్ళే అంది కస్తూరీబాయి!

మరో అయిదు నిముషాల తరువాత మీ బాబాయిగారు నా కోసం ఎదురు చూస్తుంటా రమ్మా అందావిడ!

ఆ అనడంలో రెడ్ సూట్‌కేస్‌ని ఇస్తే నేను వెళ్ళిపోతాను అన్న భావాన్ని అర్థం చేసుకుని సారీ ఆంటీ! ఆ సూట్‌కేస్‌ని ఒక దగ్గర దాచాను కీడెంచి మేలెంచమన్నారన్న ఉద్దేశ్యంతో నాతో ఈ హోటల్‌కి తీసుకురాలేదు ఎందుకైనా మంచిదని! మరో గంట ఆగి నేనే తీసుకొచ్చి మీకు అప్పగిస్తాను! మీ అడ్రసు చెప్పండి అంది

ఈసారి కస్తూరిబాయి మొహంలో నవ్వు మాయమైంది! క్షణం మౌనం వహించి సరేలే అమ్మా మళ్ళీ నేనే వస్తాన్లే! నీకెందుకంత శ్రమ? అంటూ లేచింది

జాగ్రత్త తల్లీ! రోజులు అసలే బాగాలేవు! ఆడపిల్లవి! ఏంటో పాపం వయసుకి మించిన బాధ్యతని నెత్తిన వేసుకున్నావు! సూట్‌కేస్‌ని తెచ్చిపెట్టు నేను తప్ప ఎవరొచ్చినా ఇవ్వకు నువ్వన్నట్టు కీడెంచి మేలెంచటం అన్నమాట ఎంతైనా నిజం! అందుకే చెబుతున్నా సరిగ్గాగంట తర్వాత నేను వస్తాను జాగ్రత్త అని మరోసారి హెచ్చరించి వెళ్ళిపోయింది

ఆవిడ మర్యాద కోసమైనా తనని ఓసారి తమ ఇంటికి ఆహ్వానించకపోవటం కార్తికి ఆశ్చర్యం కలిగించింది! ఆ సూట్‌కేస్‌ని తెచ్చి ఆవిడకి అప్పగించాలనే నిర్ణయానికి వచ్చింది కార్తి!

కానీ కార్తికి గాని కస్తూరీబాయికి గానీ తెలీదు తమ ఇద్దరి మధ్య జరిగిన సంభాషణని ఓ జత చెవులు పొల్లుపోకుండా విన్న విషయం!

(ఇంకా ఉంది)

అసంప్రేక్ష్యకారిత్వము... పంచతంత్రము

...ఐదవ భాగము





... సేయరచన ...
నండూరి. రామమోహనరావు
బొమ్మలు.. బాపు
ఇంటిదేమో వానికి
ఇచ్చిపోయెను కాలనికి
ఎట్లువత్తును మిత్రమా,
ఎవరికిత్తును పుత్రునే?
వెర్రిబాగుల నేస్తమా!
కుర్రకుంకను దింపుమా
పాపదగ్గర ముంగిసో
కాపలాగా ఉంచుమా
సరేనని యా విప్రుడు
సరాసరి, తన బిడ్డను
ఉంచి ముంగిస దగ్గర
ఊరిలోనికి పోయెను
దురాశాపరుండై, యతండట్లు లేగన్
ధరాగర్భమందున్న సర్పంబు వేగన్
బుసల్ కొట్టుచున్ సమీపింపలాగన్
వెసన్ దాని మార్గావరోధంబు గాగన్,
ఎదుట నిలిచెను ముంగిస,
బెదరి నిలిచెను సర్పము
అప్పుడా రెండింటికి
గొప్ప యుద్ధము జరిగెను,
తుదకు ముంగిస పామును
తునాతునకలు చేసెను
పాపమిట్లా పాపకు
పాముగండము తప్పెను.

యోగశిల్పాలు

తిరుమలశ్రీ

ఉషః కన్య [illegible] దిగంతాలలో [illegible]గిస్తున్నాయి.

[illegible] బాలబానుని [illegible] జాగృతం చేస్తున్నాయి

రేయంతా నిశాకాంత వొళ్లో వెచ్చగా నిద్ర పోయిన హనుమయ్యకోన సూర్య కిరణాల తాకిడికి మేల్కొంచి బదకంగ వొడలు విరుచుకుంటోంది



బస్సులోంచి ప్రకృతి అందాలను తిలకిస్తున్న నాకు దూరంగా కోన చివర కొండ మీద ఆలయ గోపురం మెరుస్తూ కనిపించింది

కోనేటి వద్ద బస్సు ఆగింది

అందరితో పాటు నేనూ బస్సు దిగాను

కొండ మీద భూమ్యాకాశాలను కలుపుతున్నట్లు ఆలయం!

ఆంధ్రదేశంలో ఓ మూల వున్న హనుమయ్యకోన కుగ్రామమైనా ఆ కోనలో వున్న హనుమంతుడు బాగా మహిమ గలవాడని ప్రసిద్ధి! అందుకే అక్కడికి ఎక్కడెక్కడి నుంచో ఆయన దర్శనార్థం వస్తుంటారంతా

చుట్టూ రమ్యమైన పచ్చని వాతావరణం మనసులను రంజింపజేస్తోంది

కాళ్లు కడుగుకొనేందుకు కోనేటిలో దిగుతున్నారంతా నేను వెళ్లాను

ఉదయబానుని ఆగమనంతో ఉప్పొంగే హృదయాలతో వొళ్ళు విరుచుకుంటూ స్వాగతం పలుకుతున్నాయి కోనేటిలోని కలువబాలలు

నీటిలోకి దిగి తేటగా వున్న చల్లటి జలాలను దోసిళ్లతో తీసి ముఖం పైన చల్లుకున్నాను హాయిగా అనిపించింది పాద ప్రక్షాళన గావించి కొండ మీదకు దారి తీశాను

ఆలయం ముంగిట నిలచి సమున్నత ఆలయ శిఖరం వంక దీక్షగా చూసాను

ఎన్నాళ్ల నుంచో ఆ పుణ్యక్షేత్రాన్ని దర్శించాలన్న నా వాంఛ ఆనాడు ఈడేరినందుకు నా హృదయం ఆనందంతో వుప్పొంగుతోంది సుప్రసన్నుడు సకల మహిమాన్వితుడూ అయిన చతుర్భుజ హనుమాన్ విశ్వమోహనరూపం సందర్శించే బాగ్యం అబ్బినందుకు నాకు సంతోషంగా వుంది

శిఖరం మీది రమణీయ శిల్పాలు ఉదయబానుని బంగారు కిరణాలలో జలకాలాడుతున్నాయి

ఆలయ ప్రాంగణంలో అమ్ముతూన్న పులూ పళ్ళూ టెంకాయ కొని ఆలయంలో ప్రవేశించాను

ఆలయం చిన్నదైనా చక్కగా వుంది వులుల వంటి శిల్పకారుల వులుల మెరుపులు ఆ ఆలయం మీద స్పష్టంగా గోచరిస్తున్నాయి

ఒక్కో చిత్రం ఒక్కో కళాఖండం!

ఒక్కో బంగిమ ఒక్కో అపురూప అనుబవం!

ఒక్కో వొంపు ఒక్కో దివ్యమైన సొంపు!

వందల ఏళ్ల క్రితపు నిర్మాణ మట అది! చెక్కుచెదరని శిల్పకళా వైభవంతో వాస్తు శిల్పంతో నాటి వాస్తుకారుల శిల్పాచార్యుల దీక్షకు బావనా పటిమకు చాతుర్యానికి ప్రతీకలా పత్యక్ష సాక్షిలా మహోన్నతంగా నిలచి వుంది ఆ ఆలయం

దాని నిర్మాణ సారధి స్థపతి ఎవరోగాని ఆ అజ్ఞాత వ్యక్తికి మదిలో నే జోహార్లు అర్పించకుండా వుండలేక పోయాను

ఒక్కో చిత్రాన్నే పరిశీలించుతూ శిల్ప కళా నైపుణ్యానికివరవశించుతూ మందిరాంతర్భాగంలో ప్రవేశించాను

గుడి గంటలు జేగంటలలా మ్రోగుతున్నాయి

జై వీర హనుమాన్! అంటూ భక్తులు చేసే దివ్య నామ స్మరణాలుఆ వాతావరణంలో భక్తి వాయువులను వెదజల్లుతున్నాయి

ఎదురుగా

హనుమంతుని నిలువెత్తు విగ్రహం

నిజానికి దానిని విగ్రహం అనే కంటే శిల్పం అనాలి

ఆరడుగుల నల్లరాతి శిల్పమది

అయితే

పురాణాలలో పేర్కొన్న హనుమంతుడు ద్విభుజుడు

కాని ఈ హనుమంతుడు మాత్రం చతుర్భుజుడు!

ఒక చేతిలో గద

రెండవ చేతిలో ఖడ్గం

మూడవ చేతిలో గండ్ర గొడ్డలి

నాలుగవ చేతిలో బల్లెం

చతుర్హస్తాలలోనూ చతురాయుదాలు!

నాలుగు రకాల ఆయుదాలు!!

అది చాలదన్నట్లు ఆ హస్తాలలోని ఆయుదాలన్నీ అపసవ్యంగా వున్నాయి!!

అదేమి వింతో !?

పురాణాలకు అతీతమయిన వింత!

ప్రపంచంలో నే ఎరుగని వింత!!

అపూర్వ బావగీతం అపురూప శిల్పకళా నైపుణ్యం మిళాయించి ఏ వుత్తమకళాకారుడో మలచిన ఆ అద్వితీయ శిల్పఖండం

అనుభవజ్ఞుడైన ఉన్నత శిల్పి వుహా వీచికలా ప్రాణం పోసుకున్న ఉలి అద్భుత నర్తనలా నిలచివున్న ఆ సజీవ శిల్పం

రాముని బంటు మేరు పర్వతంలా జీవం పోసుకుని కట్టెదుట నిలుచున్నట్లు అనిపించింది నాకు

కాని

ఏదో మూల లీలగా అసంతృప్తి నాలో!

అంతటి అపూర్వ కళాఖండంలో ఆ అపసవ్యత ఏమిటి మృదు మదుర వేణునాదంలో అపశ్రుతులా? అన్న బావం నా మదిలో కలుక్కుమంది

స్వామికి భక్తితో మ్రొక్కుబడులు చెల్లించి సాష్టాంగపడి మ్రొక్కి ప్రసాదం తీసుకుని మెల్లగా బయటకు వచ్చాను

ఏదో అసంతృప్తి నాలో ఇంకా మెదులుతూనే వుంది తెలుకొండిలా గుండెలో గ్రుచ్చుతూనే వుంది

సందేహ నివృత్తి అయితే తప్ప నా అడుగులు ముందుకు పడవనిపించింది పూజారిని అడుగుదామంటే భక్తులతో తీరికలేని ఆయనకు నా సందేహాలు తీర్చే వోపికెక్కడిది?!

ఎవరిని అడగాలా అని ఆలోచిస్తుంటే ఆలయ ప్రాంగణంలో ఓ చిన్న గుంపు కనిపించింది

ఎవరో మరో పూజారి కాబోలు భక్తులకు స్థల పురాణాన్ని వివరిస్తున్నాడు

గబ గబా అక్కడికి నడిచాను నా సందేహాన్ని అతని ముందు వుంచాను!

ఈ దిగువ వివరణ ఇచ్చాడు అతను

పూర్వం రావణాది దానవ సంహారానంతరం హనుమంతుడు ఇదే కోనలో తపస్సు చేసుకోసాగాడు ఒక రోజున గంధర్వ కన్య ఒకతె ఇటు వెళుతూ సుందరాకారుడైనహనుమంతుని గాంచి మోహించింది ఆజన్మ బ్రహ్మచారి అయిన అంజనా సుతుడు అది వీలు కాదన్నాడు వలచి వచ్చిన తనను చులకన చేసాడన్న ఆగ్రహంతో ఆ కందర్వ కాంత హనుమంతుని దూషించి అతని పైన దుష్ట శక్తులను ప్రయోగించింది దాంతో హనుమంతుడికి విపరీతమయిన కోపం వచ్చింది ఫలితంగా విశ్వరూపం దాల్చాడు నలు ప్రక్కల నుంచీ వొక్కుమ్మడిగా ముట్టడి చేస్తున్న ఆ శక్తులను ఎదుర్కొనే నిమిత్తం రామనామ స్మరణ కావించి మరో రెండు చేతులు ఎరువు తెచ్చుకున్నాడు తన స్వంత ఆయుధమైన గదకు తోడు ఖడ్గము గండ్ర గొడ్డలి బల్లెము కేల బూని శత్రు దాడిని ఎదుర్కొన్నాడు అతని ధాటికి తట్టుకోజాలని ఆ శక్తులు అశక్తులైనశించాయి ఆ గంధర్వ కాంత ప్రాణభీతితో పారిపోయింది

వీరావేశం పట్టలేక వూగిపోతున్న కొడుకును చూసి వయపడిన అంజనాదేవి ఆ వుద్ధృతాన్ని తగ్గించేందుకు తన తపోబలంతో అతని చేతిలోని ఆయుదాలను అపసవ్యం చేసింది అంతటితో ఆవేశం తగ్గి శాంతించాడు వాయుపుత్రుడు

అందుకే అదే రూపంలో ఇక్కడ వెలిశాడు ఆ వీర హనుమాన్!ప్రపంచంలో ఎక్కడా కనిపించని అపూర్వ రూపం ఇది! అందుకే స్వామి వారి పేరు మీద హనుమయ్యకోనగా వాసికెక్కిన ఈ ప్రదేశానికి ఇంతటి క్షేత్ర ప్రసిద్ధి! దక్షిణాది పవిత్ర పుణ్య క్షేత్రాలలో ఇదొకటిగా మిగిలపోయింది

పూజారి పలుకులు పూర్తి కాకుండానే ఎక్కడి నుంచో హఠాత్తుగా హ హ్హా హ్హా హ్హా అంటూ ఓ వెర్రి నవ్వు ఆ ఆలయ ప్రాంగణంలో

జాకీ "లక్"



గత సంవత్సరం హిట్ సినిమాలే కరువైపోయిన జాకీష్రాఫ్ కు ఈ సంవత్సరం ఆరంభమే మూడు పువ్వులు-ఆరు కాయలు గా వుందట

ఆలీ మొరానీ నిర్మించిన వర్ది చిత్రంతో జాకీ సుడి తిరిగింది ఈ చిత్రం మంచిహిట్ అయి నిర్మాతకు సొమ్ములు బాగా వచ్చాయట ఆ తర్వాత వచ్చిన చిత్రాలు కూడా కనకవర్షం కురిపించాయి

కె శశిలాల్ నాయర్ అంగార్ అనే చిత్రాన్ని నిర్మిస్తున్నాడట అందులో జాకీనే హీరో కాని సలీమ్‌కు బదులుగా ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే డైలాగులు కాదర్ ఖాన్ వ్రాస్తున్నాడు హీరోయిన్ మాదురి దీక్షిత్ (తేజాబ్ ఫేమ్) మరి ఈ చిత్రం కూడా నిర్మాతకు సొమ్ములు తెచ్చిపెట్టగలదనే బావిస్తున్నారట!

న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

ఢిల్లీలో లాలా బన్సీధర్ వ్యాపారం చేస్తున్నాడు. అతనిది హిందూ అవిభక్త కుటుంబం. అతని తండ్రి మురలీధర్ 1949లో విమానప్రమాదంలో మరణించాడు. ఇన్సూరెన్సు వాళ్ళు బన్సీధర్‌కు 2,49,874 రూపాయలు చెల్లించారు. ఈ మొత్తాన్ని బన్సీధర్ తన వ్యక్తిగత ఖాతాకు జమచేశాడు. బన్సీధర్‌కు 1953లో వివాహం అయినది. బన్సీధర్‌కు 1956లో కుమారుడు జన్మించాడు. తనకు కుమారుడు జన్మించి అవిభక్త కుటుంబం ఏర్పడినప్పటికి 1959-60 వరకు బన్సీధర్ ఇన్సూరెన్స్ మొత్తాన్ని తన వ్యక్తిగత ఖాతాలోనే వుంచాడు. 1960-61లో ఈ మొత్తాన్ని హిందూ అవిభక్త కుటుంబానికి చెందుతుందని దానిపై ఆదాయం పన్నును ఇన్‌కమ్‌టాక్స్ అధికారి మదింపు చేశాడు. బన్సీధర్ అప్పీలు పెట్టుకున్నాడు. అప్పిలేట్ అసిస్టెంట్ కమీషనర్ ఈ మొత్తం బన్సీధర్ వ్యక్తిగత ఆదాయమని చెప్తూ ఆదాయపు పన్ను అధికారియొక్క ఎసెస్‌మెంట్ కొట్టివేశాడు. దీనిమీద ఇన్‌కమ్‌టాక్స్ వారు అప్పిలేట్ ట్రిబ్యూనల్‌కు అప్పీలు పెట్టుకున్నారు. ఇన్సూరెన్స్ మొత్తం అవిభక్త కుటుంబమునకు చెందుతుందని ట్రిబ్యూనల్ వుత్తర్వు ఇచ్చింది. అయితే బన్సీధర్ పెట్టుకున్న పిటీషన్‌మీద ట్రిబ్యూనల్ బన్సీధర్ కేసును హైకోర్టుకు నివేదించారు. ఆదాయపుపన్ను చట్టం(1961)లోని 256 సెక్షన్‌క్రింద ఇన్సూరెన్స్ మొత్తం హిందూ అవిభక్త కుటుంబమునకు చెదుతుందా లేదా అన్న ప్రశ్నమీద ట్రిబ్యూనల్ హైకోర్టుయొక్క అభిప్రాయము కోరింది. బన్సీధర్ సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని 151 సెక్షన్ క్రింద హైకోర్టులో ఇంజక్షన్ పిటిషన్ పెట్టుకున్నాడు. హైకోర్టుకు సలహా ఇవ్వడానికి అధికారం వున్నదిగాని స్టే ఇవ్వడానికి అధికారం లేదని ఆదాయపుపన్ను శాఖ కౌంటర్ ఎఫిడవిట్ పెట్టుకున్నారు. ఈ వాదనను ఢిల్లీ హైకోర్టు అంగీకరించలేదు. ఢిల్లీ హైకోర్టు స్టే మంజూరు చేశారు. అదే విధంగా మరొక కేసులో పాట్నా హైకోర్టుకూడా స్టే మంజూరు చేశారు. ఈ తీర్పులమీద రెవిన్యూ శాఖ సుప్రీం కోర్టుకు అప్పీలు పెట్టుకున్నారు. సుప్రీంకోర్టు తీర్పులో ఆదాయపుపన్ను చట్టం (1961)-లోని 256 సెక్షన్‌క్రింద హైకోర్టు సలహా యిచ్చినప్పుడు సివిల్ ప్రొసీజర్ కోడ్‌క్రింద అధికారం వినియోగించకూడదని అన్నారు. 256క్రింద హైకోర్టు సలహా యివ్వవచ్చును. హైకోర్టుకు ఈ సెక్షన్ క్రింద ఒరిజినల్ గాని, అప్పీలుగాని, రివిజనల్ అధికారాలుగాని లేవు. కనుక పన్నులు కట్టకుండా స్టే ఇచ్చు అధికారము లేదు. హైకోర్టుకు న్యాయపరమైన సలహా ఇవ్వడానికి అధికారము ఉన్నదిగాని పన్నులు వసూలు గురించి గాని, వాటిపై స్టే ఇవ్వడానికి గాని హైకోర్టుకు అధికారం లేదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పారు. అప్పీలుమీద తీర్పు ఇచ్చినప్పుడు మాత్రం స్టే ఇవ్వవచ్చును. సలహా ఇచ్చునప్పుడు స్టే ఇవ్వడానికి అధికారం లేదు. కనుక సివిల్ ప్రొసీజర్‌కోడ్‌లోని 151సెక్షన్ క్రింద హైకోర్టు ఆదాయపు పన్ను వసూలుపై స్టే ఇవ్వడం తప్పు అంటూ సుప్రీంకోర్టు 1985లో తీర్పు చెప్పారు. ఆదాయపు పన్నుల కమీషనర్ పెట్టుకున్న అప్పీలు అనుమతించారు. ఇంతవరకూ ఆమోదిస్తూ వచ్చిన (ఆంధ్రప్రదేశ్ హైకోర్టు) పోలిసెట్టి నారాయణరావు కేసు సుప్రీంకోర్టు ఓవర్‌రూల్డు అన్నారు. ●

ఇన్‌కమ్‌టాక్స్ కేసుల్లో హైకోర్టు స్టే ఇవ్వరాదు

ప్రతిధ్వనించింది!

ఆ నవ్వుకు వులిక్కిపడ్డాను నేను.

చుట్టూ చూసాను.

ఎవరూ కనిపించలేదు.

ఉండబట్టలేక, "ఎవరా నవ్వింది?" అన్నాను సగం స్వగతంగా.

"ఎవరో పిచ్చోడు! ఈ ప్రాంతంలోనే తిరుగుతూ వుంటాడు. ఎక్కణ్నుంచి వచ్చాడో, ఎలా వచ్చాడో ఎవరికీ తెలీదు. కొన్నేళ్ళుగా ఈ ఆలయం దగ్గరే తిరుగుతున్నాడు. ప్రమాదం లేని మనిషి!" అన్నాడు పూజారి.

ఆలయంలో కాసేపు కూర్చుని, స్వామి రూపంలోని విలక్షణతను గూర్చి తోటి వారితో చర్చిస్తూ వుండిపోయాను.

కొంతసేపటికి ఆలయపరిసరాలను తిలకించే నిమిత్తం లేచాను.

ఆ కొండ మీద చుట్టూ రాళ్ళూ, బండలూ, వున్నాయి.

వాటిని చూస్తూంటే- నాకు తెలీకుండానే నా హృదయం స్పందించింది. 'ఈ చల్లని రాళ్ళలో- ఏ గుండెలు దాగెనో!.....' అన్న పాట అప్రయత్నంగా తలపుకు రాగా- ఆ రాళ్ళ మీదుగా నడిచాను.

ప్రాణంలేని ఆ రాళ్ళు- సర్మర్థమైన శిల్పి చేతులలో ప్రాణం పోసుకొని చరిత్ర ఖ్యాతిని పొందడమూ, ధన్యం కావడమూ... ఓహ్! ఆ వూహే అద్భుతంగా తోచింది నాకు.

భావుకతకు అర్థం ఎరుగని నాబోటి వారిని సయితం భావుకులుగా మార్చే ఆ పరిసరాలు, వాతావరణమూ నా మనసుకెంతో ఆహ్లాదకరంగా వున్నాయి.

ఒంటరిగా, పిచ్చిగా అలా నడుస్తూనే వున్నాను.

అదే సమయంలో -

గుట్టల వెనుక నించి హఠాత్తుగా ఎదురుపడ్డ ఆ వ్యక్తిని చూసి చిన్నగా వులిక్కిపడ్డాను.

ఒకరికొకరం ఎదురెదురుగా నిలుచున్నాం.

ఓ క్షణం నా వంక కుతూహలంగా చూసాడు అతను.

అంతలోనే, పక-పక నవ్వాడు- పిచ్చిగా!

నవ్వేసి, అక్కడి నుంచి వెళ్ళిపోబోయాడు.

అనాలోచితంగానే చటుక్కున అతని చేయి పట్టుకుని ఆపాను.

"ఆగు! ఎవరు నువ్వు? ఎందుకా నవ్వు?"

ఓసారి విచిత్రంగా నా వంక చూసి అన్నాడతను-" తెలియడంలేదూ, నేను పిచ్చోణ్ణి!"

"ఎందుకు నవ్వుతున్నావ్?"

"పిచ్చోడు ఎందుకు నవ్వుతాడు? మంచోళ్ళ అజ్ఞానానికి!" అనేసి, మళ్ళీ పక-పక నవ్వాడతను.

అతని ప్రవర్తన, మాట తీరు చూస్తుంటే అతను పిచ్చివాడిలా అనిపించలేదు నాకు.

అదే మాట నేనంటే కళ్ళింత వెడల్పు చేసి

ఆశ్చర్యంగా చూసాడు అతను జీవితంలో ఓం ప్రథమంగా ఓ వింత మాటను ఆలకించిన వాడిలా

అతని వంక పరీక్షగా చూసాను వయసు దెబ్బయికి అటో ఇటో వుండొచ్చును శరీరం నల్లని శిల్ప ఛాయలో మెరుస్తోంది గుబురుగా వున్న వెండిలాంటి శిరోజాలు గడ్డమూ మోకాళ్ళ పైకి ఎగగట్టిన చాలీ చాలని ధోవతి పైమీద కుడిచేతి మీదకు జారుతున్న వుత్తరీయము ఇతర ఆచ్ఛాదన లేని వొళ్ళూ

అతని కన్నులలో మాత్రం ఏదో వెలుగు ముఖంలో తెలియని తేజస్సూ లీలగా గోచరిస్తున్నాయి

నీ పేరేమిటో చెప్పు తాతా! అన్న నా గొంతులోని మార్దవం ఆశించిన ఫలితాన్ని ఇచ్చింది

రాఘవ అంటూంటే ఎందుకో అని గొంతు సన్నగా కంపించింది

చక్కటి పేరు! అనుకున్నాను

నీకెవరూ లేరా తాతా? ఇక్కడ ఇలా ఎందుకున్నావు అన్న ముద్రతో ఎందుకు ఇదంతా? నా మదిలోని సందేహాలను ఎయటపెట్టాను

నా పలుకులలోని ఆత్మీయతకు కరిగిపోయి నట్టున్నాడు

ఇన్నేళ్ళుగా నిత్యమూ ఎందరో ఇక్కడికి వస్తున్నారు వెళుతున్నారు అంతా నన్ను ఎప్పుడని తరిమి కొట్టేవారే కాని మనిషిని మనిషిగా గుర్తించిన బాబువి నువ్వొక్కడివే కనిపించావు!

అతని పలుకులకు విస్తుపోయాను నేను ఎంత తెలివిగా మాట్లాడుతున్నాడు అతను! అతన్ని ఎప్పుడు అన్న బ్రాండితో ఆటలు పట్టిస్తున్న వాళ్ళే నిజమయిన పిచ్చోళ్ళు అనిపించింది

నేనూ ఓ గుట్టపైన కూర్చుని అతన్నీ కూర్చోమన్నాను సంశయిస్తూనే నా ఎదుట చతికిలబడ్డాడు అతను

తాతా! ఇందాక పూజారి స్థల పురాణాన్ని వివరిస్తూంటే నువ్వు నవ్విన నవ్వు పిచ్చి నవ్వుల అనిపించలేదు నాకు ఎందుకలా నవ్వావ్? అంతవరకూ నా అంతరాళాలలో మెదులుతున్న సంశయం వెలికి వురికింది

రాఘవ వదనం గంభీరంగా అయిపోయింది

పుక్కిటి పురాణాలతో ప్రజల్ని మోసగిస్తూ సొమ్ము చేసుకునే వారి అజ్ఞానాన్నినిరసనగా మూఢ భక్తితో పూజార్లు చెప్పిందంతా వేదమనుకొనే భక్తుల అమాయకతకు జాలిగా ఆ కథ విన్నప్పుడల్లా నాకు నవ్వు వస్తూనే వుంటుంది బాబూ! అన్నాడు అతను

అతని పలుకులలోని భావం నాకు అంత పట్టలేదు అదే నేనంటే మళ్ళీ ఇలా అన్నాడతను

వాళ్ళు చెబుతున్నదంతా పచ్చి అబద్ధం బాబూ! ఆ హనుమంతుడి శిల్పంలో అవకతవకలు మనిషి చేసినవి అందుకే ఆ కట్టుడు కథలు వింటూంటే వెత కలుగుతుంది నాకు

అంటే ?

గంధర్వకన్యా లేదు గోంగూర కాడా లేదు అదంతా వారి అమూతకల్పన బాబూ! తాగిన మైకంలో వొళ్ళు తెలీకుండా వులి తిప్పిన ఆ నిర్భాగ్యుడి పాప కృత్యమే ఆ శిల్పం!


నిశ్చేష్టుడనయ్యాను నేను

అది నీకెలా తెలుసు తాతా?

ఆ పాపి వీడే బాబూ అన్న రాఘవ పలుకులకు ఒక్షణం నోటంట మాట రాలేదు నాకు

నా ఎరికని గమనించి నమ్మలేకున్నావు కదూ బాబూ? అసలు జరిగిందేమిటో చెబుతాను విను అన్నాడతను చెప్పుకుంటేఎదలో గూడు కట్టుకున్న వ్యథ కొంత వరకైనా తగ్గుతుందేమో! గుండెలు తేలిక పడతాయేమో!

షాట్‌గన్ డంబాలు



షాట్‌గన్ (శత్రుఘ్నసిన్హా) బొంగురు గొంతుతో మాట్లాడుతాడనే విషయం అందరికి తెలిసిందే ఇంతవరకు హిట్ అయిన ఎక్కరంటూ ఏదీ లేకపోయినప్పటికీ తాను పూర్తి స్థాయి (దాని అర్థం ఏదైనా) నటుడనని డంబాలు పలుకుతుంటాడట ఎన్ని డంబాలు పలికితే మాత్రమేం సినిమాలు హిట్ కాకపోయిం తర్వాత! ఈయన కంచు కంఠం ఆకారానికి తగిన పాత్ర దొరికిందట అంతర్ జలియాత్ర అనే కళాత్మకచిత్రంలోగౌతమ్‌ఘోష్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడట వ్యాపార దృక్పథంతో తీసే చిత్రాలకు కళాత్మక చిత్రాలకు ఎద తేడా లేదనుకునే షాట్‌గన్‌కు వాటి మధ్య గల తేడాను ఎవరైనా వివరించగలిగితేనన్నా డంబాలు ఎంకటం మానుకుంటాడేమో అంటున్నారు!

అతని గొంతు గద్గదమయింది కన్నులు చెమర్చిల్లాయి

గొంతు సవరించుకుని ఇలా చెప్పుకు పోయాడు మళ్ళీ ఇది యాభయ్యేళ్ళ క్రితపు మాట బాబూ! అప్పుడు నేను పాతికేళ్ళ వాణ్ణి అప్పట్లో ఈ కోన స్వరూపమే వేరు ఎన్నో చెట్లు మరుగావుండేది ఇప్పటి కంటే శిల్పకారుల వంశం మాది కుల వృత్తిని చేపట్టిన నేను శిలలను ఏరుకొచ్చి శిల్పాలు చెక్కేవాణ్ణి

మనోనేత్రం ముందు గతించిన జీవితం తాలూకు శిల్పాలు చరిత్రలో కలిసిపోయిన నగ్నసత్యాలు సజీవంగా ప్రత్యక్షమై నటనం చేసాయి కాబోలు నెమ్మదిగా కన్నులు మూసుకున్నాడు రాఘవ తన మనసును నా ముందుపరచాడు

★ ★ ★

రాఘవ చేతిలో ఉలి మెరుపులా కదులుతోంది ఎక్కడో అనాదగా పడియున్న ఓ కఠిన శిల ఓ అప్సరసగా రూపు దిద్దుకుంటోంది అతని హస్తాలలో రాతిని నాతిగా మలుస్తున్నాడు అతను

పాతికేళ్ళ రాఘవ దృఢకాయంతో శిలా వర్ణంలో నిగ నిగలాడే శరీరంలో నుదుటి మీదకు పడుతున్న ఉంగరాల జుత్తుతో కన్నె పిల్లల గుండెలలో వలపు రేపు రూపంతో వుంటాడు

శిల ముందు కూర్చుంటే తానూ ఓ శిలయై ఏకాగ్రతతో దీక్షతో పనిచేసే రాఘవకు అద్భుత శిల్పిగా పేరుంది తన శిల్పకళా చాతుర్యానికి ఎందరో పెద్దలు మేధావుల చేత ప్రశంసలను పలుమార్లు అందుకున్నాడు అతను చిన్న వయసులోనే

రాఘవకు నా అన్నవారు లేరు ఆ శిల్పాలే లోకంగా తన వొంటరితనాన్ని కళారాధనలో కరగించి వేస్తూంటాడు

శిల్పాలు చెక్కడం ఒక తపస్సు అతనికి!

శిలలను శిల్పాలుగ మార్చడం ఓ తపన అతనికి!!

ఆనాడు సూర్యోదయం నుంచీ శిల ముందు నుంచి కదలకుండా శిల్పం బందరికి రూపకల్పన చేస్తున్నాడు రాఘవ ఆకలిదప్పులను మరచి అతను ప్రాణం పోస్తున్న ఆ శిల రూపు దిద్దుకొనేకొద్దీ అతని హృదయం ఎంతో షంతో వుప్పొంగిపోతోంది మధ్య మధ్య ఆగి పలు కోణాల నుంచి పరిశీలిస్తూ తన మదిలోని రూపం స్పష్టమవుతున్నట్టు అనిపించడంతో సంతృప్తితో అతని కన్నులు మెరుస్తున్నాయి

పనిలో పూర్తిగా నిమగ్నుడై వున్న రాఘవ మెత్తని అడుగుల సవ్వడిగాని వినసొంపైన అందెల రవళులు గాని కంకణాల కింకిణీ రవాయిగానీ చెవులలో వేసుకోనే లేదు

వెనుకనించి ఎవరివో సుకుమార హస్తాలు తన కనుదోయి మూయడంతో వులిక్కిపడి వులిని ఆపాడు అతను

పూర్ణా! అన్నాడు అప్రయత్నంగా

ఊఁ అంటూ చేతులు తొలగించి అతని ఎదుటికి వచ్చి నిలుచుంది ఆ పూబోడి పూర్ణిమ

అబ్బ! సాయం సంధ్య అయినా ఇంకా శిల్పాలేనా? పద అలా చల్లగాలిలో తిరిగివద్దాం అంటూ బుంగ మూతి పెట్టిన ఆ ఎల్ల దృష్టి రాఘవ చేతిలో ఊపిరి పోసుకుంటూన్న శిల్ప సుందరి మీద పడడంతో నే కెవ్వు మంది ఆనందంతో

రాఘవా! రాఘవా! ఇది ఇది ?! అంటూ ఆనందంతో తబ్బిబ్బులయింది

అతని వదనంలోని చిరునవ్వును కన్నులలోని చిలిపిదనాన్నీ చూసి చిన్న పిల్లలా కేరింతాలు కొడుతూ గెంతులు వేసింది

పూర్ణిమ వంక రెప్ప వేయకుండా చూసాడు రాఘవ ఇరవయ్యేళ్ల పూర్ణిమ పసిడి చాయలో పరువాల నిండుదనంలో పుత్తడి బొమ్మలా వుంటుంది నింగి నుంచి నేలకు జారిన వెన్నెల కిరణంలా శివుని సిగ నుంచి దిగివచ్చిన శశిరేఖలా అందాలు వొలుకుతూ వుంటుంది ఆమె ధరించిన ఎర్రంచు చిలకాకుపచ్చ పరకిణీ మీద అదే రంగు రవికె ఎరుపు రంగువోణీ ఆమె సౌందర్యానికి మెరుగులు దిద్దుకున్నాయి

అతని చూపులకు సిగ్గు ముంచుకు వచ్చింది పూర్ణిమకు చటుక్కున ముఖం చేతులలో కప్పుకుంది

ఓ క్షణం తరువాత తలెత్తి చూసి ఇంకా ఇక్కడే నిలుచున్నావేం? వెళ్లి కోనేటిలో కడుక్కుని రా అంటూ చేతులతో అతన్ని త్రోసింది మృదువుగా

రాఘవ చిరునవ్వుతో ఉలి సుత్తి ప్రక్కను పెట్టి సమీపంలోని కోనేటిలో ముఖము కాళ్లూ చేతులూ కడుక్కుని వచ్చాడు

ఆరుబయట ఓ బండ మీద ఆసీనులయ్యారు ఇద్దరూ

ఒకరి కన్నులలోకి ఒకరు ప్రేమతో అనురాగంతో చూస్తూ వుండిపోయారు

ఆ వూళ్లోని రామాలయం పూజారి కూతురు పూర్ణిమ

రాఘవలోని శిల్ప కళకు ముగ్ధురాలయి అతని ప్రేమలో పడిందామె రాఘవ కూడా ఆ ఎల్ల అగ్రకుల సంజాత అని గాని తనకు అంగని కుసుమం అనిగాని ఆలోచించకుండా తన హృదయాన్ని ఆమె వద్ద పారేసుకున్నాడు

కొన్ని నెలలుగా అలా అనునిత్యమూ ఆ శిలా సమూహాల నడుమ ఆ ప్రేమ జంట కలుసుకుంటూనే వుంది ఒకరి ముందు ఒకరు తమ హృదయాలను పరచుకుంటూనే వున్నారు

అతను శిల్పాలు చెక్కుతూంటే శిలలకు జీవం పోస్తూంటే గంటలు తరబడి అక్కడే కూర్చుని కుతూహలంతో చూస్తూ వుంటుంది ఆమె అలసిపోయిన అతని తలను వొడిలో వుంచుకొని ప్రేమానురాగాలతో నిమురుతూ వుంటుంది ఆకలి ఎరుగని అతనికి అన్నం తెచ్చి తినిపిస్తుంది ఆమె వక్షంలో తల దాచుకుని అలుపంతా మరచిపోతాడు అతను

రామాలయం నుంచి గుడి గంటలు వినిపించడంతో త్రుళ్లిపడి ఇహలోకానికి వచ్చారు పూర్ణిమ రాఘవలు

కిల కిల నవ్వేసింది పూర్ణిమ రాఘవ కూడా నవ్వాడు

తనతో తెచ్చిన పొట్లం విప్పి అతని ముందు వుంచిందామె రోజూ ఏదో ఒక తినుబండారం తెచ్చి అతనికి పెట్టనిదే ఆగదు ఆమె మనసు ఒకరికొకరు తినిపించుకుంటూ ఇద్దరూ కలిసి దానిని ఖాళీ చేసారు కోనేటిలో నీళ్లు త్రాగి వచ్చారు

రాఘవా! రేపు రాఖీ పూర్ణిమ నా పుట్టిన రోజన్న విషయం నువ్వెరిగిందేగా! రేపు సాయంత్రం రామాలయానికి రా ఇద్దరమూ ఆ సీతారాముల ఆశీస్సులను పొందుదాం అన్నట్టు మా నాన్న రాక ముందే నువ్వు అక్కడ వుండాలి సుమా! అంది పూర్ణిమ అతని హృదయంపైన వాలుతూ

అలాగే పూర్ణా! నీ పుట్టిన రోజు కానుకగా తయారవుతున్న నీ సుందర శిల్పం కూడా రేపటికి పూర్తి అవుతుంది అన్నాడు రాఘవ ఆమె చెక్కిళ్లను ప్రేమతో నిమురుతూ

నిత్యం నీ కన్నుల ముందు మసిలిసే మసలుతూంటే శ్రమించి ఇప్పుడా శిల్పం చెక్కక పోతేనేం చెప్పు? అందామె అయినా చెక్కుతూన్న హనుమంతుని శిల్పాన్ని మధ్యలో వదిలెయ్యడం అపచారం కదూ?

నవ్వాడు రాఘవ దేవి తరువాతనే దేవుడన్న సంగతి హనుమంతుడు మాత్రం ఎరగడంటావా! రేపు నీ శిల్పం పూర్తి కాగానే మళ్లీ ఆ పని పట్టుకోనూ? అయినా మూడొంతుల పని అయిపోయిందిగా మిగిలింది పూర్తిచేయడం ఎంతసేపు? అన్నాడు ఆత్మ విశ్వాసం గొంతులో వుట్టిపడుతూంటే నిలువెత్తు హనుమంతుడి రూపాన్ని శిలలో మలుస్తున్నాడు అతను రాబోయే నవమికి రామాలయం వద్ద ప్రతిష్టాపనకని

వెన్నెలలో తడిసి ముద్దయ్యేంత వరకు అక్కడే గడిపిన ఆ ప్రేమైక జంట రాత్రి పయసు పోసుకుంటూంటే కదలలేక కదిలింది గూళ్లకు చేరేందుకని

★ ★ ★

ఆ రోజు రాఖీ పూర్ణిమ

పుడమి పుచ్చ పువ్వులా మెరిసిపోతోంది

హృదయాలు ప్రేమసాగరంలో మునకలు వేస్తూంటే రామాలయంలో సీతారాముల ముందు జంటగా మ్రొక్కరిల్లారు పూర్ణిమా రాఘవలు ఆ ఆదర్శ దంపతుల ఆశీర్వాదాలను కోరి ప్రణమిల్లారు

అదే సమయంలో

ఆలయం దద్దరిల్లేలా పూజారి అరిచిన అరుపుకు త్రుళ్లిపడింది ఆ జంట

అంతే!

ఆ తరువాతి సంగతులు చెప్పనవసరం లేదు

మనసుల కంటే కులాలకే ప్రాముఖ్యతనిచ్చే బూజు పట్టిన పాత బావాల పెద్దల తీర్పు ఎలా వుంటుందో జగద్విదితమే!

పూర్ణిమను కొట్టాడు పూజారి ఆమె కన్నతండ్రి

రాఘవను నానా దుర్భాషలాడి ఆలయం నుంచి బయటకు గెంటించాడు

రాఘవ మలచిన పూర్ణిమ ప్రతిమను నిర్దాక్షిణ్యంగా ముక్కలు చేశాడు అందులో వున్నది శిల కాదు రాఘవ హృదయం ప్రాణం అన్న

సోనమ్ వేళాకోళం



పరిశ్రమలోకి కొత్తగా వస్తున్న కుర్రకారుకు యింకా ఎల్ల చేష్టలు పోవటం లేదట వేళాకోళానికి కూడా కొన్ని హద్దులుంటాయిగా! అదిగో అటువంటి వారిలో సోనమ్ ఒకరట (సారీ సోనమ్ పెద్ద దేం కాదు) పహ్లాజ్ నిహ్లానీ అసిస్టెంటు డైరెక్టర్‌ను ఒక ఆట ఆడిస్తుందట సోనమ్ అతనిపై నీళ్ళు చల్లటం బ్రష్ కొట్టటం వంటి చిలిపి పనులు చేస్తుంటుందట

అది సరదాగా చేసినప్పటికీ ఒక్కొక్కప్పుడు తమ సున్నితమైన మనస్సును గాయపరచేందుకు అది దారి తీయవచ్చునంటున్నారు ముదిరిన వాళ్ళు మరి పాపం సోనమ్‌కు మైండ్ మెచ్యూర్ కాలేదు కదా అని సరిపెట్టుకుంటున్నారట!

విషయాన్ని కోపోన్మత్తుడైన పూజారి వూహకు అందలేదు కన్నకూతురినే అవమానిస్తున్నాడన్న తలంపే లేదు ఆ ఎచ్చి కోపంలో

పూర్ణిమకు జరిగిన పరాభవానికి క్రుంగిపోయాడు రాఘవ రాఘవకు జర్గిన అవమానానికి క్రుశించిపోయింది పూర్ణిమ

పూర్ణిమ రాఘవలను తీవ్రంగా హెచ్చరించాడు పూజారి కూతుర్ని గుమ్మం దాటకుండా కట్టుదిట్టం చేసాడు

రాఘవను గ్రామంలో పంచాయితీకి ఈడ్చాడు

పంచాయితీలో తప్పు రాఘవదని తేల్చబడింది అపరాధ శుల్కం విధించబడింది పూర్ణిమ వంక కన్నెత్తి చూసే అర్హత కూడా రాఘవకు లేదని తీర్మానించబడింది!

ఆ రోజు జీవితంలో మొదటిసారిగా సారాయి త్రాగాడు రాఘవ పంచాయితీ తీర్పును నిరసిస్తూ తప్ప త్రాగాడు ఆ పెద్దల మీద కక్ష తీర్చుకునేందుకన్నట్టు అపు లేకుండా త్రాగాడు తన బాదను మరిచిపోయేందుకు తనను తాను మరిచిపోయేందుకు పీకల దాకా త్రాగాడు

మనసంతా బాదతో పచ్చిపుండులా వుంది రాఘవకు తనకూ పూర్ణిమకూ జరిగిన అన్యాయానికి ఆ లోకం మీదే కక్షగా కసిగా వుంది త్రాగుడు ప్రబావం తలకు ఎక్కడంతో ఎవరినో ఏదో చేసెయ్యాలన్నంత వుక్రోషం

తమ ప్రేమను అర్థం చేసుకోలేని ఆ సమాజాన్ని తమకు అడ్డు వచ్చిన కుల రాక్షసినీ ఖడ్గాలతో చీల్చాలనీ బళ్లాలతో పొడవాలనీ గొడ్డళ్లతో నరకాలనీ కసీ ద్వేషం నాల్కలు చాచుకుని చెలరేగాయి అతనిలో

అస్తవ్యస్తమైన ఆ ఆలోచనలను తాను చేస్తున్న శిలలో హనుమంతు శిల్పంలో గుప్పించాడు రాఘవ తనకు తెలియకుండానే

ఫలితంగా రెండు చేతులకు ఎదులు చతుర్భుజాలతో ఒక్కో చేతిలోనూ ఒక్కో ఆయుధంతో అవీ అపసవ్యతతో మలచబడ్డాడు హనుమంతుడు!!

త్రాగుడు మైకంలో తాను ఏం చేస్తున్నాడో తనకే తెలియకుండా ఓ విలక్షణ సమన్వితుడైన హనుమంతుని బారీ శిల్పాన్ని అవలక్షణంగా తయారు చేసాడు రాఘవ!

రాఖీ పూర్ణిమ వెళ్లిన మూడవ రోజున కోనేటిలో వురికి తనువు చాలించింది రాఘవతో వియోగాన్ని భరించలేని పూర్ణిమ పెద్దల మూర్ఖత్వానికి కుల తత్వానికీ బలయిపోయింది ఆమె

పూర్ణిమ మరణంతో గుండెలు పగిలాయి రాఘవకు

దానికి తోడు తన ఇష్ట దైవమైన హనుమంతుడికి తాను చేసిన అపచారం గ్రహించేసరికి మతి చలించినట్లయింది అతనికి

తాను చేసిన ఆ పాప కృత్యమే తన ప్రేయసి ఆత్మహత్య రూపంలో కాటు వేసిందనిపించింది

అంతే!

జీవితంలో ఇక ఎన్నడూ ఉలి సుత్తిలను ముట్టకూడదనుకున్నాడు వాటిని దూరంగా విసిరికొట్టాడు!

తన మీద తనకే అసహ్యము ఆగ్రహమూ ముంచుకు వచ్చాయి ఆవేశంలో ప్రాయశ్చితంగా ఏ చేతితోనైతే హనుమంతుని రూపాన్ని అవకతవకలతో అస్తవ్యస్తంగా మలిచాడో ఆ చేతిని కుడి చేతిని మణికట్టు వరకూ నరికేసుకున్నాడు!!

పూర్ణిమలేని వుళ్లో వుండలేక దేశాలు పట్టిపోయాడు రాఘవ

★ ★ ★

చెప్పడం ఆపి వెక్కి వెక్కి ఏడుస్తున్న అతని దుఃఖాన్ని ఎలా తీర్చాలో తెలియలేదు నాకు

ఆ వృత్తాంతం నా గుండెలను బరువెక్కించింది

ఆ హనుమంతుని శిలా రూపం వెనుక ఎచ్చోడిలా వున్న ఆ వృద్ధుడి జీవితంలో అంతటి విషాద గాథ దాగి వుంటుందని వూహించలేదేమో నా నోటమ్మట మాట రాలేదు మనసంతా చేదు తిన్నట్లు అయిపోయింది

ఓ క్షణానికి తేరుకుని రాఘవ భుజం మీద చేయి వేసాను అనునయంగా

అది అతని కుడి భుజం అంతవరకూ కుడి చేతిని కప్పి వున్న వుత్తరీయం నేలకు జారిపోయింది

మణికట్టు నుంచి మొండిగా వున్న చేయి కంట పడడంతో నా గుండె గతుక్కుమంది

వుత్తరీయాన్ని తీసి మళ్లీ ఆ చేతి మీద కప్పేసాను నాకు తెలీకుండానే నా కళ్లు చెమర్చాయి మనసు ఆర్ద్రమయింది

ఎన్నేళ్లగానో గుండెలలో గూడు కట్టుకుని కాపురమున్న విషాదమంతా ఒక్కసారిగా కట్టలు త్రెంచుకోగా తట్టుకోలేక ఇంకా దుఃఖిస్తూనే వున్నాడు అతను

కొన్ని నిముషాలకు ఎలాగో సంబాళించు కున్నాడు

బాబూ! సుమారు పదేళ్ళుగా దేశమంతా పిచ్చి ఎచ్చిగా అగమ్యంగా ఎక్కడెక్కడో తిరిగాను తిరిగి తిరిగి విసుగెత్తిపోయాను ఎక్కడ వున్నా పూర్ణిమను మరచిపోవడం సాధ్యంకాలేదు చివరకు నా పూర్ణిమ మసలిన పరిసరాలను చూసుకుంటూ అక్కడే తిరుగాడే ఆమె ఆత్మతో మనసులోనే మాట్లాడుతూ శేష జీవితాన్ని గడిపివేయాలన్న ఇచ్ఛతో ఇక్కడికే తిరిగొచ్చాను చెప్పుకు పోయాడు రాఘవ అతని కళ్లమ్మట నీరు ధారాపాతంగా కారిపోతోంది

ఊరుకో తాతా! అంటూ వూరడించబోయాడు

ఫరవాలేదు బాబూ! నన్ను చెప్పనియ్యి ఇన్నాళ్ళుగా మూసుకున్న నా మనో ద్వారాలు ఈనాడు యాదృచ్ఛికంగా తెరుచుకున్నాయి ఈ రాతి గుండెలోని బాధంతా బయటపెట్టనియ్యి నా భారాన్ని వదిలించుకోనియ్యి అన్నాడు అతను

బాబూ! నేను ఈ కోనకు తిరిగొచ్చేసరికి పూరి స్వరూపమే మారిపోయింది ఏ హనుమంతుని

భళారే చిత్రం

వికలాంగు లయిన పిల్లలకారు



చిన్నపుడే పోలియో వాత పడిన పిల్లల కోసం బ్రిటన్‌కు చెందిన స్కూల్ టీచర్ శ్రీమతి హెర్బర్ట్ ఒక కారు తయారు చేసింది పూర్తిగా ఫైబర్ గ్లాస్ తో తయారయిన ఈ కారును చేతుల్తో తెడ్లు వేస్తూ నడపవచ్చు నడిపేటపుడు నడుము కాళ్ళు దెబ్బ తినకుండా సేఫ్టీ ప్రికాషన్స్‌ను కూడా అనుసరిస్తూ ఈ ఫైబర్ కారును తయారు చేశాను అంటోంది శ్రీమతి హెర్బర్ట్ (పి వి యల్)

23

పాఠకులకో సవాల్!

టిట్ ఫర్ టాట్

మగాడన్నాకా మగాడు చేసే పన్లు చేస్తాడు వద్దంటే ఎట్లా?

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి- ఆ రిపార్టీ గుచ్చుకోవాలేగాని బాధించకూడదు రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్ట వచ్చినట్లుండరాదు కార్డు మీద మాత్రం రాయాలి ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి మీ పూర్తి చిరునామా ముఖ్యం ప్రచురించిన రెంటికి రు 25 రు 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం

14-6-'89 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి! -సం

చాలా మంది వెంటనే రిపార్టీల వర్షం కురిపించారు కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం బహుమతులు పొందిన రెండూకాక- మరికొన్ని యిక్కడ వేశాము తతిమ్మా వారి వాగ్బాణాలు స్థలాభావం చేత వేయలేకపోయాం లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహ పడక మళ్లీ ప్రయత్నించండి! సం

రేటెంతో తెల్సుకోకుండా యింటర్వ్యూ తీసేసుకోడమేనా?

★ రు 25 బహుమతి పొందిన రిపార్టీ

"మనకులం వాడే సార్! పైగా మనకి ఆడపిల్లలు కూడా వున్నారటకదా! -నమ్మి కె నాగేశ్వరరావు(పెనుగొండ)

★ రు 15 బహుమతి పొందిన రిపార్టీ

'ఇప్పుడు మనకు రేటు కంటే ఓటేముఖ్యం సార్! -ఎస్ వి జె మోహన్‌రావు(తామరకొల్లు)

మరికొన్ని వాగ్బాణాలు

ఇదేమన్నా ఎం ఎల్ ఎ సీటనుకున్నావా! ఎల్ కే జీ లో సీటుకోసం బాబూ నే వస్తే!

-టి రాంప్రసాద్(ప్రొద్దుటూరు)

నేను మీ కాబోయే అల్లుణ్ణి మరిచిపోయారా?

-యు జగన్నాదరావు(అయినాపురం)

ముందు ప్రీ వ్యూ తర్వాత రేటు మాట

-రాజా చెన్న (కొత్తగూడెం)

లక్కీ పేర్లు

బి శ్యామసుందర్ (కడప) జి శ్రీదర్ (వెల్లుల్ల) ఎ హెచ్ విజయకుమార్ (సికింద్రాబాద్) కె సన్నీ (అనకాపల్లి) మహర్షి (కొత్తగూడెం) టి వి ఆర్ కె ఎం గుప్తా (పెనుగొండ) కె శ్రీనివాసులు (ఊటుకూరు) జి విజయలక్ష్మి (హెల్‌కాలనీ) జి సింహాచలం (రాజమండ్రి) ఎ హెచ్ వెంకటేష్ (బేగంపేట) కుమార్ (వరంగల్)

మూగ శిల్పాలు

ప్రతిమనైతే పాడు చేసానో అదే ప్రతిమ ఆలయంలో ప్రతిష్ఠాపించబడింది పూజలు అందుకుంటోంది ఓ పాప నిశృమ ది నిర్లక్ష్యపు చర్య కారణంగా ఏర్పడిన అంకృతికి ఏవో పురాణ గాదలు చెప్పి ఆ బొమ్మలకు లేని గొప్పలను ఆపాదించి సొమ్ము చేసుకుంటున్నారు కొందరు అటు దేవుణ్ణీ ఇటు భక్తుల్నీ కూడా స్వార్ధంతో వంచన చేస్తున్నరు అది చూసి మొదట తెల్లబోయాను తరువాత న మనసు కుత కుతలాడింది సత్యాన్ని చాటబోయాను ఫలితం లోకం నన్ను పిచ్చి వాదంది దూరంగా తరిమికొట్టింది నా మీద రాళ్ళు రువ్వింది

ఏకబిగిన చెబుతున్నాడేమో ఆయాసంతో ఆగాడు రాఘవ

ఎంత దగా! ఎంతటి దారుణం!? అనిపించింది నాకు

అసత్య ప్రచారాన్ని నమ్ముతూ నిజం చెప్పబోయిన నన్ను పిచ్చివాడన్న ప్రజల అమాయకత్వానికి జాలి వేస్తుంది నాకు వారి పిచ్చితనానికి నవ్వు వచ్చింది అప్పటినుంచీ వూరికి దూరంగా మనుషులకు అందకుండా నా పూర్ణా నేనూ కలిసి తిరిగిన ప్రదేశమంతా తిరుగాడుతూ ఆ మధుర స్మృతులను నెమరువేసుకుంటూ ఇలా గడిపేస్తున్నాను బాబూ! మళ్లీ చెప్పుకు పోయాడు అతను

ఇది మాయాలోకం తాతా! దేవుడితోటి వ్యాపారం చేసే దౌర్భాగ్యపు తరం మాది! నీ తరం వేరు ఆ నైతిక విలువలు వేరు అన్నాను నేను అంతకంటే ఏమనాలో తోచక

కాని నేను శిల్పిని బాబూ శిలను కాను! అందుకే ఎదలో ఈ రొద! గుండెల్లో మంట! గుండెలు బాదుకుంటూ అన్నాడు రాఘవ నోరులేని ఈ మూగ శిల్పాలనీ నోరున్న ఆ మూగ భక్తుల్నీ నా కన్నుల ముందే మోసం చేస్తూంటే నా మనసంతా ఆవేదనతో ఆవిరయిపోతూంటుంది బాబూ! అనుక్షణమూ ఆ భగవంతుడికి నేను చేసిన అపచారం గుర్తుకొచ్చి తీవ్రమైన మనస్తాపం కలుగుతుంటుంది

విచారించకు తాతా! మనిషన్నాక తప్పులు చేయడం సహజం అయితే చేసిన తప్పును తెలుసుకుని పశ్చాత్తాపపడే వాడే పునీతుడు! అంటూ అతని భుజం తట్టాను అనునయంగా

చటుక్కున లేచి నిలుచున్నాడు రాఘవ

ఇంతసేపూ నా విషాద గాధతో నిన్ను బాధ పెట్టినట్లున్నాను వస్తాను బాబూ! అంటూ నేను మారు మాటాడేందుకైనా అవకాశం ఇవ్వకుండా ఆ గుట్టల మధ్య అదృశ్యమయ్యాడు

నాకు తెలీకుండానే గాఢ నిశ్వాసం ఒకటి వెలువడి ఆ శిలలో లీనమయిపోయింది ●

సినిమా సినిమా

—జి.వి.జి

డి. రామానాయుడు చిత్రంలో కమల్


"కమల్‌హాసన్ ఆల్ రౌండర్. పూర్తి స్క్రిప్టు సిద్ధమయినప్పుడే కాల్‌షీట్లు ఇచ్చిన జీనియస్. మా సురేష్ ప్రొడక్షన్స్ 28వ చిత్రం మరపురాని మనోహర చిత్ర మవుతుంది. ఈ చిత్రాన్ని తమిళంలోనూ రిలీజ్ చేస్తాను.. ఇంగ్లీషులో కూడా కమల్‌తో ఓ చిత్రం తీయాలని ఉంది," అన్నారు డి. రామానాయుడు. ఈయన చిత్రంలో విజయశాంతి నాయిక. శ్రీవిద్య, చరణ్‌రాజ్ ఇతర ముఖ్య పాత్రధారులు. పరుచూరి సోదరుల రచన, ఇళయరాజా సంగీతం, పి. ఎస్ ప్రకాష్ ఛాయ, మార్తాండ్ కూర్పుతో సురేష్ కృష్ణ దర్శకుడు.

"సాహస పుత్రుడు" సుమన్

"సుమన్‌ది డైనమిక్ రోల్" అన్నారు పినిశెట్టి రవిరాజా. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పింజల నాగేశ్వరరావు నిర్మించే పి. ఎన్. ఆర్. మూవీస్ "సాహసవంతుడు" చిత్రంలో రజని నాయిక. అంజాద్‌ఖాన్, గొల్లపూడి మారుతీరావు, అల్లు రామలింగయ్య, రమణమూర్తి, దేవదాస్ కనకాల, అన్నపూర్ణ, దివ్య, భాగ్య, ఫణి, శ్రీలత, శివాజీరాజా తతిమా పాత్రధారులు. సత్యానంద్ మాటలు, వేటూరి పాటలు, రాజ్‌కోటి సంగీతం, లోక్‌సింగ్ ఛాయ, చంటి శిల్పం, శివసుబ్రహ్మణ్యం నృత్యాలు, రాజు సాహసాలు, కేశవప్రసాద్ సంయుక్త దర్శకత్వం, ఎం. శేషగిరి సహకార దర్శకత్వం, ఎన్. వెంకటేశ్వరరావు నిర్వహణతో కాపుగంటి రమణరావు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్.

"మహాశక్తి"

'హైదరాబాద్‌లో జూలై మొదటి వారంలో ప్రారంభోత్సవం. ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ ముగుస్తుంది." అన్నారు గతంలో పి. పుల్లయ్య, తాతినేని రామారావు, విజయబాపినీడుల వద్ద పని చేసిన సి. పుల్లారావు. ఈయన దర్శకత్వంలో పి. పరమేశ్వరి నిర్మించే పరమేశ్వరి ఫిలిమ్స్ "మహాశక్తి" చిత్రంలో కల్పన, యమున, శివకృష్ణ, స్వర్ణ, కోట శ్రీనివాసరావు, రాళ్ళపల్లి, బ్రహ్మానందం, కోట నరసింహారావు, అనంతరాం, నాగేందర్,పరశురాం, ఎ. వి. ఎస్. ప్రసాద్, చైతన్య, మనోహర్, భూమేష్, మదన్, జీవా, దామోదర్ నటిస్తారు. చందు సోంబాబు కథ, సి. నారాయణరెడ్డి– జైహింద్‌రెడ్డి గీతాలు, కె. వి. మహాదేవన్ సంగీతం, సత్తిబాబు ఛాయ, కల్యాణవర్మ కూర్పుతో పి. సత్యనారాయణ సహ నిర్మాత.



"నేటి చరిత్ర" తో సుమన్

సినిమా

"మౌన పోరాటం"

వార్తా పత్రికలలో వచ్చిన ఒక యదార సంఘటన ఈ చిత్ర నిర్మాణానికి ప్రేరణ ఎందరో అమాయక యువతుల్లాగానే సబిత అనే గిరిజన యువతి 1987-88లో తన పద్దెనిమిదవ ఏట వంచనకు గురైంది అయినా ఆమె గుండె దిటవు చేసుకుని తనకు న్యాయం జరగాలన్న పట్టుదలతో ప్రాణాలొడ్డి ప్రతిఘటించింది తనను వంచన చేసిన వారు దిగివచ్చేవరకు తన లక్ష్యం నెరవేరే వరకు ఆమె సాధించిన ఆదర్శనీయమైన మౌనపోరాటమిది ఆమె మూలంగా పలు రకాల దోపిడీలకు గురవుతున్న గిరిజనుల గురించి ఎన్నో విషయాలు తెలిశాయి వారితో ఉంటూ వారిని మభ్యపెట్టి మంచి చేసుకుని వారిని దోపిడి చేస్తున్న వారెందరో ఉన్నారని విశదమైంది ఒక సంకల్పంతో చేయబడిన ఈ ప్రయత్నానికి ఆంధ్ర ప్రేక్షకుల ఆదరణ తప్పకుండా లభిస్తుందని రషెస్ చూశాక మాకు నమ్మకం కలిగింది అన్నారు అట్లూరి రామారావు ఈయన ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా ఉషాకిరణ్ మూవీస్ పతాకంలో ఎ హెచ్ రామోజీరావు నిర్మించిన మౌన పోరాటం ప్రతిష్టాత్మక చిత్రంలో వినోద్‌కుమార్ కోట శ్రీనివాసరావు వేలు రాళ్లపల్లి ప్రసాద్‌బాబు నర్రా మల్లికార్జునరావు సంజీవి రమణారెడ్డి విద్యాసాగర్ భీమరాజు జయభాస్కర్ కృష్ణచైతన్య చిదంబరం కిరణ్ కొత్తూరి భాస్కరరావు శ్రీపాద సోమయాజులు రామలింగస్వామి ఎ గోపాలకృష్ణ అట్లూరి రామారావు యమున ముచ్చెర్ల అరుణ రాజ్యలక్ష్మి కృష్ణవేణి కాకినాడ శ్యామల సత్యప్రియ రాగిణి ప్రియాంక రేఖ సూర్యకళ పావల శ్యామల నాగమణి నటించారు స్క్రీన్‌ప్లే రచన పరుచూరి సోదరులు గీతాలు వేటూరి బాలాది సంగీతం ఎస్ జానకి ఛాయ డి ప్రసాద్‌బాబు నృత్యం రఘురాం సుందరం శిల్పం వి భాస్కరరాజు సాహసాలు సాహుల్ కూర్పు గౌతంరాజు దర్శకత్వం ఎ మోహనగాంధి

"అశోక చక్రవర్తి" బాలకృష్ణ

ఆదిలో ఓ గ్రామంలో శ్రోత్రీయుడైన ఛాందస దైవభక్తుడు అనంతరం బొంబాయి నగరంలో హింసకు హింస దెబ్బకి దెబ్బ ప్రాణానికి ప్రాణం అనే దాదా దీనికి దోహదపడే పరిస్థితులేమిటి? అనూహ్యమైన మలుపులు గల కథ బాలకృష్ణ సుపర్బ్‌గా నటించారు అన్నారు హరికృష్ణ కోగంటి ఈయన నిర్మాణ సారథ్యంలో కాజ వెంకటరామమ్మ నిర్మించిన శ్రీ వెంకటేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ అశోక చక్రవర్తి చిత్రంలో బాలకృష్ణ భానుప్రియ సత్యనారాయణ రంగనాద్ నూతన్‌ప్రసాద్ జె వి సోమయాజులు ఈశ్వరరావు వేలు నర్రా ప్రదీప్‌శక్తి వంకాయల అంజలీదేవి శైలజ పాత్రధారులు పరుచూరి సోదరులు వేటూరి ఇళయరాజా నందమూరి మోహన్‌కృష్ణ శ్రీనివాసరాజు శివశంకర్ త్యాగరాజన్ కె ధర్మరాజు శివప్రసాద్ శ్రీనివాస్ సాయిరత్న మనోహర్ ఎస్ ప్రసాదరావు కోటగిరి వెంకటేశ్వరరావు ప్రభృత సాంకేతికవరంతో ఎస్ ఎస్ రవిచంద్ర దర్శకుడు

సరస్వతి ఫిలిమ్స్ డివిజన్ చిత్రం

తమిళ హీరో రామ్‌కీని తెలుగులో పరిచయం చేస్తున్నాం జూలై ఆగస్టులలో 11-31 తేదీల షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది తొలి షెడ్యూల్‌ను ఊటీలో ప్రారంభించాం అన్నారు బి కృష్ణారెడ్డి ఈయన సిందూర పువ్వు అనంతరం నిర్మిస్తున్న సరస్వతి ఫిలిమ్స్ డివిజన్ వారి చిత్రంలో రామ్‌కీ సీత లక్ష్మి కె ఆర్ విజయ ప్రదీప్‌శక్తి సుధాకర్ బ్రహ్మానందం బాలాజీ బెనర్జీ ఆదిగాగల వారు పాల్గొంటున్నారు పుష్పానంద్ కథకు సత్యమూర్తి సంభాషణలకర్త ఆత్రేయ గీతాలను మనోజ్ స్వరపరిచారు మహీధర్ ఛాయ బాబు శిల్పం రఘు నృత్యాలు జూడో రాం సాహసాలు శేఖర్‌రెడ్డి సహకార దర్శకత్వంలో రంగారావు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ ఎస్ వెంకట్రామ నాయుడు సమర్పించే ఈ చిత్రానికి తరణి దర్శకుడు

చిరంజీవి రాఘవేంద్రరావుల రుద్రనేత్ర

చివరి షెడ్యూల్ ఏప్రిల్ 11 నుంచి 20 వరకు జరిగింది జనవరిలో కౌలాలంపూర్ సింగపూర్‌లలో జరిగిన ఔట్‌డోర్ షూటింగ్ అదనపు ఆకర్షణ అన్నారు కె రాఘవేంద్రరావు ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో జి హెచ్ అజయ్‌కుమార్ నిర్మించిన సుప్రీమ్ మృత్యుంజయుడు చిత్రం పేరును రుద్రనేత్ర గా స్థిరపరిచారు చిరంజీవి విజయశాంతి రాధ రేఖ రావు గోపాలరావు రఘువరన్ సత్యనారాయణ నూతన్‌ప్రసాద్ వేలు బ్రహ్మానందం మమత పుష్పకుమారి వరలక్ష్మి నర్రా పాత్రధారులు యండమూరి వీరేంద్రనాథ్ కథకు సత్యానంద్ సంభాషణల కర్త వేటూరి జొన్నవిత్తుల గీతాలను ఇళయరాజా



'తాతయ్య పెళ్లి-మనవడి శోభనం"లో ఒక దృశ్యం



"యమపాశం"లో దీపిక, డా రాజశేఖర్

స్వరపరిచారు కె ఎస్ ప్రకాష్ చాయ వి ఎస్ రెడ్డి సంయుక్త దర్శకత్వం విజయన్ సాహసాలు తార-సుందరం నృత్యాలు కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పుతో రామరాజు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మే విడుదల అన్నారు నిర్మాత బి వరహాలరాజు

రామచంద్రరావు, రాజేంద్రప్రసాద్‌ల సాక్షి

నెల్లూరు నేటివిటీకి చెందిన రాజేంద్రప్రసాద్ మొదట అమాయకుడు పట్నం వచ్చి లాయర్ జయసుధ సహకారంతో మోడరేట్ అయి ఓ మిస్టరీని సాల్వ్ చేసి నిజమైన హీరో అవుతాడు అల్లరిగా ప్రారంభమై సీరియస్‌గా రూపొందే వెరైటీ పాత్ర మలయాళ రంగలో హీరోయిన్‌గా పేరొందిన లిజిని దీప్తి పేరుతో తెలుగులో తొలిసారి నాయికగా పరిచయం చేస్తున్నాం మే 7 నుంచి జూన్ 7 వరకు మద్రాసులో టాకీ పార్ట్ పూర్తవుతుంది జూన్ 5 నుంచి జూలై 5 వరకు ఔట్‌డోర్‌లో నాలుగు పాటల చిత్రీకరణ చివరి షెడ్యూల్ అన్నారు ఎ ఎన్ రామచంద్రరావు ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో శ్రీ గాయత్రి కళాచిత్ర వారు రూపొందిస్తున్న సాక్షి చిత్రంలో చంద్రమోహన్ రఘువరన్ గిరిబాబు ప్రదీప్‌శక్తి రామరాజ్ రామకృష్ణారెడి అలెక్స్ జుట్టు నరసింహం శివరాజ్ నిర్మల కీమ కల్పనారాయ్ అలేఖ్య వగైరా నటవరం సాయినాద్- మదు రాజ్-కోటి రాబిన్ కబీర్‌లాల్ శివశంకర్ కళ సాహుల్ సూర్యకుమార్ సురేష్ రాజశేఖర్ నరసింహం నరసింహారావు వెంకట్ సుబ్బారావు లెనిన్ ప్రభృత సాంకేతిక వరంతో విజయ్ వై టి నాయుడు నిర్మాతలు సత్యానికి నిజమైన విలువ న్యాయస్థానంలోనే కాని దానికి బలం చేకూర్చేది సాక్ష్యం అనేది ఈ చిత్ర ముఖ్య కథాంశం

జగపతిబాబు అడవిలో అభిమన్యుడు

సూపర్‌హిట్ మలయాళ చిత్రం దౌత్యం మాతృక జగపతిబాబుది థ్రిలర్ మేడ్ రోల్ ఈయన సరసన నటి లక్ష్మికుమార్తె ఐశ్వర్య నాయిక మద్రాసు కేరళ ఊటీలలో జరిగ షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు ఎస్ వెంకటరత్నం ఈయన పల్లవి పూర్ణ ఎక్స్‌ప్రెస్ బానర్‌లో నిర్మించే అడవిలో అబిమన్యుడు చిత్రంలో గుమ్మడి రంగనాద్ ప్రియంక సంజీవి వినోద్‌కుమార్ అల్వా బాబ్ ఆంటోని కె కె శర్మ ప్రభృత నటవరం బి అశోక్ కథ సత్యానంద్ మాటలు ఆత్రేయ పాటలు చక్రవర్తి సంగీతం కుదరవల్లి శిల్పం జైసెన్ విన్సెంట్ ఛాయ త్యాగరాజన్ సాహసాలు నారాయణన్ కూర్పుతో అనిల్ దర్శకుడు మిలిటరీ నేపథ్యంగా కొంత భాగం అడవిప్రాంతాల్లో అగస్ట్‌కి షూటింగ్ పూర్తవుతుంది

రాజేంద్రప్రసాద్ చిత్రావళి

ఆల్ రౌండర్ రాజేంద్రప్రసాద్ గడుగాయి చెట్టు కింద ప్లీడరు జయమ్ము నిశ్చయమ్మురా చలాకీ మొగుడు-చాదస్తపు పెళ్ళాం పూలరంగడు అనంతరం ముత్తురామన్ దర్శకత్వంలో గురుశిష్యులు రామచంద్రరావు దర్శకత్వంలో సాక్షిలో నటిస్తున్న విషయం ఆయన అసంఖ్యాక అబిమానులకు తెలిసిందే త్వరలో వంశీ దర్శకత్వంలో ఉషా మూవీస్ చిత్రం జూన్ నుండి ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో టి కృష్ణ మెమోరియల్ చిత్రం వంశీ దర్శకత్వంలో సుబ్రహ్మణ్యరాజు చిత్రం రేలంగి నరసింహారావు దర్శకత్వంలో రేలంగిబాబు నిర్మించే చిత్రం ఆగస్ నుండి ఎస్ రామలింగేశ్వరరావు నిర్మించే రాంప్రసాద్ ఆర్ట్స్ చిత్రం జూన్ నుండి విజయబాపినీడు దర్శకత్వంలో జూ- లకటక డెట్రాయిట్‌లో తెలుగువారి కోసం విదేశాలలో జంధ్యాల దర్శకత్వంలో తయారయ్యే చిత్రానికి అక్టోబర్‌లో అంకురార్పణ జరుగుతుంది ●



సీరియల్

ద్రౌపది

ప్రయాగ రామకృష్ణ

(గత సంచిక తరువాయి)

ఒకనాడు- హస్తినాపురంలో కురు పాండవకుమారులు నగరం వెలుపల ఉద్యానవనంలో బంతిఆట ఆడుకుంటుంటే అది వెళ్లి అక్కడ వున్న బావిలో పడిపోయింది దాంతోపాటు దర్మరాజు వేలి ఉంగరం కూడా పడిపోయింది ఏం చేయాలో తోచక అందరూ బావి చుట్టూ చేరి కాలుకాలిన ఎల్లుల్లాగ తిరుగాడసాగారు

ఆ సమయానికి అక్కడికి ఒక బ్రాహ్మణుడు వచ్చాడు

రాకుమారులారా! మీరు సుక్షత్రియకుమారులు కదా! బావిలో పడ్డ ఆ బంతిని పైకి తీయలేక పోతున్నారే! నేను ఒకే ఒక్క బాణంతో ఆ బంతిని బయటకు తీయనా? తీస్తే నాకేమిస్తారు? అంటూ వారిని ఆకర్షించాడు

కృపాచార్యుల వారి ఇంట్లో సుష్టుగా బోజనం పెట్టిస్తాం అన్నాడు దర్మరాజ నవ్వుతూ బ్రాహ్మణుడు కూడా నవ్వుతూ ఒక పుల్ల తీసుకుని మంత్రించి దాన్ని నీళ్లలో వున్న బంతికి గురిపెట్టి విసిరాడు అది బాణంలా రివ్వున వెళ్లి బంతిని పట్టుకుంది ఆ తరువాత మరికొన్ని పుల్లలను అలాగే ఒకదాని తరువాత ఒకటి వెంట వెంటనే విసిరేసరికి ఆ పుంఖాను పుంఖం అంతా చేరి పొడుగాటి తాడులా తయారైంది దాన్ని పట్టుకుని బంతిని పైకిలాగాడు

రాకుమారులు ఆశ్చర్యపోయారు ఉంగరం కూడా తీసిపెట్టమని అడిగారు అప్పుడాయన విల్లంబులు తీసుకుని ఒక అంబు నీళ్లల్లోకి పంపించేటప్పటికి అది తిన్నగా వెళ్లి ఉంగరానికి గుచ్చుకుని పైకి వచ్చి తేలింది

కురుపాండవ కుమారులు ఈ విచిత్రం చూసి మరీ ఆశ్చర్యపోయారు పరుగు పరుగున బీష్ముడి దగ్గరకు వెళ్ళి జరిగినదంతా చెప్పారు వాళ్ళు చెప్పిన లక్షణాలనుబట్టి ఆ బ్రాహ్మణుడు తప్పక ద్రోణాచార్యుడే అయి వుంటాడని నిశ్చయించుకున్నాడు బీష్ముడు

కౌరవ పాండవులకు అస్త్ర విద్యలో శిక్షణ ఇవ్వదగినవాడు ఆయనే అనుకున్నాడు

సకల మర్యాదలతో ద్రోణాచార్యుల వారిని రావించి రాకుమారులను ఆయనకు వప్పగించాడు

అప్పటి నుంచీ కురుపాండవకుమారులు బక్తితో గురువును సేవిస్తూ అస్త్ర విద్యలన్నీ నేర్చుకున్నారు దుర్యోదన సోదరులూ పాండవులూ విలు విద్యలో ఆరితేరాక ద్రోణాచార్యుడు వాళ్ల శక్తిని పరిశీలించేందుకు ఒక పరీక్ష పెట్టాలనుకున్నాడు బీష్మ దృతరాష్ట్రులతో సంప్రదించి శిష్యులు అస్త్ర విద్యా ప్రదర్శనకు ముహూర్తం నిశ్చయించాడు హస్తినాపురం పొలిమేరల్లో బ్రహ్మాండమైన ప్రేక్షాగారాన్ని నిర్మించారు ఇసక వేస్తే రాలనంతగా జనం క్రిక్కిరిసి వున్నారు విదురుడు పంపిన ఆహ్వానాలను అందుకుని దేశదేశాల రాజులందరూ వచ్చి ముందు వరుసల్లో ఆసనాలను అలంకరించారు వ్యాసుడు బీష్ముడు దృతరాష్ట్రుడు గాందారి విదురుడు



జరిగిన కథ –4 పాంచాల రాజ పుత్రిక కృష్ణ స్వయం వరానంతరం ద్రుపదునికి తాను ద్రోణుడితో కలిసి చేసిన సాహచర్యం జ్ఞప్తికి వస్తుంది ద్రోణుడికి కృపితో వివాహ మవుతుంది వారికి అశ్వత్థామ జన్మిస్తాడు పాంచాల దేశాదీశుడైన ద్రుపదుడిని సహాయ మర్థించేందుకు వెళ్లిన ద్రోణుడికి తీరని అవమానం జరగటంతో ద్రుపదుడిపై ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటాడు



తమకు ప్రత్యేకింపబడ్డ స్థానాల్లో కూర్చున్నారు

గాందారీ దృతరాష్ట్రులకు అక్కడ జరుగుతున్నదంతా విదురుడు వర్ణించి చెబుతున్నాడు

మంగళ వాద్యాలు మోగుతుండగా గదా ఖడ బాణాది ఆయుదాలను రంగ మద్యానికి తీసుకు వచ్చారు కురు పాండవ కుమారులు ద్రోణుని అనుజ్ఞ పొంది రంగంలోకి దిగారు వాళ్ళు బాణాలు వదులుతుంటే ప్రేక్షకులందరికీ అవి తమ తలల మీదకే వస్తున్న భ్రమ కలుగుతోంది రదాలు నడపటంలో లక్ష్యాలను కొట్టటంలో ఏనుగుల మీద అశ్వాల మీద ఆయుదాలు ప్రయోగించడంలో వాళ్ళు తమ కౌశలాన్ని ప్రదర్శించారు

జనమంతా ఆశ్చర్యపోయాగ

తర్వాత బీమ దుర్యోదనులు గదా యుద్ధం చేశారు

ఆ తరువాత అర్జునుడు వచ్చి అపారమైన తన శస్త్ర కళా లాఘవాన్నీ అస్త్ర విద్యా కౌశలాన్నీ ప్రదర్శించే సరికి రసజ్ఞులైన ప్రేక్షకులు సమ్మోహితులయ్యారు వారి ఆశ్చర్యానికి అంతులేదు ఆనందానికి మేరలేదు

సరిగ్గా ఆ సమయంలో– పెద్ద చప్పుడైంది అమాంతం ఆకాశం విరిగి నేల మీద పడ్డంత చప్పుడైంది జనమంతా బయపడి పోయారు

ప్రేక్షాగారమంతా అతాకుతలమైంది అరుపులు కేకలు హాహాకారాలు

అదిరిపడ జనం రంగస్థలం ముఖద్వారం వైపు చూశారు అక్కడ ఒక యువకుడు నిలబడి వున్నాడు అప్పుడర్థమైంది అక్కడ వున్న వాళ్ళకు– ఆది ఎడుగు కాదనీ ఆ యువకుడు జబ్బ చరిచిన చప్పుడనీ'

బయంగా ఆశ్చర్యంగా అతని వైపు చూశారు

ప్రేక్షాగారం అంతా నిశ్శబ్దం

సాలప్రాంశుడూ నిజోజ్వల త్కవచుడూ శశ్వత్కుండలోద్భాసితుడూ బాలార్క ప్రతిముడూ అతను

ప్రేక్షకులంతా అతని వంకే చూస్తున్నారు అతని బుజం మీద వేలాడుతున్న విల్లంబులు చూసి అమ్మో అనుకుని గుండెల మీద చేతులు వేసుకున్నారు అది మామూలు విల్లుకాదు దనుర్వేద పారంగతుడు మాత్రమే ఎక్కుపెట్ట గల విల్లు ఆ దనుస్సునుబట్టి అతనెవరో వూహించుకో గలవారు ప్రదర్శన రక్తి కట్ట బోతోందని మురిసి పోయారు

శరాసన దరుడంటే ఇతనే కాబోలు అనుకున్నారు అతను నిలబడ తీరు చూస్తుంటే అతని శౌర్యమే అతనికి అలంకారంలా అనిపిస్తోంది దానికి తగట్టు అతను మేలిమి బంగారుచాయలో మిసమిసలాడుతున్నాడు మత్తగజంలా అడుగులు



వేస్తూ లోపలికి వస్తున్న ఆ సువర్ణ వర్ణుడ్ని చూసి ఎవరో ఇతను కర్ణుడు కదూ! అన్నారు ఆ మాట ఆ నోటా ఆ నోటా పడి క్షణంలో ప్రేక్షాగారమంతా మారుమ్రోగింది

కర్ణుడు ద్రోణ కృపాచార్యుల వైపు నడిచి వారికి నమస్కరించాడు రంగ మధ్యంలో అర్జునుడు అలాగే నిలబడి వున్నాడు కర్ణుడు ప్రేక్షాగారమంతా ఒకసారి కలయజూసి అర్జునుడి ఎదటికి వచ్చి నిలబడ్డాడు

నీవు నేర్చిన వాటిలో కొన్ని మేమూ నేర్చుకున్నాంలే నీ విద్యలన్నీ నన్నూ చూపమంటావా? అన్నాడు

అంత వరకూ రంగ భూమి మీద అర్జునుడు చూపిన అస్త్ర విద్యంతా కర్ణుడు అలవోకగా ప్రదర్శించాడు

తరువాత కావాలనే ఇంతకంటే ఘనమైన విద్య కూడా చూపమంటావా? అన్నాడు

అర్జునుడికి కోపం వచ్చింది

ఆహ్వానం లేకుండా రావడమే తప్పు వచ్చిన వాడివి మిన్నకుండా నోటికొచ్చినట్టు మాట్లాడటం మరీ తప్పు నోరు సంబాళించుకో అన్నాడు

ఇద్దరికీ మాట మాట పెరిగింది

ఇది విద్యా ప్రదర్శన మండపం ఇక్కడికి వచ్చేందుకు ఎవరి పిలుపూ అవసరం లేదు బలపరాక్రమాలున్న వారందరూ ఈ ప్రదర్శనలో పాలో నవచ్చు అలా కాదనుకున్నప్పుడు ఈ పోటీ యేదో మీ యింటి ఆవరణలో నిన్ను పొగిడే వంది మాగధుల సమక్షంలో పెట్టుకుండాల్సింది అన్నాడు కర్ణుడు

రంగ భూమి మీద కుమారాస్త్ర విద్యా ప్రదర్శన జరుగుతున్న వేళ ఒకే కడుపున పుట్టిన ఇద్దరు అన్నదమ్ములు ఒకరి గురించి మరొకరికి తెలియక ప్రబల శత్రువుల్లా ఒకరి మీద ఒకరు సవాళ్ళు విసురుకుంటున్నారు ఒకరి నొకరు నేలకూల్చి వేయాలని ఉబలాట పడుతున్నారు

కర్ణుడు తన కన్నబిడ్డేనని బహిరంగంగా అంగీకరించలేని కుంతి అది చూసి మూర్ఛ పోయింది

అర్జునుడి దనుర్విద్యా కౌశలాన్ని ప్రజలంతా మెచ్చుకున్నందుకు అసూయతో రగిలిపోతున్న దుర్యోధనుడు కర్ణుణ్ణి మెల్లగా చేరదీశాడు

సెబాష్ అని అతని భుజం తట్టాడు

నన్నూ నా రాజ్యాన్నీ నీ అదీనం చేస్తున్నాను నీ ఇష్టం వచ్చినట్టు వినియోగించుకో అన్నాడు

ఇంతలో కృపాచార్యుడు ముందుకు వచ్చి కర్ణుణ్ణి చూసి నాయనా! ద్వంద్వ యుద్ధానికి దిగే వారి కులశీలాలు సమానం కావాల అర్జునుడు పాండు రాజు కుమారుడు కుంతీ తనయుడు కురువంశీయుడు మరి నీ తల్లి దండ్రు లెవరో నువ్వు ఏ రాజవంశానికి చెందిన వాడవో చెప్పి ముందుకు రా అన్నాడు

ఆ మాటలు వినగానే కర్ణుడు జడివానకు వంగిపోయిన తామర పువ్వులా తల దించుకున్నాడు నగుతో బాధపడ్డాడు అప్పుడు దుర్యోధనుడు తటాలున లేచి ఇతడు రాకుమారుడు కాదనికదా మీ అనుమానం

ఇదిగో ఈ క్షణమే కర్ణుణ్ణి అంగరాజ్యానికి రాజుగా పట్టం కడుతున్నాను అని ప్రకటించాడు భీష్ముణ్ణీ ధృతరాష్ట్రుడ్నీ సంప్రదించి వారి అనుమతి పొందాడు కిరీటం ముత్యాల హారాలు పట్టు పీతాంబరాలు పవిత్ర జలం అన్నీ తెప్పించాడు కర్ణుడికి అంగరాజా పట్టాభిషేకం చేశాడు సంతోషం పట్టలేక కర్ణుడు దుర్యోధనుణ్ణి గాఢంగా కౌగిలించుకుని నా జీవితం నీకు అంకితం చేస్తున్నాను అన్నాడు ఆ సమయంలో కర్ణార్జునుల మధ్య సమరం ఆపటానికే అన్నట్టు పశ్చిమాన సూర్యుడు అస్తమించాడు ఆకాశాన ఇనుడు లేనివేళ యుద్ధం ధర్మశాస్త్ర విరుద్ధం కావటంతో అంతటితో కుమారాస్త్ర విద్యా ప్రదర్శన ముగిసింది

ప్రతీకారం

సంవత్సరాలు గడిచినా కాలాలూ రుతువులూ మారినా ఎన్నెన్నో పరిణామాలూ మార్పులూ సంభవించినా ద్రుపదుడు తనకు చేసిన ఘోరమైన అవమానాన్ని ద్రోణుడు మర్చిపోలేదు అతని హృదయంలో గాయం మానలేదు ప్రతీకారవాంఛ ఎప్పుడూ మరుగున పడలేదు

కురుపాండవ కుమారులు దనుర్విద్యలో ఆరితేరిన తరువాత వాళ్ళని దగ్గరకు పిలిచి నా మనస్సులో నా పని ఒకటి మీ ద్వారా నిర్వహించుకోవాలని వుంది మీరు అస్త్ర విద్యలో సర్వ సంపూర్ణులయ్యారు ఎవరు చేసా రో చెప్పండి అన్నాడు

శిష్యులందరూ మేము చేస్తామంటే మేము చేస్తామన్నారు

ఎరంతపుడైన అర్జునుడు తను తప్పక గురుకార్యం నెరవేరుస్తానని ప్రతిజ్ఞ చేశాడు ద్రోణుడు అర్జునుని శిరస్సు నాఘ్రాణించి ప్రేమతో ఆలింగనం చేసుకున్నాడు

అది చూసి దుర్యోధనుడికి కడుపు భగు మంది పైకి అదేమీ కనబడనీయకుండా గురువర్యా! ఏమిటి మీ కోరిక సెలవియ్యండి క్షణంలో నెరవేరుస్తాను అన్నాడు

ద్రోణుడు నవ్వి పాంచాల ప్రభువైన ద్రుపదుణ్ణి బంధించి నా పాదాల దగ్గర పడెయ్యాలి అన్నాడు

ఓస్! ఇంతేనా అన్నాడు అని కర్ణుణ్ణీ దుశ్శాసనుణ్ణీ వెంట పెట్టుకుని రథారూఢుడై అప్పటికప్పుడు బయలుదేరి వెళ్ళాడు వారి వెనక కౌరవ సైన్యం కూడా వెళ్ళింది ద్రుపదుడికీ సంగతి తెలిసి సోదరులతో సేనల్నీ తీసుకుని దుర్యోధనుడికి ఎదురు వెళ్ళాడు యుద్ధం ప్రారంభమైంది ఒకరిపై ఒకరు బాణాలు విసురుకున్నారు ద్రుపదుడి బాణాల ధాటికి కురు వీరులు తలవంచక తప్పలేదు ద్రుపద సేనలు జయ జయధ్వానాలు చేస్తున్నారు అర్జునుడు ఇక లాభం లేదనుకుని ద్రోణుడికి అభివాదం చేసి సోదర సమేతంగా ద్రుపదుడి మీదకు దండెత్తి వెళ్ళాడు

అర్జునుడు శరవర్షం కురిపిస్తే భీముడు తన గదా దండంతో ద్రుపదుడి సైన్యాన్నీ ఏనుగులనూ రథాలనూ పిండి పిండి చేశాడు చివరికి ద్రుపద రాజును మంత్రితో సహా కట్టి తెచ్చి ఆచార్యుల వారి ముందు నిలబెట్టారు ద్రోణుడు ద్రుపదుణ్ణి చూసి పెద్దగా నవ్వాడు

ద్రుపద మహారాజా! ఇప్పుడు నీ రాజ్యంతో సహా నీ ప్రాణాలు కూడా నా ఆధీనంలో వున్నాయి కావాలంటే నిన్నేమైనా చెయ్యగలను ఎంతైనా అవమానించగలను కాని నిన్ను ఏమీ

చెయ్యడంలేదు బయపడకు చిన్నతనంలో నాతో ఆటలాడుకున్నావు సహవాసం చేశావు తీరా నీకు అధికారం వచ్చి దనం జనం బలం పెరిగాక నీకు గర్వాతిశయం వాచ్చింది స్నేహితుల మధ్య ఆదికారాలు హోదాలు అంతరాలు చోటు చేసుకోకూడదన్న జ్ఞానం కోల్పోయావు దనిక పేద బేదాలు స్నేహానికి అడ్డుగోడలు కాకూడదన్న కొద్దిపాటి ఇంగితం కూడా నీకు లేకపోయింది

ఈ సువిశాలమైన సృష్టిలో అన్ని బంధాలకన్నా సర్వోత్కృష్టమైన బంధం మిత్రత్వం ఒక్కటే అని నీకు తెలియనందుకు నేను నగుపడాను ఆపదలో ఆదుకుంటావనీ బాల్యమిత్రుడవనీ నీ దగరకు వస్తే నన్ను అనరాని మాటలతో అవమానించావు మోసం చేశావు నా హృదయాన్ని తూట్లు పొడిచావు సామాజికంగా సమాన స్థాయి వున్న మనుషుల మధ్యనే నెయ్యమైనా కయ్యమైనా పొసగుతుందని మామూలు నేలబారు మనుషుల్లా మాట్లాడావు రాజుతో స్నేహం చేయడానికి రాజేకావాలన్నావు ఆ కారణం వలనే నీ మీద యుద్ధానికి రావలసి వచ్చింది ఇప్పుడు నీ రాజ్యమంతా నాది నువ్వు కేవలం కట్టుబానిసవి కాని ద్రుపదా! నీలో లేని స్నేహ దర్మం నాలో వుంది నువ్వు నన్ను ఎన్నెన్ని మాటలన్నా నువ్వు నా శత్రువువి కాదు నా మిత్రుడివి మిత్రుడు తప్పు చేస్తే అతనికి గుణపాఠం చెప్పాలే కాని అతనిని శత్రువుగా బావించరాదనే ఇన్నాళ్లూ తగిన సమయం కోసం నిరీక్షించాను నువ్వు చెప్పిన దాని ప్రకారం నువ్వు నాతో ఇప్పుడు స్నేహం చేయాలంటే నీకు నాతో సమానంగా రాజ్యం వుండాలి కాని నువ్వు ప్రస్తుతం సిరన పురుషుడివి అందుకని సగం రాజ్యం నీకు దారపోసి మన మైత్రిని పునరుద్ధరిస్తున్నాను? అన్నాడు

ద్రుపదుడు నగుతో చితికి పోయాడు ఒక్క మాట కూడా మాట్లాడలేదు

ద్రోణుడు మిత్రుణ్ణి కౌగలించుకుని మళ్ళీ మామూలుగా రాజమర్యాదలన్నీ చేసి సాగనంపాడు

ద్రౌపదీ జననం

విప్రుడి కోపం క్షణికమైనది అడగదలచుకున్న మాటలు నాలుగూ అడిగేశాక ఆ కోపం ద్రోణుడిలో చల్లారిపోయింది

కాని ద్రుపదుడు క్షత్రియుడు బదులుకు బదులు తీర్చుకోడంతో క్షత్రియుడి కోపం ఆగదు పైపెచ్చు మరీ పెచ్చరిల్లుతాయి

ఈ విప్రుడు సామాన్యుడు కాదు అస్త్ర విద్యా పారంగతుడు కనుక యజ్ఞ యగాలు చేసి దేవతలను మెప్పించి మహి మాన్వితుడైన కుమారుణ్ణి కనాలి తను వాడు ఈ బ్రాహ్మణుణ్ణి హతమార్చాలి ఇదే నా ప్రతిజ్ఞ అనుకున్నాడు

అర్జునుడి చేతిలో తను చిక్కితే చిక్కాడు అతను తనను బందిస్తే బందించాడు ఎంత గొప్ప విలుకాడు! ఎంత స్ఫుర ద్రూప! యుదంలో ఎంత నేర్పరీ అలాంటి వీరాది వీరుణ్ణి అల్లుడిగా పొందేందుకైనా తను తప్పకుండా ఓ ఆడపిల్లను కనాలి ఆ పిల్లకు అతను బర్త కావాలి

ద్రోణుణ్ణి చంపే కొడుకూ అర్జునుణ్ణి అల్లుడిగా చేసుకునేందుకు సర్వ లక్షణ శోభిత అయిన కూతురూ తనకు కావాలనుకుంటూ కాంపిల్య నగరం వైపు అడుగులు వేశాడు ద్రుపదుడు

ద్రోణుడు తనకు చేసిన పరాభవానికి అంతకు అంతా చెయ్యాలను కున్నాడు ద్రుపదుడు

అతని మనస్సంతా పగతో రోజుతోంది

అంతరంగిక సేవకుణ్ణి పిలిచి బ్రహ్మవేత అయిన ఉపయాజుణ్ణి పిలుచుకు రమ్మన్నాడు

ఉపయాజుడు వచ్చాడు

మహారాజా చెప్పినదంతా విని ఈ పని నా వల్లకాదు ఈ క్రతువు నేను నిర్వర్తించలేను మా

అన్నగారు యాజుల వారితో సంప్రదించండి అని మెల్లగా తప్పుకున్నాడు

అకారణ ద్వేషంతో ఒకరికి హాని చేయడం ప్రతీకారం చేసేందుకు యాగాలూ క్రతువులూ నిర్వహించడం ఉపయాజుడికి ఇష్టం వుండదు

ద్రుపదుడు యాజుల వారిని ఎలిఎంచి తన మనసులోని ఆవేదన తెలిఏ విప్రోత్తమా! ద్రోణుని సంహరించే కుమారుణ్ని పొందగల క్రతువును నా చేత చేయించండి అర్జునుణ్ని భర్తగా పొందే అన్నుల మిన్న అదృష్ట రాశి నాకు కూతురు కావాలి అని ప్రార్థించాడు

యాజుల వారు సరేనని యాగానికి ఏర్పాట్లు చేయించారు

సంబారాలన్నీ క్షణాల మీద వచ్చాయి

యజ్ఞ భూమిని చక్కగా అలంకరించారు

బ్రాహ్మణులూ ఋత్విక్కులూ పండితులూ ఎంతో మంది వచ్చారు అందరికీ ఘనంగా మర్యాదలు చేశారు యజ్ఞం జరుగుతుండగా ఎవరూ ఆకలి దప్పులతో బాధపడ కూడదని కాంపిల్య నగరంలో అనేక చోట్ల చలివేంద్రలు భోజనశాలలు నిర్మించారు

యజ్ఞ మంటపం చూపరులను ఆకర్షిస్తోంది పూలు ఆకులతో పచ్చటి తోరణాలు కట్టారు అగరుధూపంతో యజ్ఞ ప్రదేశం పరిమళ భరితంగా వుంది సుస్వర వేదగానం అమృత ఝరిలా వినిపిస్తోంది

అభ్యంగన స్నానం చేసి తెల్లటి పట్టు వస్త్రాలు ధరించి భార్యా సమేతుడై యాగ మంటపానికి వచ్చాడు ద్రుపదుడు

మహారాజు పుత్రుడి కోసం యాగం చేస్తున్న సంగతి అందరికీ తెలిసి పోయింది దక్షిణల కోసం దానాల కోసం ఎక్కడెక్కడి జనం వచ్చారు పూరంతా ఒకటే సందడి

రాణి వాసం వారి కోసం ప్రత్యేక మైన స్థలాన్ని కేటాయించారు

మహారాజు మహారాణి యజ్ఞగుండం ముందు ఎత్తయిన పీటల మీద ఆశీను లయ్యారు

యాజుల వారి ఆధ్వర్యంలో క్రతువు మొదలైంది యాగం యథావిధిగా సాగాలని రాజదంపతులు దేవతలను ప్రార్థించారు దర్భలూ సమిత్తులూ ఆజ్యంతో అగ్నిహోత్రుడు ప్రజ్వరిల్లాడు ధూమం యజ్ఞ వేదిక అంతా ఆవరించింది

దేవతలందరికీ హవిర్భాగాలు అర్పించాక పూర్ణాహుతి కూడా అయింది వేల మందికి సంతర్పణ దానాలు ఉపచారాలు నడిచాయి యాజుల వారు యాగం పూర్తయిందని చెప్పి ద్రుపదుని పట్టమహిషికి హవిస్సును ఇస్తూ దీనిని ఆరగిస్తే కుమారుడూ కుమార్తె కలుగుతారని చెప్పాడు

మహారాణి స్నానం చేసి వస్తానని చెప్పి లోపలికి వెళ్ళింది

ఆవిడ రావటం ఆలశ్య మయ్యేసరికి యాజుల వారు యజ్ఞగుండంలోనే దాన్ని హోమం చేశారు ఉత్తర క్షణంలో దివ్యకాంతితో కుమారుడూ సుందర రూపంతో కుమార్తె జన్మించారు

ఆ ఎల్ల ఎంత అందంగా వుంది! సృష్టిలోని సౌందర్య మంతా కరిగి ద్రుపద తనయగా ముద్ద కట్టింది

యజ్ఞగుండంలోంచి పుట్టిన ఎల్లవాడికి దృష్టద్యుమ్నుడనీ బాలికకు కృష్ణ అని పేర్లు పెట్టారు

నిజానికి కృష్ణ యాజ్ఞశేని

శయన మందిరం ముఖద్వారం దగ్గర అలికిడవటంతో ద్రుపదుడి కల చెదిరింది

పంచుకున్న బిక్ష

బ్రాహ్మణ కుమారులు ద్రౌపదిని వెంట బెట్టుకుని ద్రుపదపురంలో తాము నివాస ముంటున్న యింటికి వెళ్ళారు వెళ్తూనే వీది గుమ్మంలోనే నిలబడి తల్లిని పిలిచి అమ్మా! బిక్ష తెచ్చాం అన్నారు అది బిడ్డలు వూళ్ళోకి వెళ్ళి మధూకర వృత్తితో బిక్షాన్నం యింటికి తెచ్చే సమయం కావడం వలన మీరంతా దానిని సమంగా పంచుకోండి అని లోపలి నుంచే తల్లి బదులు చెప్పింది తరువాత బయటకు వచ్చి కొడుకుల వెనక వున్న యువతిని చూసి చకితురాలైంది

ఈ కన్యను నా తమ్ముడు స్వయంవరంలో గెలుచుకున్నాడు ఈ పొద్దు మేము తెచ్చిన బిక్ష ఇదే అన్నాడు పెద్దకొడుకు నవ్వుతూ

తల్లి బాధపడింది

అయ్యో! ఇట్లా అన్నానేమిటి? నా నోట ఇటువంటి మాట ఎందుకు వచ్చింది? అనుకుంది కాని ఆ విచారమేమీ బయటకు కనబడకుండా కోడలు ఎల్లను దగ్గరకు తీసుకుని ముద్దాడింది

రా తల్లీ! కుడికాలు ముందు లోపలికి పెట్టు శుభాంగిలా వున్నావు ఈ యింట మహాలక్ష్మి కొలువుండాలని దేవతలను ప్రార్థిస్తూ నవ్వుతూ లోపలికి రా అని ఆహ్వానించింది

ద్రౌపది వంగి ఆమె పాదాలను తాకింది తరువాత లోపలికి అడుగు పెట్టింది ఆమె అడుగు తీసి అడుగు వేస్తుంటే నాట్యంలా వుంది

విప్ర కుమారుల తల్లి ద్రౌపదినీ అర్జునుణ్నీ చూసి చూడ ముచ్చటగా వున్నారని సంతోషించింది రహస్యంగా పెద్దకొడుకుని దగ్గరకు పిలిచి నాయనా! నాకు అసత్య దోషం అంటకుండా ధర్మహాని లేకుండా ఈ సమస్యను ఎట్లా పరిష్కరిస్తావో నీదే బాధ్యత బిక్షంటే పండో ఫలమో అనుకున్నా గాని యింటి కోడలిని తెచ్చారనుకోలేదు చూడక నోరు జారి అందరూ సమంగా పంచుకోండన్నాను తప్పు నాదే అంది

ఇంతలో బయట రథ మాగిన చప్పుడైంది బలరామకృష్ణులు వచ్చారు వస్తూనే మత్స్య యంత్రాన్ని ఛేదించిన బ్రహ్మచారిని గాఢాలింగనం చేసుకున్నారు అతను బలరామ కృష్ణుల పాదాలు తాకి కళ్ళకు అద్దుకున్నాడు

ఆ దృశ్యం చూసి విప్ర కుమారుల తల్లి పులకించింది తండ్రీ! వీళ్ళని నువ్వెలా గుర్తించావు? అని అడిగింది కృష్ణుణ్ణి

అత్తా! నిప్పుని దాచగలమా! అస్త్ర విద్యలో అర్జునుణ్ని మించిన వాళ్ళు ఎవరున్నారు కనుక! ద్రుపదుడు పెట్టిన పరీక్షలో నెగినప్పుడే ఇతను కుంతీ కుమారుడని గ్రహించాను మహా యోధులను మట్టి కరిపించగలిగిన బల పరాక్రమాలు మా అత్త కొడుకులకు గాక మరెవరికి వుంటాయి? అన్నాడు కృష్ణుడు నవ్వుతూ

కృష్ణుడు తమ పట్ల చూపిస్తున్న ఆదరాభిమానాలకు కుంతి పొంగి పోయింది పాండు కుమారులు కృతజ్ఞతగా చేతులు జోడించారు ప్రత్యభివాదం చేస్తూ బల రామ కృష్ణులు వారి వద్ద సెలవు తీసుకుని ద్వారా వతికి ప్రయాణమయ్యారు

ద్రౌపదికి ఇదంతా నమ్మ శక్యం కాని కథలా వుంది కలో వైష్ణవ మాయో తెలీకుండా వుంది

దనుస్సును ఎక్కు పెట్టిందీ బాణం వేసి ఆకాశ వీదిలో వున్న మత్స్య యంత్రాన్ని కొట్టిందీ తనను గెలుచుకున్నదీ విప్రుడు కాదన్నమాట తను ఎవరైతే భర్త కావాలని ఇన్నాళ్ళూ కలలు కన్నదో వీర వరుడే తనకు పతి అయినాడని ద్రౌపది పరవశించింది

విజయుడి కళ్ళల్లోకి ప్రేమగా చూసింది

దర్మరాజు నిజంగానే సంకటంలో పడ్డాడు మత్స్య యంత్రాన్ని కొట్టి కృష్ణను గెలుచుకున్నది అర్జునుడు కాని సోదరులందరూ సమంగా పంచుకోవాలని తల్లి చెప్పింది తమకు తల్లిమాట శిరోదార్యం

ఏం చెయ్యాలో పాలు పోలేదు దర్మరాజుకి ద్రుపదుడు పెట్టిన పరీక్షలో నెగింది నువ్వే కనుక ద్రౌపదిని నువ్వే పెండ్లి చేసుకోవటం న్యాయం అన్నాడు అర్జునుడితో

నువ్వు మా అందరిలోకి పెద వాడివి నీ తరువాత భీముడు యున్నాడు మీ తరువాతే నేను నువ్వూ భీముడూ బ్రహ్మచారులై వుండగా నేను ముందుగా ద్రౌపదిని పెండ్లి చేసుకోవటం సముచితం కాదు ఇక ఈ చిక్కుముడిని ఎలా విప్పినా నీ ఇష్టం నీ నిర్ణయమే తుది నిర్ణయం అన్నాడు అర్జునుడు

దర్మరాజు చాలా సేపు ఆలోచించి మన అమ్మే మనకు దైవం ఆమె మాట మనకు వేద వాక్కు ఆమె మనకు తల్లి తండ్రి దైవం గురువు అన్నీ తెలిసో తెలియకో ద్రౌపదిని సమంగా పంచుకోమని అమ్మ అంది ఆమె మాటనే మన్నిద్దాం మనందరం ద్రౌపదిని పెండ్లి చేసుకుందాం ఏ విదమైన దుర్బుద్ధితోనూ నేనీ మాట చెప్పడం లేదు ఈ ప్రతి పాదన కూడా మీ అందరికీ ఆమోద యోగ్యమైతేనే

నిజానికి అర్జును డొక్కడే ద్రౌపదిని పెండ్లి చేసుకోవాలని నాకుంది అన్నాడు

ఇంతలో ద్రౌపది అక్కడకు వచ్చింది

ఆమె అడుగుల సవ్వడికి పాండు కుమారుల చూపులు ఆమె చరణ సరోజాల మ్రోల వాలి చాలాసేపు అక్కడే నిలిచిపోయాయి నాజూగ్గా వున్న ఆ పాదాలను ఆమె కదుపుతుంటే నర్తకి అబినయం చేసినట్టుంది ఆమె చూపూ మాటా కదలికా అందంగా తీర్చినట్టున్నాయి ఆమె గజగామినిలా వుంది ఆమ నడకలో కదలికలో అనిర్వచనీయమైన లావణ్యం తరంగిత మవుతోంది ఆమె కోమలంగా హుందాగా వుంది

ఆమెది చాలా పెద్ద జుట్టు

నల్ల నేరేడు పండు లాంటి జుట్టు

చేతుల్లో అమరనంత ఒత్తైన జుట్టు

తల మీద స్నానం చేసి గాలికి ఆరబెట్టుకున్న పొడుగాటి కురులను బుజాల మీదుగా ముందుకు వేసుకుంటే నిగనిగలాడే మబ్బుల మధ్య దివ్య సౌదామినిలా వుంది ద్రౌపది

అన్నదమ్ములు అయిదుగురికీ ఆమె సౌందర్యం ఆకర్షించింది

ధర్మరాజు నిర్ణయానికే అందరూ బద్ధులయ్యారు

నివురు కప్పిన నిప్పు

ద్రౌపదినీ విప్ర కుమారుల్నీ రహస్యంగా అనుసరించి వచ్చిన దృష్ట ద్యుమ్నుడు ఊరి చివరి ఆ పూరిపాకలో పొద్దుటి నుంచీ జరుగుతున్న కథంతా గమనిస్తూనే వున్నాడు

సాయంత్రమైంది

కాసేపట్లో చీకటి కూడా పడేట్టుంది

అన్నదమ్ములు అయిదుగురూ బయటకు వెళ్ళి భిక్షాన్నం పట్టుకొచ్చి తల్లికిచ్చారు

ద్రౌపదిని దగ్గరకు పిలిచి తల్లీ! నిత్యం మనం తినే దానిలో ఎంతో కొంత దర్మం చేసేందుకు ప్రత్యేకంగా అట్టే పెట్టు అదే మనం చేసుకునే పుణ్యం అబ్యాగతః స్వయం విష్ణుః అని పెద్దలు చెబుతారు ఆకలితో వున్న వారికి పట్టెడు అన్నం పెట్టటం కన్నా పరమార్ధం లేదుట మిగిలింది రెండు బాగాలు చేసి ఒక బాగం భీముడికివ్వు వాడికి కొంచెం ఆకలి ఎక్కువ అని భీముడి వేపు చూసి కుంతి నవ్వింది

భీముడు నగుతో తల దించుకుంటే ద్రౌపది కూడా అతనిని చూసి చిన్నగా నవ్వింది

మిగిలిన రెండవ బాగం మనందరం సర్దుకుందాం సరేనా అంది అత్తగారు

ద్రౌపది ఆమె చెప్పినట్లే చేసింది

దృష్టద్యుమ్నుడు ఇదంతా చూస్తూనే వున్నాడు అతని కళ్ళ వెంట నీళ్ళు తిరిగాయి

ఈ ద్రౌపది నిన్నటి వరకు పాంచాల దేశాదీశుని అల్లారు ముద్దు బిడ్డ ఈ వేళ కేవలం ఒక సామాన్య గృహిణి ఎంత విచిత్రం!

నిన్నటి వరకూ పరిచారికలు అన్నీ అమర్చి బంగారు పళ్ళెంలో వడ్డిస్తే కాని విశ్రాంతి మందిరం నుంచి కదిలి వెళ్ళేది కాదు అలాంటిది ఇవేళ రెండే రెండు ముద్దలతో పొట్టనింపుకుంటోంది చెలికత్తెలతో ప్రతి సాయంత్రం ఉద్యాన వనంలో ఆట పాటలకు వెళ్ళేది

తన చెల్లెలు పెదవి కదిపినదే తడవుగా ఆవిడ ఆజ్ఞలను నిర్వర్తించేందుకు ఎంతో మంది దాస దాసీ జనం కనిపెట్టుకుని వుండేవారు

ఇప్పుడు యజమానురాలూ దాసీ అన్నీ ఆవిడే

దృష్ట ద్యుమ్నుడు రెప్పలు దాటి వస్తున్న కన్నీళ్ళను బలవంతంగా ఆపుకున్నాడు

అప్పటికి బాగా చీకటి పడింది

గుడిసెలో గుడ్డి దీపం వెలుగుతోంది

అన్నదమ్ములు అయిదుగురూ మెత్తటి పచ్చికను కింద పరిచి దాని మీద ఉత్తరీయం వేసి పడుకున్నారు బిడ్డల తల వేపు తల్లి నడుం వాల్చింది వాళ్ళ కాళ్ళ వేపు ద్రౌపది పడుకుంది

దృష్టద్యుమ్నుడికి చెల్లెలి మీద అపారమైన జాలి కలిగింది

అచ్చంగా మల్లెలంత నాజూగ్గా పెరిగింది ద్రౌపది పట్టు పరుపులూ తూగుటుయ్యాలలూ తప్ప ఎరుగని సుకుమారి ఈ రోజు కటిక నేల మీద నిద్రిస్తూ వుండటం బాధ కలిగించింది దృష్టద్యుమ్నుడికి

అయ్యయ్యో! ద్రౌపదికి ఎలాంటి దురవస్థ కలిగింది! పాంచాల సుక్షత్రియ వంశ లతావతంసానికి ఎన్ని కష్టాలు వచ్చాయి? అని విలవిల్లాడి పోయాడు

ఇంతలో లోపలినుంచి మాటలు వినిపించాయి

(ఇంకా ఉంది)



డానీ పెళ్ళి?

అనేకమంది అమ్మాయిలకి పెళ్ళి చేసుకుంటానని వాగ్దానాలు చేసి చేసి అందరికి గుడ్‌బై కొట్టి గవా అనే అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానికి నిశ్చయించు కున్నాడట

తీరా పెళ్ళి తంతు జరుపుదామని ఆ అమ్మాయి తండ్రి వచ్చేప్పటికి ఈ ఏడాది కాదు వచ్చే ఏడాది అంటూ వాయిదా వేస్తున్నాడట 'ఒళ్ళు మండి పోయిన ఆ ఎమ్మె తండ్రి వార్నింగ్ కూడా యిచ్చాడట డానీ ఇరకాటంలో పడిపోయాడు కాని అనదికారి కంగా ఈ పెళ్ళి జరిగిపోయిందంటున్నారు మరి ఎంతవరకు నిజమో?

ప్రాచ్యుని డైరీ

తిండి తినక రోగాలు

ఆడపిల్లలు బొద్దుగా ముద్ద బంతి పూవులా వుండాలి అనుకునే కాలం పోయి యిప్పుడు నాజూకు పేర రివటల్లా వొంటి మీద ఎక్కడా వో శాను మాంసం కూడా లేకుండా తయారవడం వో ఫ్యాషనై పోయిందనీ యీ ధైఖరితో వయస్సులో వున్న పిల్లలు సరైన తిండి తినకుండా చివరికి తిప్పలుకు గురి అవుతున్నారనీ అమెరికా కల్నెల్ విశ్వవిద్యాలయం చేసిన వో సర్వేలో తేలిందట. అంగవైకల్యమయినా భరించవచ్చు గానీ లావగుట సహించలేము అంటున్నారట వయస్సు ఎల్లలు పౌష్టికాహారం పడాల్సిన నిష్పత్తిలో పడనందు వల్ల యీ ఎల్లలు రోగాలకు గురి అగుచున్నారని కూడా ఆ సర్వే ప్రకటించిందట

మామిడికాయ మీద అరబ్ లిపి

హైదరాబాదుకు చెందిన రామచంద్రాపురంలోని హాజీ మహమ్మద్ ముల్తానీ అనే ఆయన పెరట్లో వున్న మామిడి చెట్టుకు కాసిన వో మామిడి కాయ మీద లా ఇలా హి ఇల్లాల్లా (దైవం ఒకడే) అనే అరబ్ లిపిలో అక్షరాలున్నాయట ఈ వాక్యంతో వున్న మామిడి కాయను మామిడి కాయ మీదున్న వాక్యాన్నీ చూడ్డానికి జనం తండోపతండాలుగా వస్తున్నారట

వేశ్యలపై పత్రిక

బ్రెజిల్‌లో ఓ కొత్తరకం పత్రిక ఆరంభమయిందట. వో వృద్ధశాలి అయిన పూర్వ వ్యభిచారిణి వో పత్రికను నడుపుతూన్నదట ఇందులో వ్యభిచారిణుల సాదకబాదకాలు విటుల విషయాలూ వారి తత్వాలూ వారి రాకల కారణాలు వివరంగా చర్చిస్తోందటామె మగాడు ఎంచక్కా సెక్సు విషయం సుఖం విషయం పట్టీకున చర్చించిన నాడు వ్యభిచారం వో ఎసరంత తగు తుందనే అభిప్రాయాన్ని ఆ ఎడిటరు గేబ్రిలా సల్వాలైటీ వెల్లడించిందట

తండ్రిని చంపిన తనయుడు

జడ్చెర్లకు చెందిన పెరుమాళ్ళపాడు అనే గ్రామంలో గుట్టా వెంకటేశ్వర్లు అనే సుతుడు తన తండ్రి సుబ్బరామయ్యను కోపంతో తల మీదో దుడ్డు కర్రతో కొట్టేసరి కాయన అక్కడికక్కడే చనిపోయాడట తండ్రి శవాన్ని రెండెడ్ల బండిలో వేసుకుని వల్లకాటికి తీసుకుపోయి దహనం చేయబోతూండగా చూసిన వూరు జనం ఆ ప్రదేశానికి పరుగున చేరేసరికా తనయుడు పలాయినం చిత్తగించాడట– అప్రాచ్యుడు


హత్యకు దారి తీసిన నీళ్ళ తగాదా

పోలవరం అనే గ్రామానికి చెందిన వెంబెట్టి అనే పల్లెలో కుప్పమ్మాళ్ అనే ఆమెకు వెంకటేశన్ అనే అతనికీ నీళ్ళ విషయంలో తగవు వచ్చి అది పెద్దదై పోయిందట వెంకటేశన్ ఆ కుప్పమ్మాళ్‌ను అవమానకరమైన మాటలతో హింసించి వేళాకోళం చేశాడన్న ఆత్రంతో ఆమె భర్త జయవేలు తన రౌడీ ఎటాలాన్ని తీసుకుని వారింటికి వెళ్ళి ఆ గొడవలో బాగస్వామి అయిన వెంకటేశన్ తండ్రి వేణుని పొడిచి ఒంపేసి తాను పారిపోయాట్ట

నగల కోసం హత్య

దర్మవరానికి చెందిన ఎల్లనూరులో పెదవెంకటమ్మ అనే ఆమె తన తోటలో నిద్రపోతూండగా పక్కతోట కాపలాదారు సుబ్బారాయుడికి ఆమె వంటి మీది నగల మీద కన్ను పడి నెమ్మదిగా ఆమెను చేరి ఎక నులిమి చంపేశాడట అనక నగలన్నీ వొలుచుకుని చెవికమ్మలు రానందు వల్ల ఆమె చెవులని కోసేసి తీసుకుపోయాడట

ఉత్తర అమెరికాలో తెలుగు సమ్మేళనం



కె వీరభద్రశాస్త్రి

ఈ ఏడాది జూలై 1 2 తేదీల్లో అమెరికాలో జరిగే ఎడవ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనం సందర్భంగా శ్రీయుతులు కాలనాదభట్ల వీరభద్రశాస్త్రి పురాణంల సంయుక్త ఆధ్వర్యంలో వెలువడే ప్రత్యేక సంచిక వెలువడుతున్నది ఆ సంచికను ప్రచురించే నిమిత్తం శ్రీ శాస్త్రి అమెరికాలోని హ్యూస్టన్ నగరానికి వెళ్లారు రెండేళ్లకొకసారి ఈ సమ్మేళనం జరుగుతుంటుంది



లండన్‌లో ఆంధ్రా సంఘం

ఇటీవల బ్రిటన్ ఆంధ్ర సంఘం వారు లండన్ నగరంలోను మైన్సను నగరంలోను మొట్టమొదటి సారిగా చి షన్ముఖ శ్రీనివాస్ నాట్య ప్రదర్శనను ఏర్పాటు చేసారు

ఈ చిరంజీవి బామా కలాపంలో బామకు జీవం పోశాడు దశావతారాలు శివతాండవం వంటి శాస్త్రీయ నృత్యాన్ని ఎంతటి సమర్థతతో నిర్వహించాడో అంతటి సమరతతో జానపద నృత్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులకు కనుల విందు చేశాడు

కొనగోట బొమ్మలు 'మీటే' కళాకారుడు

తెల్లకాగితం, చూపుడు వేలూ, బొటనవేలు మాత్రమే ఉపయోగించి, కొనగోళ్లతో జీవం ఉట్టిపడే కళాత్మక చిత్రాలు గీచి అటు ప్రజలచేత, ఇటు ప్రభుత్వం చేత ప్రశంసింపబడిన నవయువ చిత్రకారుడు శ్రీ పల్లా పర్సినాయుడు

శ్రీ నాయుడు విజయనగరం జిల్లా చినకుదుములో 1949 లో ఒక పేద కుటుంబంలో జన్మించాడు తండ్రి కీ శే జగన్నాధనాయుడు వడ్రంగి అయన ఇళ్లకి కావలసిన కొయ్య సామానులు రకరకాలయిన నగిషీ పనితో ఆకర్షణీయంగా చేసేవారు నాయుడుకి తండ్రినుంచే వచ్చింది ఈ కళా దృష్టి 1973



'విశ్వామిత్ర తిరస్కారం' నఖ చిత్రం

నుండి వీరు చిత్రాలు గీస్తున్నారు ఇప్పటివరకు రెండు వందలకు పైగా నఖ చిత్రాలు, వందకు పైగా రేఖా చిత్రాలు గీచారు నఖ చిత్రాలలో ప్రధానంగా దశావతారములు, అభిజ్ఞాన శాకుంతలం కథకు కూడా నఖ చిత్రాలు గీస్తున్నారు వీరి తొలి చిత్రప్రదర్శన 1985లో విజయనగరంలో జరిగింది తెలుగువారి పండుగలైన సంక్రాంతి, ఉగాది, దీపావళి, దసరా వంటి వాటికి వీరు అనేక రేఖాచిత్రాలుగీచారు గతంలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పార్వతీపురం తాలూకా పర్యటించిన సందర్భంలో అక్కడికక్కడే శ్రీ రాజీవ్ చిత్రం గీచి బహూకరించారు శ్రీ రాజీవ్ ఢిల్లీనుంచి ప్రశంసా పత్రం పంపించారు విభవ ఉగాది (1988)న పార్వతీపురం శ్రీ శారదా నికేతన్‌వారు శ్రీ నాయుడును 'నఖచిత్ర కళా విశారద' బిరుదుతో సత్కరించారు శ్రీ శుక్ల ఉగాది (1989) సందర్భంలో మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు రవీంద్రభారతి హైదరాబాద్‌లో తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన సన్మానించారు ప్రస్తుతం వీరు విజయనగరంజిల్లా నాగూరు సమితి పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నారు



శ్రీ పి పి నాయుడిని సత్కరిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు

సుంకర చలపతిరావు



మచిలీపట్నంలోని స్త్రీ విద్యాభివర్ధినీ సంఘం సభ్యురాండ్రు యిటీవల తమ సంఘ వార్షికోత్సవం సందర్భంగా పుటుక్కు జరజర డుబుక్కుమే అనే హాస్య నాటికను ప్రదర్శించారు అందులో నటించిన పాత్రదారులు (ఎడమ నుంచి) డి సుందరలక్ష్మి జి రాజ్యం ఎ సరోజామూర్తి ఐ ఎల్ శారద ఎ సీత ఎ హెచ్ జయలక్ష్మి

పుస్తకాల పేజీ

వేమన

వి ఆర్ నార్ల ఆంగ్ల రచనకు జి లలిత అనువాదం నార్లవారు వేమనమీద చాలా పరిశోధనలు చేసి గ్రంథాలను పరిశీలించి క్లుప్తంగా 108 పుటలలో దాని సారాన్ని అందించిన యీ గ్రంథంలో అనువాద శైలి కూడా బాగున్నది వెల అయిదు రూపాయలు ఇది కేంద్ర సాహిత్య అకాడమి ప్రచురణ ప్రతులకు రవీంద్రభవన్ న్యూఢిల్లీకిగాని 29 ఎల్డామ్స్ రోడు మద్రాసు 18 కి గాని వ్రాయాలి

ఏ ఆర్ రాజ రాజ వర్మ

భారతీయ సాహిత్య నిర్మాతలు శీర్షికన యిది కూడా కేంద్ర సాహిత్య అకాడమీ చేసిన ప్రచురణే వెల అయిదు రూపాయలు పుటలు 95 ఈ గ్రంథానికి మూల ఆంగ్లరచన కె ఎం జార్జ్ గారిది అనువాదం జి లలిత ప్రతులకి పై చిరునామాలకే వ్రాయవచ్చును

హరినారాయణ ఆప్టే

ఆర్ బి జోషిగారి ఆంగ్ల గ్రంథానికి డా వి రామచంద్ర అనువాదం యీ గ్రంథం ఆధునిక మరాఠీ నవలకు ఆద్యునిగా వాసికెక్కిన హరిభావ ఆప్టేగారిమీద యిది ఒక సమగ్ర పుస్తకం పుటలు 97 వెల 5 రూపాయలు ప్రతులకు పై మొదటి రెండు గ్రంథములకు వలె

★ శాస్త్రీయ విజ్ఞానముతో వ్యవసాయము

రచయిత ఎ వి సర్వేశ్వరశర్మ పుటలు 48 వెల పది రూపాయలు ప్రతులకు చావలి శ్రీవాగ్దేవి కృష్ణమూర్తి వీధి అమలాపురం-533201 తూర్పు గోదావరి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి కలిగిన ప్రతిభావంతులకు ఈ గ్రంథం ఎంతో ఉపయోగపడుతుంది సైన్సు విజ్ఞానాన్ని సామాన్యుడికి తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో రచయిత ఈ సంకలనానికి పూనుకున్నారు

★ ఇంద్రావతి కథలు (కథల సంపుటి)

కర్నూలు జిల్లా రచయితల సహకారంతో ఈ సంకలనం వెలువడింది పుటలు 156 వెల పదిహేను రూపాయలు ప్రతులు దొరుకు చోటు కర్నూలు జిల్లా రచయితల సహకార ప్రచురణ సంఘం నెం 45/142-ఎ-వి 2-1 వెంకటరమణ కాలనీ (ఎస్ ఎ ఎ క్యాంప్) కర్నూలు-3

ఈ సంకలనంలో శ్రీయుతులు ఎస్ డి వి అజీజ్ కె బి యస్ కుమార్ స సత్యనారాయణ శిష్ట్లకృష్ణమూర్తి ఈమని రామకృష్ణ ప్రసాద్ రాగశ్రీ, వియోగి ఎన్ వి కృష్ణమూర్తి సాగర్ స్వరూప్‌సిన్హా గంగాపురం సీతారామశర కంచనపల్లి వెంకటకృష్ణారావు కె ఎస్ ఎస్ రాజు మొదలైన 14 మంది రచయితల రచనలు చోటు చేసుకున్నాయి ఈ కథలన్నీ సగటు మానవ జీవిత చిత్రాలే మానవ జీవితంలో వున్న సమస్యల గురించిన ఆరాటం ఈ రచయితల కథల్లో ప్రస్ఫుటమైంది


★ నేను సూర్యుడైన వేళ (వచనగేయ సంకలనం)

రచయిత కాణిపాకం లింగన్న పేజీలు 64 వెల పదిహేను రూపాయలు ప్రతులకు కాణిపాకం మోహన సుబ్రమణ్యం స్వాతీ క్షేత్రం వల్లియప్పనగర్ చిత్తూరు-2 లేదా పద్మశ్రీ అండ్‌కో చిత్తూరు వివిన్న సందర్భాల్లో కవిలో రేగిన భావ సంచలనానికి చిహ్నం ఈ సంకలనం దీనిలోని ప్రతి గేయము ఒక ప్రత్యేకతను సంతరించుకున్నది పాఠకులలో చైతన్య దీప్తిని కలిగించే విధంగా రచయిత ఈ సంకలనాన్ని తీసుకువచ్చారనటంలో సందేహం లేదు ●

సాహితీ పజిల్

గళ్ళ నుడి కట్టు -10

బహుమతులు



౧౦ దలాది మంది పాఠకులు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొన్నారు రందరికీ మా అభినందనలు! సరియైన సమాధానం 60 మంది పంపించారు తీయగా ఈ క్రింది పదిమంది పేర్లు వచ్చాయి బహుమతి మొత్తం రు ఏ ఈ పదిమందికి సమానంగా పంచగా ఒక్కొక్కరికి రు 20/–లు వచ్చాయి త్వరలో ఈ బహుమతులు నగదు రూపంలో వారికి పంపే జరుగుతున్నాయి ఒకరు ఎన్ని కూపన్ లైనా పంపవచ్చును కాని ం మీద వ్రాసిన కూపన్‌లు చెల్లవు

–సం

బహుమతి పొందినవారు

ఎం శ్రీహర్ష (నర్సీపేట) జి పద్మజ (మాచర్ల) రావి రమేష్‌బాబు(వట్టి చెరుకూరు) ఎన్ ఎస్ ఆర్ బట్లర్(కారుమూరు) కె శ్రీరామ చంద్రమూర్తి(ఏనుకూరు) ఎం సంజీవిని(తిరుపతి) బి శ్రీనివాస్(తిమ్మ సముద్రం) ఎస్ చంద్రశేఖరశాస్త్రి(నాగాయలంక) ఎ శ్రీదేవి(కడప) ఆర్ లక్ష్మీ నారాయణ(గుంటూరు)

సరియైన జవాబులు

నిలువు		అడ్డం	
1	దురము	1	దుర్యోధనుడు
2	దనదుడు	4	మవ్వము
3	డుఘుమే	5	మేనక
4	మనుచరిత్ర	7	పడుట
6	కన్యాశుల్కము	9	చమూపతి
7	పతిత	10	ముకనశు
8	టముకు	11	తముకు
12	ముబరాపో	13	త్రచ్చుట
14	టక్కరి	15	బాణము
15	బాసట	16	రిత్తపోవుట

సాహితీ పజిల్ గెల్చుకోండి రు 200/-

గళ్ళ నుడి కట్టు - 12

ఆధారాలు

నిలువు

1 కార్తీకమాసంలో దీని క్రింద భోజనం చేస్తారు
2 దూకినా ఉపవాసం చేసినా ఇదే
3 ద్రోణుని బావమరది
4 పూర్వకాలపు ఆయుధం
5 ఈతని శరణాగతి గొప్ప రామాయణ ఘట్టం
7 ఇది ఎంత బాగా దున్నితే పంట అంత బాగా పండుతుంది
9 గంగను భూమికి దించిన ఘనుడు
12 ఇది పొంగితే ప్రమాదం
14 వీరములాంటిదే పరాక్రమం
1 కంచిస్వామివారి ముందున్నది ప్రవాహం
1 సరము కొమ్ము కొయ్యండి దేవతా శునకం
17 గొల్లపడుచు


అడ్డం

1 స్త్రీల కన్నుల్ని దీంతో పోలుస్తారు
3 మొదటి యుగం
5 పిరిపి లో వృక్షం
6 ఆనందం కలవాడు కృష్ణుడ్ని కన్నవాడు
8 అరటి పీకిస్తే లేకపోతే దేవకన్య
10 ఆరు కాళ్ళతో పూలపై తిరిగేది
11 చించేటప్పటి చప్పుడులో ఉన్న పెట్టండి పరుగు అవుతుంది
13 అటు నుండి పశువులు మేసే పొలం
1 ఇది వావి తప్పితే పశువు
17 దుఃఖము
18 అమాయకురాలే అందంగా వుంటుంది
19 ఆడు మేక

ఆధారాలున్నాయి నుడికట్టు గళ్ళు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి! ఆల్ కరెక్ట్ సొల్యూషన్ పంపినవారికి రు 200/– లు బహుమతి లభిస్తుంది– ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు ఆన్సర్‌లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది తుది నిర్ణయం సంపాదకునిదే!

– సం

గడువు తేది 20-6-'89



కూర్పు ఎంగలి వి కృష్ణారావు

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పంపిన వారి పేరు

పూర్తి చిరునామా

ACC No
CL NO
LANGUAGE
DATE

ఎన్‌కోడ్

ఎందుకీ మార్పు?

మా అభిమాన ఆంధ్రపత్రిక క్రొత్త ఒర వళ్ళతో భాసిల్లుతూ మమ్మల్ని ముగ్ధుల్ని చేస్తోంది సీరియల్స్ విషయంలో చిన్న విమర్శ ఇదివరలో చక్కని కథాబలం, జీవితాల్ని కాచి వడబోసిన నగ్న సత్యాలతో, ఫ్యామిలీ సెంటిమెంట్లతో సీరియల్స్ ప్రచురించేవారు ఇపుడు సూపర్ ఫాస్ట్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ శైలికి వెళ్లిపోయారు ఈ మార్పుకి కారణం ఎవరో ఏమిటో?

12 5 89 వ సంచికలో చాల మన పత్రికల ప్రకటనలు అగుపడ్డాయి పూర్తి పేజీ స్థాయిలో ఉన్న ఈ అడ్వర్ టైజ్ మెంట్స్ మా పేజీల్ని మింగేస్తున్నాయి మా పత్రికలో గ్యాసిప్స్‌కి అవకాశం ఉండకూడదని నా సూచన రేఖ సహాయ నిరాకరణ, మూతి విప్పని జేమ్స్‌బాండ్, ఆకుపచ్చంటే మార్గరెట్ కి మక్కువ వంటి బాక్స్ వార్తలు ఎవరికీ ఏవిధంగానూ ఉపయోగపడవు అంతకంటే పిల్లలకి, పెద్దలకు ఉపయోగించేలా జనరల్ నాలెడ్జి, ప్రశ్నలు, గృహోపయోగ విషయాలు, వంటింటి చిట్కాలు, పిల్లలకు ఆసక్తి కలిగించే లెక్కలు వంటివి ప్రచురిస్తే బాగుంటుంది

కథలు ఒక మోస్తరుగా ఉంటున్నాయి తాజాకాలమ్‌లో పాల ధరల పొంగు వాస్తవికంగా ఉంది కవర్ పేజీని ఎపుడూ సినిమా తారలకే ఎందుకు ప్రత్యేకిస్తారో అర్థం కాదు

జి బాలగంగాధరశర్మ, దుళ్ల (తూ గో జి)

మీరు అడిగినవి కూడా వేస్తాము అయితే వంటింటి చిట్కాలకి మీరు కలువబాల షష్ఠ పత్రిక చూడటం మంచిది సం



ఎరా! నేను నీకు గూండాలా కనిపిస్తున్నానా! నా మీద నవల రాస్తావా?

వీక్లీ పోస్టు

(5వ పేజీ తరువాయి)

ద్రౌపది

మీరు ఆంధ్రపత్రిక వీక్లీలో ప్రసారం చేస్తున్న ప్రయాగ రామకృష్ణ గారి సీరియల్ ద్రౌపది చదివినాము చదివినంత సేపు ఆ రచనకు మనసులు వుప్పొంగి పోయినవి రచనా పటుత్వం బావగర్భితంగా వుంది శ్రోతలను ఎక్కువగా ఆకర్షించగలిగినవి సీరియల్ చదువుచున్నంతసేపు యింకొక్క విధమైన ఆలోచనగాని యితర వూహలుగానీ రాలేదు మరల వారం ఎపుడు వస్తుందా మరల ఎపుడు సీరియల్ చదువుదామా అనే తపన మిగిలినది రామకృష్ణగారి కలమునుండి లోగడ పురాణ కథలు వెలువడినవి నేడు ఈ సీరియల్ వెలువడడం దానిని మీరు ప్రచురించడం చాల విశేషం

-కొత్త రఘురామయ్య సుశీలాదేవి
పోలవరపు శశిధర్ సంగం జాగర్లమూడి

మనసు దోపిడీ

ఎనభై ఒక్క సంవత్సరాలుగ ఆంధ్రుల మనసును దోచుకుంటూ వస్తూంది ఆంధ్రసచిత్ర వారపత్రిక పత్రికలో సీరియల్స్ కూడా చాల బావుంటున్నాయి ముఖ్యంగా విశ్వప్రసాద్ గారి పంచశూలమ్ సీరియల్ నన్ను ఆకట్టుకుంది నవ్వు నవ్వకపో కూడా చాలా బావుంటూ కడుపుబ్బ నవ్విస్తున్నాయి

ఐమ్ముల శ్రీకాంత్(తుళ్ళూరు)

పాత పరిచయం

81 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల మీ వారపత్రికతో 35 సంవత్సరాల పై చిలుకు పరిచయం వుంది నాకు పత్రిక ఖరీదు నాలుగణాలున్నప్పటి రోజుల నుం చదువుతున్నాను మార్క్‌ట్వైన్ టామ్‌సాయర్ అనువాదం ధారావాహిక వస్తున్న రోజులవి నాకు తెలిసినంత విశ్వవిఖ్యాత ఆంగ్ల రచయితల అనువదించి తెలుగు పాఠకులకు చేసింది ఆంధ్రవారపత్రికే టామ్‌సా బెరిఎన్ రాజూ-పేద రెండు మహా మంటారావం మొదలైనవి వీటిలో అలాంటి మంచి సాహిత్యాన్ని ఈనాటి అప్పుడప్పుడూ పరిచయం బావుంటుందేమో? కాస్త దయ చూడండి

-ఎ జగన్నాదరావు(ఎ ఖుపట్న

మైథిలి

మైథిలి సీరియల్ ఉత్కంఠతో పా రసవత రంగా సాగుతుంది మైథిలి పా పాఠకులకు ప్రీతి పాత్రమవుతుంది ప్రే లోలుడైన మోహన్‌ను వదిలినను మానసికంగా వ్యధ చెందుతున్న మైథిలి పాత్ర మా హృదయాల్లో పదిలమవుతుంది చక్కని కుటుంబ కథను అందిస్తున్న రచయిత్రికి ఎడిటర్‌గారికి కృతజ్ఞతలు

-పామరి శివరామకృష్ణ(కా)

Printed and published by S Nageswararao for Nageswararao Estates Ltd
at the Andhra Patrika Press Gandhinagar VIJAYAWADA 520 003
Editor VEERAZEE Chief Editor S RADHAKRISHNA
Phones Editorial 75667 Business 61247 61248